గణరాత్రమ్॥న॥౧ - నిశాః బహ్వ్యః= పెక్కురాత్రులపేరు, A multitude of nights. ప్రదోషః

నీముఖమ్॥ ౧౧౩॥

॥పు॥-రజనీముఖమ్॥న॥_౨ - ప్రదోషకాలము పేళ్లు, The beginning of night.

అర్ధరాత్రనిశీథౌ (ద్వౌ)

అర్ధరాత్రః-నిశీథః॥పు॥_౨ - అర్ధరాత్రము పేళ్లు, Midnight. [period of three hours.

(ద్వౌ) యామప్రహరౌ (సమౌ)। (స) పర్వసన్ధిః (ప్రతిపత్పఞ్చదశ్యో ర్యదన్తరమ్)॥ ౧౧౪॥

యామః- ప్రహరః॥ పు॥ _౨ - జాము పేళ్లు. A

పర్వసన్ధిః॥ పు॥ (ప) పర్వ॥న్,న॥-సన్ధిః॥ పు॥ ౧-పున్నమకును పాడ్యమికిని అమావాస్యకును పాడ్యమికిని మధ్యనున్న కాలము పేరు, The junction of the fifteenth and first of a lunar fortnight.

పక్షాన్తౌ పఞ్చదశ్యౌ (ద్వే)

పక్షాన్తః ॥పు॥ - పఞ్చదశీ॥ ఈ, సీ॥_౨-పున్నమకును అమావాస్యకును పేళ్లు.

పౌర్ణమాసీ తు పూర్ణిమా।(కలాహీనే సా) ౽నుమతిః (పూర్ణే) రాకా (నిశాకరే)॥ ౧౧౫॥

పౌర్ణమాసీ-పూర్ణిమా॥సీ॥ _౨-పున్నమ పేళ్లు, Day of full moon. నిశాకరే=చంద్రుఁడు,కలాహీనే(సతి) =ఒకకళ చేఁదక్కువైనవాఁడుగానున్నప్పుడు,సా=ఆపున్నమ,అనుమతిః॥సీ॥౧-అనుమతియనంబడుచున్నది,Moon one digit less than full.పూర్ణే(సతి)=పదాఱుకళలతోఁగూడియున్నప్పుడు,రాకా॥సీ॥౧-రాక యనఁబడుచున్నది, Moon quite full.

అమావాస్యా త్వమావస్యా దర్శ స్సూర్యేన్దుసఙ్గమః। (సా దృష్టేన్దు) స్సినీవాలీ (సా నష్టేన్దుకలా) కుహూః॥

అమావాస్యా-అమావస్యా॥సీ॥- దర్శః - సూర్యేన్దుసఙ్గమః॥పు॥౪ - అమావాస్య పేళ్లు, Day of new moon. సినీవాలీ॥సీ॥౧-దృష్టేన్దుః సా=చంద్రకళ కనఁబడినయమావాస్య పేరు. కుహూః॥సీ॥౧-నష్టేన్దుకలా సా = చంద్రకళ కనఁబడని యమావాస్య పేరు. [An eclipse.

ఉపరాగో గ్రహో (రాహుగ్రస్తే త్విన్దౌ చ పూష్ణి చ)। సోపప్లవోపరక్తౌ (ద్వౌ) వహ్న్యుత్పాత ఉపా

ఉపరాగః - గ్రహః॥పు॥_౨ - గ్రహణము పేళ్లు,

సోపప్లవః-ఉపరక్తః॥పు॥_౨-రాహుగ్రస్తే=రాహువుచేత గ్రసింపఁబడిన, ఇన్దౌ=చంద్రునికిని, పూష్ణిచ=సూర్యునికిని పేళ్లు, Eclipsed sun or moon.

అగ్న్యుత్పాతః - ఉపాహితః॥పు॥ _౨-ధూమ

హితః॥ ౧౧౭॥	కేతువుపేళ్లు, A meteor or comet.
(ఏకయోక్త్యా) పుష్పవన్తౌ(దివాకరనిశాకరౌ)।	పుష్పవన్తౌ॥ త్॥(ప) పుష్పదన్తౌ॥ అ, పు॥ ద్వి॥ ౧ - ఏకయాఉక్త్యా = ఒకమాటచేత; దివాకర నిశాకరౌ=సూర్యచంద్రులపేరు, Sun & moon.
(అష్టాదశ నిమేషాస్తు) కాష్ఠా	కాష్ఠా॥సీ॥౧ - అష్టాదశనిమేషాః = పదునెనిమిదిరెప్పపాట్లకాలము పేరు, Time measured by 18 twinklings.
(త్రింశత్తు తాః) కలా॥ ౧౧౮॥	కలా॥సీ॥ ౧ - తాః త్రింశత్ = అట్టికాష్ఠలు ముప్పదిగూడినకాలముపేరు, Eight seconds.
(తాస్తు త్రింశ) త్క్షణ	క్షణః॥పు॥౧ - తాః త్రింశత్ = అట్టికళలు ముప్పదిగూడినకాలముపేరు, Four minutes.
(స్తేతు) ముహూర్తో (ద్వాదశాஉస్త్రియామ్)। (తేతు త్రింశ) దహోరాత్రః	ముహూర్తః॥పు॥ ౧- తేద్వాదశ=అట్టిక్షణములు పండ్రెండు గూడిన కాలముపేరు, 48 minutes. అహోరాత్రః॥పు॥౧- తేత్రింశత్ =అట్టిముహూర్తములుముప్పదిగూడినకాలముపే,Aday and night.
పక్ష (స్తే దశ పఞ్చ చ॥ ౧౧౯॥	పక్షః॥పు॥౧- తేదశపఞ్చ చ=అట్టియహోరాత్రములుపదునేనుగూడినకాలముపేరు,A fort-night.
(పక్షౌ పూర్వాపరౌ) శుక్లకృష్ణౌ	శుక్లః॥ పు॥ ౧- కృష్ణః॥ పు॥ ౧ - వరుసగాఁ బూర్వపక్షము(light fortnight)నకును, అపర పక్షము(dark fortnight)నకును పేళ్లు.
మాసస్తు (తావుభౌ)।	మాసః॥పు॥౧ - తావుభౌ = ఆశుక్లకృష్ణపక్షములు రెండు గూడినకాలముపేరు, A month.
(ద్వౌద్వౌ మాఘాదిమాసౌ స్యా) దృతు	ఋతుః॥పు॥౧ - మాఘమాసము మొదలు రెండేసి నెలలుగూడిన కాలముపేరు, A season.
(స్తై) రయనం (త్రిభిః)॥ ౧౨౦॥	అయనమ్॥న॥ ౧- తైః త్రిభిః= అట్టిఋతువులు మూఁడుగూడిన కాలముపేరు, A half-year.
(అయనే ద్వేగతి రుదగ్దక్షిణాஉర్కస్య) వత్సరః।	వత్సరః ॥పు॥౧ - సూర్యునియుత్తరపుదిక్కున సంచారముగాను దక్షిణపుదిక్కున సంచారముగాను నుండుదక్షిణోత్తరాయణములు రెండును సంవ

త్సర మనఁబడును. ఇదియె యొకయేఁడు, A year. మాఘాది శ్రావణపర్యంతము సూర్యునియుత్తర గతి, యుత్తరాయణము, Sun's progress to the north of the equator. శ్రావణాదిమాఘపర్యంతము దక్షిణగతి, దక్షిణాయనము, Sun's progress to the south of the equator. అట్టి అయనములు రెండుగూడినకాలము సంవత్సరమనుట, A year.

(సమరాత్రిన్దివే కాలే) విషువ ద్విషువం (చ తత్)॥ ౧౨౧॥

విషువత్-విషువమ్॥న॥ ౨-సమమైన రేయుం బగలుగలకాలము-అనఁగా రాత్రియునుబగలును సమమైనకాలము పేళ్లు, Equinox.

(పుష్యయుక్తా పౌర్ణమాసీ) పౌషీ

పౌషీ॥సీ॥ ౧-పుష్యయుక్తా = పుష్యనక్షత్రముతోఁగూడిన, పౌర్ణమాసీ=పున్నమపేరు.

(మాసేతు యత్ర సా। నామ్నా స) పౌషో (మాఘాద్యాశ్చైవ మేకాదశాఽపరే)॥ ౧౨౨॥

పౌషః॥పు॥౧-ఏమాసమున నాపున్నమవచ్చునో, ఆమాసము పౌష మనంబడును. తక్కిన మాఘమాసము మొదలగుపదునొకండును నిట్లు తెలియఁదగినవి.

మార్గశీర్షే సహామార్గ ఆగ్రహాయణిక (శ్చసః)

మార్గశీర్షః-సహాః॥స్త్రీ॥-మార్గః - ఆగ్రహాయణికః॥పు॥౪ - మార్గశీర్షము పేళ్లు, December-January.

పౌషే తైష సహస్యౌ (ద్వౌ)

పౌషః-తైషః-సహస్యః॥పు॥ 3 - పుష్యమాసము పేళ్లు, January- February.

తపా మా (ఘేఽథ) ఫాల్గునే॥ (స్యా)త్తపస్యః ఫాల్గునిక

తపాః॥స్త్రీ॥-మాఘః॥పు॥౨ - మాఘమాసము పేళ్లు, February-March.

ఫాల్గునః-తపస్యః - ఫాల్గునికః ॥పు॥ 3-ఫాల్గునమాసము పేళ్లు, March-April.

(స్సాస్యా)చ్చైత్రే చైత్రికో మధుః।

చైత్రః - చైత్రికః - మధుః ॥పు॥ 3- చైత్రమాసము పేళ్లు, April-May.

వైశాఖే మాధవో రాధో

వైశాఖః-మాధవః-రాధః ॥పు॥ 3 - వైశాఖమాసము పేళ్లు, May-June.

జ్యైష్ఠే శుక్ర

శ్శుచి (స్త్వయమ్) ॥ ౧౭౪॥ ఆషాఢే

శ్రావణే (తుస్యా) న్నభా శ్శ్రావణిక (శ్చసః)। (స్యు) ర్నభస్యః ప్రౌష్ఠపద భాద్ర భాద్రపదా(స్సమాః)॥ ౧౭౫॥

(స్యా)దాశ్విన ఇషో౽ప్యాశ్వయుజో౽పి

(స్యాత్తు) కార్తికే। బాహు లోర్జః కార్తికికో

హేమన్త

శ్శిశిరో(౽స్త్రియామ్)॥

వసన్తే పుష్పసమయ స్సురభి

ర్గ్రీష్మ ఊష్మకః। నిదాఘ ఉష్ణోపగమ ఉష్ణ ఊష్మాగమ స్తపః॥ ౧౭౬॥

(స్త్రియాం) ప్రావృట్ (స్త్రియాంభూమ్ని)వర్షా (అథ)శరత్ స్త్రియామ్।

(షడమీ) ఋతవః పుంసి మార్గాదీనాం యుగైః క్రమాత్ ॥ ౧౭౭॥

సంవత్సరో వత్సరో౽బ్దో హాయనో (౽స్త్రీ)

జ్యేష్ఠః-శుక్రః॥పు॥ ౨ - జ్యేష్ఠమాసముపేళ్లు, June-July.

శుచిః-ఆషాఢః (పా) ఆశాఢః॥పు॥౨- ఆషాఢమాసముపేళ్లు, July - August.

శ్రావణః - నభాః ॥స్॥ - శ్రావణికః ॥పు॥ 3- శ్రావణమాసము పేళ్లు. August-September.

నభస్యః - ప్రౌష్ఠపదః - భాద్రః - భాద్రపదః ॥ పు॥ ౪ - భాద్రపదమాసముపేళ్లు, Sixth lunar month. September-October.

ఆశ్వినః-ఇషః- ఆశ్వయుజః ॥పు॥ 3- ఆశ్వయుజమాసముపేళ్లు, October - November.

కార్తికః-బాహులః- ఊర్జః - కార్తికికః॥ పు॥ ౪-కార్తికమాసముపేళ్లు, November-December.

హేమన్తః॥పు॥౧- హేమంతఋతువుపేరు, Winter.

శిశిరః ॥పు॥ ౧- శిశిరఋతువు, Cold season.

వసన్తః - పుష్పసమయః - సురభిః ॥ పు ॥ 3- వసంతఋతువుపేళ్లు, Spring.

గ్రీష్మః - ఊష్మకః -నిదాఘః - ఉష్ణోపగమః- ఉష్ణః - ఊష్మాగమః - తపః ॥పు॥ ౭-గ్రీష్మఋతువుపేళ్లు, Hot Season.

ప్రావృట్॥ష్,సీ॥-వర్షాః॥ఆ,సీ,బ॥౨-వర్షఋతువుపేళ్లు,Rainy Season.[Autumn or sultry season.

శరత్॥ద్॥(ప)శరదా ॥సీ॥౧- శరదృతువుపేరు,

ఋతుః ॥పు॥ ౧- షడమీ=ఈయాఱుఋతువులు,మార్గాదీనాంయుగైః క్రమాత్ = మార్గశీర్షము మొదలైన పండ్రెండునెలలలో వరుసగా రెండేసినెలలచేత నేర్పడుచున్నవి, Seasons.

సంవత్సరః-వత్సరః-అబ్దః ॥పు॥- హాయనః॥పు॥- శరత్ ॥ద్॥- సమాః ॥ఆ,బ॥ (ప) సమా ॥సీ॥౬-

శరత్సమాః ।
(మాసేన స్యా ద
హోరాత్రః పైత్రో
వర్షేణ దైవతః)॥ ౧౭౯
[దివ్యై ర్వర్షసహస్రై
ర్ద్వాదశభి ర్దైవతం యు
గమ్॥]

సంవత్సరము పేళ్లు, A year.

మనుష్యుల యొకమాసముచేత పితృదేవతల కు నొకయహోరాత్రము, A patriarchal day. అందు శుక్లపక్షము పగలు, కృష్ణపక్షము రాత్రి. మనుష్యుల యొక సంవత్సరము దేవతలకు నొక యహోరాత్రము. అందు నుత్తరాయణము పగలు, దక్షిణాయనము రాత్రి. అట్టిమున్నూటఱు వది యహోరాత్రములు దేవతల కొకసంవత్స రము. అట్టిపండ్రెండువేలసంవత్సరములు దేవత లకు నొకయుగము. దేవసంబంధమైన రెండువేల యుగములు బ్రహ్మకు నొకయహోరాత్రము.

దైవే యుగసహస్రే
ద్వే బ్రాహ్మః
కల్పౌతు (తౌనృణామ్)॥

తౌ= ఆయహోరాత్రములు,నృణామ్= మను ష్యులకు, కల్పౌ= రెండుకల్పములు. అందుఁ బగ లుదయకల్పము, రాత్రి క్షయకల్పము.

మన్వన్తరం (తు ది
వ్యానాం యుగానామే
కసప్తతిః)॥ ౧౩౦॥

మన్వన్తరమ్ ॥న॥౧- దివ్యానాంయుగానామ్= దేవయుగములయొక్క, ఏకసప్తతిః = డెబ్బదియొ కటి గూడినకాలము పేరు.

సంవర్తః ప్రలయః క
ల్పః క్షయః కల్పాన్త
(ఇత్యపి)।(అస్త్రీ)పఙ్కం
(పుమాన్) పాప్మా పాప
కిల్బిష కల్మషమ్॥౧౩౧॥
కలుషం వృజినై నోఽ
ఘ మంహో దురిత దు
ష్కృతమ్ । (స్యా)ద్ధర్మ
(మస్త్రియాం)పుణ్యశ్రే
యసీ సుకృతం వృషః ॥
ముత్ప్రీతిః ప్రమదో
హర్షః ప్రమోదామో

సంవర్తః - ప్రలయః - కల్పః-క్షయః- కల్పా న్తః॥పు॥౫ - ప్రళయకాలము పేళ్లు, Destruction of the world.

పఙ్కమ్ ॥పు॥-పాప్మా ॥న్, పు॥- పాపమ్-కిల్బి షమ్-కల్మషమ్ - కలుషమ్ - వృజినమ్-ఏనః ॥స్॥- అఘమ్-అంహః ॥స్॥- దురితమ్- దుష్కృతమ్॥న॥ ౧౨-పాపము పేళ్లు, Sin.

ధర్మమ్॥పు॥-పుణ్యమ్- శ్రేయః॥స్॥- సుకృతమ్॥ న॥- వృషః ॥పు॥ ౫- పుణ్యము పేళ్లు, Virtue or moral merit.

ముత్ ॥ద్॥- ప్రీతిః ॥సీ॥ - ప్రమదః - హర్షః- ప్రమోదః-ఆమోదః-సమ్మదః- ఆనన్దథుః - ఆనన్దః॥

ద సమ్మదాః । (స్యా)
దానన్దథు రానన్ద శ్శర్మ
శాత సుఖానిచ॥ ౧౩౩॥
శ్వశ్శ్రేయసం శివం భ
ద్రం కల్యాణం మఙ్గళం
శుభమ్ । భావుకం భవి
కం భవ్యం కుశలం క్షే
మ (మస్త్రియామ్) ॥
౧౩౪॥ శస్తం చా
(థ త్రిషు ద్రవ్యే పాప
పుణ్య సుఖాదిచ)।
మతల్లికా మచర్చికా
ప్రకాణ్డ ముద్ఘ తల్లజౌ॥
(ప్రశస్తవాచకా న్య
మూ)న్యయ (శ్శుభావ
హోవిధిః)। దైవం దిష్టం
భాగధేయం భాగ్యం
(స్త్రీ)నియతి ర్విధిః॥
హేతు(ర్నా) కారణం
బీజం నిదానం త్వాది
కారణమ్ । క్షేత్రజ్ఞ ఆ
త్మా పురుషః ప్రధానం
ప్రకృతిః (స్త్రియామ్)॥
౧౩౫॥
(విశేషఃకాలి) కోఽవ
స్థా(గుణా) స్సత్త్వం రజ
స్తమః। జను ర్జనన జన్మా
ని జని రుత్పత్తి రుద్భవః॥
౧౩౬॥

పు॥-శర్మ॥న॥-శాతమ్ (పా) సాతమ్ - సుఖమ్॥న॥ ౧౨-సంతోషముపేళ్లు, Joy, or pleasure.

శ్వశ్శ్రేయసమ్- శివమ్- భద్రమ్- కల్యాణమ్- మఙ్గళమ్- శుభమ్- భావుకమ్ - భవికమ్-భవ్యమ్- కుశలమ్॥న॥- క్షేమమ్ ॥పు॥- శస్తమ్ ॥న॥ ౧౨-శుభముపేళ్లు, Happiness, happy or right.

ఈశబ్దములలో పాపపుణ్యశబ్దములు రెండును సుఖశబ్దము మొదలయినపదుమూఁడుశబ్దములును ద్రవ్యవాచకములైనపుడు మూఁడులింగములయందు వర్తించును.

మతల్లికా - మచర్చికా॥స్త్రీ॥-ప్రకాణ్డమ్ ॥న॥- ఉద్ఘః - తల్లజః ॥ పు ॥ ౫ - శ్రేష్ఠవాచకములు, Excellent ones. అయః॥ పు॥ ౧-శుభమును జేయు సత్కర్మముపేరు, Good fortune.

దైవమ్- దిష్టమ్- భాగధేయమ్- భాగ్యమ్ ॥న॥ నియతిః॥స్త్రీ॥- విధిః ॥పు॥౬- పూర్వకృతమైనశుభాశుభకర్మముపేళ్లు, Destiny, or luck.

హేతుః॥పు॥- కారణమ్- బీజమ్ ॥న॥ ౩-కారణముపేళ్లు, A cause. నిదానమ్- ఆదికారణమ్ ॥న॥ ౨ - మొదటికారణముపేళ్లు, A primary cause. క్షేత్రజ్ఞః- ఆత్మా॥న॥- పురుషః ॥పు॥ ౩- జీవునిపేళ్లు, The Soul. ప్రధానమ్ ॥న॥- ప్రకృతిః ॥స్త్రీ॥ ౨-ప్రకృతిపేళ్లు, The cause of the material world.

అవస్థా ॥ స్త్రీ ॥ ౧-కాలముచేతఁజేయఁబడినయౌవనాదిరూపమైన విశేషముపేరు, State or condition. సత్త్వమ్-రజః-తమః॥న॥ న॥ ౩-ప్రకృతిగుణములు, Attributes and essential qualities of matter. జనుః॥న॥-జననమ్-జన్మ॥న॥ న॥- జనిః

ప్రాణీ తు చేతనో జన్మీ జన్తు జన్యు శరీరిణః। జాతి ర్జాతంచ సామాన్యం వ్యక్తి స్తు (పృథగాత్మికా)॥ ౧౩౯॥ చిత్తన్తు చేతో హృదయం స్వాన్తం హృన్మానసం మనః॥

॥సీ॥ (వ) ॥పు॥- ఉత్పత్తిః॥ సీ॥- ఉద్భవః॥పు॥ ౬- పుట్టుకపేళ్లు, Birth or production.

ప్రాణీ॥న్॥-చేతనః-జన్మీ॥న్॥- జన్తుః-జన్యుః-శరీరీ॥న్॥పు॥౬- మనుష్యులు మొదలుగాఁగలప్రాణులపేళ్లు, An animal or sentient being. జాతిః॥ సీ॥- జాతమ్-సామాన్యమ్॥ న॥ ౩-ఘటత్వాదిజాతిపేళ్లు, Kind or sort. వ్యక్తిః॥సీ॥౧-పృథగాత్మికా=జాతికి నాశ్రయమైన ఘటాదివ్యక్తిపేరు, Individuality. చిత్తమ్-చేతః॥స్॥ - హృదయమ్-స్వాన్తమ్-హృత్॥ద్॥ - మానసమ్-మనః ॥స్॥ న॥ ౭-మనస్సుపేళ్లు, The mind; or faculty of reason.

ఇతి కాలవర్గః.

కాలముతోఁ జేరిన పదసమూహము ముగిసెను.

బుద్ధి ర్మనీషా ధిషణా ధీః ప్రజ్ఞా శేముషీ మతిః॥ ప్రేక్షోపలబ్ధి శ్చిత్సంవి త్ప్రతిప జ్జ్ఞప్తి చేతనాః। ధీ(ర్ధారణావతీ మేధా) సంకల్పః (కర్మ మానసమ్)॥ ౧౪౧॥

బుద్ధిః-మనీషా-ధిషణా-ధీః- ప్రజ్ఞా - శేముషీ-మతిః- ప్రేక్షా-ఉపలబ్ధిః-చిత్-సంవిత్ - ప్రతిపత్॥ద్॥-జ్ఞప్తిః- చేతనా॥సీ॥ ౧౪- బుద్ధిపేళ్లు, Understanding or intellect. మేధా॥సీ॥౧-ధారణావతీ=ధారణాశక్తిగల,ధీః=బుద్ధి, Retentive intellect; A comprehensive mind. సంకల్పః॥పు॥-మానసంకర్మ=మనోవ్యాపారము, A resolve.[అవధానం,సమాధానం,ప్రణిధానం,(తథైవచ)-సమాధానముపేళ్లు

చిత్తాభోగో మనస్కార శ్చర్చా సఙ్ఖ్యా విచారణా। అధ్యాహార స్తర్క ఊహో విచికిత్సా తు సంశయః॥ ౧౪౨॥ సన్దేహ ద్వాపరౌ చాథ

చిత్తాభోగః - మనస్కారః॥పు॥౨-మనస్సునిందుకొనియుండుటపేళ్లు, Attention of the mind to its own dealings. చర్చా- సంఖ్యా-విచారణా॥సీ॥౩-ప్రమాణముచేత నర్థము పరీక్షించుట పేళ్లు, Consideration ; exercise of judgment. అధ్యాహారః-తర్కః-ఊహః॥పు॥ ౩-తక్కువను పూరించుటకై యెక్కువపదమును దెచ్చుకొనుటకు పేళ్లు, Supplying an ellipsis; అపూర్వముగాను త్ప్రేక్షించుట పేళ్లనికొందఱు, Inferring.

విచికిత్సా॥స్త్రీ॥ - సంశయః-సందేహః - ద్వాపరః॥పు॥ ౪- సందేహము పేళ్లు, Doubt or uncertainty.

[విమర్శో భావనాచైవ వాసనా చ నిగద్యతే]

(సమౌ) నిర్ణయనిశ్చయౌ । మిథ్యాదృష్టి ర్నాస్తికతా

నిర్ణయః - నిశ్చయః ॥పు॥ ౨-నిశ్చయము పేళ్లు, Certainty, or ascertainment. మిథ్యాదృష్టిః-నాస్తికతా ॥స్త్రీ॥ ౨ - పరలోకము లేదను బుద్ధి పేళ్లు, Heresy, or heterodox.

వ్యాపాదో ద్రోహచిన్తనమ్॥౧౪౩॥

వ్యాపాదః॥పు॥- ద్రోహచిన్తనమ్॥న॥ ౨-ద్రోహము తలంచుట పేళ్లు, An injurious design.

(సమౌ) సిద్ధాన్తరాద్ధాన్తౌ

సిద్ధాన్తః - రాద్ధాన్తః॥ పు॥ ౨-సిద్ధాంతము పేళ్లు, A demonstrated truth.

భ్రాన్తి ర్మిథ్యామతి ర్భ్రమః॥

భ్రాన్తిః-మిథ్యామతిః ॥స్త్రీ॥- భ్రమః ॥ పు॥ 3- భ్రాంతి పేళ్లు, Error or mistake. Illusion.

సంవి దాగూః ప్రతిజ్ఞానం నియ మాశ్రవ సంశ్రవాః ॥౧౪౪॥ అఙ్గీకా రాభ్యుపగమ ప్రతిశ్రవ సమాధయః।

సంవిత్ ॥ద్॥-ఆగూః॥ఊ॥(ప)ఆగూః॥ర్,స్త్రీ॥- ప్రతిజ్ఞానమ్॥న॥- నియమః- ఆశ్రవః- సంశ్రవః- అఙ్గీకారః- అభ్యుపగమః- ప్రతిశ్రవః - సమాధిః॥పు॥ ౧౦- అంగీకారము పేళ్లు, An agreement. Promise. Assent.

(మోక్షేధీ) ర్జ్ఞాన

జ్ఞానమ్ ॥ న ॥ ౧-మోక్షమునందలిబుద్ధిపేరు, Knowledge which tends to the emancipation of the souls. True knowledge.

(మన్యత్ర) విజ్ఞానం శిల్పశాస్త్రయోః॥౧౪౫॥

విజ్ఞానమ్ ॥న॥౧- మోక్షముకంటె వేఱైనశిల్పచిత్రాది శాస్త్రమునందున్న బుద్ధిపేరు, Knowledge of arts.

ముక్తిః కైవల్య నిర్వాణ శ్రేయో నిశ్శ్రేయ సామృతమ్ । మోక్షోఽపవర్గోఽ

ముక్తిః॥స్త్రీ - కైవల్యమ్- నిర్వాణమ్- శ్రేయః॥స॥-నిశ్శ్రేయసమ్- అమృతమ్ ॥న॥-మోక్షః- అపవర్గః॥ పు॥౮-మోక్షముపేళ్లు, Beatitude. Absolution or that which tends to exempt the souls from further transmigration.

థాఽజ్ఞాన మవిద్యాహంమతిః స్త్రియామ్॥

అజ్ఞానమ్॥న॥-అవిద్యా - అహంమతిః ॥స్త్రీ॥ 3- అజ్ఞానముపేళ్లు, Spiritual ignorance.

రూపం శబ్దో గన్ధ రస

విషయాః - గోచరాః- ఇన్ద్రియార్థాః॥పు,బ॥3-

స్పర్శాశ్చ)విషయా (అమీ) । గోచరా ఇన్ద్రియార్థాశ్చ హృషీకం విషయీన్ద్రియమ్॥ కర్మేన్ద్రియం తు(పాయ్వాది) (మనో నేత్రాది) ధీన్ద్రియమ్॥

రూపము శబ్దము గంధము రసము స్పర్శము నను నీయయిదు విషయములపేళ్లు, Five objects of sense. హృషీకమ్-విషయి॥ న్॥-ఇన్ద్రియమ్॥న॥ 3-ఇంద్రియముపేళ్లు, An organ of sense. కర్మేన్ద్రియమ్॥న॥౧-పాయ్వాది = పాయూపస్థవాక్పాణిపాదములపేళ్లు, An organ of action. ధీన్ద్రియమ్॥ ౧ - మనోనేత్రాది=మనోనేత్రజిహ్వాఘ్రాణత్వక్ శ్రోత్రములపేరు, An intellectual organ.

తువరస్తు కషాయో (ఽస్త్రీ) మధురో లవణః కటుః॥౧౮౭॥ తిక్తో ఽమ్లశ్చ (రసాః పుంసి) (తద్వత్సు షడమీ త్రిషు)।

తువరః (పా)తూవరః- కషాయః॥పు॥ ౨-ఒగరుపేళ్లు, Astringency. మధురః॥ ౧-తియ్యఁదనముపేరు, Sweetness. లవణః॥పు॥౧-ఉప్పనపేరు, Salt taste. కటుః॥పు॥౧-కారము, Pungency. తిక్తః॥పు॥ ౧-చేదుపేరు,Bitterness. అమ్లః(ప)అంబ్లః॥పు॥౧-పుల్లనపేరు, Sourness. ఈయాఱుశబ్దములును రసవాచకములైనపుడు పుల్లింగములు. ఆరసముతోఁ గూడినవస్తువులను జెప్పునపుడు త్రిలింగకములు.

(విమర్దోత్థే) పరిమలో (గన్ధే జనమనోహరే) ॥౧౮౮॥ఆమోద (స్సోఽతినిర్హారీ)

పరిమలః ॥పు॥౧ - నానాద్రవ్యములను మెదుపుటవలనఁ బుట్టినదై జనులకు మనోహరమైయుండుగన్ధముపేరు, A pleasing scent. ఆమోదః॥పు॥ ౧-మిక్కిలిదూరముగా వ్యాపించునట్టి యాపరిమళముపేరు, A delightful and strong smell.

(వాచ్యలిఙ్గత్వ మాగుణాత్)।

ఇదిమొదలు'గుణేశుక్లాదయః' అనుచోఁగల శుక్లశుభ్రాది శబ్దములవఱకుఁగలశబ్దములు విశేష్యముయొక్క లింగమును బొందునవి.

సమాకర్షీ తు నిర్హారీ సురభి ర్ఘ్రాణతర్పణః ॥ ఇష్టగన్ధ స్సుగన్ధి స్స్యా దామోదీ ముఖవాసనః॥పూతిగన్ధిస్తు దుర్గన్ధో

సమాకర్షీ ॥న్॥-నిర్హారీ॥న్॥ ౨-దూరముగా వ్యాపించు గంధముగల వస్తువుపేరు, A scent spreading far. సురభిః-ఘ్రాణతర్పణః-ఇష్టగన్ధః - సుగన్ధిః॥ ౪- మంచిగంధముగల వస్తువుపేళ్లు, A fragrant substance. ఆమోదీ॥న్॥ - ముఖవాసనః॥

విస్రం స్యా దామగన్ధి (యత్)॥ ౧౫౧॥

౨-కర్పూరము మొదలయిన ముఖవాసనద్రవ్యము పేళ్లు, A perfume for the mouth. పూతిగన్ధిః - దుర్గన్ధః॥ ౨ - దుర్గంధముగల వస్తువుపేళ్లు, An ill-smelling substance. విస్రమ్- ఆమగన్ధి॥న్॥ ౨- అపక్వమైనమాంసాదులవంటిగంధముగలవస్తువుపేళ్లు, Smell of raw meat.

శుక్ల శుభ్ర శుచి శ్వేత విశద శ్యేతపాణ్డరాః। అవదాత స్సితో గౌరో వలక్షో ధవలోఽర్జునః॥

శుక్లః-శుభ్రః- శుచిః- శ్వేతః- విశదః- శ్యేతః-పాణ్డరః- అవదాతః- సితః- గౌరః- వలక్షః (పా)అవలక్షః-ధవలః-అర్జునః ॥ ౧౩- తెలుపువర్ణము పేళ్లు, White.

హరిణః పాణ్డురః పాణ్డు (రీషత్పాణ్డుస్తు)ధూసరః

హరిణః-పాణ్డురః-పాణ్డుః॥౩- తెలుపు పచ్చన కలిసినవర్ణముపేళ్లు, Yellowish white. ధూసరః॥౧-ఈషత్పాణ్డుః=ఇంచుక తెలుపువన్నె [పేరు,Grey.

కృష్ణే నీలాసిత శ్యామ కాల శ్యామల మేచకాః॥ ౧౫౩॥

కృష్ణః- నీలః- అసితః- శ్యామః-కాలః- శ్యామలః- మేచకః॥౭- నలుపువర్ణముపేళ్లు, Black, or dark blue.

పీతో గౌరో హరిద్రాభః పాలాశో హరితో హరిత్।

పీతః-గౌరః-హరిద్రాభః ॥౩- పసుపువన్నెపేళ్లు, Yellow. పాలాశః (పా) పలాశః-హరితః- హరిత్॥ ౩-ఆకుపచ్చవర్ణముపేళ్లు, Green.

లోహితో రోహితో రక్త శ్శోణః (కోకనదచ్ఛవిః) ॥ ౧౫౪॥

లోహితః-రోహితః-రక్తః॥ ౩- ఎఱుపువన్నెపేళ్లు, Red. శోణః॥౧- కోకనదచ్ఛవిః = ఎఱ్ఱకలువవంటికాంతిగలయెఱుపువర్ణముపేరు, Crimson.

(అవ్యక్తరాగ) స్త్వరుణ

అరుణః॥౧-వ్యక్తముగానియెఱుపుపేరు, Dark red.

(శ్వేతరక్తస్తు)పాటలః।[తామ్రో విపీతరక్త స్తు పిఞ్జరః పరికీర్తితః॥] శ్యావ(స్స్యా) త్కపిశో

పాటలః॥ ౧ - తెలుపునెఱుపుఁగూడిన వర్ణముపేరు, Pale red. [తామ్రః-విపీతరక్తః-పిఞ్జరః ॥ ౩- పసుపు నెఱుపుకలిసినవర్ణముపేళ్లు.] శ్యావః - కపిశః॥౨-మర్కటవర్ణమువంటివర్ణముపేళ్లు, Brown.

ధూమ్ర ధూమలౌ కృష్ణలోహితే॥ ౧౫౫॥

ధూమ్రః- ధూమలః- కృష్ణలోహితః ॥౩-నలుపును నెఱుపును గలిసిన వర్ణము పేళ్లు, Purple.

కడారః కపిలః పిఙ్గ పిశఙ్గౌ కద్రు పిఙ్గలౌ।

కడారః-కపిలః-పిఙ్గః-పిశఙ్గః-కద్రుః- పిఙ్గలః॥ ౬- గోరోచనవర్ణమువంటివర్ణముపేళ్లు, Tawny.

చిత్రం కిర్మీర కల్మాష శబలైతాశ్చ కర్బురే॥ (గుణే శుక్లాదయః పుంసి) (గుణిలిఙ్గాస్తు తద్వతి)।

చిత్రః- కిర్మీరః- కల్మాషః- శబలః- ఏతః- కర్బురః॥ ౬- నానావర్ణములపేళ్లు, Variegated.

శుక్లశబ్దము మొదలుకొని కర్బురశబ్దమువఱకుఁ గల- ౫౮- శబ్దములును వర్ణవాచకములైనప్పుడు పుల్లింగములు. వర్ణము గలవస్తువును జెప్పునపుడు విశేష్యముయొక్క లింగముగలవి.

ఇతి ధీవర్గః.

బుద్ధితోఁజేరినపదసమూహము ముగిసెను.

బ్రాహ్మీతు భారతీ భాషా గీర్వాగ్వాణీ సరస్వతీ॥ ౧౫౭॥ వ్యాహార ఉక్తిర్లపితం భాషితం వచనం వచః।

బ్రాహ్మీ-భారతీ - భాషా-గీః ॥ర్॥-వాక్॥ చ్॥-వాణీ-సరస్వతీ॥స్త్రీ॥- వ్యాహారః॥ పు॥- ఉక్తిః॥స్త్రీ॥-లపితమ్-భాషితమ్-వచనమ్-వచః॥ స్॥ న॥ ౧౩-వాక్కుపేళ్లు. ఇందులో మొదటియేడు సరస్వతీదేవికిని పేళ్లు, Speech ; Goddess of speech.

అపభ్రంశో౽పశబ్ద (స్స్యాత్) (శాస్త్రే) శబ్దస్తు (వాచకః) ॥ ౧౫౮॥

అపభ్రంశః-అపశబ్దః॥పు॥౨- అపశబ్దముపేళ్లు, Ugrammatical word or language.

శబ్దః॥పు॥౧- వ్యాకరణాదిశాస్త్రములం దర్థవాచకముగా వ్యవహరింపఁబడుసుశబ్దము పేరు, A word.

(తిఙ్సుబన్తచయో) వాక్యం (క్రియా వా కారకాన్వితా)

వాక్యమ్॥న॥౧-తిఙన్తమనఁగాఁ క్రియ,సుబన్తమనఁగా శబ్దము,కాన నివి సంబంధించినయర్థముగల పదసమూహము వాక్యమనంబడును, Sentence. ద్వితీయాదికారకములతోఁ గూడియున్న క్రియయైనను వాక్యమనంబడును॥ ఉదా॥ ఘటమానయ.

శ్రుతిః(స్త్రీ) వేద ఆమ్నాయస్త్రయీ ధర్మస్తు (తద్విధిః) ॥ ౧౫౯॥

శ్రుతిః॥స్త్రీ॥-వేదః-ఆమ్నాయః॥ పు॥౩- వేదముపేళ్లు, Holy writ. త్రయీధర్మః॥పు॥౧- తద్విధిః= ఆవేదమునందుఁ జెప్పఁబడియున్న యజ్ఞాదివిధులపేరు, Duty enjoined by *Vedas*.

(స్త్రియా)మృక్సామయజుషీ (ఇతి వేదా

ఋక్॥చ్,స్త్రీ॥-సామ॥న్॥-యజుః॥ స్॥న॥౩- వరుసగా ఋక్సామయజుర్వేదములపేళ్లు.

స్త్రయ) స్త్రయీ। (శిక్షేత్యాదిశ్రుతే)రఙ్గ

త్రయీ॥ స్త్రీ॥ ౧-మూఁడువేదములసమూహము. [శిక్షా వ్యాకరణం ఛన్దో నిరుక్తం జ్యోతిషం తథా। కల్పశ్చేతి షడఙ్గాని వేదస్యాహు ర్మనీషిణః॥] శిక్షా, Pronunciation. వ్యాకరణమ్, Grammar. ఛన్దః॥ స్,న॥, Prosody. నిరుక్తమ్, Explanation of obscure terms. జ్యోతిషమ్, Astronomy. కల్పః, Religious rites. ఈయాఱును వేదాంగములు.

మోఙ్కార ప్రణవౌ (సమౌ)॥ ౧౬౦॥

ఓంకారః- ప్రణవః॥ పు॥.౨- ప్రణవముపేళ్లు.

ఇతిహాసః పురావృత్త (ముదాత్తాద్యా స్త్రయ) స్స్వరాః।

ఇతిహాసః॥ పు॥-పురావృత్తమ్॥ న॥ ౨-భారతము మొదలయినయితిహాసములపేళ్లు, Heroic history.

స్వరాః॥ పు, బ॥ ౧-ఉదాత్తాద్యాః=ఉదాత్తానుదాత్తస్వరితములపేరు, Acute, grave or circumflex accents.

ఆన్వీక్షికీ దణ్డనీతి (స్తర్కవిద్యార్థశాస్త్రయోః) ౧౬౧॥

ఆన్వీక్షికీ॥ స్త్రీ॥ ౧-గౌతమాదిప్రణీతమైనతర్కశాస్త్రమునకును (Logic), దణ్డనీతిః॥ స్త్రీ॥ ౧-చాణక్యాదిప్రణీతమైననీతిశాస్త్రమునకును (Politics) పేరు.

ఆఖ్యాయికోపలబ్ధార్థా

ఆఖ్యాయికా-ఉపలబ్ధార్థా॥ స్త్రీ॥ ౨-ఎఱుఁగఁబడినయర్థముఅనఁగాసత్యమైన విషయముగలిగినహర్షచరితమువంటికృతిపేళ్లు, A true or probable story.

పురాణం పఞ్చలక్షణమ్॥ [సర్గశ్చ ప్రతిసర్గశ్చ వంశో మన్వన్తరాణిచ। వంశానుచరితంచేతి లక్షణానాంతు పఞ్చకమ్]

పురాణమ్- పఞ్చలక్షణమ్॥ న॥ ౨- సర్గము, ప్రతిసర్గము, వంశము, మన్వంతరము, వంశానుచరితము అనెడి పంచలక్షణములతోఁ గూడిన మాత్స్యాదిపురాణముల పేళ్లు, Theogony under five heads : the creation ; the destruction and renovation of worlds ; genealogy of gods and heroes; the reigns of *Manus* ; and the transactions of their descendants.

ప్రబన్ధకల్పనా కథా

ప్రబన్ధకల్పనా - కథా॥ స్త్రీ॥ ౨ - ఇంచుకసత్యమైనయర్థముగల కాదంబర్యాదిరచనలపేళ్లు, A feigned story.

ప్రవహ్లికా ప్రహే

ప్రవహ్లికా - ప్రహేలికా॥ స్త్రీ॥ ౨- గూఢార్థ

లికా॥ ౧౬-౨॥	ముగల ప్రబన్ధముపేళ్లు, A riddle.
స్మృతిస్తు ధర్మసంహితా	స్మృతిః-ధర్మసంహితా॥ స్త్రీ॥ ౨-మానవాదిధర్మశాస్త్రములపేళ్లు, A code of laws.
సమాహృతిస్తు సఙ్గ్రహః।	సమాహృతిః॥ స్త్రీ॥ -సంగ్రహః॥ పు॥ ౨-అనేకస్థలములయందుండు నర్థములనొకటిగాఁ గూర్చిన గ్రంథము, A compilation and abridgment.
సమస్యా తు సమాసార్థా	సమస్యా-సమాసార్థా॥ స్త్రీ॥ ౨-కవిశక్తిపరిజ్ఞానార్థమై యియ్యంబడుపద్యాంశముపేళ్లు, A part of a stanza. [పేళ్లు, A rumour.
కింవదన్తీ జనశ్రుతిః॥	కింవదన్తీ-జనశ్రుతిః ॥స్త్రీ॥౨- లోకప్రవాదము
వార్తాప్రవృత్తిర్వృత్తాన్త ఉదన్తస్స్యాదథాహ్వయః। ఆఖ్యాఽహ్వే అభిధానంచ నామధేయంచ నామచ॥	వార్తా-ప్రవృత్తిః॥ స్త్రీ॥- వృత్తాన్తః- ఉదన్తః॥ పు॥ ౪-వృత్తాంతముపేళ్లు, Tidings. News. ఆహ్వయః॥ పు॥ -ఆఖ్యా- ఆహ్వా॥ స్త్రీ॥ -అభిధానమ్-నామధేయమ్-నామ॥ న్॥న॥ ౬-నామధేయముపేళ్లు, A name or appellation.
హూతి రాకారణాఽహ్వానం	హూతిః-ఆకారణా॥ స్త్రీ॥ -ఆహ్వానమ్ ॥ న॥ ౩-పిలుచుటపేళ్లు, A call or summons.
సంహూతి (ర్బహుభిః కృతా)	సంహూతిః॥స్త్రీ॥౧-బహుభిఃకృతా=పెక్కండ్రు చేరి పిలుచుటపేరు, Clamour; or Citation by many at once.
వివాదో వ్యవహార (స్స్యాత్)	వివాదః- వ్యవహారః॥ పు॥ ౨- తగవుపేళ్లు, A contest or law suit.
దుపన్యాసస్తు వాఙ్ముఖమ్॥ ౧౬-౫॥	ఉపన్యాసః॥పు॥ -వాఙ్ముఖమ్॥ న॥ -౨-వాక్యారంభముపేళ్లు, The exordium.
ఉపోద్ఘాత ఉదాహారః	ఉపోద్ఘాతః- ఉదాహారః॥ పు॥ (ప) ఉదాహరణమ్ ॥ ౨- ఉదాహరించుట పేళ్లు, An example; Introduction; Preface. [An oath.
శపనంశపథఃపుమాన్,	శపనమ్॥న॥-శపథః॥ పు॥ -౨-ఒట్టుపెట్టుకొనుట,
ప్రశ్నోఽనుయోగః	ప్రశ్నః-అనుయోగః॥ పు ॥ -పృచ్ఛా ॥ స్త్రీ॥ ౩-

పృచ్ఛాచ	అడుగుటపేళ్లు, A question.
ప్రతివాక్యోత్తరే (స మే) ॥ ౧౬౬॥	ప్రతివాక్యమ్-ఉత్తరమ్॥ న ॥౨ - ఉత్తరమిచ్చుటపేళ్లు, An answer.
మిథ్యాభియోగోఽభ్యాఖ్యాన	మిథ్యాభియోగః॥పు॥-అభ్యాఖ్యానమ్॥ న॥ ౨-లేనిదానినాక్షేపించుట, A groundless demand.
(మథ) మిథ్యాభిశంసనమ్। అభిశాపః	మిథ్యాభిశంసనమ్॥న॥-అభిశాపః॥ పు॥ ౨-లేనిదోషమునుపైఁబెట్టుటపేళ్లు, A false accusation.
ప్రణాదస్తు(శబ్దస్స్యాదనురాగజః) ॥ ౧౬౭॥	ప్రణాదః॥ పు ॥ ౧ - అనురాగజః = అనురాగమువలనఁబుట్టిన, శబ్దః = శబ్దముపేరు, A sound indicating affection.
యశః కీర్తి స్సమజ్ఞాచ	యశః॥స్,న॥-కీర్తిః- సమజ్ఞా (పా) సమాఖ్యా॥సీ॥౩- కీర్తిపేళ్లు, Fame, reputation.
స్తవః స్తోత్రం స్తుతి ర్నుతిః।	స్తవః॥ పు॥- స్తోత్రమ్॥ న॥- స్తుతిః-నుతిః॥సీ॥ ౪-స్తోత్రముపేళ్లు, Praise.
ఆమ్రేడితం (ద్విస్త్రిరుక్త)	ఆమ్రేడితమ్॥న॥౧-ద్విః త్రిః ఉక్తమ్=(హర్షాదులచేత) రెండుమూఁడుమాఱులు పలుకఁబడిన శబ్దము పేరు, Repetition.
ముచ్చైర్ఘుష్టం తు ఘోషణా॥ ౧౬౮॥	ఉచ్చైర్ఘుష్టమ్॥న॥- ఘోషణా॥ సీ॥ ౨- గట్టిగాఁబలుకుట పేళ్లు, Making a loud noise.
కాకుః (స్త్రియాం వికారో య శ్శోకభీత్యాదిభి ర్ధ్వనేః)।	కాకుః॥ సీ॥౧-శోకభీత్యాదిభిః ధ్వనేః వికారః= శోకభయాదులచేత నయినధ్వనియొక్క వికారముపేరు, Change of voice in grief, fear &c.
అవర్ణాక్షేప నిర్వాద పరీవా దాపవాద (వత్) ॥౧౬౯॥ఉపక్రోశో జుగుప్సాచ కుత్సా నిన్దాచ గర్హణే।	అవర్ణః - ఆక్షేపః - నిర్వాదః - పరీవాదః-(పా) పరివాదః- అపవాదః- ఉపక్రోశః॥ పు॥- జుగుప్సా-కుత్సా-నిన్దా॥ సీ॥-గర్హణమ్॥ న ॥ ౧౦ - నిందపేళ్లు, Censure, blame, or contempt.
పారుష్య మతివాద (స్స్యాత్)	పారుష్యమ్ ॥న॥-అతివాదః ॥పు॥ ౨- అప్రియముగాఁబలుకుట పేళ్లు, Opprobrious speech.

భర్త్సనం (త్వపకారగీః)॥ ౧౭౦॥	భర్త్సనమ్ ॥న॥౧-అపకారగీః=పరునికి భయమును బుట్టించు నపకారవాక్యము పేరు, Menace.
(యస్సనిన్ద ఉపాలమ్భ స్తత్ర స్యా) త్పరిభాషణమ్।	పరిభాషణమ్॥న॥౧-నిందతోఁ గూడిన యుపాలంభము పేరు. ఉపాలంభమనఁగా ఎత్తిపొడుచుట, మర్మములు దూఱనాడుట, Reproof attended with insult or disparagement.
(తత్ర)త్వాక్షారణా (యస్స్యా దాక్రోశో మైథునం ప్రతి)॥ ౧౭౧॥	ఆక్షారణా॥ స్త్రీ॥ (ప) ఆక్షారణమ్॥న॥౧- మైథునం ప్రతి యః ఆక్రోశః తత్స్యాత్ =పరస్త్రీపురుషసంయోగనిమిత్తమువలనఁ గలుగునింద పేరు, A calumnious accusation of adultery.
(స్యా)దాభాషణ మాలాపః	ఆభాషణమ్॥న॥ - ఆలాపః॥పు॥ ౨ - గమనాగమనాది సమయమునందలి మంచిమాటపేళ్లు, Speaking of; addressing.
ప్రలాపోఽనర్థకంవచః।	ప్రలాపః॥పు॥౧ - అనర్థకంవచః = అప్రయోజకమైనమాటపేరు, Incoherent speech.
అనులాపో (ముహుర్భాషా)	అనులాపః ॥పు॥౧ - ముహుర్భాషా=పలుమాఱుపలుకుటపేరు, Repetition, tautology.
విలాపః పరిదేవనమ్॥ ౧౭౨॥	విలాపః ॥పు॥ - పరిదేవనమ్ ॥న॥ ౨-దుఃఖముతోడిమాటపేళ్లు, Lamentation.
విప్రలాపో (విరోధోక్తి)	విప్రలాపః॥పు॥ ౧–విరోధముగఁబలుకుటపేరు. Quarrel, or mutual contradiction.
స్సంలాపో (భాషణం మిథః)।	సంలాపః (పా) సల్లాపః॥పు॥౧ - ప్రీతిచేతఁబరస్పరము సంభాషించుట పేరు, Conversation.
సుప్రలాప స్సువచన	సుప్రలాపః॥పు॥ - సువచనమ్॥ న॥౨- పరిశుద్ధమైనమాటపేరు, Elegant discourse.
మపలాపస్తు నిహ్నవః॥	అపలాపః-నిహ్నవః॥పు॥౨- మోసపుచ్చుమాట, Denial, or concealment of knowledge.
సందేశవా గ్వాచికం స్యాత్	సందేశవాక్ ॥చ్,స్త్రీ॥- వాచికమ్ ॥న॥ ౨-చెప్పి పంపుమాట పేళ్లు, A verbal message.
(వాగ్భేదాస్తు త్రిషూత్తరే)।	రుశతీశబ్దము మొదలు సమ్యక్శబ్దమువఱకు వాగ్విశేషములు॥ త్రి॥

రుశతీ (వా గకల్యాణీ స్యా) త్కల్యా తు (శుభాత్మికా)॥ ౧౭౪॥ (అత్యర్థమధురం) సాన్త్వం సంగతం హృదయంగమమ్।నిష్ఠురం పరుషం గ్రామ్య మశ్లీలం సూనృతం (ప్రియే॥ ౧౭౫॥ సత్యేఽథ) సఙ్కుల క్లిష్టే(పరస్పరపరాహతే)। (లుప్తవర్ణపదం)గ్రస్తం నిరస్తం (త్వరితోదితమ్) ॥ ౧౭౬॥

రుశతీ-(పా) ఉషతీ॥సీ॥ ౧- అకల్యాణీ=అశుభమైనవాక్కు, Unauspicious discourse. కల్యా॥ ౧ - శుభాత్మికా=శుభమైనవాక్కు, Auspicious discourse. సాన్త్వమ్॥ ౧ అత్యర్థమధురమ్=మిక్కిలిప్రియమైనవాక్యము,Sweet& conciliating. సంగతమ్-హృదయంగమమ్॥న॥ ౨-మనస్సునకు సరిపోయినవాక్యము, Apposite & proper. నిష్ఠురమ్-పరుషమ్॥న॥ ౨-కఠినమైనమాట, Harsh. గ్రామ్యమ్-అశ్లీలమ్॥ ౨ - పామరజనవాక్యము, Vulgar,coarse.సూనృతమ్॥౧-ప్రియే సత్యే=ప్రియమును సత్యమునైన వాక్యము, Pleasing & true. సఙ్కులమ్-క్లిష్టమ్॥ ౨ - పరస్పరపరాహతే=పూర్వోత్తరవిరుద్ధ మైనవాక్యము, Inconsistent. గ్రస్తమ్॥ ౧-లుప్తవర్ణపదమ్ = అశక్త్యాదులచేత వర్ణముగాని పదముగాని లోపించినవాక్యము, Imperfectly pronounced. నిరస్తమ్॥౧-త్వరితోదితమ్=త్వరచేతఁ బుట్టినవాక్కు, spoken fast.

అమ్బూకృతం (సనిష్ఠీవ)మబద్ధం స్యా దనర్థకమ్ । అనక్షర మవాచ్యం స్యా దాహతంతు మృషార్థకమ్॥ ౧౭౭॥ (అథ)మ్లిష్ట మవిస్పష్టంవితథం(త్వనృతం వచః)। [సోల్లుణ్ఠనంతు సోత్ప్రాసం మణితం రతికూజితమ్।] సత్యం తథ్యమృతం సమ్య (గమూని త్రిషు తద్వతి) ॥౧౭౮॥

అమ్బూకృతమ్॥౧-సనిష్ఠీవమ్=తుంపురులతోఁ గూడినవాక్యము, Sputtered. అబద్ధమ్- అనర్థకమ్॥ ౨-పొసగనిమాట, Unmeaning discourse,. అనక్షరమ్ - అవాచ్యమ్॥ ౨ - ఉచ్చరింపరానితిట్టు, unfit to be uttered. ఆహతమ్-మృషార్థకమ్॥ ౨-మిక్కిలియు నసంభావితమైనయర్థముగల మాట, An assertion of impossibility.మ్లిష్టమ్-అవిస్పష్టమ్॥ ౨-అర్థము తెలియరానిమాట, An indistinct speech. వితథమ్॥ ౧-అనృతమ్వచః=అసత్యవాక్కు, Falsehood. సత్యమ్ - తథ్యమ్-ఋతమ్-సమ్యక్ ॥ చ్॥ ౪-సత్యవాక్కు, Truth. ఈ సత్యాది శబ్దములు నాలుగును సత్యవాక్కు

గల వస్తువును జెప్పునపుడు॥ త్రి॥
వాక్కుతోఁజేరినపదసమూహము ముగిసెను.

ఇతి వాగ్వర్గః.

శబ్దే నినాద నినద ధ్వని ధ్వానరవస్వనాః। స్వాన నిర్ఘోష నిర్హ్రాద నాదని స్వాననిస్వనాః॥ ఆరవా రావ సంరావ విరావా

శబ్దః-నినాదః - నినదః-ధ్వనిః - ధ్వానః - రవః- స్వనః - స్వానః - నిర్ఘోషః - నిర్హ్రాదః - నాదః-నిస్వానః-నిస్వనః-ఆరవః - ఆరావః - సంరావః - విరావః॥ పు॥ ౧౭-మ్రోఁతపేళ్లు, Sound.

(అథ) మర్మరః। (స్వనితే వస్త్ర పర్ణానాం)(భూషణానాంతు) శిఞ్జితమ్॥

మర్మరః ॥పు॥ ౧ - వస్త్రపర్ణానామ్ స్వనితే= కోకలు ఆకులు వీనిమ్రోఁత, Rustling. శిఞ్జితమ్ ॥న॥ (పా) శింజా ॥సీ॥ ౧-భూషణములధ్వని, The tinkling of ornaments.

నిక్వాణో నిక్వణః క్వాణః క్వణః క్వణన (మిత్యపి)।
వీణాయాః క్వణ తేః ప్రాదేః ప్రక్వాణప్రక్వణాదయః॥ ౧౮౧॥
The sound of a lute.

నిక్వాణః- నిక్వణః - క్వాణః - క్వణః॥పు॥-క్వణనమ్॥ న ॥ ౫ - వీణాదిసకలవాద్యధ్వనులపేళ్లు, A tone, or musical sound.

ప్రాదేః క్వణతేః (నిష్పన్నాః) = ప్రఅనునది మొదలయిన యుపసర్గలకుం బరమైన క్వణధాతువుమీఁదఁబుట్టిన, ప్రక్వాణ ప్రక్వణాదయః= ప్రక్వాణ ప్రక్వణాది శబ్దములు, వీణాయాః = వీణయొక్క, స్వనితే = ధ్వనియందు వర్తించును.

కోలాహలః కలకల

కోలాహలః - కలకలః ॥పు॥ ౨ - గుంపులోఁబుట్టిన గొప్పరొదపేళ్లు, A confused sound.

(స్తిరశ్చాం) వాశితం రుతమ్।

వాశితమ్-రుతమ్ ॥న॥ ౨-తిరశ్చామ్=మృగపక్ష్యాదులయొక్కధ్వనిపేళ్లు, The cry of birds &c.

(స్త్రీ) ప్రతిశ్రుత్ప్రతిధ్వానే

ప్రతిశ్రుత్ ॥సీ॥- ప్రతిధ్వానః ॥పు॥ ౨-ప్రతిధ్వనిపేళ్లు, An echo.

గీతం గాన (మిమేసమే)॥ ౧౮౨॥

గీతమ్-గానమ్ ॥న॥ ౨-పాటపేళ్లు, Singing.
ఇమే=ఈరెండును, సమే=సమార్థకములు.
మ్రోఁతమొదలైన పదసమూహము ముగిసెను.

ఇతి శబ్దాదివర్గః.

నిషా దర్షభ గాన్ధార షడ్జమధ్యమ ధైవతాః। పఞ్చమ (శ్చే త్యమీ సప్త తన్త్రీకణ్ఠోత్థితా స్స్వరాః)॥ ౧౮౩॥

The seven musical notes.

నిషాదః - ఋషభః - గాన్ధారః - షడ్జః - మధ్యమః - ధైవతః-పఞ్చమః ॥పు॥ ౭-అమీ౼సప్త= ఈయేడును, తన్త్రీకణ్ఠోత్థితాః = వీణయందును కంఠమునందును బుట్టు, స్వరాః=స్వరములపేళ్లు.

[షడ్జం మయూరో వదతి గావ స్త్వృషభభాషిణః। అజావికంతు గాన్ధారం క్రౌఞ్చః క్వణతి మధ్యమమ్॥ పుష్పసాధారణే కాలే పికః కూజతి పఞ్చమమ్। ధైవతం హేషతే వాజీ నిషాదం బృంహతే గజః॥ మయూరాదయ ఏతే హి మత్తా గాయన్తి పఞ్చమమ్।] అధికపాఠము.

కాకలీ(తు కలేసూక్ష్మే) (ధ్వనౌతు మధురాస్ఫుటే) ।కలో మన్ద్రస్తు(గమ్భీరే) తారో౽ (త్యుచ్చై) స్త్రయ స్త్రిషు॥ ౧౮౪॥

కాకలీ॥స్త్రీ॥ ౧ - సూక్ష్మేకలే=సూక్ష్మమైన కలధ్వనిపేరు, Minute tone.

కలః॥ ౧-మధురాస్ఫుటే ధ్వనౌ = శ్రోత్రసుఖమును అస్పష్టవర్ణమునైనధ్వనిపేరు, An inarticulate but sweet tone. మన్ద్రః॥౧-గమ్భీరే=గంభీరధ్వనిపేరు, A low tone. తారః॥ ౧-అత్యుచ్చైః=మిక్కిలియు నధికమైన ధ్వనిపేరు, A high tone. ఈమూఁడుశబ్దములును త్రిలింగకములు.

[నృణామురసిమధ్యస్థో ద్వావింశతివిధో ధ్వనిః। సమన్ద్రః కణ్ఠమధ్యస్థ స్తారః శిరసి గీయతే॥]

సమన్వితలయ స్త్వేక తాలో

సమన్వితలయః - ఏకతాలః ॥ పు ॥ ౨ - నృత్తగీతవాద్యములను సరిగా ముగించుట పేళ్లు, Harmony.

వీణా తు వల్లకీ।విపఞ్చీ (సాతు తన్త్రీభి స్సప్తభిః) పరివాదినీ॥౧౮౫॥

వీణా-వల్లకీ-విపఞ్చీ॥స్త్రీ॥ ౩-వీణపేళ్లు, A lute. పరివాదినీ॥స్త్రీ॥ ౧- సప్తభిఃతన్త్రీభిఃయుక్తాసా= ఏడుతంత్రులతోఁ గూడినయావీణ పేరు, A lute with seven strings.

తతం (వీణాదికం వాద్య)మానద్ధం (మురజాదికమ్) । (వంశాదికంతు)

తతమ్ ॥న॥ ౧ - వీణమొదలైన తంత్రీవాద్యము, Any stringed instrument. ఆనద్ధమ్॥న॥౧-మద్దెలమొదలయిన చర్మవాద్యము, A drum or

సుషిరం (కాంస్య తాలాదికం)ఘనమ్॥ ౧౮౬
(చతుర్విధ మిదం) వాద్యం వాదిత్రాతోద్య నామకమ్।

tympan. సుషిరమ్ ॥న॥ ౧-పిల్లనగ్రోవి మొదలైన ముఖవాద్యము, A wind instrument. ఘనమ్॥న॥ ౧- తాళము మొదలయిన కంచువాద్యముల పేరు, A cymbal, bell &c. వాద్యమ్-వాదిత్రమ్-ఆతోద్యమ్ ॥ న ॥ 3-పూర్వోక్త చతుర్విధవాద్యముల పేళ్లు, A musical instrument.

మృదఙ్గా మురజా

మృదఙ్గాః-మురజాః ॥పు॥ ౨ - మద్దెల పేళ్లు. Drums and tabours.

(భేదా) స్త్వఙ్క్యాలిఙ్గ్యోర్ధ్వకా (స్త్రయః)॥

అఙ్క్యః-ఆలిఙ్గ్యః - ఊర్ధ్వకః (పా) ఊర్ధకః ॥పు॥ 3-మద్దెలయొక్క భేదములు, Three sorts of drums.

(స్యా) ద్యశఃపటహో ఢక్కా భేరీ (స్త్రీ) దున్దుభిః (పుమాన్)। ఆనకః పటహో (౽స్త్రీ) స్యాత్కోణో (వీణాదివాదనమ్)॥ ౧౮౭॥

యశః-పటహః ॥పు॥- ఢక్కా॥స్త్రీ॥ 3 - డవిణ పేళ్లు, A double drum. భేరీ॥స్త్రీ॥-దున్దుభిః॥పు॥౨-భేరి పేళ్లు, A kettle-drum. ఆనకః-పటహః ॥పు॥ ౨-తమ్మట పేళ్లు, A large kettle-drum.

కోణః॥పు॥ ౧ - వీణాదివాదనమ్ = వీణ మొదలయినవానిని వాయించుకోడపు పేరు, Bow.

(వీణాదణ్డః) ప్రవాల (స్స్యాత్)

ప్రవాలః॥పు॥ ౧ – వీణయొక్క యొళవు పేరు. The neck of a lute.

కకుభ స్తు ప్రసేవకః।

కకుభః- ప్రసేవకః॥పు॥౨-వీణయొక్క కరివె పేళ్లు, The belly below the neck of a lute.

కోలమ్బక (స్తు కాయో౽స్యా) ఉపనాహో నిబన్ధనమ్॥ ౧౮౮॥

కోలమ్బకః॥పు॥ ౧-వీణతంత్రి ఒళగు మొదలయిన శరీరము పేరు, The body of the lute. ఉపనాహః॥పు॥-నిబన్ధనమ్॥న॥ ౨-వీణతంత్రికట్టుచోటికిని బిరడలకును పేళ్లు, The tie.

(వాద్యప్రభేదా) డమరు మడ్డు డిణ్డిమ ఝర్ఝరాః। మర్దలః పణవో౽ (న్యేచ)

డమరుః- మడ్డుః - డిణ్డిమః-ఝర్ఝరః-మర్దలః-పణవః ॥పు॥ ౬-వరుసగా డమరుగము-గుమ్మెట-రాయగిడిగిళ్లు - కైమళ్లు - మద్దెల - ఉడుక అను వాద్యభేదముల పేళ్లు. అన్యేచ అనుటచే గోముఖాది వాద్యభేదములుం గలవని భావము,

నర్తకీ లాసికే(సమే)॥ ౧౯౦॥	నర్తకీ - లాసికా॥ సీ॥ ౨ - ఆడునట్టిస్త్రీపేళ్లు, A female dancer.
(విలమ్బితంద్రుతంమధ్యం) తత్త్వమోఘో ఘనం (క్రమాత్)	తత్త్వం॥న॥-ఓఘః॥పు॥-ఘనమ్ ॥న॥ ఈ 3 ను వరుసగా నృత్తగీతవాద్యములయొక్క విలంబద్రుతమధ్యమానముల పేళ్లు, slow, quick and mean time.
తాలః (కాలక్రియామానమ్)	తాలః ॥ పు ॥ ౧-కాలమునకును హస్తకుంచన ప్రసరణాదిక్రియకును గలిగినప్రమాణము, Beating time.
లయ (స్సామ్య) (మథా స్త్రియామ్) ॥ ౧౯౧॥	లయః ॥ పు ॥ ౧-సామ్యమ్= నృత్తగీతవాద్యములు సమముగానుండుటపేరు, Equal time in music and dance.
తాణ్డవం నటనం నాట్యం లాస్యం నృత్యంచ నర్తనమ్।	తాణ్డవమ్ ॥ న॥ - నటనమ్-నాట్యమ్ - లాస్యమ్-నృత్యమ్ (పా) నృత్తమ్-నర్తనమ్ ॥న॥ ఈ-ఆటపేళ్లు, Dancing.
తౌర్యత్రికం (నృత్యగీతవాద్యం) నాట్య (మిదంత్రయమ్) ॥౧౯౨	తౌర్యత్రికమ్॥- నాట్యమ్॥న॥ ౨-నృత్యగీతవాద్యములు మూఁడును కూడుటపేళ్లు, Symphony or union of song; dance and instrumental music.
భ్రకుంసశ్చ భ్రుకుంసశ్చ భ్రూకుంస(శ్చేతినర్తకః । స్త్రీవేషధారీ పురుషో)	భ్రకుంసః-భ్రుకుంసః - భ్రూకుంసః ॥పు॥ 3-స్త్రీవేషధారీ=స్త్రీవేషధారియైన, నర్తకః=నృత్యముచేయు, పురుషః=పురుషునిపేళ్లు, A male dancer in woman's apparel.
(నాట్యోక్తౌ)	నాట్యోక్తౌ=నాట్యపరిభాషయందు - అనఁగా అర్జుకాశబ్దము- మొదలు"ఆఙ్గికసాత్త్వికే" అనువఱకు ముందు చెప్పంబడు పేళ్లు నాట్యపరిభాషయందు వర్తించుననుట. Theatrical language.
గణికాఽర్జుకా॥ ౧౯౩॥ (భగినీపతి)రావుత్తో భావో (విద్వాన) థావుకః। (జనకో యువరా	అర్జుకా (పా) అజ్జుకా ॥ సీ ॥ ౧ - వేశ్య, A courtesan. ఆవుత్తః ॥ పు ॥ ౧-తోఁడఁబుట్టినదానిమగఁడు. భావః ॥ పు॥ ౧-విద్వాంసుఁడు. ఆవుకః ॥పు॥ ౧-తండ్రి. కుమారః - భర్తృదారకః॥

జస్తు) కుమారో భర్తృ
దారకః॥౧౯౮ (రాజా)
భట్టారకో దేవ (స్తత్సు
తా) భర్తృదారికా। దే
వీ (కృతాభిషేకాయాం)
(మితారాసు తు)భట్టినీ॥
౧౯౯॥ అబ్రహ్మణ్య (మ
వధ్యోక్తౌ (రాజ్ఞ) స్స్యా
లస్తు) రాష్ట్రియః। అ
మ్బా (మాతాఽథ బా
లా స్యా) ద్వాసూ (రా
ర్యస్తు)మారిషః॥ ౨౦౦
అత్తికా (భగినీ జ్యేష్ఠా)
నిష్ఠా నిర్వహణే (సమే)।
హణ్డే హఞ్జే హలాఽ
(హ్వానే నీచాం చేటీం
సఖీం ప్రతి) ॥ అఙ్గహా
రోఽఙ్గవిక్షేపో వ్యఞ్జకా
భినయౌ(సమౌ)।(నిర్వృ
త్తేత్వఙ్గసత్త్వాభ్యాం ద్వే
త్రి)ష్వాఙ్గికసాత్త్వికే॥
శృఙ్గారవీరకరుణాద్భు
త హాస్య భయానకాః।
బీభత్సరౌద్రే (చరసాః)

శృఙ్గార శ్శుచి రుజ్జ్వలః॥
౨౦౨॥

ఉత్సాహవర్ధనో వీరః

పు ॥ ౨- యువరాజు. భట్టారకః-దేవః ॥ పు ॥ ౨ - రాజు. భర్తృదారికా ॥ సీ ॥ ౧ - ఆరాజు కూఁతుపేరు. దేవీ॥సీ॥ ౧-పట్టాభిషిక్తురాలైనరాణి పేరు, Queen. భట్టినీ॥సీ॥ ౧- తక్కినరాజుభార్యల పేరు. అబ్రహ్మణ్యమ్॥ న॥ ౧-చంపఁదగనివాఁడను మాట,Alas! woe.రాష్ట్రియః॥పు॥౧-రాజుయొక్క బావమఱఁది పేరు.అమ్బా॥సీ॥౧-తల్లి పేరు.వాసూః సీ॥౧-చిన్నపడుచుపేరు, మారిషః॥పు॥౧-పూజ్యుని పేరు.అత్తికా(పా)అన్తికా॥సీ॥౧-అక్కపేరు.నిష్ఠా॥ సీ॥- నిర్వహణమ్॥న॥౨- నాటకకథనుముగించుట, The Catastrophe or conclusion. హణ్డే-హఞ్జే-హలా॥ అవ్య॥ ఈ౩ను వరుసగా నీచురాలిని దాసిని చెలికత్తెను గూర్చిపిలుచుట.అఙ్గహారః-అఙ్గవిక్షేపః॥ పు॥౨ఆడునప్పుడుశరీరమునుకదలించుట,Gesture. వ్యఞ్జకః-అభినయః॥పు॥౨-హస్తవిన్యాసాదులచేత భావార్థమును తెలుపుట, Indication of a passion. ఆఙ్గికమ్-సాత్త్వికమ్॥ త్రి॥ ౨-కనుబొమలు మొదలయిన యంగములచేతను(assumed bodily posture) మనోవృత్తిరూపమయిన సత్త్వము చేతను (sincere emotion) పుట్టింపఁబడిన క్రియలకును స్వేదరోమాంచాదులకును పేళ్లు, Tokens.

శృఙ్గారః-వీరః-కరుణః-అద్భుతః- హాస్యః-భయానకః॥పు॥- బీభత్సమ్-రౌద్రమ్॥న॥ ౮ - రసముల పేళ్లు, Tastes or sentiments.శాన్తః,Devotion and resignation. వాత్సల్యః,Parental affection.

శృఙ్గారః - శుచిః - ఉజ్జ్వలః ॥పు॥ ౩ - శృంగార రసముపేళ్లు, Love.

ఉత్సాహవర్ధనః-వీరః॥పు॥ ౨-వీరరసముపేళ్లు, Heroism.

కారుణ్యం కరుణాఘృణా। కృపా దయాఽనుకమ్పా స్యా దనుక్రోశో (ఽన్యతో) హసః॥ హాసో హస్యంచ బీభత్సం వికృతం (త్రిష్విదం ద్వయమ్)।	కారుణ్యమ్ ॥న॥- కరుణా-ఘృణా-కృపా - దయా-అనుకమ్పా ॥సీ॥-అనుక్రోశః ॥పు॥౭-కరుణరసము పేళ్లు, Tenderness. హసః-హాసః ॥పు॥-హాస్యమ్॥ న॥ 3 - హాస్యరసము పేళ్లు, Laughter. [Disgust. బభత్సమ్-వికృతమ్ ॥౨- బీభత్సరసము పేళ్లు, ఈ రెండు శబ్దములును బీభత్సరసహేతువులయిన మాంసాదులను జెప్పునపుడు॥త్రి॥
విస్మయోఽద్భుతమాశ్చర్యం చిత్ర మప్యథ భైరవమ్॥౨౦౧॥ దారుణం భీషణం భీష్మం ఘోరం భీమం భయానకమ్। భయంకరం ప్రతిభయం రౌద్రం తూగ్ర (మమీ త్రిషు॥ చతుర్దశ) దర త్రాసౌ భీతి ర్భీ స్సాధ్వసం భయమ్।	విస్మయః॥పు॥- అద్భుతమ్-ఆశ్చర్యమ్-చిత్రమ్॥ ౪-అద్భుతరసము పేళ్లు, Surprise. భైరవమ్- దారుణమ్-భీషణమ్-భీష్మమ్- ఘోరమ్ - భీమమ్ - భయానకమ్ - భయంకరమ్ - ప్రతిభయమ్॥ ౯- భయానకరసము పేళ్లు, Horror. రౌద్రమ్-ఉగ్రమ్॥౨ - రౌద్రరసము పేళ్లు, Anger. అద్భుతశబ్దము మొదలీపదునాలుగుశబ్దములును రసహేతువస్తువాచకములైనపుడు॥ త్రి॥ దరః-త్రాసః॥పు॥-భీతిః-భీః॥సీ॥-సాధ్వసమ్ - భయమ్ ॥న॥ (పా) భియా॥ ౬-భయము పేళ్లు, Fear or terror.
(వికారో మానసో) భావోఽ	భావః॥పు॥ ౧ - రసములఁ బుట్టించెడు స్థాయిభావవ్యభిచారిభావసాత్త్వికభావము లనుమనోవికారము పేళ్లు, Sentiment or passion.
నుభావో (భావబోధకః)॥ ౨౦౩॥	అనుభావః॥పు॥ ౧-భావబోధకః = ఆభావము నెఱిఁగించెడి ముఖవికారాదులపేరు, Indication of sentimeut.
గర్వోఽభిమానోఽహఙ్కారో	గర్వః-అభిమానః-అహఙ్కారః॥ పు॥ 3-అహంకారము పేళ్లు, Pride. [దర్పోఽవలేపోఽవష్టమ్భ శ్చిత్తోద్రేకః స్మయో మదః]
మాన (శ్చిత్తసమున్న	మానః ॥పు॥ ౧- చిత్తసమున్నతిః=నేనుత్కృ

తిః।
అనాదరః పరిభవః ప
రీభావ స్తిరస్క్రియా॥
౨౦౮॥ రీఢా౽వమాన
నా౽వజ్ఞా ౽వహేలన
మసూర్క్షణమ్। [నికార
శ్చాప్యభీభావో న్యక్కా
రశ్చ పరాభవః॥]
మన్దాక్షం హ్రీ స్త్రపా
వ్రీడా లజ్జా

(సా)౽పత్రపా౽ (న్య
తః)॥ ౨౦౯॥
క్షాన్తి స్తితిక్షా౽
భిధ్యాతు (పరస్యవిష
యే స్పృహా)।
అక్షాన్తి రీర్ష్యా

౽సూయాతు (దోషా
రోపో గుణేష్వపి)॥
వైరం విరోధో విద్వే
షో

మన్యుశోకౌతు శుక్
(స్త్రియామ్)।
పశ్చాత్తాపో౽నుతాప
శ్చవిప్రతీసార (ఇత్యపి)॥
కోప క్రోధామర్ష రో
ష ప్రతిఘా రుట్క్రుధౌ
(స్త్రియౌ)।

ష్టుఁడ ననుచిత్తౌన్నత్యము పేరు, Arrogance.

అనాదరః-పరిభవః - పరీభావః॥పు॥-తిరస్క్రియా - రీఢా - అవమాననా-అవజ్ఞా॥సీ॥-అవహేలనమ్ (పా) వహేలనమ్-అసూర్క్షణమ్(పా) అసుర్క్షణమ్-అసూక్షణమ్ - అసుక్షణమ్॥న॥౯ - తిరస్కారము పేళ్లు, Disrespect.

[నికారః - అభీభావః - న్యక్కారః - పరాభవః ॥పు॥] అధిక పాఠము.

మన్దాక్షమ్ ॥న॥-హ్రీః-త్రపా - వ్రీడా-లజ్జా॥సీ॥౫-సిగ్గు పేళ్లు. వ్రీడాశబ్దము పుల్లింగమునుగలదు. Modesty or shame.

అపత్రపా॥సీ॥౧ - అన్యతః=పరులవలనవచ్చిన, సా=ఆసిగ్గు పేరు. Bashfulness.

క్షాన్తిః-తితిక్షా॥సీ॥౨-ఓర్పు పేళ్లు, Forbearance.

అభిధ్యా॥సీ॥౧ - (పరధనాపహరణవిషయమైన) యభిలాష పేరు, Coveting another's property.

అక్షాన్తిః - ఈర్ష్యా॥సీ॥౨-పరునియొక్కయుత్కర్షమునకు నోర్వకుండుట పేళ్లు, Envy.

అసూయా॥సీ॥౧-మంచిగుణములు గలిగియున్నను దోషమునారోపించుట పేరు, Detraction.

వైరమ్॥న॥-విరోధః - విద్వేషః॥పు॥ 3 - వైరము పేళ్లు, Enmity.

మన్యుః-శోకః॥పు॥ - శుక్॥-చ్,సీ॥3 - శోకము పేళ్లు, Grief or sorrow.

పశ్చాత్తాపః-అనుతాపః-విప్రతీసారః॥ పు॥ 3 - పశ్చాత్తాపము పేళ్లు, Repentance.

కోపః-క్రోధః-అమర్షః-రోషః - ప్రతిఘః॥పు॥-రుట్॥ష్,సీ॥-క్రుత్॥ధ్, సీ॥౭-కోపము పేళ్లు, Rage.

(శుచౌతు చరితే)శీల
మున్మాద శ్చిత్తవిభ్ర
మః॥ ౨౦౮॥
ప్రేమా(నా) ప్రియ
తా హార్దం ప్రేమ స్నే
హో౽థ
దోహదమ్(ఇచ్ఛా) కా
ఙ్క్షా స్పృహేహా తృడ్వా
ఞ్ఛా లిప్సా మనోరథః॥
౨౦౯॥ కామో౽భిలా
ష స్తర్ష శ్చ
(స మహాన్) లాలసా
(ద్వయోః)। ఉపాధి
(ర్నా) ధర్మచిన్తా
(పుం)స్యా ధి (ర్మానసీ
వ్యథా)॥ ౨౧౦॥
(స్యా) చ్చిన్తా స్మృతి
రాధ్యాన
ముత్కణ్ఠో త్కలికే
(సమే)।
ఉత్సాహో వ్యవ
సాయ (స్స్యాత్)
(స) వీర్య (మతిశక్తి
భాక్)॥ ౨౧౧॥
కపటో(౽స్త్రీ)వ్యాజ
దమ్భోపధయ శ్ఛద్మ
కైతవే।

శీలమ్॥న॥౧-పవిత్రచరితముపేరు, Good conduct.

ఉన్మాదః-చిత్తవిభ్రమః॥పు॥౨-భూతావేశాదులచేతఁగలిగినచిత్తచాంచల్యము, infatuation.

ప్రేమా॥న్,పు॥- ప్రియతా॥స్త్రీ॥ - హార్దమ్-ప్రేమ॥న్,న॥- స్నేహః॥పు॥౫- స్నేహము పేళ్లు, Affection or kindness.

దోహదమ్॥న॥- ఇచ్ఛా - కాఙ్క్షా - స్పృహా - ఈహా-తృట్॥ష్॥- వాఞ్ఛా - లిప్సా॥స్త్రీ॥ - మనోరథః- కామః- అభిలాషః- తర్షః॥పు॥ ౧౨ - కోరికపేళ్లు, Desire or longing.

[Ardent desire.

లాలసా ॥ స్న ॥ ౧ - అధికమైన కోరికపేరు,

ఉపాధిః॥పు॥-ధర్మచిన్తా॥స్త్రీ॥౨- ధర్మచింతపేళ్లు, Virtuous reflection.

ఆధిః॥పు॥౧- మానసీవ్యథా=మనస్సంబంధమయినవ్యథపేరు, Mental pain; affliction.

చిన్తా-స్మృతిః॥స్త్రీ॥-ఆధ్యానమ్॥న॥౩ - చింతించుటపేళ్లు, Recollection.

ఉత్కణ్ఠా-ఉత్కలికా॥స్త్రీ॥౨ - ఇష్టవస్తుప్రాప్తియందలి కాలవిళంబమునోర్వంజాలక తహతహపడుటపేళ్లు, Anxiety; uneasiness.

ఉత్సాహః-వ్యవసాయః (పా) అధ్యవసాయః॥పు॥౨- మహాకార్యవిషయకమయిన యుద్యోగముపేళ్లు, Perseverance; ardour.

వీర్యమ్॥న॥౧-అతిశక్తిభాక్ = మిక్కిలిదృఢమయిన, సః=ఆయుత్సాహముపేరు, Fortitude.

కపటః॥స్న॥ వ్యాజః- దమ్భః - ఉపధిః ॥పు॥-ఛద్మ॥న్॥-కైతవమ్॥ న ॥-కుసృతిః-నికృతిః॥స్త్రీ॥- శాఠ్యమ్॥న॥ ౯- కపటముపేళ్లు. కపటమునఁ బరద్రో

కుసృతిర్నికృతి శ్శాఠ్యం

ప్రమాదో౽నవధాన
తా॥ ౨౧౨॥
కౌతూహలం కౌతు
కంచ కుతుకంచ కుతూ
హలమ్। (స్త్రీణాం)విలా
సబిబ్బోక విభ్రమా ల
లితం తథా॥౨౧౩॥ హే
లా లీలే (త్యమీహావాః
క్రియా శృఙ్గార భావ
జాః)

ద్రవ కేళి పరీహాసాః
క్రీడా లీలాచ నర్మచ॥
౨౧౪॥

వ్యాజో౽పదేశో ల
క్ష్యంచ

క్రీడా ఖేలాచ కుర్దనమ్।

ఘర్మో నిదాఘ స్స్వేద

(స్స్యా)త్ప్రళయో (న
ష్టచేష్టతా) ॥ ౨౧౫ ॥
అవహిత్థా(౽౽కార
గుప్తిః)

(సమౌ) సంవేగ సం
భ్రమౌ।

(స్యా) దాచ్ఛురితకం

హార్థమొకటిను ద్దేశించినట్లు తెలిపి యొకటిసేయుట, Deceit, or fraud.

ప్రమాదః॥పు॥-అనవధానతా॥స్త్రీ॥_౨- ఎచ్చరిక తప్పుటపేళ్లు, Inadvertency, carelessness.

కౌతూహలమ్-కౌతుకమ్-కుతుకమ్- కుతూహలమ్॥న॥ ౪-అపూర్వవస్తువునుగోరుట, Eagerness.

విలాసః-బిబ్బోకః - విభ్రమః॥పు॥-లలితమ్॥న॥-హేలా-లీలా॥స్త్రీ॥, ఇతి=ఇవిమొదలైన, అమీ=ఈ, హావాః=అనుభావములు, స్త్రీణామ్=స్త్రీలయొక్క, శృఙ్గారభావజాః = శృంగారభావమువలనఁబుట్టిన, క్రియాః=చేష్టలు. ఇతిఅన్నందున విచ్ఛిత్తి కిలికించితాదులుంగలవు, Dalliance or blandishment.

ద్రవః - కేళిః-పరీహాసః॥పు॥-క్రీడా-లీలా॥స్త్రీ॥-నర్మ॥ న్, న ॥ ౬- స్త్రీపురుషులపరిహాసముపేళ్లు, Sport or amusement.

వ్యాజః-అపదేశః॥పు॥-లక్ష్యమ్(పా) లక్షమ్॥న॥ ౩-వ్యాజముపేళ్లు. వ్యాజమనఁగా స్వార్థమొకటి యుద్దేశించినట్లు తెలిపి యొకటిసేయుట, Pretext.

క్రీడా-ఖేలా॥స్త్రీ॥ - కుర్దనమ్(పా) కూర్దనమ్॥న॥ ౩-కందుకాదిక్రీడ, A play or game.

ఘర్మః-నిదాఘః-స్వేదః॥ పు॥ ౩-చెమటపేళ్లు, Perspiration, sweat.

ప్రళయః ॥పు॥౧-హర్షాదులచేత దేహచేష్టలు మానియుండుటపేరు. ఇదేసొమ్మసిలుట, Fainting.

అవహిత్థా॥స్త్రీ॥(ప) అవహిత్థమ్॥న॥౧-అనురాగాదులచేతఁబుట్టురోమాంచాది శరీరవికారములను లజ్జాదులచేతఁ గప్పుటపేరు, Dissimulation.

సంవేగః - సంభ్రమః॥పు॥_౨ - హర్షాదులచేత కర్మములయందుత్వర, Hurry, haste.

ఆచ్ఛురితకమ్॥ న ॥ ౧ - సోత్ప్రాసః హాసః

(హాస స్సోత్ప్రాస)

(స్నమనాక్)స్మితమ్॥

(మధ్యమ స్స్యా) ద్వి
హసితం

రోమాఞ్చో రోమ
హర్షణమ్।
క్రన్దితం రుదితం క్రుష్టం

జృమ్భస్తు(త్రిషు) జృ
మ్భణమ్॥ ౨౧౭॥
విప్రలమ్భో విసంవా
దో
రిఙ్ఖణం స్ఖలనం(సమే)।

(స్యా)న్నిద్రా శయ
నం స్వాపస్స్వప్న స్సం
వేశ (ఇత్యపి) ॥౨౧౮॥
తన్ద్రీ ప్రమీలా
భ్రకుటి ర్భ్రుకుటి
ర్భ్రూకుటిః(స్త్రియామ్)
అదృష్టి (స్స్యా దసౌ
మ్యేఽక్ష్ణి)
సంసిద్ధి ప్రకృతీ (సమే)
॥౨౧౯॥ స్వరూపంచ
స్వభావశ్చ నిసర్గశ్చ
థ వేపథుః। కమ్పో౽
థ క్షణ ఉద్ధర్షో మహ

స్యాత్ = ఎత్తిపొడుచుటతోఁగూడిన నవ్వుపేరు, A horse-laugh.

స్మితమ్॥ న॥ ౧-ఇంచుకంతనవ్వుపేరు, A smile.

విహసితమ్॥ న॥ ౧- ఇంచుకంతనవ్వునకును గొప్పనవ్వునకును మధ్యమమైన పరిపాటినవ్వుపేరు, A laugh.

రోమాఞ్చః॥పు॥-రోమహర్షణమ్॥న॥_౨-రోమములు గగురుపొడుచుటపేళ్లు, Horripilation.

క్రన్దితమ్-రుదితమ్-క్రుష్టమ్॥న॥3-రోదనముపేళ్లు, Weeping.

జృమ్భః॥ త్రి॥- జృమ్భణమ్॥ న॥ ౨ - ఆవలించుటపేళ్లు, Gaping, yawning.

విప్రలమ్భః-విసంవాదః॥ పు॥ ౨-విపరీతముగాఁబలుకుటపేళ్లు, Deceiving by a false affirmation.

రిఙ్ఖణమ్ (పా) రిఙ్గణమ్-స్ఖలనమ్॥ న॥ ౨-జారుటకుఁగాని స్వధర్మము విడుచుటకుఁగాని పేళ్లు, Tumbling; deviating from duty.

నిద్రా॥ స్త్రీ॥-శయనమ్॥ న॥ - స్వాపః- స్వప్నః - సంవేశః॥పు॥ ౫-నిద్రపేళ్లు, Sleep.

[పేళ్లు, Lassitude.

తన్ద్రీ(పా)తన్ద్రా- ప్రమీలా॥ స్త్రీ॥ ౨-కునికిపాటు

భ్రకుటిః - భ్రుకుటిః - భ్రూకుటిః॥ స్త్రీ ॥ 3 - బొమముడిపేళ్లు, A frown.

అదృష్టిః॥స్త్రీ॥౧-అసౌమ్యే= (రోషముచేత)సౌమ్యముగాని,అక్ష్ణి=దృష్టిపేరు,A look of displeasure.

సంసిద్ధిః - ప్రకృతిః ॥ స్త్రీ ॥ - స్వరూపమ్ ॥ న॥- స్వభావః – నిసర్గః ॥ పు ॥ ౫ – స్వభావముపేళ్లు, The natural state; disposition.

వేపథుః-కమ్పః॥పు॥_౨-వడఁకుపేళ్లు, A tremour.

క్షణః - ఉద్ధర్షః-మహః - ఉద్ధవః - ఉత్సవః॥పు॥

ఉద్ధవఉత్సవః॥ ౨౨౦॥
ఇతి నాట్యవర్గః.

అధోభువన పాతాల
బలిసద్మ రసాతలమ్। నా
గలోకో౽
థ కుహరం సుషిరం
వివరం బిలమ్॥ ఛిద్రం ని
ర్వ్యథనం రోకం రన్ధ్రం
శ్వభ్రం వపా సుషిః।
గర్తావటౌ (భువి శ్వభ్రే)

(సరన్ధ్రే) సుషిరం (త్రి
షు)॥ ౨౨౨॥
అన్ధకారో౽ (స్త్రి
యాం) ధ్వాన్తం తమి
స్రం తిమిరం తమః।
(ధ్వాన్తేగాఢే) ౽న్ధత
మసం
(క్షీణే)౽వతమసం

(తమః॥ ౨౨౩॥ విష్వ)
క్సన్తమసమ్
ఇతి పాతాలవర్గః.

నాగాః- కాద్రవేయా

స్తదీశ్వరః)। శేషో౽

౨-ఉత్సవము పేళ్లు, A festival; celebration.
నాట్యముతోఁ జేరినపదసమూహము ముగిసెను.

అధోభువనమ్-పాతాలమ్- బలిసద్మ॥ న॥ రసాతలమ్॥ న॥-నాగలోకః॥ పు॥౨- పాతాళము పేళ్లు, The infernal region; the nether world.

కుహరమ్-సుషిరమ్-వివరమ్ - బిలమ్- ఛిద్రమ్-నిర్వ్యథనమ్ - రోకమ్ - రన్ధ్రమ్ - శ్వభ్రమ్॥న॥-వపా-సుషిః ॥ స్త్రీ ॥ ౧౧ - రంధ్రముపేళ్లు, A hole, or vacuity; a ravine.

గర్తః (ప) గర్తా॥ స్త్రీ ॥ - అవటః ॥ పు॥ ౨ - భువి= భూమియందుండు, శ్వభ్రే = బొక్కపేళ్లు, A hole in the ground.

సుషిరమ్ ॥ ౧ - రంధ్రముతోఁ గూడిన వస్తువాచకమయినపుడు త్రిలింగము, Having holes.

అన్ధకారః॥ పు॥-ధ్వాన్తమ్ -తమిస్రమ్ - తిమిరమ్-తమః ॥ స॥ న ॥ ౫- చీఁకటిపేళ్లు, Darkness; gloom.

అన్ధతమసమ్॥ న॥ ౧ - గాఢేధ్వాన్తే = గాఢాంధకారము పేరు, Intense darkness.

అవతమసమ్॥ న॥౧- (క్షీణేధ్వాన్తే) = క్షీణమయిన చీఁకటిపేరు, Imperfect darkness.

సంతమసమ్॥ న॥ ౧-విష్వక్ధ్వాన్తే=అంతటవ్యాపించిన, తమః=చీఁకటిపేరు, Universal darkness.

పాతాలముతోఁ జేరినపదసమూహము ముగిసెను.

నాగాః- కాద్రవేయాః॥ పు, బ॥ ౨- పడగలును తోఁకలునుగలిగి మనుష్యాకారములైనకద్రూపుత్రులయిన నాగుఁబాములపేళ్లు.

శేషః- అనన్తః॥ పు॥ ౨-తదీశ్వరః = ఆనాగుఁ

నన్తో
వాసుకి స్తుసర్పరాజోఽథ
గోనసః॥తిలిత్స(స్సాన్యౌ)
దజగరే శయు ర్వా
హస (ఇత్యుభౌ)।
అలగర్దో జలవ్యాల
(స్సమౌ)రాజిలదుణ్డుభౌ
॥౨౨౫॥
మాలుధానో మా
తులాహి
ర్నిర్ముక్తో ముక్తకఞ్చు
కః।
సర్పః పృదాకు ర్భుజ
గో భుజఙ్గోఽహి ర్భుజఙ్గ
మః ॥ ఆశీవిషో విషధర
శ్చక్రీ వ్యాలస్సరీసృపః।
కుణ్డలీ గూఢపా చ్చక్షు
శ్శ్రవాః కాకోదరః ఫణీ॥
దర్వీకరో దీర్ఘపృష్ఠో
దన్దశూకో బిలేశయః।
ఉరగః పన్నగో భోగీ జి
హ్మగః పవనాశనః॥[లేలి
హానో ద్విరసనో వ్యా
ళః కుమ్భీనసో హరిః॥]
(త్రిష్వా) హేయం
(విషాస్థ్యాది)
స్ఫటాయాం తు ఫణా

బాములకురాజయిన యాదిశేషునిపేళ్లు.

వాసుకిః - సర్పరాజః॥ పు॥ ౨ - వాసుకిపేళ్లు.

గోనసః- తిలిత్సః॥ పు॥ ౨-కొండచిలువ పేళ్లు.

అజగరః- శయుః - వాహసః ॥పు॥ 3 - పెనుఁబాముపేళ్లు, Boa Constrictor.

అలగర్దః (పా)అళిగర్దః, అజగర్దః- జలవ్యాలః॥ పు॥ ౨-నీరుకట్టుపాముపేళ్లు, A water-snake.

రాజిలః-డుణ్డుభః॥ పు॥ ౨- ఇరుదలశిఖుండిపేళ్లు, Amphisbæna.

మాలుధానః-మాతులాహిః॥ పు॥ ౨-ఉమ్మెత్తలలోనిముఱ్ఱుఁబాముపేళ్లు. అది ఖట్వాంగాకారమై దీర్ఘదేహాలాంగూలమై చతుష్పాత్తునై యుండును.

నిర్ముక్తః-ముక్తకఞ్చుకః॥పు॥ ౨-కుబుసము విడిచినపాము, A snake that has cast his slough.

సర్పః - పృదాకుః - భుజగః - భుజఙ్గః-అహిః - భుజఙ్గమః-ఆశీవిషః- విషధరః- చక్రీ॥న్॥- వ్యాలః- సరీసృపః- కుణ్డలీ॥న్॥- గూఢపాత్॥ద్॥- చక్షుశ్శ్రవాః॥స్॥-కాకోదరః-ఫణీ॥న్॥- దర్వీకరః - దీర్ఘపృష్ఠః - దన్దశూకః - బిలేశయః - ఉరగః - పన్నగః - భోగీ॥న్॥-జిహ్మగః- పవనాశనః॥ పు॥ ౨౫- సామాన్యముగా పాములపేళ్లు, A snake or serpent.

(లేలిహానః - ద్విరసనః - వ్యాళః - కుమ్భీనసః- హరిః॥పు॥] అధికపాఠము.

ఆహేయమ్ ॥ త్రి॥ ౧ - పాముయొక్క విషము అస్థి చర్మము మొదలయినవాని పేరు, Belonging to a snake.

స్ఫటా॥ స్త్రీ ॥ - ఫణా ॥ స్త్రీ॥ ౨ - పడగపేళ్లు,

(ద్వయోః)। (సమౌ)కఞ్చుక నిర్మోకౌ	The expanded hood of a serpent. [Slough. కఞ్చుకః - నిర్మోకః ॥ పు॥ ౨ - కుబుసముపేళ్లు.
క్ష్వేడస్తు గరలం విషమ్॥ ౨౯॥ (పుంసిక్లీబే చ) కాకోల కాలకూట హాలాహలాః। సౌరాష్ట్రికశ్శౌక్లికేయో బ్రహ్మపుత్రః ప్రదీపనః॥ దారదో వత్సనాభ(శ్చ విషభేదా అమీ నవ)।	క్ష్వేడః॥ పు॥ - గరలమ్॥న॥- విషమ్॥ ప్న ॥ ౩- సామాన్యముగా విషము పేళ్లు, Venom. కాకోలః - కాలకూటః - హాలాహలః (ప) హాలాహలః, హాలహాలః, హాలహలః-సౌరాష్ట్రికః-శౌక్లికేయః-బ్రహ్మపుత్రః- ప్రదీపనః- దారదః- వత్సనాభః॥ పు॥ అమీనవ= ఈతొమ్మిది,విషభేదాః= విషభేదములపేళ్లు, Nine sorts of fixed poison.
విషవైద్యో జాఙ్గులికో	విషవైద్యః-జాఙ్గులికః ॥ పు ॥ ౨ - విషమును దించు వైద్యునిపేళ్లు, Conjurer using charms against poison.
వ్యాలగ్రాహ్యహితుణ్డికః॥ ౩౦॥	వ్యాలగ్రాహీ॥న్॥ (పా) వ్యాళగ్రాహః - అహితుణ్డికః॥పు॥౨-పాములవాఁడు, A snake-catcher.
ఇతి భోగివర్గః.	సర్పముతోఁ జేరిన పదసమూహము ముగిసెను.
(స్యా) న్నారకస్తు నరకో నిరయో దుర్గతిః (స్త్రియామ్)।	నారకః - నరకః - నిరయః॥పు॥ -దుర్గతిః ॥ స్త్రీ ॥ ౪ - సామాన్యముగా నరకము పేళ్లు, Hell; the infernal regions.
(తద్భేదా) స్తపనావీచి మహారౌరవ రౌరవాః॥ సఙ్ఘాతః కాలసూత్రం (చేత్యాద్యాః)	తపనః- అవీచిః - మహారౌరవః - రౌరవః - సఙ్ఘాతః (పా) సంహారః॥పు॥-కాలసూత్రమ్॥ న ॥౬- ఇత్యాద్యాః=ఇవి మొదలయినవి, తద్భేదాః= ఆ నరకభేదములపేళ్లు, Various hells.
(స్సత్త్వాస్తు)నారకాః। ప్రేతాః	నారకాః - ప్రేతాః (పా) పరేతాః ॥ పు॥ బ ॥ ౨ - సత్త్వాః = నరకమునందుండు ప్రాణులపేళ్లు, Departed souls in hell.
వైతరణీ (సిన్ధుః)	వైతరణీ॥స్త్రీ॥౧- సిన్ధుః= నరకమునందలినదిపేరు, The river of hell. [Misfortune, or misery.
స్యాదలక్ష్మీస్తునిరృతిః॥	అలక్ష్మీః - నిరృతిః॥ స్త్రీ॥౨ - అభాగ్యముపేరు,

విష్టి రాజూః	విష్టిః-ఆజూః॥ సీ ॥ ౨-వెట్టిపేళ్లు. నరకమునందుఃదోయుటపేళ్లని కొందఱందురు.
కారణా(తు)యాతనా తీవ్రవేదనా।	కారణా-యాతనా-తీవ్రవేదనా॥సీ॥ 3 - అతిశయమయిన వేదనపేళ్లు, Agony; excessive pain.
పీడా బాధా వ్యథా దుఃఖ మామనస్యం ప్రసూతిజమ్॥(స్యా)త్కష్టం కృచ్ఛ్రమాభీలం (త్రిష్వేషాంభేద్యగామియత్)।	పీడా-బాధా - వ్యథా ॥సీ॥ -దుఃఖమ్ - ఆమనస్యమ్(పా) అమానస్యమ్-ప్రసూతిజమ్ - కష్టమ్-కృచ్ఛ్రమ్-ఆభీలమ్ ॥న॥౯ - సామాన్యముగాదుఃఖముపేళ్లు. ఈశబ్దములలో ఏది విశేష్యనిఘ్నమవుచున్నదో యది త్రిలింగములు గలది, Pain.
ఇతి నరకవర్గః.	నరకముతోఁజేరిన పదసమూహము ముగిసెను.

సముద్రో౽బ్ధిరకూపారః పారావార స్సరిత్పతిః॥ ఉదన్వా నుదధి స్సిన్ధు స్సరస్వాన్ సాగరో౽ర్ణవః। రత్నాకరో జలనిధి ర్యాదఃపతి రపాంపతిః॥ ౨౩౬॥	సముద్రః - అబ్ధిః - అకూపారః- పారావారః-సరిత్పతిః - ఉదన్వాన్॥ త్ ॥- ఉదధిః - సిన్ధుః - సరస్వాన్॥త్ ॥- సాగరః - అర్ణవః-రత్నాకరః - జలనిధిః-యాదఃపతిః-అపాంపతిః॥ పు॥ ౧౫- సముద్రుని పేళ్లు, The sea or ocean.
(తస్యప్రభేదాః) క్షీరోదో లవణోద(స్తథాపరే)।	క్షీరోదః - లవణోదః॥తథా = అట్లే, పరే=ఇతరమయిన, దధ్యుదః - ఘృతోదః - ఇక్షూదః- సురోదః-స్వాదూదః॥ ఈఏడును, తస్య = ఆసముద్రముయొక్క, ప్రభేదాః=భేదములు.
ఆపః (స్త్రీభూమ్ని) వా ర్వారి సలిలం కమలం జలమ్॥పయః కీలాలమమృతం జీవనం భువనం వనమ్। కబన్ధ ముదకం పాథః పుష్కరం సర్వతోముఖమ్॥ అమ్భో౽ర్ణ స్తోయ పానీయ నీర	ఆపః॥ప్,సీ,బ ॥- వాః॥ర్ ॥- వారి-సలిలమ్-కమలమ్-జలమ్-పయః॥ స్॥ - కీలాలమ్ - అమృతమ్-జీవనమ్ - భువనమ్-వనమ్ - కబన్ధమ్ - ఉదకమ్ - పాథః॥స్ ॥-పుష్కరమ్- సర్వతోముఖమ్ - అమ్భః ॥స్ ॥-అర్ణః॥ స్॥-తోయమ్ - పానీయమ్ - నీరమ్-క్షీరమ్-అమ్బు-శమ్బరమ్ (పా) సంవరమ్ - మేఘపుష్పమ్॥న॥- ఘనరసమ్॥ప్న॥ ౨౭-ఉదకము పేళ్లు.

క్షీరామ్బు శమ్బరమ్[కృపీటం కాణ్డ(మస్త్రీస్యా)జ్జీవనీయంకుశంవిషమ్]। మేఘపుష్పం ఘనరసం (త్రిషుద్వే) ఆప్య మమ్మయమ్॥ ౨౩౯॥

[కృపీటమ్॥ న॥ - కాణ్డమ్॥పు॥- జీవనీయమ్ - కుశమ్ - విషమ్ ॥న॥] అధికపాఠము, Water.

ఆప్యమ్-అమ్మయమ్॥ త్రి ॥ ౨- జలవికారము పేళ్లు, Watery or consisting of water.

భఙ్గ స్తరఙ్గ ఊర్మి(ర్వా స్త్రియాం) వీచి (రథోర్మిషు । మహత్సూ) ల్లోలకల్లోలౌ (స్యా)దావర్తో(ఽమ్భసాం భ్రమః)॥ ౨౪౦॥

భఙ్గః- తరఙ్గః॥ పు॥-ఊర్మిః॥పు॥- వీచిః॥ పు॥ ౪- కరుళ్లపేళ్లు, A wave.

ఉల్లోలః- కల్లోలః॥పు॥౨- మహత్సుఊర్మిషు= గొప్పకరుళ్లపేళ్లు, A surge or billow.

ఆవర్తః॥పు॥ ౧- అమ్భసామ్ = ఉదకములయొక్క, భ్రమః=సుడిపేరు, A whirl-pool.

పృషన్తి బిన్దుపృషతాః (పుమాంసో) విప్రుషః (స్త్రియః) । చక్రాణి పుటభేదా (స్స్యు)ర్భ్రమాశ్చ జలనిర్గమాః॥ ౨౪౧॥

పృషన్తి॥త్,న,బ॥-బిన్దుః-పృషతః॥పు॥-విప్రుషః॥ష్,స్త్రీ,బ॥౪-జలబిందువులపేళ్లు, A drop of water.

చక్రాణి(పా)వక్రాణి॥ న ॥-పుటభేదాః॥ పు ॥ ౨- నదీవక్రముపేళ్లు. నీళ్లూరివచ్చు బుగ్గపేరును, A winding course; or a reach of the river.

భ్రమాః-జలనిర్గమాః॥పు॥౨- నీళ్లుపాఱుటకుఁ గట్టినతూము మొదలయినవానిపేళ్లు. చక్రాదులు నాలుగును జలమార్గముపేళ్లని కొందఱందురు, A drain or pipe.

కూలం రోధశ్చతీరంచ ప్రతీరంచ తటం(త్రిషు)।

కూలమ్-రోధః॥ న॥ - తీరమ్-ప్రతీరమ్॥ న॥ - తటమ్॥ త్రి॥౫-దరిపేళ్లు, A shore or bank.

పారావారే (పరార్వాచీ తీరే)

పారమ్ - అవారమ్ ॥ న ॥ ౨ - పరార్వాచీ తీరే = వరుసగా నీవలి యావలి దరులపేళ్లు, The opposite, and the near bank.

పాత్రం(తదన్తరమ్)॥

పాత్రమ్॥ న ॥ ౧ - ఆరెండుదరులనడుముపేరు, The channel; basin.

ద్వీపో(ఽస్త్రియా)మన్తరీపం (యదన్తర్వారిణ స్తటమ్)।

ద్వీపః॥పు॥- అన్తరీపమ్॥న॥౨-అన్తర్వారిణః = నీళ్లనడుమ, యత్తటమ్ = ఏదిబ్బకలదో దానిపేళ్లు, An island.

(తోయోత్థితంత)త్పులినం	పులినమ్ ॥ న॥ ౧-నీళ్లలోండి కనిపించు తిన్నెపేరు, An islet formed by alluvium.
సైకతం సికతామయమ్॥ ౨౮౩॥	సైకతమ్ - సికతామయమ్ ॥ న ॥ ౨-ఇసుకదిన్నెలపేళ్లు, A sand-bank.
నిషద్వరస్తు జమ్బాలః పఙ్కః (౬స్త్రీ) శాదకర్దమౌ।	నిషద్వరః-జమ్బాలః॥పు॥-పఙ్కః ॥ పు॥ - శాదః-కర్దమః॥పు॥౫-అడుసుపేళ్లు, Mud or mire.
జలోచ్ఛ్వాసాః పరీవాహాః	జలోచ్ఛ్వాసాః-పరీవాహాః ॥పు,బ॥ ౨-అలుంగులపేళ్లు, Inundation ; channel for carrying off an excess of water.
కూపకా(స్తు) విదారకాః॥ ౨౮౪॥	కూపకాః-విదారకాః॥ పు॥ ౨-చెలమలు, పల్లనూతులు మొదలైనవి, A temporary well.
నావ్యం (త్రిలిఙ్గంనౌతార్యే)	నావ్యమ్ ॥ త్రి॥ ౧-నౌతార్యే=ఓడచేతదాఁటఁదగినన‌ద్యాదులపేరు, Navigable.
(స్త్రియాం)నౌస్తరణిస్తరిః।	నౌః॥స్త్రీ॥-తరణిః-తరిః(పా)తరీ॥ స్త్రీ॥ ౩-ఓడపేళ్లు, A boat.
ఉడుపంతు ప్లవః కోలః	ఉడుపమ్ ॥న॥ -ప్లవః-కోలః ॥పు॥౩-తెప్పపేళ్లు, [A raft or float.
స్రోతో (౬మ్బుసరణం స్వతః)॥ ౨౮౫॥	స్రోతః ॥ స్, న ॥ ౧ - స్వతః= తనంతట పాఱుచున్న, అమ్బుసరణమ్ = జలప్రవాహముపేరు, A natural stream.
ఆతర స్తరపణ్యం(స్యాత్)	ఆతరః ॥ పు ॥-తరపణ్యమ్॥న॥౨-ఓడనడపువానికిచ్చు కూలిపేళ్లు, Fare, or freight.
ద్రోణీ కాష్ఠామ్బువాహినీ।	ద్రోణీ-కాష్ఠామ్బువాహినీ॥స్త్రీ॥ ౨-దోనెపేళ్లు, An oval basin.
సాంయాత్రికః పోతవణిక్	సాంయాత్రికః-పోతవణిక్॥ జ్॥ పు॥ ౨ - ఓడబేరగానిపేళ్లు, A voyaging merchant.
కర్ణధార(స్తు)నావికః॥ ౨౮౬॥	కర్ణధారః - నావికః ॥పు ॥ ౨-ఓడనడపువానిపేళ్లు, The pilot or helmsman.
నియామకాః పోతవాహాః	నియామకాః - పోతవాహాః ॥పు,బ॥ ౨-ఓడస్తంభముపైనుండి యుపాయము చెప్పువారిపేళ్లు, The steersman.
కూపకో గుణవృక్షకః	కూపకః - గుణవృక్షకః॥ పు॥ ౨ - ఓడమీఁద

కః।
నౌకాదణ్డః క్షేపణీ
(స్యా) దరిత్రం కేని
పాతకః॥ ౨౮౮॥
అభ్రిః (స్త్రీ) కాష్ఠకు
ద్దాలః
సేకపాత్రం తు సేచ
నమ్।
యానపాత్రం తు పో
తః
(ఉబ్ధిభవే త్రిషు) స
ముద్రియమ్॥ ౨౮౯॥
(క్లీబే)ఉర్ధనావం (నా
వ్యాఉర్ధే)
(ఉతీతనౌకే) ఉతిను
(త్రిషు)।
(త్రిష్వాగాధాత్)
ప్రసన్నోఉచ్ఛః

కలుషోఉనచ్ఛఆవిలః॥
నిమ్నం గభీరం గమ్భీ
ర
ముత్తానం తద్విపర్య
యే। అగాధ మతల
స్పర్శే
కైవర్తే దాశధీవరౌ॥
౨౯౦॥
ఆనాయః(పుంసి) జాలం
(స్యాత్) శణసూత్రం

ఱెక్కెము గట్టు స్తంభముపేళ్లు, The mast.

నౌకాదణ్డః॥ పు॥-క్షేపణీ॥స్త్రీ॥ ౨-ఓడనడపుగడ పేళ్లు, The oar. అరిత్రమ్॥ న॥-కేనిపాతకః॥ పు॥ ౨- ఓడనడపుతెడ్డుపేళ్లు, The rudder; helm.

అభ్రిః॥స్త్రీ॥-కాష్ఠకుద్దాలః॥పు॥౨- లవణాదులు త్రవ్వు మ్రానిగుద్దలిపేళ్లు, A scraper or shovel.

సేకపాత్రమ్-సేచనమ్ ॥న॥౨-ఓడలోఁజొచ్చిన నీళ్లను వెడలఁజల్లు పాత్రముపేళ్లు, A bucket.

యానపాత్రమ్ ॥న॥- పోతః ॥పు॥౨-ఓడపేళ్లు, A ship.

సముద్రియమ్ ॥ త్రి॥౧-అబ్ధిభవే=సముద్రము నందుఁ బుట్టినవస్తువుపేరు, Marine.

అర్ధనావమ్॥న॥ ౧-నావః=ఓడయొక్క, అర్ధే= సగము పేరు, A boat's half.

అతిను ॥ త్రి॥ ౧ - ఓడనుదాఁటినవస్తువుపేరు, Landed from a boat. [నన్నియు త్రిలింగకములు.

ప్రసన్నశబ్దము మొదలు అగాధశబ్దపర్యంతము

ప్రసన్నః - అచ్ఛః॥ ౨ - నిర్మలవస్తువుపేళ్లు, Transparent, clear. [Turbid,muddy.

కలుషః-అనచ్ఛః-ఆవిలః॥ ౩-కలఁగినదానిపేళ్లు,

నిమ్నమ్-గభీరమ్-గమ్భీరమ్॥౩-లోఁతైనదాని పేళ్లు, Deep. [Shallow.

గన్ధసారః-మలయజః-భద్రశ్రీః॥ పు ॥ -చన్దనః॥ప్న॥౪- చందనము పేళ్లు, Sandal wood.

తైలపర్ణిక గోశీర్షే హ
రిచన్దన(మస్త్రియామ్)॥
౩౯౧॥

తైలపర్ణికమ్॥న॥౧- మిక్కిలిచల్లనైన తెల్లచందనము, white & cool sort. గోశీర్షమ్॥న॥౧-మిక్కిలి వాసనగలచందనము, very fragrant sort. హరిచన్దనమ్॥ప్న॥ ౧ -మామిడిపండువాసనగల పసుపువన్నెచందనము,yellow sort smelling like a ripe mango. ఈ ౩ ను పసుపువన్నెచందనము పేళ్లని కొందఱు.

తిలపర్ణీ తు పత్త్రాఙ్గం
రఞ్జనం రక్తచన్దనమ్ ।
కుచన్దనం

తిలపర్ణీ॥స్త్రీ॥ [ప] తిలపర్ణ॥న్,పు॥-పత్త్రాఙ్గమ్-రఞ్జనమ్-రక్తచన్దనమ్-కుచన్దనమ్॥ న ॥ ౫-ఎఱ్ఱచందనము పేళ్లు, Red sanders.

(చాథ) జాతికోశ జాతి
ఫలే (సమే)॥ ౩౯౨॥

జాతికోశమ్-జాతిఫలమ్॥ న॥ ౨ - జాజికాయ పేళ్లు, Mace.

(కర్పూరాగరుకస్తూరీ)
తక్కోలై)ర్యక్షకర్దమః।

యక్షకర్దమః॥పు॥౧-కర్పూరాగరు కస్తూరీతక్కోలములతోఁగూడిన గంధము పేరు, Perfumed paste.

గాత్రానులేపనీ వర్తి
ర్వర్ణకం (స్యా) ద్విలేప
నమ్॥ ౩౯౩॥

గాత్రానులేపనీ-వర్తిః॥స్త్రీ॥౨- సుగంధద్రవ్యములను జేర్చి మెదిపినముద్దపేళ్లు. వర్ణకమ్-విలేపనమ్॥న॥ ౨-మైపూఁతకై మెదిపినగంధాదులు, ఈ ౪ మైపూఁతయని కొందఱు. Perfume for the person.

చూర్ణాని వాసయోగా

చూర్ణమ్॥న॥-వాసయోగః॥పు॥ ౨ - గంధపొడి

గా (స్సు౬)
ర్భావితం వాసితం (త్రి
షు) । (సంస్కారో గన్ధ
మాల్యాద్యై ర్యస్స్యా
త్త) దధివాసనమ్॥
౩౯౪॥

మాల్యం మాలా స్ర
జౌ (మూర్ధ్ని)
(కేశమధ్యేతు) గర్భ
కః ।

ప్రభ్రష్టకం (శిఖాల
మ్బి)
(పురోన్యస్తం) లలా
మకమ్॥

ప్రాలమ్బ (మృజులమ్బి
స్యా త్కణ్ఠాత్)
వైకక్షకం (తుతత్ ।
య త్తిర్యక్ క్షిప్తము
రసి)
(శిఖాస్వా) పీడ శేఖ
రౌ॥ ౩౯౫॥
రచనాస్యాత్పరిస్పన్ద
Decoration of hair.
ఆభోగః పరిపూర్ణ
తా । Completion.
ఉపధానం తూపబర్హః

పేళ్లు, Perfumed powder. [వు పేళ్లు, Perfumed.

భావితమ్-వాసితమ్-॥త్రి॥ ౨-వాసనగట్టినవస్తు

అధివాసనమ్॥ న॥ ౧-గన్ధమాల్యాద్యైః=గంధమాల్యాదులచే వస్త్రాదులకు, యః సంస్కారః స్యాత్=ఏసంస్కారముగలదో, తత్=దానిపేరు, Adjusting with perfumes.

మాల్యమ్॥న॥-మాలా-స్రక్॥ జ్॥సీ॥౩- మూర్ధ్ని=శిరస్సునందలి పువ్వులదండపేళ్లు, A chaplet.

గర్భకః॥ పు॥ ౧ - కేశమధ్యే = వెండ్రుకలలో బయటికి తెలియనట్లు ముడిచిన పూదండ పేరు, A chaplet worn in the hair.

ప్రభ్రష్టకమ్॥న॥౧-శిఖాలమ్బి = సిగనువ్రేలెడి పూదండపేరు,Suspended from the middle lock.

లలామకమ్ ॥ న ॥ ౧-పురోన్యస్తమ్= నొసటి మీఁదఁ బడునట్లు ముందుగట్టిన పూదండపేరు, Falling over the forehead.

ప్రాలమ్బమ్॥న॥ ౧-కణ్ఠాత్ =మెడనుండి, ఋజులమ్బి = చక్కఁగాఱొమ్మునవ్రేలుపూదండ పేరు, Hung round the neck

వైకక్షకమ్[పా]వైకక్ష్యకమ్॥ న॥ ౧- ఉరసి=ఱొమ్మున,తిర్యక్=జందెమువలెనడ్డముగా,క్షిప్తం=వైచికొన్న,తత్=ఆపూదండపేరు,Worn as a scarf.

ఆపీడః-శేఖరః॥పు॥౨ - శిఖాసు = శిఖమీఁదఁ జుట్టఁబడిన పూదండపేరు, Tied on the crest.

రచనా॥సీ॥-పరిస్పన్దః॥పు॥౨ - మాల్యాదులచేనైన శృంగారవిశేషమును బుట్టించుట పేళ్లు,

ఆభోగః॥పు॥-పరిపూర్ణతా॥సీ॥౨-(వస్తువులయొక్కగాని గుణాదులయొక్కగాని) నిండియుండుట పేరు.

ఉపధానమ్॥న॥-ఉపబర్హః॥పు ॥ ౨ - తలగడ, A pillow.

శయ్యాయాం శయనీయవత్ ॥౩౯౭॥ శయనం	శయ్యా॥ స్త్రీ॥-శయనీయమ్-శయనమ్ ॥ న॥ ౩-పడుపు పేళ్లు, పానుపు, A bed.
మఞ్చ పర్యఙ్క పల్యఙ్కాః ఖట్వయా (సమాః)॥	మఞ్చః-పర్యఙ్కః-పల్యఙ్కః॥పు॥ - ఖట్వా॥స్త్రీ॥ ౪-మంచము పేళ్లు, A bedstead. [to play with.
గేన్దుకః కన్దుకో	గేన్దుకః-కన్దుకః॥పు॥ ౨-చెండు పేళ్లు, బంతి, A ball.
దీపః ప్రదీపః	దీపః- ప్రదీపః॥పు॥ ౨-దీపము పేళ్లు, A lamp.
పీఠమాసనమ్॥ ౩౯౮॥	పీఠమ్-ఆసనమ్॥ న॥ ౨-పీట పేళ్లు, A stool.
సముద్గక స్సంపుటకః	సముద్గకః - సంపుటకః॥ పు॥ ౨ - కరాటము పేళ్లు, సంపుటము, A casket.
ప్రతిగ్రాహః పతద్గ్రహః।	ప్రతిగ్రాహః-పతద్గ్రహః॥ పు॥ ౨-తమ్మపడిగము పేళ్లు, A spitting pot. [A comb.
ప్రసాధనీ కఙ్కతికా	ప్రసాధనీ-కఙ్కతికా॥ స్త్రీ॥ ౨ - దువ్వెన పేళ్లు,
పిష్టాతః పటవాసకః ॥ ౩౯౯॥	పిష్టాతః-పటవాసకః॥ పు॥ ౨ - చీరలు వాసన కట్టు ద్రవ్యము పేళ్లు, Perfumed powder.
దర్పణే ముకురాదర్శౌ	దర్పణః-ముకురః [పా] మకురః - ఆదర్శః॥పు॥ ౩-అద్దము పేళ్లు, A mirror. [పేళ్లు, A fan,
వ్యజనం తాలవృన్తకం।	వ్యజనమ్- తాలవృన్తకమ్॥న॥ ౨- విసనకఱ్ఱ,
ఇతి మనుష్యవర్గః.	మనుష్యులతోఁ జేరిన పదసమూహము ముగిసెను.

సన్తతిర్గోత్రజనన కులా న్యభిజనాన్వయౌ ॥ ౪౦౦ ॥ వంశో ఽన్వవాయ స్సన్తానో	సన్తతిః॥స్త్రీ॥-గోత్రమ్-జననమ్-కులమ్॥ న॥-అభిజనః-అన్వయః-వంశః-అన్వవాయః- సంతానః॥ పు॥ ౯ - వంశము పేళ్లు, Race or lineage.
వర్ణాః (స్యు ర్బ్రాహ్మణాదయః)। [విప్రక్షత్త్రియ విట్శూద్రా శ్చాతుర్వర్ణ్యమితి స్మృతం] ।	వర్ణః॥పు॥౧-జాతి పేరు, Tribe or class. బ్రాహ్మణ క్షత్త్రియ వైశ్యశూద్ర వర్ణములుగూడి చాతుర్వర్ణ్యమనఁబడును.
రాజబీజీ రాజవంశ్యో	రాజబీజీ॥న్॥-రాజవంశ్యః॥ పు॥ ౨ - రాజవంశమునఁబుట్టినవాఁడు, Sprung from a royal family.

బీజ్య స్తుకులసమ్భవః॥ ౪౦౧॥

బీజ్యః-కులసమ్భవః॥ పు॥ ౨-ఏదైననొకవంశము నందుఁబుట్టినవాఁడు, Sprung from any family.

మహాకుల కులీ నార్య సభ్య సజ్జన సాధవః।

మహాకులః - కులీనః - ఆర్యః-సభ్యః - సజ్జనః-సాధుః॥ పు॥ ౬ - మంచికులమునఁబుట్టినవానిపేళ్లు, of honorable parentage.

బ్రహ్మచారీ గృహీ వా నప్రస్థో భిక్షు

బ్రహ్మచారీ॥ న్॥ - గృహీ॥ న్॥ - వానప్రస్థః॥-భిక్షుః॥ పు॥ ఈ౪ ను వరుసగా బ్రహ్మచారికిని(the unmarried religious student), గృహస్థునకును (the married householder), తపస్వికిని (the hermit), సన్యాసికిని (the ascetic) పేళ్లు.

(శ్చతుష్టయే)॥ ౪౦౨॥ ఆశ్రమో౽(స్త్రీ)

ఆశ్రమః॥ ప్న॥ ౧-ఇది, చతుష్టయే=బ్రహ్మచర్యము మొదలగు నాల్గింటికిని పేరు, Religious state.

ద్విజాత్యగ్రజన్మ భూదేవ బాడబాః। విప్రశ్చ బ్రాహ్మణో౽

ద్విజాతిః-అగ్రజన్మా॥న్॥ - భూదేవః-బాడబః॥-విప్రః-బ్రాహ్మణః॥ పు॥ ౬-బ్రాహ్మణునిపేళ్లు, A man of the sacerdotal class. ద్విజః-ద్విజన్మా,అనియును.

(సౌ) షట్కర్మా (యాగాదిభి ర్యుతః)॥ ౪౦౩॥

షట్కర్మా॥ న్, పు॥ ౧-యాగాదిభిః = యజన (Sacrifice), యాజన (assisting to sacrifice), అధ్యయన (study), అధ్యాపన (teaching), దాన (benefaction), ప్రతిగ్రహ(accepting alms) ములతో, యుతః=కూడిన, అసౌ=బ్రాహ్మణునిపేరు.

విద్వాన్విపశ్చిద్దోషజ్ఞ స్సన్ సుధీః కోవిదో బుధః। ధీరో మనీషీ జ్ఞః ప్రాజ్ఞ స్సఙ్ఖ్యావా న్పణ్డితః కవిః ॥ ౪౦౪ ॥ ధీమాన్ సూరిః కృతీ కృష్టి ర్లబ్ధవర్ణో విచక్షణః। దూరదర్శీ దీర్ఘదర్శీ

విద్వాన్॥ న్॥-విపశ్చిత్॥త్॥ - దోషజ్ఞః-సన్॥ త్॥-సుధీః-కోవిదః-బుధః-ధీరః - మనీషీ॥న్॥-జ్ఞః - ప్రాజ్ఞః-సఙ్ఖ్యావాన్॥త్॥-పణ్డితః - కవిః-ధీమాన్॥ త్॥-సూరిః [ప] సూరీ ॥న్॥ - కృతీ॥ న్॥-కృష్టిః-లబ్ధవర్ణః - విచక్షణః॥ పు॥ ౨౦-విద్వాంసునిపేళ్లు, Wise or learned man. దూరదర్శీ॥న్॥ - దీర్ఘదర్శీ॥ న్॥ పు ॥ ౨ - దూరపు ఆలోచనగలవాని పేళ్లు, Provident. ఈ ౨౨ను విద్వాంసునిపేళ్లనియు.

శ్రోత్రియ శ్ఛాన్దసౌ

శ్రోత్రియః-ఛాన్దసః॥ పు॥ ౨-వేదముఁజదివిన

(నమా॥) ౪౦౫॥
ఉపాధ్యాయోఽధ్యాపకో౽
(థస్యాన్నిషేకాదికృ) ద్గురుః।
(మన్త్రవ్యాఖ్యాకృ) దాచార్య An instructor in holy writ.
ఆదేష్టా (త్వధ్వరే) వ్రతీ॥ ౪౦౬॥ యష్టాచ యజమానశ్చ
(ససోమవతి) దీక్షితః।
ఇజ్యాశీలో యాయజూకో
యజ్వా (తు విధినే ష్టవాన్)॥ ౪౦౭॥
(స గీష్పతీష్ట్యా) స్థపతిః
సోమపీథీతు సోమపాః।
సర్వవేదా (స్స యేనే ష్టో యాగ స్సర్వస్వదక్షిణః)॥ ౪౦౮॥
అనూచానః (ప్రవచనే సాఙ్గేఽధీతీ గురో

వానిపేళ్లు, A priest conversant with scripture.

ఉపాధ్యాయః - అధ్యాపకః॥ పు॥ ౨-వేదముఁ జదివించువానిపేళ్లు, A teacher.

గురుః॥ పు॥ ౧-నిషేకాదికృత్ =గర్భాధానము పుంసవనము మొదలయిన కర్మములను చేయించు తండ్రిపేరు, A spiritual parent.

ఆచార్యః॥ పు॥ ౧ - మన్త్రవ్యాఖ్యాకృత్ = కల్పసూత్రసహితముగా వేదముఁ జదివించి దాని యర్థమును దెలియఁజెప్పువానిపేరు.

ఆదేష్టా॥ఋ,పు॥౧-అధ్వరే=యజ్ఞవిషయమయిన యుపదేశముఁజేయువానిపేరు. వ్రతీ॥న్॥ - యష్టా॥ ఋ॥-యజమానః॥ పు॥ ౩-యజ్ఞముఁ జేయువాని పేళ్లు. ఈ ౪ శబ్దములును యజ్ఞకర్తపేళ్లనికొందఱు.

దీక్షితః॥ పు॥ ౧-సోమవతి=సోమముగల యజ్ఞమునందుకర్తయైన, సః=వానిపేరు.

ఇజ్యాశీలః - యాయజూకః॥ పు॥ ౨-పలుమాఱు యజ్ఞముఁజేయుస్వభావముగలవానిపేరు.

యజ్వా॥ న్, పు॥ ౧-విధినా=యథాశాస్త్రముగా, ఇష్టవాన్ =యజ్ఞముచేసినవానిపేరు.

స్థపతిః॥పు॥ ౧-గీష్పతీష్ట్యా = బృహస్పతిపేరుగల ఇష్టిచేత యజ్ఞముచేసినవానిపేరు.

సోమపీథీ॥న్॥[పా]సోమపీతీ॥న్॥-సోమపాః॥ పు॥ ౨ - యజ్ఞముచేసి సోమపానముంజేసినవానిపేళ్లు.

సర్వవేదాః॥ స్, పు॥ ౨ - సర్వస్వదక్షిణః=తన సొమ్మంతయు దక్షిణగాఁగల విశ్వజిత్తుమొదలయిన, యాగః=జన్నము, యేన=ఎవనిచేత, ఇష్టః=చేయఁబడినదో వానిపేరు.

అనూచానః॥పు॥ ౧-గురోః = ఒకగురువువలన, సాఙ్గే ప్రవచనే = షడంగములతోఁగూడిన వేదము

స్తు యః)।

నుజెప్పఁగా, అధీతీ యః=చదివినవాని పేరు.

(లబ్ధానుజ్ఞ) స్సమావృత్తః

సమావృత్తః॥ పు॥ ౧-లబ్ధానుజ్ఞః = వేదాధ్యయనముచేసిన వెనుక గురువుచేత గృహస్థాశ్రమముకొఁఅకు ననుమతిఁబొందిన వాని పేరు.

సుత్వా (త్వభిషవే కృతే)॥ ౪౦౯॥

సుత్వా॥ న్, పు॥ ౧-అభిషవేకృతే = జన్నమునందలి సోమలతనుకొట్టి పిడిచినవాని పేరు.

ఛాత్రాన్తేవాసినౌ శిష్యే

ఛాత్రః-అన్తేవాసీ॥ న్॥ - శిష్యః॥ పు॥ ౩ - శిష్యుని పేళ్లు, A pupil.

శైక్షాః ప్రాథమకల్పికాః।

శైక్షః-ప్రాథమకల్పికః॥ పు॥ ౨-అపుడుచదువ నారంభించిన శిష్యునిపేళ్లు, A novice in Vedas.

(ఏకబ్రహ్మవ్రతాచారా మిథ) స్సబ్రహ్మచారిణః॥ ౪౧౦॥

సబ్రహ్మచారీ॥ న్,పు॥ ౧-ఒకగురువునొద్ద నొక వేదము చదువ నొక వ్రతమునే యాచరించువారికి తమలోఁ దమకుపేరు, Fellow students.

సతీర్థ్యా స్త్వేకగురవః Spiritual brethren.

సతీర్థ్యః-ఏకగురుః॥పు॥ ౨-ఒకగురువునొద్దవేదముగాని మఱియొక విద్యగాని చదువువారిపేళ్లు.

(చితవా నగ్ని) మగ్నిచిత్।

అగ్నిచిత్॥ పు॥ ౧ - అగ్నిం చితవాన్ = అగ్నిచయనముచేసినవానిపేరు, ఆహితాగ్ని, One who has consecrated the sacrificial fire.

(పారంపర్యోపదేశే స్యా) దైతిహ్య మితిహ(వ్యయమ్) ౪౧౧॥

ఐతిహ్యమ్॥ న॥-ఇతిహ॥అవ్య॥ ౨ - పారంపర్యోపదేశే = పారంపర్యముచేత వచ్చిన యుపదేశము పేళ్లు, Traditional instruction.

ఉపజ్ఞా(జ్ఞానమాద్యం స్యాత్)

ఉపజ్ఞా॥ స్త్రీ॥ ౧ - ఆద్యంజ్ఞానమ్=ఉపదేశము లేక తనంతటనే మొదటఁ బుట్టినజ్ఞానము పేరు, Untaught knowledge.

(జ్ఞాత్వాఽరమ్భ) ఉపక్రమః।

ఉపక్రమః॥పు॥ ౧ -జ్ఞాత్వా= ఇదియీలాగున సిద్ధించునని యుపాయముదెలిసి, ఆరమ్భః = ఆరంభించుటకుపేరు, Deliberate commencement.

యజ్ఞ స్సవో౽ధ్వరో యాగ స్సప్తతన్తు ర్మ

యజ్ఞ- సవః- అధ్వరః- యాగః - సప్తతన్తుః- మఘః [పా] మఖః- క్రతుః॥ పు॥ ౮ - యజ్ఞము

ఘుః క్రతుః॥ ౪౧౨॥

పేళ్లు, A sacrifice.

(పాఠో హోమ శ్చాతిథీనాం సపర్యా తర్పణం బలిః । ఏతే పఞ్చమహాయజ్ఞా బ్రహ్మయజ్ఞాదినామకాః॥ ౪౧౩॥

పాఠః = వేదపాఠము, study of scripture; హోమః = వైశ్వదేవాదిహోమము, presenting of oblations to the gods; అతిథీనాం సపర్యా = అతిథిపూజ, hospitable reception of guests; తర్పణమ్=పితృతర్పణము, libation of water to the manes of ancestors; బలిః=భూతబలి, casting of food on the ground for gods or mundane beings; ఏతే = అనునివి, పఞ్చమహాయజ్ఞాః = పంచమహాయజ్ఞము లనఁబడును. (Five daily sacrifices) ఇవేవరుసగా, బ్రహ్మయజ్ఞాదినామకాః= బ్రహ్మయజ్ఞము దేవయజ్ఞము మనుష్యయజ్ఞము పితృయజ్ఞము భూతయజ్ఞమని పేళ్లుగలవి.

సమజ్యా పరిష ద్గోష్ఠీ సభా సమితిసంసదః । ఆస్థానీ (క్లీబ) మాస్థానం (స్త్రీనపుంసకయోః) స్సదః॥ ౪౧౪॥

సమజ్యా - పరిషత్ ॥ద॥ - గోష్ఠీ-సభా - సమితిః-సంసత్ ॥ద॥-ఆస్థానీ॥సీ॥ - ఆస్థానమ్ ॥న॥-సదః॥ స్, స్న॥ ౯ - సామాన్యముగా సభపేళ్లు, ఆస్థానీ శబ్దము మొదలు 3 ను దొరలున్న సభపేళ్లని కొందఱందురు, An assembly or meeting.

ప్రాగ్వంశః (ప్రాగ్ఘవిర్గేహాత్)
A room in front of the offerings.

ప్రాగ్వంశః ॥ పు ॥ ౧ - హవిర్గేహాత్ = హవిస్సులను బెట్టియున్న గృహముకంటె, ప్రాక్ = పూర్వభాగమునందు యజమానుఁడు మొదలయిన వారుండుటకొఱకు నిర్మింపఁబడిన గృహము పేరు.

సదస్యా విధిదర్శినః ।

సదస్యః-విధిదర్శీ ॥న్, పు॥ ౨ - యజ్ఞమునందు హెచ్చుతక్కువలు రాకుండ కనిపెట్టియున్న ఋత్విక్కులపేళ్లు, By-standers whose business it is to notice and correct mistakes.

సభాసద స్సభాస్తారా స్సభ్యా స్సామాజికా (శ్చ తే)॥ ౪౧౫॥

సభాసత్ ॥ద॥- సభాస్తారః - సభ్యః - సామాజికః ॥పు॥ ౪-సభయందుండువానిపేళ్లు, A member of the assembly.

అధ్వర్యూద్గాతృహోతారో (యజుస్సామర్గ్విదః క్రమాత్)।	అధ్వర్యుః - ఉద్గాతా॥ ఋ॥- హోతా॥ ఋ, పు॥ ఈ 3 ను, క్రమాత్ = వరుసగా, యజుస్సామర్గ్విదః = యజుర్వేదమును సామవేదమును ఋగ్వేదమును నెఱిఁగినఋత్విక్కులపేళ్లు, Reciters of the prayers.
ఆగ్నీధ్రాద్యా ధనైర్వార్యా) ఋత్విజో యాజకాశ్చ తే॥ ౪౧౬॥	ఋత్విక్॥జ్॥- యాజకః॥ పు॥౨ - ధనైః=యజ్ఞకర్తధనముచేత, వార్యాః= వరింపఁదగిన, ఆగ్నీధ్రాద్యాః = ఆగ్నీధ్రుఁడు మొదలయిన పదునార్వురకును పేళ్లు, Officiating priest.
వేదిః పరిష్కృతా భూమిః The altar.	వేదిః[ప్రా]వేదీ॥స్త్రీ॥౧ - పరిష్కృతా= యజ్ఞముకొఱకు పరిష్కరింపఁబడిన, భూమిః= భూమిపేళ్లు.
(సమే)స్థణ్డిలచత్వరే।	స్థణ్డిలమ్ - చత్వరమ్॥న॥ ౨ - అగ్నిహోత్రమునుంచుకొఱకు సంస్కారముచేయఁబడిన స్థానముపేళ్లు, Sacrificial ground.
చషాలో యూపకటకః	చషాలః-యూపకటకః॥ పు॥ ౨ - యూపస్తంభమునందలి కొయ్యతోఁ జేసిన కడియము పేళ్లు, A wooden ring on the sacrificial post.
కుమ్బా (సుగహనావృతిః)॥ ౪౧౭॥	కుమ్బా॥స్త్రీ॥౧ - యజ్ఞశాలచుట్టును బెట్టినమిక్కిలి గహనమయిన వెలుగుపేరు, An enclosure round the place of sacrifice.[Top of the post.
యూపాగ్రం తర్మ (నిర్మన్థ్యదారుణి) త్వరణి(ర్ద్వయోః)।	యూపాగ్రం-తర్మ॥న్॥న॥౧- యూపముకొన, అరణిః॥ ప్స॥ ౧- నిర్మన్థ్యదారుణి = అగ్నినిబుట్టించుటకై మథింపఁదగినమ్రానిపేరు, Wood for producing fire by attrition.
దక్షిణాగ్నిర్గార్హపత్యాఽఽహవనీయౌ (త్రయోఽగ్నయః॥ ౪౧౮॥	దక్షిణాగ్నిః- గార్హపత్యః - ఆహవనీయః ॥ పు॥ ఈ 3 ను ప్రత్యేకముగాఁదమతమపేళ్లచేతఁబ్రసిద్ధములయిన మూఁడగ్నులపేళ్లు.
(అగ్నిత్రయమిదం) త్రేతా	త్రేతా॥స్త్రీ॥౧-ఒకమాటచేతమూఁడగ్నులపేరు, The three sacred fires collectively.
ప్రణీత (స్సంస్కృ	ప్రణీతః॥పు॥౧- మంత్రముచేత సంస్కరింపఁ

తో౽నలః) ।

బడినఅగ్ని పేరు, Fire consecrated by prayers.

సమూహ్యః పరిచాయ్యోపచాయ్యా (వగ్నౌ ప్రయోగిణః ॥

సమూహ్యః-పరిచాయ్యః- ఉపచాయ్యః॥ పు॥ ౩-యజ్ఞాగ్ని పేళ్లు, Sacrificial fire.

(యో గార్హపత్యాదానీయ దక్షిణాగ్నిః ప్రణీయతే। తస్మి)న్నానాయ్యో౽

ఆనాయ్యః॥ పు॥౧- గార్హపత్యాత్ = గార్హపత్యాగ్నినుండి, ఆనీయ= తెచ్చి, యః = ఏ, దక్షిణాగ్నిః=దక్షిణాగ్ని, ప్రణీయతే= ప్రణయింపఁబడునో, తస్మిన్ =దానిపేరు.

౽గ్నాయీ స్వాహా చ హుతభుక్ప్రియా ॥

అగ్నాయీ - స్వాహా - హుతభుక్ప్రియాః॥ స్త్రీ॥ ౪-అగ్నిహోత్రుని పెండ్లాము పేళ్లు.

(ఋక్) సామిధేనీ ధాయ్యా (చ యా స్యాదగ్నిసమిన్ధనీ) ॥ ౪_౨౧॥

సామిధేనీ-ధాయ్యా॥ స్త్రీ॥ ౨ - అగ్నిసమిన్ధనీ= అగ్నిని మొదట ప్రజ్వలింపఁజేయు, ఋక్ = వేదఋక్కు, Prayer uttered to excite fire.

(గాయత్రీప్రముఖం) ఛన్దో

ఛన్దః॥ స్,న॥ ౧- గాయత్రి మొదలయిన యిరువదియాఱు ఛందస్సులపేరు, Metre.

(హవ్యపాకే) చరుః (పుమాన్)॥ ౪_౨_౨॥

చరుః॥పు॥ ౧-హవ్యపాకే = అగ్నియందు వేల్వఁదగిన పక్వాన్నముపేరు, A prepared oblation.

ఆమిక్షా (సా శృతోష్ణే యా క్షీరే స్యాద్దధియోగతః)।

ఆమిక్షా॥స్త్రీ॥౧- శృతోష్ణే = కాచఁబడి వేఁడియైన, క్షీరే=పాలయందు, దధియోగతః= పెరుఁగుకూర్చుటవలననైన వికారముపేరు, A mixture of boiled and coagulated milk.

ధవిత్రం (వ్యజనం తద్యద్రచితం మృగచర్మణా)॥ ౪_౨౩॥

ధవిత్రమ్ [పా] ధువిత్రమ్॥న॥ ౧- యజ్ఞమునం దగ్ని ప్రజ్వలనముకొఱకు, మృగచర్మణా=ఇఱ్ఱితోలుచేత, రచితమ్ = చేయఁబడిన, వ్యజనమ్ = విసనకఱ్ఱపేరు, A fan made of antelope's hide.

పృషదాజ్యం (సదధ్యాజ్యే)

పృషదాజ్యమ్॥న॥౧-సదధ్యాజ్యే=పెరుఁగుతోఁగూడిన నేతిపేరు, Oblation of butter and curds.

పరమాన్నం తు పాయసమ్।

పరమాన్నమ్॥ న॥- పాయసమ్॥ న॥ (ప) ॥పు॥ ౨-పాలుపోసివండిన యన్నముపేళ్లు.

హవ్యకవ్యే (దైవపైత్రే అన్నే)

హవ్యమ్- కవ్యమ్॥ న॥ ౨- వరుసగా దేవతలకును పితృదేవతలకును యోగ్యమయిన అన్నము పేళ్లు, Food of the gods and manes.

పాత్రం (స్రువాదికమ్)॥ ౪_౨౪॥

పాత్రమ్॥న॥౧-స్రువాదికమ్=స్రువము చమసము మొదలైనయజ్ఞపాత్రలకన్నిటికిని పేరు, A vessel.

ధ్రువోపభృజ్జుహూః (ర్నాతు) స్రువో (భేదాః స్రుచః స్త్రియః)।

ధ్రువా-ఉపభృత్ -జుహూః॥ సీ॥- స్రువః॥ పు॥ ౪-స్రుచః భేదాః=స్రుక్కుభేదముల పేళ్లు.

ఉపాకృతః (పశురసౌ యోఽభిమన్త్ర్య క్రతౌ హతః)॥ ౪_౨౫॥

ఉపాకృతః ॥ ౧ - క్రతౌ = యజ్ఞమునందు, యః=ఏపశువు, అభిమన్త్ర్య= అభిమంత్రించి, హతః = చంపఁబడినదో, అసౌపశుః = ఆపశువు పేరు, A victim of sacrifice.

పరమ్పరాకం శసనం ప్రోక్షణం (చ వధార్థకమ్)।

పరమ్పరాకమ్- శసనమ్[పా] శమనమ్-ప్రోక్షణమ్॥ న॥౩- వధార్థకమ్ = యజ్ఞమునందలిపశువధ పేళ్లు, Immolation.

(వాచ్యలిఙ్గాః) ప్రమీతోపసమ్పన్నప్రోక్షితా (హతే)॥ ౪_౨౬॥

ప్రమీతః-ఉపసమ్పన్నః-ప్రోక్షితః॥ త్రి॥౩- హతే = యజ్ఞమున హింసింపఁబడిన పశువు మొదలైనదాని పేళ్లు, Slain or immolated.

సాన్నాయ్యం హవి The thing to be offered.

సాన్నాయ్యమ్-హవిః॥ స్, న॥౨- అగ్నియందు వేల్వఁదగినహవిస్సు పేళ్లు. సాన్నాయ్యశబ్దము దధిపయోరూపమైన హవిస్సు పేళ్లని కొందఱు.

(రగ్నౌతు హుతం త్రిషు) వషట్కృతమ్।

వషట్కృతమ్॥ త్రి॥ ౧ - అగ్నౌ=అగ్నియందు, హుతమ్=వేల్వఁబడినహవిస్సు, Sacrificed in fire.

దీక్షాన్తోఽవభృథో (యజ్ఞే)

దీక్షాన్తః-అవభృథః॥ పు॥ ౨-యజ్ఞే=యజ్ఞాంతమునందలి న్యూనాతిరిక్త దోషపరిహారముకొఱకుఁ జేయునిష్టి, Supplemental sacrifice performed to atone for any defect in the principal one.

(తత్కర్మార్హంతు)యజ్ఞియమ్। (త్రిష్వ)

యజ్ఞియమ్॥ త్రి॥౧-తత్కర్మార్హమ్=ఆయజ్ఞకర్మమునకుఁదగినవస్తువు పేరు, Suitable to a sacrifice.

(ధ క్రతుక) ర్మేష్టం

ఇష్టమ్॥ న ॥ ౧- క్రతుకర్మ = క్రతువునందలి హోమదానాది క్రియపేరు, Sacrificial presents.

పూర్తం (ఖాతాది కర్మ యత్)।

పూర్తమ్॥ న॥- ఖాతాదికర్మ యత్ = గుంటలు గుళ్లు తోఁటలు మొదలైనవాని నిర్మించుటపేరు, An act of pious liberality.

అమృతం విఘసో (యజ్ఞ శేషభోజన శేష యోః)॥ ౪౨౮॥

అమృతమ్॥న॥- విఘసః॥పు॥ ఈ-౨- వరుసగా, యజ్ఞ శేష భోజన శేషయోః= జన్నమును జేయఁగా మిగిలినయాజ్యాదులకును దేవబ్రాహ్మణులు భుజింపఁగా మిగిలిన యన్నాదులకును పేళ్లు, Remains of a sacrifice or oblation.

త్యాగో విహాపితం దాన ముత్సర్జన విసర్జనే। విశ్రాణనం వితరణం స్పర్శనం ప్రతిపాదనమ్॥ ప్రాదేశనం నిర్వపన మపవర్జన మంహతిః।

త్యాగః॥ పు॥- విహాపితమ్ [పా] విహాయితమ్- దానమ్ - ఉత్సర్జనమ్ - విసర్జనమ్ - విశ్రాణనమ్- వితరణమ్- స్పర్శనమ్- ప్రతిపాదనమ్ - ప్రాదేశనమ్- నిర్వపనమ్- అపవర్జనమ్॥ న॥- అంహతిః॥ స్త్రీ॥ ౧౩- ఈవిపేళ్లు, Gift or donation.

(మృతార్థం తదహర్దానం త్రిషుస్యా) దౌర్ధ్వ దైహికమ్॥ ౪౩౦॥

ఔర్ధ్వదైహికమ్ [పా] ఔర్ధ్వదేహికమ్॥ త్రి॥ ౧-మృతార్థమ్= మృతులయినవారినిగుఱించి, తదహర్దానమ్ = ఆమృతదినములయందుఁ జేయఁబడు దానముపేరు, నెలమాసికములకును పేరు, Obsequies of a deceased person.

పితృదానం నివాప (స్స్యాత్)

పితృదానమ్॥న॥-నివాపః॥ పు॥ -౨- పితరలనుద్దేశించి చేయఁబడు జలాంజల్యాది దానము పేరు, Gifts in honor of the deceased.

శ్రాద్ధం (తత్కర్మ శాస్త్రతః)।
An obsequial oblation.

శ్రాద్ధమ్॥న॥౧- శాస్త్రతః= శాస్త్రోక్తమయిన దేశకాలపాత్రాది నియమముచేత, తత్కర్మ = ఆ పితృదేవతలనుగూర్చి చేయఁబడు బ్రాహ్మణ భోజనము మొదలయినదానిపేరు, తద్దినము.

అన్వాహార్యం మాసికే

అన్వాహార్యమ్-మాసికమ్॥ న॥-౨- నెలనెలకుం జేయఁబడు పిండపితృయజ్ఞముపేరు, అమావాస్య

శ్రాద్ధము, Monthly obsequies.

(ఉంశోఽష్టమోఽహ్నః కుతపో (ఽస్త్రియామ్)॥ ౪౩౧॥

కుతపః[పా]కుతుపః॥ పు॥ ౧-అహ్నః= పగటియొక్క, అష్టమోఽంశః=ఎనిమిదవపాలు. అనఁగా పగలు ౧౫పాళ్లలో ౭ పాళ్లుపోఁగా౮వపాలనుట, Towards midday (the eighth *muhurta* of the day).

పర్యేషణా పరీష్టి శ్చాన్వేషణా చ గవేషణా।

పర్యేషణా-పరీష్టిః॥ సీ॥ ౨- శ్రాద్ధాదులయందుద్విజభక్తి శు[illegible], Homage. అన్వేషణా-గవేషణా॥ సీ॥ ౨- ధర్మమునరయుట, Investigation. ఈ ౪-సామాన్యముగా వెదకుటపేళ్లనియును, Search.

సని స్త్వధ్యేషణా

సనిః-అధ్యేషణా॥ సీ॥ ౨- పూజ్యుల నొక ప్రయోజనమునందు సత్కార పూర్వకముగా నియోగించుటపేళ్లు, Request or solicitation.

యాచ్ఞాఽభిశస్తిర్యాచనాఽర్థనా ॥ ౪౩౨ ॥ (షట్సు త్రి)

యాచ్ఞా - అభిశస్తిః - యాచనా - అర్థనా॥సీ॥ ౪-అడుగుటపేళ్లు, Asking or begging. ముందు చెప్పఁగల అర్ఘ్యశబ్దము మొదలు ఆగంతు శబ్దమువఱకు నాఱుశబ్దములను॥ త్రి॥

షడర్ఘ్యాద్యా (మర్ఘార్థే)

అర్ఘ్యమ్॥ త్రి॥-అర్ఘార్థే=పూజకొఱకైన జలాదులు. అర్ఘ్యోదకము, A respectful oblation of water.

పాద్యం (పాదాయవారిణి)।

పాద్యమ్॥ త్రి॥ ౧-పాదాయ = పాదముకొఱకైన, వారిణి= ఉదకముపేరు, పాదోదకము, Water for ablution of the feet.

(క్రమా) దాతిథ్యాతిథేయే (అతిథ్యర్థేఽత్ర సాధుని)॥ ౪౩౩॥

ఆతిథ్యమ్-ఆతిథేయమ్॥ త్రి॥ ౨- క్రమాత్ = వరుసగా, అతిథ్యర్థే = అతిథులకొఱకైన యన్నాదులకును, అత్ర సాధుని = అతిథులయందుమంచిదైన భక్ష్యాదులకును పేళ్లు, Hospitality.

స్యా దావేశిక ఆగన్తు రతిథిర్నా (గృహాగతే)।

ఆవేశికః- ఆగన్తుః॥ త్రి॥- అతిథిః॥ పు॥- గృహాగతః॥ ౪-ఇంటికివచ్చిన యతిథిపేళ్లు, A guest.

పూజా నమస్యాఽపచితి స్సపర్యాఽర్చాఽర్హణా(స్సమాః)॥౪౩౪॥

పూజా- నమస్యా- అపచితిః- సపర్యా-అర్చా-అర్హణా ॥ సీ ॥ ౬- పూజించుటపేళ్లు, Worship, reverence.

వరివస్యాతు శుశ్రూషా పరిచర్యా ప్యుపాసనమ్।

వరివస్యా-శుశ్రూషా- పరిచర్యా॥ సీ॥- ఉపాసనమ్॥న॥[ప] ఉపాసనా-ఉపాస్తిః॥సీ॥౪-శుశ్రూషపేళ్లు, Service, propitiation.

వ్రజ్యాఽటాఽట్యా పర్యటనం

వ్రజ్యా-అటా- అట్యా॥ సీ॥- పర్యటనమ్॥ న॥ ౪ - భిక్షాద్యర్థమై పలుమాఱు దిరుగుట పేళ్లు, Wandering for alms.

చర్యా (త్వీర్యాపథస్థితిః)॥ ౪౩౫॥

చర్యా॥ సీ॥ ౧-ఈర్యాపథస్థితిః=ధ్యానమౌనాది వ్రతములయందుస్థిరత్వముయుండుట, Perseverance in austerities.

ఉపస్పర్శస్త్వాచమన

ఉపస్పర్శః॥పు॥- ఆచమనమ్॥ న॥_౨- శుద్ధాచమనము పేళ్లు, Rinsing the mouth.

(మథ) మౌన మభాషణమ్ ।

మౌనమ్- అభాషణమ్॥ న॥ ౨- మాట్లాడకుండుటపేరు, Silence, taciturnity.

ఆనుపూర్వీ(స్త్రియాం వా) ఽవృత్పరిపాటీఅనుక్రమః॥ పర్యాయ శ్చాతిపాత (స్తుస్యా) త్పర్యయ ఉపాత్యయః ।

ఆనుపూర్వీ॥ స్త్రీ॥ - ఆవృత్ - పరిపాటిః॥ [ప] పరిపాటీ॥సీ॥-అనుక్రమః-పర్యాయః॥ పు॥ ౫- స్వాధ్యాయక్రమము పేళ్లు, Order, method.

అతిపాతః-పర్యయః - ఉపాత్యయః ॥ పు ॥ ౩- క్రమముదప్పుట, Violation of the order.

నియమో వ్రత (మస్త్రీ తచ్చోపవాసాది) పుణ్యకమ్॥ ౪౩౬॥

నియమః-వ్రతమ్॥ ప్న॥ ౨ - శాస్త్రోక్తనియమము పేరు, A vow. పుణ్యకమ్॥న॥౧- ఉపవాసాదిరూపమైన ఆవ్రతము పేరు, A penance.

ఉపవస్తం తూపవాసో

ఉపవస్తమ్[పా] ఔపవస్తమ్॥న॥- ఉపవాసః॥ [ప] ఉపోషణమ్॥పు॥_౨-ఉపవాసము పేళ్లు, A fast.

వివేకః (పృథగాత్మతా)।

వివేకః॥పు॥-పృథగాత్మతా॥సీ॥_౨- ప్రకృతిపురుషులు వేఱని యెఱుంగుట పేరు, Discriminating between matter & spirit. True knowledge.

(స్యా) ద్బ్రహ్మవర్చసం వృత్తాధ్యయనర్ధి (రథాఞ్జలిః॥ ౪౩౭॥

బ్రహ్మవర్చసమ్॥న॥-వృత్తాధ్యయనర్ధిః॥ సీ॥ ౨- మంచినడత వేదపాఠములయు సమృద్ధి, Holiness.

బ్రహ్మాఞ్జలిః॥పు॥ ౧ వేదపాఠసమయమునందు

పాఠే) బ్రహ్మాఞ్జలిః
(పాఠే విప్రుషో) బ్ర
హ్మబిన్దవః।

ప్రణవోచ్చారణపూర్వకమైన యంజలిపేరు.

బ్రహ్మబిన్దవః॥ పు॥ ౧-పాఠే = వేదపాఠసమయమునందలి, విప్రుషః॥= నోటవెడలుతుంపరలపేళ్లు, Sanctified saliva.

(ధ్యానయోగాసనే)
బ్రహ్మాసనం
A holy posture.

బ్రహ్మాసనమ్॥ న॥ ౧-ధ్యానయోగాసనే = ధ్యానము చేయుటకొఱకు యోగమునందలి స్వస్తికము పద్మకము మొదలైనయాసనముపేరు.

కల్పో విధి క్రమౌ॥
౪౩౯॥

కల్పః-విధిః-క్రమః॥ పు॥ ౩- ఇది యిటుచేయవలెననెడి వేదోక్తమయినవిధానముపేళ్లు, A sacred precept or rite prescribed by religion.

ముఖ్యః (స్యాత్ప్రథ
మః కల్పో)ఽ
నుకల్ప (స్తతోఽ
ధమః)।

ముఖ్యః॥ పు॥ ౧-ప్రథమః = మొదటచేయు, కల్పః=వేదవిధానముపేరు, A chief injunction.

అనుకల్పః॥ పు॥ ౧-తతః=దానికంటె,అధమః=వెనుకఁజెప్పఁబడు వేదవిధానముపేరు, A secondary or succedaneous injunction.

(సంస్కారపూర్వం
గ్రహణం స్యా) దుపాక
రణం (శ్రుతేః)॥ ౪౪౦॥
obeisance.

ఉపాకరణమ్॥ న॥ ౧ - సంస్కారపూర్వమ్ = ఉపనయనసంస్కారము మొదలుగా, శ్రుతేః గ్రహణమ్ = వేదమును చదువ దొరఁకొనుట పేరు, Holy study of the *Vedas* after initiation.

(సమేతు) పాదగ్రహణ
మభివాదన (మిత్యుభే)।

పాదగ్రహణమ్ - అభివాదనమ్॥ న॥ ౨-గోత్రనామములు చెప్పి మ్రొక్కుటపేళ్లు, A bow or prostration to a person addressed by name.

భిక్షుః పరివ్రాట్ కా
ర్మన్దీ పారాశర్యపి మ
స్కరీ॥౪౪౧॥తపస్వీ తా
పసః పారికాఙ్క్షీ వాచం
యమో మునిః।

భిక్షుః-పరివ్రాట్॥ జ్॥ - కర్మన్దీ॥ న్॥ - పారాశరీ॥న్॥ - మస్కరీ॥ న్॥ పు॥ ౫ - సన్న్యాసిపేళ్లు, A mendicant. తపస్వీ॥న్॥-తాపసః - పారికాఙ్క్షీ॥ న్॥ పు॥ ౩ - తపస్సుగలవానిపేళ్లు, An ascetic. వాచంయమః - మునిః॥ పు॥ ౨-మౌనవ్రతిపేళ్లు, A holy sage practising rigid taciturnity. ఈ ౧౦ సన్న్యాసిపేళ్లనికొందఱు.

(తపః క్లేశసహో)

దాన్తః॥పు॥ ౧ - తపఃక్లేశసహః=తపస్సువలనఁ

దాన్తో
వర్ణినో బ్రహ్మచారి
ణః॥ ౪౪౨॥

ఋషయ స్సత్యవచసః
స్నాతక స్త్వాప్లుతో
(వ్రతీ)

(యే నిర్జి తే న్ద్రియ
గ్రామా) యతినో య
తయ (శ్చ తే)॥ ౪౪౩॥
(యః స్థణ్డిలే వ్రతవశా
చ్ఛే తే) స్థణ్డిలశాయ్య
(సౌ)। స్థాణ్డిల (శ్చా

థ) విరజ స్తమస(స్స్వ)
ద్ద్వయాతిగాః॥ ౪౪౪॥

పవిత్రః ప్రయతః
పూతః
పాషణ్డా స్సర్వలిఙ్గినః।
Heretices.
(పాలాశో దణ్డ) ఆషా
ఢో (వ్రతే)
రామ్భ(స్తు వైణవః)॥
(అస్త్రీ)కమణ్డలుః కుణ్డీ

(వ్రతినా మాసనం)
బృసీ।

గలుగుశ్రమనోర్చువాఁడు, Patient of austerity.

వర్ణీ॥ న్॥ - బ్రహ్మచారీ॥ న్॥ పు॥ ౨ - బ్రహ్మచారిపేళ్లు, A religious student practising austerity; an unmarried man. [పేళ్లు, A saint.

ఋషిః[ప]రిషిః - సత్యవచాః॥స్॥ పు॥౨-ఋషి

స్నాతకః-ఆప్లుతః॥పు॥౨-వ్రతీ=వేదమును చదివినమీఁద నాశ్రమాంతరమును బొందక వ్రతముగలవాఁడై తీర్థస్నానశీలుఁడై యున్న బ్రహ్మచారిపేళ్లు.

యతీ॥ న్॥ - యతిః॥పు॥ ౨-నిర్జితేన్ద్రియగ్రామాః = జయింపఁబడిన యింద్రియ సమూహము గలవానిపేళ్లు, A man with subdued senses.

స్థణ్డిలశాయీ॥న్॥-స్థాణ్డిలః॥పు॥ ౨-వ్రతవశాత్ =వ్రతాధీనత్వమువలన,స్థణ్డిలే=నేలను, యః=ఎవఁడు, శేతే=శయనించునోవాఁడు, One who sleeps on the bare ground by way of mortification.

విరజస్తమాః॥స్॥ - ద్వయాతిగః॥పు॥౨-రజస్తమోగుణములను విడిచియున్న సాత్త్వికులపేళ్లు, Men perfectly virtuous.

పవిత్రః - ప్రయతః-పూతః॥ పు॥ ౩-పవిత్రుఁడయినవానిపేళ్లు, Holy, pious, or sacred person.

పాషణ్డః[పా]పాఖణ్డః-సర్వలిఙ్గీ॥ న్॥పు॥ ౨-వేదబాహ్యులైన బౌద్ధకాపాలికక్షపణకాదులపేళ్లు.

ఆషాఢః॥ పు॥ ౧-పాలాశః దణ్డః = వ్రతమునందుఁ బట్టుమోదుగుకోలపేరు, A student's staff.

రామ్భః॥ పు॥ ౧ - వైణవః=వెదురుకోలపేరు.

కమణ్డలుః॥ ప్న॥-కుణ్డీ॥ స్త్రీ॥ ౨ - కమండలువుపేళ్లు, A wooden water-pot of an ascetic.

బృసీ [ప] బృషీ॥ స్త్రీ॥ ౧ - వ్రతినామ్=వ్రతస్థులయొక్క, ఆసనమ్ = దర్భాదులచేతఁ జేయఁబడిన యాసనముపేళ్లు.

అజినం చర్మ కృత్తిః స్త్రీ

అజినమ్-చర్మ॥న్,న॥-కృత్తిః॥స్త్రీ॥౩ = చర్మము పేళ్లు, Deer skin.

భైక్షం భిక్షాకదమ్బకమ్॥ ౨౪౬॥

భైక్షమ్-భిక్షాకదమ్బకమ్॥న॥ ౨-బిచ్చమెత్తిన పదార్థములయొక్క గుంపు, Aggregate of alms.

స్వాధ్యాయ(స్స్యా)జ్జప Reading inaudibly, or muttering prayers.

స్వాధ్యాయః-జపః [పా] జాపః॥పు॥౨ - తమ వేదమునుజదువుటపేళ్లు, అవృత్తిచేత వేదమును జదువుటయని కొందఱందురు.

స్సుత్యాఽభిషవ స్సవనం (చసా)।

సుత్యా॥స్త్రీ॥-అభిషవః॥పు॥-సవనమ్॥న॥ ౩- స్నానమునకును సోమలతను దంచుటకును పేళ్లు.

(సర్వైనసా ముపధ్వంసి జప్యం త్రిష్వ) ఘమర్షణమ్॥ ౨౪౭॥

అఘమర్షణమ్॥త్రి॥౧-సర్వైనసామ్= సమస్త పాపములను, అపధ్వంసి=పోఁగొట్టు, జప్యమ్= మంత్రముపేరు, An expiatory prayer.

దర్శశ్చ పౌర్ణమాసశ్చ (యాగౌ పక్షాన్తయోః పృథక్)।

దర్శః-పౌర్ణమాసః [పా] పూర్ణమాసః ॥ పు॥ ఈ-౨, పక్షాన్తయోః=అమావాస్యాపౌర్ణమాసుల యందుఁజేయంబడు, పృథక్ యాగౌ=వేర్వేఱుయాగములపేళ్లు, Half-monthly sacrifice.

(శరీరసాధనాపేక్షం నిత్యం యత్కర్మ త) ద్యమః॥ ౨౪౮॥

యమః॥పు॥౧-శరీరసాధనాపేక్షమ్= శరీరమును మాత్రము సాధనముగా నపేక్షించునదై, నిత్యం యత్కర్మ=నిత్యముగాఁజేయఁదగిన సత్యాహింసాదికర్మములపేరు, A perpetual duty.

నియమ(స్తుసయత్కర్మానిత్య మాగన్తుసాధనమ్)।

A voluntary duty.

నియమః॥పు॥౧-ఆగన్తుసాధనమ్= శరీరముకంటె బాహ్యములయిన మృజ్జలాదులను సాధనముగాఁ గలిగినదై, అనిత్యంయత్కర్మ సః = సమయవిశేషములయందు కామనాదులచేత చేయఁదగిన అనిత్యమైన స్నానోపవాసజపాది కర్మములపేరు.

క్షౌరంతు భద్రాకరణం ముణ్డనం వపనం తథా॥

క్షౌరమ్-భద్రాకరణమ్-ముణ్డనమ్-వపనమ్ ॥ న॥ ౪- క్షౌరముపేళ్లు, Shaving.

ఉపవీతం యజ్ఞసూత్రం (ప్రోద్ధృతేదక్షిణే

ఉపవీతమ్॥న॥౧-దక్షిణేకరే=కుడిభుజము,ప్రోద్ధృతేసతి = తొడుగఁబడుచుండఁగా, యజ్ఞసూత్రమ్=

కరే)।

ఎడమ భుజముమీఁది జందెముపేరు, The seered thread passed over the left shoulder.

ప్రాచీనావీత (మన్యస్మిన్)

ప్రాచీనావీతమ్॥న॥౧-అన్యస్మిన్ = ఎడమభుజము, ప్రోద్ధృతేసతి=తొడుగఁబడుచుండఁగా, యజ్ఞసూత్రమ్=కుడిభుజముమీఁది జందెముపేరు.

నివీతం (కణ్ఠలమ్బితమ్)॥ ౭౫౦॥

నివీతమ్॥న॥౧-కణ్ఠలమ్బితమ్ = మెడనుహారమువలెవ్రేలాడు, యజ్ఞసూత్రమ్=జందెముపేరు.

అఙ్గుల్యగ్రే తీర్థం దైవం స్వల్పాఙ్గుల్యోర్మూలే కాయమ్। మధ్యేఽఙ్గుష్ఠాఙ్గుల్యోః పైత్రం మూలే త్వఙ్గుష్ఠస్య బ్రాహ్మమ్॥ ౭౫౧॥

దైవంతీర్థమ్ = దేవసంబంధమైన తీర్థము, అఙ్గుల్యగ్రే=వ్రేళ్లతుదయందును, కాయమ్=ఋషిసంబంధమైనతీర్థము, స్వల్పాఙ్గుల్యోః=చిటికెనవ్రేలు దర్భవ్రేళ్లయొక్క, మూలే=మొదటను, పైత్రమ్=పితృసంబంధమయినతీర్థము, అఙ్గుష్ఠాఙ్గుల్యోః=పెనువ్రేలు జుట్టనవ్రేళ్లయొక్క, మధ్యే=నడుమను, బ్రాహ్మమ్=బ్రహ్మసంబంధమయిన తీర్థము, అఙ్గుష్ఠస్య = పెనువ్రేలియొక్క, మూలే=మొదటనునుండును, అనఁగా నాయాప్రదేశములయందు వారివారికిఁ దర్పణములు చేయవలయుననుట.

(స్యా)ద్బ్రహ్మభూయం బ్రహ్మత్వం బ్రహ్మసాయుజ్య(మిత్యపి)।

బ్రహ్మభూయమ్-బ్రహ్మత్వమ్-బ్రహ్మసాయుజ్యమ్॥న॥3-బ్రహ్మస్వరూపమౌట పేళ్లు, Identification with Brahma, Godhead.

దేవభూయాదికం (తద్వత్)

Becoming identified with a god.

దేవభూయాదికమ్=దేవభూయశబ్దము మొదలయినశబ్దజాతము అనఁగా దేవభూయమ్, దేవత్వమ్, దేవసాయుజ్యమ్, అనుశబ్దములు, తద్వత్ = అట్లే దేవస్వరూపమౌట. ఈ 3 ను-॥న॥.

కృచ్ఛ్రం (సాన్తపనాదికమ్)॥ ౭౫౨॥

కృచ్ఛ్రమ్॥న॥౧-సాన్తపనాదికమ్ = సాంతపన చాంద్రాయణాది వ్రతములపేరు, A penance.

(సన్న్యాసవత్యనశనే పుమాన్) ప్రాయో

ప్రాయః॥పు॥౧-సన్న్యాసవతి = సర్వసంగపరిత్యాగముతోఁ గూడుకొని, అనశనే=ప్రాణపరిత్యాగపర్యంత మాహారము లేక యుండుట పేరు. Fasting to die.

ఽథ వీరహా । నష్టాగ్నిః

వీరహా॥న్॥-నష్టాగ్నిః॥ పు॥ ౨- ఉత్సన్నేష్టిఁజేసి గార్హపత్యాగ్నిని విడిచినవానిపేళ్లు.

కుహనా (లోభా న్మిథ్యేర్యాపథకల్పనా) ॥ ౮౫౩॥

కుహనా॥ స్త్రీ॥ ౧-లోభాత్ = ఆశవలన, మిథ్యేర్యా పథకల్పనా = అసత్యభిక్షు ధర్మమార్గమును కల్పించుకొని తిరుగుటపేరు, Hypocrisy. Practice of religious austerities through avarice.

వ్రాత్య (స్సంస్కారహీన స్స్యాత్)

వ్రాత్యః॥ పు॥౧-సంస్కారహీనః = ఉపనయనాది సంస్కారములు లేనివానిపేరు, An uninitiated person.

దస్వాధ్యాయో నిరాకృతిః ।

అస్వాధ్యాయః-నిరాకృతిః॥ పు॥ ౨- వేదము చదువనివాఁడు,One who has not duly read the *Vedas*.

ధర్మధ్వజీ లిఙ్గవృత్తి

An imposter.

ధర్మధ్వజీ॥న్॥- లిఙ్గవృత్తిః॥ పు॥ ౨- రిత్తవేషమున బ్రదుకువానిపేళ్లు, A hypocrite.

రవకీర్ణి (క్షతవ్రతః)॥ ౮౫౪॥

అవకీర్ణీ॥ న్॥- క్షతవ్రతః॥పు॥౨- పరస్త్రీగమనాదులచేత నష్టమయిన వ్రతముగలవాని పేరు, A violator of his vow through incontinence.

(సుప్తే యస్మి న్నస్తమేతి సుప్తే యస్మి న్నుదేతి చ । అంశుమా) నభినిర్ముక్తాభ్యుదితౌ (తౌ యథాక్రమమ్) ॥ ౮౫౫॥

యస్మిన్ = ఏద్విజుఁడు, సుప్తేసతి = నిద్రపోవుచుండఁగా, అంశుమాన్ = సూర్యుఁడు, అస్తమ్= అస్తమయమును, ఏతి = పొందుచున్నాఁడో, యస్మిన్ =ఏద్విజుఁడు, సుప్తేసతి=నిద్రపోవుచుండఁగా, ఉదేతిచ= ఉదయించుచున్నాఁడో, తౌ=ఆద్విజులిద్దఱును, యథాక్రమమ్=వరుసగా, అభినిర్ముక్తాభ్యుదితౌ=అభినిర్ముక్తుఁడనియును, One who is asleep at sun-set. అభ్యుదితుఁడనియును,—at sun-rise.

పరివేత్తాఽ (నుజోఽనూఢే జ్యేష్ఠే దారపరిగ్రహాత్)।

జ్యేష్ఠే=అన్న, అనూఢేసతి = పెండ్లియాడక యుండఁగా, అనుజః = తమ్ముఁడు, దారపరిగ్రహాత్ =తాను పెండ్లియాడుటవలన, పరివేత్తా = పరివేత్తయనఁబడును. పరివేత్తా॥ ఋ, పు॥

పరివిత్తి (స్తు తజ్జ్యాయాన్)

పరివిత్తిః॥పు॥౧-తజ్జ్యాయాన్ = ఆపరివేత్తయొక్క యన్నపేరు, An unmarried elder broth

వివాహోపయమౌ (సమౌ॥ తథా) పరిణయోద్వాహోపయామాః పాణిపీడనమ్ ।

వివాహః - ఉపయమః-పరిణయః - ఉద్వాహః- ఉపయామః॥ పు॥ -పాణిపీడనమ్॥ న॥ ౬ - పెండ్లిపేళ్లు, Marriage.

వ్యవాయో గ్రామ్యధర్మో మైథునం నిధువనం రతమ్॥ ౪౫౭॥

వ్యవాయః- గ్రామ్యధర్మః॥ పు॥ - మైథునమ్ - నిధువనమ్-రతమ్ [ప] సురతమ్॥ ౫- స్త్రీసంగమము పేళ్లు, Copulation; sexual intercourse.

త్రివర్గో (ధర్మకామార్థైః)

త్రివర్గః॥పు॥౧-ధర్మకామార్థైః= ధర్మకామార్థములు మూఁటికినొకపేరు, The aggregate of the three ends of human life: viz. duty,love and wealth.

శ్చతుర్వర్గ (స్సమోక్షకైః) ।

చతుర్వర్గః॥ పు॥౧ - సమోక్షకైః=మోక్షముతోఁగూడుకొనియున్న ధర్మకామార్థములు నాల్గును, The above three with final beatitude.

(సబలైస్తైః) శ్చతుర్భద్రమ్

చతుర్భద్రమ్॥న॥౧ - సబలైః=బలవంతులైన, తైః=ఆ నాల్గింటికి నొకపేరు, The four ends of human life equally potent.

జన్యాః (స్నిగ్ధా వరస్య యే)॥ ౪౫౮॥

ఇతి బ్రహ్మవర్గః.

జన్యాః॥పు॥౧ - వరస్య=పెండ్లికొడుకుయొక్క, స్నిగ్ధాః=చెలికాండ్రు, The bridegroom's friends.

బ్రాహ్మణులతోఁ జేరిన పదసమూహము ముగిసెను.

మూర్ధాభిషిక్తో రాజన్యో బాహుజః క్షత్రియో విరాట్ ।

మూర్ధాభిషిక్తః - రాజన్యః - బాహుజః - క్షత్రియః [ప] క్షత్రః - విరాట్॥ ట్॥ పు॥ ౬-పట్టబద్ధుఁడయిన క్షత్రియునికిని ఆవంశమునఁ బుట్టినవారికిని పేళ్లు, A man of the military tribe.

రాజ్ఞి రాట్పార్థివ క్ష్మాభృన్నృప భూప మహీక్షితః॥ ౪౫౯॥

రాజా॥న్॥ - రాట్॥ ట్॥ - పార్థివః-క్ష్మాభృత్॥ త్॥-నృపః-భూపః - మహీక్షిత్॥ త్॥ పు॥ ౭-ప్రజలను పాలించు క్షత్రియునికిని ఆకార్యమును చేయు మఱియొకనికి పేళ్లు, A king, a prince.

(రాజాతు ప్రణతాశే

అధీశ్వరః॥పు॥౧-ప్రణతాశేషసామన్తః=తనకు

షసామన్తస్స్యా) దధీశ్వరః ।

(మ్రొక్కుచున్న సకలసామంతులుగల, రాజా= రాజుపేరు. సామంతు లనఁగా తనదేశముచుట్టు నుండు రాజులు, An emperor paramount over all the neighbouring princes.

చక్రవర్తీ సార్వభౌమో

చక్రవర్తీ॥న్॥-సార్వభౌమః॥ పు ॥ ౨-సమస్త భూమినేలు రాజుపేళ్లు, A universal monarch.

(నృపోఽన్యో) మణ్డలేశ్వరః॥ ౪౬౦॥

మణ్డలేశ్వరః ॥ పు॥ ౧ - సార్వభౌమునికంటె, అన్యః = వేఱైె కొంతభూమినేలు, నృపః = రాజు పేరు, A tributary prince.

(యే నేష్టం రాజసూయేన మణ్డల స్యేశ్వర శ్చ యః । శాస్తి య శ్చాజ్ఞయా రాజ్ఞ స్స) సమ్రా

యేన=ఎవనిచేత, రాజసూయేన = రాజసూయమను యాగముచేత, ఇష్టమ్=యజింపఁబడెనో, యః=ఎవ్వఁడు, మణ్డలస్య=హిమవత్సేతుమధ్యభూమికి, ఈశ్వరః=ప్రభువై యున్నాఁడో, యః=ఎవఁడు, ఆజ్ఞయా=తనయాజ్ఞచేత, రాజ్ఞః=సకలరాజులను, శాస్తి=శిక్షించుచున్నాఁడో, సః=వారుముగ్గురును సమ్రాట్టులనంబడుదురు. ఈమూఁడువిధములుగల యొకఁడే సమ్రాట్టనికొందఱు. సమ్రాట్॥ జ్,పు॥ A paramount sovereign who has performed a *Rajasuya* sacrifice.

(డథ)రాజకమ్॥౪౬౧॥ రాజన్యకం (చ నృపతి క్షత్త్రియాణాం గణే క్రమాత్) ।

రాజకమ్ - రాజన్యకమ్॥ న॥ ౨-క్రమాత్= వరుసగా, నృపతిగణే=ప్రజలనేలు రాజుల సమూహమునకును, An assemblage of princes; క్షత్త్రియాణాంగణే = క్షత్త్రియజాతివారి సమూహమునకును పేళ్లు, An assemblage of warriors.

మన్త్రీ ధీసచివో ఽమాత్యోఽ

మన్త్రీ॥న్॥-ధీసచివః॥-అమాత్యః॥ పు॥ ౩-ఆలోచనఁజెప్పుమంత్రిపేళ్లు, A minister, a counsellor.

(న్యే)కర్మసచివా (స్తతః)॥ ౪౬౨॥

కర్మసచివః॥పు॥౧-తతః=ఆమంత్రికంటె,అన్యే= వేఱైన చిల్లరపనులవారిపేరు, Other ministers.

మహామాత్రాః ప్రధానాని

మహామాత్రః॥పు॥-ప్రధానమ్॥ న॥ [ప] ॥పు॥ ౨ - అధికులును హీనులును గాక నడితరమైన

సేనాపతి మొదలయినవారిపేళ్లు, The king's companions. [తులు, The priest or chaplain

పురోధాస్తుపురోహితః।

పురోధాః॥ స్॥-పురోహితః॥ పు॥ ౨-పురోహి

(ద్రష్టరి వ్యవహారాణాం) ప్రాడ్వివాకాక్షదర్శకౌ॥ ౪౯౩॥

ప్రాడ్వివాకః - అక్షదర్శకః॥ పు॥ ౨-వ్యవహారాణాం ద్రష్టరి = వ్యవహారములను విచారించు ధర్మాధికారిపేళ్లు, The judge.

ప్రతీహారే ద్వారపాలద్వాఃస్థ ద్వాఃస్థిత దర్శకాః।

ప్రతీహారః [ప] ప్రతిహారః- ద్వారపాలః-ద్వాఃస్థః-ద్వాఃస్థితః-దర్శకః॥ పు ॥ ౫ - వాకిటికావలివాని పేళ్లు. 'ద్వాఃస్థితదర్శకః' అని యొకపేరుగాఁ గొందఱందురు, Door-keeper, porter.

రక్షివర్గ స్త్వనీకస్థోఽథాధ్యక్షాధికృతౌ (సమౌ)॥ ౪౯౪॥

రక్షివర్గః - అనీకస్థః॥ పు॥ ౨ - అంగరక్షకుల సమూహముపేళ్లు, The royal body-guard.

అధ్యక్షః-అధికృతః॥ పు॥ ౨-ఎందునేని యొకదానియందు నధికారముగలవానిపేళ్లు, Officer.

స్థాయుకోఽ (ధికృతో గ్రామే)

స్థాయుకః॥పు॥౧-గ్రామే=ఒకగ్రామమునందు, అధికృతః = అధికారముగలవానిపేరు, An over-seer of a village.

గోపో (గ్రామేషు భూరిషు)।

గోపః॥పు॥౧-భూరిషుగ్రామేషు= అనేకగ్రామములయం దధికారము గలవానిపేరు, The super-intendent of a district.

భౌరికః (కనకాధ్యక్షే)

భౌరికః॥ పు॥ ౧-కనకాధ్యక్షః= బంగారమునందలి యధికారముగలవానిపేరు, The treasurer.

రూప్యాధ్యక్షస్తు నైష్కికః॥ ౪౯౫॥

రూప్యాధ్యక్షః-నైష్కికః॥ పు॥ ౨-టంకసాలయధికారిపేళ్లు, The master of the mint.

(అన్తఃపురే త్వధికృతస్స్యా) దన్తర్వంశికో (జనః)

అన్తర్వంశికః॥ పు॥ ౧-అన్తఃపురే=అంతఃపురమునందు,అధికృతః=అధికారియైన, జనః=జనుఁడు, The chamberlain.

సౌవిదల్లాః కఞ్చుకినః స్థాపత్యాస్సౌవిదా (శ్చతే)॥ ౪౯౬॥

సౌవిదల్లః - కంచుకీ॥ న్॥-స్థాపత్యః - సౌవిదః॥ పు ॥ ౪ - అంతఃపురమునందలి కావలివానిపేళ్లు, Attendants guarding the king's harem.

శణ్ఢో వర్షవర(స్తుల్యౌ)

శణ్ఢః [పా] షణ్ఢః-వర్షవరః॥ పు॥ ౨ - వృషణ హీనులుగాని యన్యులుగాని స్త్రీస్వభావముగల వారిపేళ్లు, నపుంసకులు, A eunuch.

సేవకార్థ్యనుజీవినః ।

సేవకః-అర్థీ॥న్॥ - అనుజీవీ॥ న్॥పు॥ 3-సేవకుని పేళ్లు, కొలువుగాఁడు, A servant.

(విషయానన్తరో రాజా)శత్రు ర్మిత్ర(మతః పరమ్)॥ ౭౬౭॥ ఉదాసీనః (పరతరః)

విషయానన్తరః=తనదేశమునకంటెచేరిన యావలిదేశమునందుండు, రాజా=రాజు, శత్రుః॥ పు॥=శత్రువు, అతఃపరం=ఆశత్రుదేశమునకు నావలదేశమునందుండెడిరాజు, మిత్రమ్॥న॥=మిత్రుఁడు, పరతరః॥పు॥=ఆమిత్రునిదేశమునకు నావలదేశమునందుండురాజు,ఉదాసీనః=ఉదాసీనుఁడు, Neutral.

పార్ష్ణిగ్రాహ (స్తుపృష్ఠతః) ।

పార్ష్ణిగ్రాహః॥పు॥౧-ఒకదిక్కును గెలువఁబోవు రాజునకు, పృష్ఠతః=వెనుక నుండు శత్రువుపేరు, An enemy in the rear.

రిపౌ వైరి సపత్నారి ద్విష ద్ద్వేషణ దుర్హృదః॥ద్విడ్విప క్షాహితామిత్ర దస్యు శాత్రవ శత్రవః । అభియాతిపరారాతి ప్రత్యర్థి పరిపన్థినః॥

రిపుః-వైరీ॥న్॥-సపత్నః - అరిః - ద్విషత్॥ద్॥-ద్వేషణః - దుర్హృత్॥ ద్॥-ద్విట్॥ ష్॥-విపక్షః-అహితః - అమిత్రః - దస్యుః - శాత్రవః - శత్రుః-అభియాతిః [పా] అభిఘాతిః [ప] అభిఘాతీ॥ న్॥ - పరః-అరాతిః- ప్రత్యర్థీ॥న్॥-పరిపన్థీ॥న్॥పు॥౧౯-శత్రువుపేళ్లు, An enemy ; a hostile party.

స్నిగ్ధో వయస్య స్సవయా ।

స్నిగ్ధః-వయస్యః-సవయాః॥ స్॥పు॥3 - సమానవయస్సుగలచెలికానిపేళ్లు, A companion.

(అథ) మిత్రం సఖా సుహృత్ ।

మిత్రమ్॥న॥-సఖా॥ఇ,పు॥ - సుహృత్॥ద్,పు॥3-స్నేహితునిపేళ్లు, A friend, an ally. [Friendship.

సఖ్యం సాప్తపదీనం (స్యా) దనురోధోఽనువర్తనమ్॥ ౭౭౦॥

సఖ్యమ్-సాప్తపదీనమ్॥ న॥ ౨-చెలిమిపేళ్లు, అనురోధః॥ పు॥ - అనువర్తనమ్॥న॥ ౨ - అనుకూలించుట పేళ్లు, Compliance. Serving.

యథార్హావర్ణః ప్రణిధి రపసర్ప శ్చరః స్ప

యథార్హావర్ణః - ప్రణిధిః - అపసర్పః - చరః - స్పశః-చారః - గూఢపురుషః॥ పు॥ ౭ - వేగులవాని

శః। చారశ్చ గూఢపురుష

పేళ్లు, A spy, A secret agent in a disguise. ఇందులో మొదటి ౨ను - కృషీవలభిక్షుకాది రూపముచేతనుండు వేగులవానిపేళ్లని కొందఱు.

శ్చాప్తః ప్రత్యయిత (స్త్రిషు)॥ ౪౭౧॥

ఆప్తః - ప్రత్యయితః॥ త్రి॥ ౨ - ఆప్తునిపేళ్లు, Trusted, confidential.

సాంవత్సరో జ్యౌతిషికో దైవజ్ఞగణకా(వపి। స్యు) ర్మౌహూర్తిక మౌహూర్త జ్ఞాని కార్తాన్తికా (అపి)॥ ౪౭౨॥

సాంవత్సరః-జ్యౌతిషికః - దైవజ్ఞః - గణకః - మౌహూర్తికః-మౌహూర్తః - జ్ఞానీ॥న్॥ - కార్తాన్తికః॥ పు॥ ౮-జోస్యునిపేళ్లు, An astrologer or an astronomer.

తాన్త్రికో జ్ఞాతసిద్ధాన్త

తాన్త్రికః - జ్ఞాతసిద్ధాన్తః॥పు॥ ౨-ఏదైననొకశాస్త్రముయొక్క తత్త్వము దెలిసినవానిపేళ్లు, A man versed in any science.

స్సత్త్రీ గృహపతి (స్సమౌ) ।

సత్త్రీ॥న్॥-గృహపతిః॥ పు॥ ౨ - సదాదానము చేయువానిపేళ్లు, A generous house-holder.

లిపికారో౽క్షరచణో౽క్షరచుఞ్చుశ్చ లేఖకే॥ లిఖితాక్షరసంస్థానే లిపిర్లిబి(రుభే స్త్రియౌ)। A writing.

లిపికారః [పా] లిపింకరః-అక్షరచణః-అక్షరచుఞ్చుః- లేఖకః॥పు॥ ౪- లేఖకునిపేళ్లు, లేకరి, A scribe.

లిఖితమ్ - అక్షరసంస్థానమ్ - లిపిః [పా] లిపీ-లిబిః[పా] లిబీ॥స్త్రీ॥ ౨-వ్రాయఁబడిన యక్షరముల యాకారముపేళ్లు. 'అక్షరవిన్యాసే' అనెడి పాఠమునందు, లిఖితా - లిపిః-లిబిః॥ స్త్రీ॥ 3-వ్రాఁతపేళ్లు.

(స్యా) త్సందేశహరో దూతో

సందేశహరః - దూతః॥ పు॥ ౨ - దూత పేళ్లు, A messenger, envoy.

దూత్యం (తద్భావ కర్మణీ)॥ ౪౭౪॥

దూత్యమ్ [ప] దౌత్యమ్॥న॥ ౧ - తద్భావకర్మణీ = ఆదూతయొక్క భావకర్మములకుపేరు, An embasy or message.

అధ్వనీనో౽ధ్వగో౽ధ్వన్యః పాన్థః పథిక (ఇత్యపి) ।

అధ్వనీనః-అధ్వగః - అధ్వన్యః - పాన్థః-పథికః॥ పు॥ ౫ - తెరువరిపేళ్లు, త్రోవనడచువాఁడు, A traveller.

(స్వా మ్యమాత్య సు

స్వామీ॥న్॥ = రాజు, అమాత్యః=మంత్రి, సు

హృత్కోశరాష్ట్ర దుర్గ బలానిచ)॥ ౪౭౫॥ రాజ్యాఙ్గాని (ప్రకృతయః పౌరాణాం శ్రేణయోఽపిచ)।

The requisites of regal administration.

హృత్ ॥ద॥=చెలికాఁడు, కోశః=భండారము, రను ॥పు॥, రాష్ట్రమ్=పట్టణముతోఁగూడినదేశము, దుర్గమ్ = పర్వతాదులచేత పోశక్యముగానిపట్టణము, బలమ్=సేన, 3 ను॥న॥ ఈ ౭ను, రాజ్యాఙ్గాని=రాజ్యాంగములు. ప్రకృతయః ॥స్త్రీ॥=ఇవి ప్రకృతులని చెప్పఁబడును. పౌరాణాం శ్రేణయోఽపిచ= ఒకఁడు ముఖ్యుఁడుగాఁ గలవారును సజాతీయులును నైన పురజనుల సమూహములు ప్రకృతులనఁబడును.

సన్ధి(ర్నా) విగ్రహో యాన మాసనం ద్వైధ మాశ్రయః॥ ౪౭౬॥ షడ్గుణా

Six expedients in foreign politics.

సన్ధిః॥పు॥= శత్రువుతోసంధిపొసఁగుట, peace; విగ్రహః॥ పు॥=కలహించుట, war; యానమ్॥ న॥ దండెత్తుట; invading. ఆసనమ్॥న॥= యుద్ధమునకు సమయముఁజూచుట, maintaining a post; ద్వైధమ్॥న॥=భేదముపుట్టించుట, a stratagem; ఆశ్రయః॥పు॥=బలవంతునిఁజేపట్టుట, recourse to help; ఈ ౬ ను, షడ్గుణాః=షడ్గుణము లనంబడును.

శ్శక్తయ (స్తిస్రః ప్రభావోత్సాహ మన్త్రజాః)।

ప్రభావః= కోశదండమువలనఁబుట్టిన తేజస్సు, majesty; ఉత్సాహః = ఎక్కువైనపరాక్రమచేష్ట, perseverance; మన్త్రః = సంధివిగ్రహాదులను తగినట్లు ప్రయోగించెడునెఱుక, counsel; (వీనివలన) జాః=పుట్టిన, తిస్రః = మూఁడుబలములును, శక్తయః=శక్తులనఁబడును. అవి ప్రభుశక్తి, ఉత్సాహశక్తి,మంత్రశక్తి అనిచెప్పఁబడును.శక్తిః॥స్త్రీ॥, Power.

(క్షయః స్థానంచ వృద్ధిశ్చ) త్రివర్గో (నీతివేదినామ్)॥ ౪౭౭॥

The three states.

క్షయః॥ పు॥ = శత్రువుకంటె తానుతక్కువై యుండుట, loss; స్థానమ్॥న॥= శత్రువును తానును సమముగానుండుట, equality; వృద్ధిః॥స్త్రీ॥= శత్రువు కంటె తానెక్కువైయుండుట, success; ఈ 3ను, త్రివర్గః॥పు॥=నీతివేదులకు త్రివర్గములనంబడును.

(స) ప్రతాపః ప్రభావ (శ్చ యత్తేజః కోశద

ప్రతాపః-ప్రభావః ॥పు॥ ౨-కోశదణ్డజమ్ = భండారమువలనను దండువలనను పుట్టిన, యత్తే

ణ్డజమ్) ।

జః = తేజస్సుపేళ్లు, The dignity arising from treasure and forces; Majesty.

(సామదానే భేదదణ్డావి) త్యుపాయ (చతుష్టయమ్)॥ ౪౭॥

సామ॥న్, న॥ = ప్రియముఁ జెప్పుట, దానమ్॥ న॥ = దానమిచ్చుట, bribery. భేదః॥పు॥ = కూడియున్నవారిని వేఱుపఱుచుట, దణ్డః॥ పు॥ = పీడించుట, ఇతి ఉపాయ చతుష్టయమ్ = ఈ ౪ ను ఉపాయములనఁబడును. ఉపాయః॥పు॥, Means of success.

సాహసం తు దమో దణ్డ

సాహసమ్॥న॥-దమః - దణ్డః॥ పు॥ 3-దండోపాయముపేళ్లు, Subduing, punishment.

స్సామసా న్త్వ(మథో

సామ॥న్॥ - సాన్త్వమ్॥న॥ ౨-సామోపాయముపేళ్లు, Conciliation, negotiation.

సమౌ)। భేదోపజాపా

భేదః-ఉపజాపః॥పు॥ ౨ - భేదోపాయముపేళ్లు, Disunion, sowing of dissention.

వుపధా (ధర్మాద్యై ర్యత్పరీక్షణమ్)॥ ౪౮॥

ఉపధా॥ సీ॥ ౧-ధర్మాద్యైః = ధర్మార్థకామముల చేత మంత్రులు మొదలైనవారిని, యత్ పరీక్షణమ్ = పరీక్షించుటపేరు, Trial or test of honesty.

(పఞ్చత్రి)

- పఞ్చ = ఈముందు చెప్పఁబడు 'అపడక్షీణ వివిక్త విజన చ్ఛన్న నిశ్శలాక' శబ్దములైదును ॥త్రి॥

వ్యపడక్షీణో(య స్తృతీయా ద్యగోచరః) ।

అపడక్షీణః॥ త్రి॥ ౧ - తృతీయాద్యగోచరః = మూఁడవవాఁడు మొదలైనవారికి తెలియనట్టుగా నిద్దరాడుకొను, యః = ఏకాంతమేదిగలదో దానిపేరు, Secret unknown to a third person.

వివిక్త విజన చ్ఛన్న నిశ్శలాకా స్తథారహః॥ రహశ్చోపాంశు (చాలిఙ్గే) రహస్యం (తద్భవే త్రిషు) ।

వివిక్తః-విజనః-ఛన్నః-నిశ్శలాకః ॥త్రి॥ - రహః ॥స్, న॥- రహస్-ఉపాంశు॥ అవ్య॥ ౭ - ఏకాంతమునకుఁదగిన స్థలముపేళ్లు, Solitude.

రహస్యమ్॥ త్రి॥ ౧ - తద్భవే = ఆయేకాంతస్థలమునందుఁబుట్టినదానిపేరు, Occurring in private.

(సమౌ) విస్రమ్భవిశ్వాసౌ

విస్రమ్భః [పా] విశ్రమ్భః - విశ్వాసః॥ పు॥ ౨- విశ్వాసముపేళ్లు, నమ్మిక, Trust, confidence.

భ్రేషో (భ్రంశో య

భ్రేషః॥పు॥ ౧ - యథోచితాత్ = తనకుచితమైన

ధోచితాత్)॥ ౪౮౧॥

ధర్మమువలన, భ్రంశః =చలించుటపేరు, Falling from rectitude; betraying.

అభ్రేష న్యాయ కల్పాస్తు దేశరూపం సమఞ్జసమ్ ।

అభ్రేషః - న్యాయః-కల్పః॥పు॥ - దేశరూపమ్-సమఞ్జసమ్॥న॥ ౫ - తనకుచితమైన ధర్మమువలనఁ జలింపకయుండుటపేళ్లు, Propriety, fitness.

యుక్త మౌపయికం లభ్యం భజమా నాభినీత (వత్)॥౪౮౨॥ న్యాయ్యం(చ త్రిషు షట్)

యుక్తమ్-ఔపయికమ్ - లభ్యమ్ - భజమానమ్-అభినీతమ్ - న్యాయ్యమ్॥త్రి॥ ౬-న్యాయముతోఁగూడినదానిపేళ్లు, Right, fit or proper.

సంప్రధారణా తు సమర్థనమ్ ।

సంప్రధారణా॥సీ॥ - సమర్థనమ్॥న॥౨-యుక్తాయుక్తములయందు నిదియుక్తమని సమర్థించుటపేరు,Deliberation on the propriety or impropriety of any thing: a determination thereon.

అవవాద స్తు నిర్దేశో నిదేశ శ్శాసనం(చ సః)॥ ౪౮౩॥ శిష్టి శ్చాజ్ఞా చ

అవవాదః-నిర్దేశః-నిదేశః॥ పు॥ - శాసనమ్॥న॥-శిష్టిః-ఆజ్ఞా॥సీ॥౬-ఆజ్ఞ, An order or command.

సంస్థాతు మర్యాదా ధారణా స్థితిః ।

సంస్థా-మర్యాదా-ధారణా-స్థితిః॥సీ॥౪-మర్యాదపేళ్లు, మేరదప్పకయుండుట, Continuance in the right path.

ఆగోఽపరాధో మన్తు శ్చ

ఆగః॥స్,న॥-అపరాధః - మన్తుః॥పు॥ 3-అపరాధముపేళ్లు, Offence, fault, transgression.

(సమేతూ)ద్దాన బన్ధనే॥

ఉద్దానమ్-బన్ధనమ్॥న॥_౨-కట్టివైచుట, Binding.

ద్విపాద్యో (ద్విగుణో దణ్డో)

ద్విపాద్యః॥పు॥ ౧-ద్విగుణః=రెట్టింపగు, దణ్డః = దండుగగొనుటపేరు, Double penalty.

భాగధేయః కరో బలిః।

భాగధేయః-కరః - బలిః॥పు॥ 3-రాజునకు నీఁదగిన యప్పనముపేళ్లు, Rents, tax, tribute.

(ఘట్టాదిదేయం) శుల్కోఽ (ఽస్త్రీ)

శుల్కః॥ పు॥ ౧-ఘట్టాదిదేయమ్=సుంకపుచావిడి మొదలైనచోట్ల రాజునకీఁదగినద్రవ్యము, Toll.

ప్రాభృతం తు ప్రదేశనమ్॥ ౪౮౪॥

ప్రాభృతమ్-ప్రదేశనమ్॥ న॥_౨-దేవతలకును, మిత్రులు మొదలగువారికినియ్యఁబడుకానుకపేరు

ఉపాయన ముపగ్రా
హ్య ముపహార (స్త
థో) పదా।
యౌతకా (దితు య
ద్దేయం) సుదాయో హ
రణం(చ తత్)॥౨౫౬॥

తత్కాల (స్తు) తదా
త్వం (స్యా)
(దుత్తరః కాల) ఆ
యతిః।
సాందృష్టికం (ఫలం
సద్య)
ఉదర్కః (ఫలము త్త
రమ్)॥ ౨౫౭॥
అదృష్టం (వహ్నితో
యాది)

దృష్టం (స్వపరచక్ర
జమ్)।
Obvious danger.
(మహీభుజా)మహిభ
యం (స్వపక్షప్రభవం
భయమ్)॥ ౨౫౮॥

ప్రక్రియా త్వధికార

(స్స్యా)చ్చామరంతు
ప్రకీర్ణకమ్।

An oblation, or a present.

ఉపాయనమ్-ఉపగ్రాహ్యమ్॥న॥-ఉపహారః॥పు॥-ఉపదా ॥సీ॥ ౪ - రాజదర్శనార్థమై తెచ్చు కానుక పేళ్లు, An humble offering to a king.

యౌతకమ్॥న॥-సుదాయః ॥పు॥- హరణమ్॥ న॥ ౩-యత్ =ఏది, దేయమ్= వివాహమునందల్లునికిని ఆఁడుబిడ్డకును నీఁదగినదో ఆ వస్తువు పేళ్లు, A nuptial present. A special present.

తత్కాలః॥పు॥-తదాత్వమ్॥ న॥ ౨. వర్తమానకాలము పేళ్లు, Present time.

ఆయతిః॥సీ॥ ౧- ఉత్తరః కాలః = రాఁగలకాలము పేరు, Future time.

సాందృష్టికమ్॥న॥౧-సద్యః ఫలమ్=తత్కాలము నందుఁగలుగు ఫలము, Immediate consequence.

ఉదర్కః॥ పు॥ ౧-ఉత్తరం ఫలమ్ = ముందు రాఁగల ఫలము పేరు, Future consequence.

అదృష్టమ్॥ న॥ ౧- వహ్నితోయాది=అగ్ని జలము మొదలైనవానివలనఁబుట్టిన భయము పేరు, Casual and unseen danger.

దృష్టమ్॥న॥ ౧- స్వపరచక్రజమ్= తనవారివలనను పగవారివలనను బుట్టిన భయము పేరు. "దృష్టంత్వపరచక్రజమ్" అనియుపాఠముగలదు.

అహిభయమ్॥న॥౧- మహీభుజామ్= రాజులకు, స్వపక్షప్రభవమ్=మూలబలము మొదలుగా నేడు విధములైన స్వపక్షములవలనఁబుట్టిన, భయమ్ = భయము, Latent danger from one's own party.

ప్రక్రియా॥సీ॥-అధికారః॥ పు॥_౨- అధికారము పేళ్లు, Bearing of royal insignia.

చామరమ్-ప్రకీర్ణకమ్॥న॥ ౨-వింజామర, The bushy tail of the Bos grunniens used as a fan.

నృపాసనం (తు య)ద్భద్రాసనం
సింహాసనం(తుతత్)॥ ౫౮౯॥ (హైమం)

నృపాసనమ్ - భద్రాసనమ్॥ న॥ ౨-రాజులు కూర్చుండు నాసనముపేళ్లు, A throne.

సింహాసనమ్॥ న॥ ౧-హైమమ్= బంగారుతోఁ జేయఁబడిన, తత్ = ఆరాజు కూర్చుండు నాసనము పేరు, A throne made of gold. [A parasol.

ఛత్రం త్వాతపత్రం (రాజ్ఞస్తు) నృపలక్ష్మ (తత్)।

ఛత్రమ్-ఆతపత్రమ్॥ న॥ ౨-గొడుగుపేళ్లు,

నృపలక్ష్మ॥ న్, న॥ ౧-రాజ్ఞః=రాజునకుపట్టెడు, తత్ =ఆగొడుగుపేరు, A royal parasol.

భద్రకుమ్భః పూర్ణకుమ్భో

భద్రకుమ్భః - పూర్ణకుమ్భః॥పు॥ ౨-రాజద్వారాదులయందుఁ బెట్టఁబడిన పూర్ణకలశముపేరు, A golden jar filled with holy water.

భృఙ్గారః కనకాలుకా॥ ౫౯౦॥

భృఙ్గారః॥ పు॥ - కనకాలుకా॥ స్త్రీ॥౨-బంగారుగిండిపేళ్లు, A golden vase.

నివేశ శ్శిబిరం (శణ్ఢే)

నివేశః॥పు॥ - శిబిరమ్॥ న॥ ౨-దండుదిగియున్నతావు, దండువిడిసినపాళెము, A camp.

సజ్జనం తూపరక్షణమ్।
A sentry; an out-post.

సజ్జనమ్ - ఉపరక్షణమ్॥ న॥౨ - దండుకావలికొఱకు చుట్టుఁ బెట్టిన వెలుగు మొదలైనదానిపేళ్లు.

(హస్త్యశ్వ రథ పాదాతం) సేనాఙ్గం (స్యాచ్చతుష్టయమ్)॥ ౫౯౧॥

సేనాఙ్గమ్॥న॥ ౧ - హస్త్యశ్వరథపాదాతమ్= ఏనుఁగులు గుఱ్ఱములు రథములు కాలుబలము ననెడి, చతుష్టయమ్=ఈ ౪ ను, సేనాంగము లనఁబడును, A component part of an army.

దన్తీ దన్తావలో హస్తీ ద్విరదో౽నేకపో ద్విపః। మతఙ్గజో గజో నాగః కుఞ్జరో వారణః కరీ॥ ఇభః స్తమ్బేరమః పద్మీ

దన్తీ॥న్॥ - దన్తావలః-హస్తీ॥న్॥-ద్విరదః - అనేకపః - ద్విపః - మతఙ్గజః - గజః - నాగః-కుఞ్జరః-వారణః-కరీ॥న్॥ - ఇభః-స్తమ్బేరమః-పద్మీ॥ న్॥పు॥ ౧౫-ఏనుఁగుపేళ్లు, An elephant.

యూథనాథ(స్తు)యూథపః।

యూథనాథః-యూథపః॥ పు॥ ౨ - ఏనుఁగుల గుంపులో ముఖ్యమయిన యేనుఁగుపేళ్లు, The leader of a herd of wild elephants.

మదోత్కటో మదకల

మదోత్కటః-మదకలః॥ పు॥ ౨-మదముపట్టిన

లః
కలభః కరిశాబకః॥ ౪౯-౩॥
ప్రభిన్నో గర్జితో మత్తః
(సమౌ) వుద్వాన్త నిర్మదౌ ।
హాస్తికం గజతా బృన్దే
కరిణీ ధేనుకా వశా॥
గణ్డః కటో
మదో దానం
వమథుః కరశీకరః ।
కుమ్భౌ (తు) శిరసః పిణ్డౌ
(తయోర్మధ్యే) విదుః (పుమాన్) ॥ ౪౯-౫ ॥
అవగ్రహో (లలాటం స్యాత్)
ఈషికా (త్వక్షికూటకమ్) ।
(అపాఙ్గదేశో)నిర్యాణం
(కర్ణమూలంతు)చూలికా॥ ౪౯-౬॥
(అధః కుమ్భస్య) వా

యేనుఁగుపేళ్లు, A rutting elephant.

కలభః - కరిశాబకః [పా] కరిపోతకః॥పు॥ ౨- ఏనుఁగుగున్న పేళ్లు, A young elephant.

ప్రభిన్నః-గర్జితః-మత్తః॥పు॥ ౩-మదముగాఱు నేనుఁగుపేళ్లు, A furious elephant in rut.

ఉద్వాన్తః - నిర్మదః॥పు॥ ౨ - మదమువిడిచిన యేనుఁగుపేళ్లు, An elephant out of rut.

హాస్తికమ్॥న॥-గజతా॥సీ॥౨ - బృన్దే = ఏనుఁగులగుంపుపేళ్లు, A herd of elephants.

కరిణీ-ధేనుకా-వశా॥ సీ॥ ౩-ఆఁడుఏనుఁగుపేళ్లు, A she-elephant. [elephant's temple.

గణ్డః-కటః॥పు॥ ౨ - ఏనుఁగుచెక్కిలిపేళ్లు, An

మదః॥పు॥- దానమ్॥న॥౨ - మదముపేళ్లు, Rut.

వమథుః-కరశీకరః॥ పు॥ ౨ - తొండమువలనఁ బుట్టిన తుంపరపేరు, Water emitted from the elephant's trunk.

కుమ్భః॥పు॥ ౧ - శిరసఃపిణ్డౌ=ఏనుఁగుశిరస్సుమీఁదనుండు మాంసఖండములు, కుంభస్థలము, The frontal globes on the forehead of an elephant.

విదుః॥ పు॥ ౧ - తయోః=ఆకుంభస్థలములయొక్క,మధ్యే=నడుము, The hollow between them.

అవగ్రహః॥పు॥౧-లలాటమ్ = ఏనుఁగునొసటి పేరు, Elephant's forehead.

ఈషికా [పా] ఇషీకా॥ సీ॥ ౧-అక్షికూటకమ్= ఏనుఁగుకనుగ్రుడ్డుపేరు, Elephant's eyeball.

నిర్యాణమ్॥ న॥ ౧-అపాఙ్గదేశః = ఏనుఁగుకడకన్ను పేరు, Corner of his eye.

చూలికా॥ సీ॥ ౧-కర్ణమూలమ్ = ఏనుఁగుచెవి మొదటిపేరు, Root of his ear.

వాహిత్థమ్॥ న॥ ౧ - కుమ్భస్య = ఏనుఁగుకుంభ

హిత్థం

స్థలమునకు, అధః = దిగువనున్న ప్రదేశముపేరు, Part below the frontal globes.

ప్రతిమాన (మధో౽స్య యత్) ।

ప్రతిమానమ్॥ న॥౧-అస్య = ఈవాహిత్థమునకు, అధః=దిగువనున్న, యత్ = ప్రదేశము పేరు, Part between the tusks.

ఆసనం (స్కన్ధదేశస్స్యాత్)

ఆసనమ్॥ న॥౧-స్కన్ధదేశః = ఏనుఁగుయొక్క మూఁపుపేరు, Elephant's withers.

పద్మకం (బిన్దుజాలకమ్)॥ ౪౯౭॥

పద్మకమ్॥ న॥౧- బిన్దుజాలకమ్ = ఏనుఁగునకు యౌవనమున దేహములోఁ బుట్టినబొట్లపేరు, ఏనుఁగుసిబ్బెము, Marks on his body.

పక్షభాగః (పార్శ్వభాగో)

పక్షభాగః॥ పు॥ ౧ - పార్శ్వభాగః = ఏనుఁగుయొక్క యుభయపార్శ్వములపేరు, His flank.

దన్తభాగ (స్తు యో౽గ్రతః)।

దన్తభాగః॥ పు॥౧-అగ్రతఃయః = ఏనుఁగుయొక్క ముందుభాగముపేరు, His front.

(ద్వౌపూర్వపశ్చాజ్జఙ్ఘాదిదేశౌ) గాత్రావరే (క్రమాత్)॥ ౪౯౮॥

పూర్వపశ్చాజ్జఙ్ఘాదిదేశౌ = ముందటను వెనుకనున్న మోఁకాళ్లక్రింది ప్రదేశములు రెండును, క్రమాత్ =వరుసగా,గాత్రావరే=గాత్రమ్(Shoulder) అవరమ్[పా]అపరమ్ (Thigh) అని చెప్పఁబడును.

తోత్రం వైణుకం

తోత్రమ్-వైణుకమ్ [పా] వేణుకమ్॥ న॥ ౨- ఏనుఁగునుశిక్షించుకోలపేళ్లు, అంకుశము, A pike to drive an elephant.

మాలానం బన్ధస్తమ్భే (౽థ)

ఆలానమ్॥న॥-బన్ధస్తమ్భః॥ పు॥ ౨- ఏనుఁగునుకట్టు స్తంభము, Post to which he is tied.

శృఙ్ఖలే । అన్దుకో నిగలో (౽స్త్రీస్స్యాత్)

శృఙ్ఖలమ్॥త్రి॥-అన్దుకః॥ పు॥-నిగలః [పా] నిగడః॥ప్న॥3-ఏనుఁగునుగట్టుగొలుసుపేళ్లు, Chains.

అఙ్కుశో(౽స్త్రీ) సృణిః (స్త్రియామ్)॥

అఙ్కుశః॥ప్న॥-సృణిః॥సీ॥ ౨- అంకుశముపేళ్లు, The goad of an elephant.

దూష్యా కక్ష్యా వరత్రా Leathern girt.

దూష్యా[పా] చూషా-కక్ష్యా [ప] కక్షా-వరత్రా॥ సీ॥ 3 - ఏనుఁగునడుమునఁగట్టుతోలుమోకు.

(స్యా) త్కల్పనా సజ్జ

కల్పనా-సజ్జనా॥ సీ॥ ౨ - ఏనుఁగును శృంగా

నా (సమే) ।

రించుటపేళ్లు, Equipping an elephant.

ప్రవేణ్యాస్తరణం వర్ణః పరిస్తోమః కుథో (ద్వయోః) ॥ ౫౦౦॥

ప్రవేణీ॥సీ॥-ఆస్తరణమ్॥ న॥-వర్ణః- పరిస్తోమః॥ పు॥-కుథః॥ప్స॥ [ప] ॥త్రి॥౫ - ఏనుఁగుమీఁదఁబఱచురత్నకంబళిపేళ్లు, His trappings.

వీతం (త్వసారం హస్త్యశ్వం)

వీతమ్॥ న॥ ౧-అసారమ్=బలములేని, హస్త్యశ్వమ్= ఏనుఁగునకును గుఱ్ఱమునకును పేరు. An elephant or horse unfit for riding.

వారీతు గజబన్ధనీ ।

An elephant-stable.

వారీ॥సీ॥-గజబన్ధనీ॥ ౨ - ఏనుఁగును పట్టుటకొఱకుఁ జేయఁబడిన యొూదము(లేక)గజశాల, A hole or trap for catching elephants.

ఘోటకే వీతి తురగ తురఙ్గాశ్వ తురఙ్గమాః॥ వాజి వాహార్వ గన్ధర్వ హయసైన్ధవ సప్తయః ।

ఘోటకః[ప] ఘోటః-పీతిః[పా] వీతిః[ప] వీతీ॥న్॥-తురగః-తురఙ్గః- అశ్వః- తురఙ్గమః- వాజీ॥న్॥-వాహః-అర్వా॥న్॥[ప] అర్వన్॥త్॥- గన్ధర్వః- హయః-సైన్ధవః-సప్తిః॥ పు॥ ౧౩- గుఱ్ఱముపేళ్లు, A horse.

ఆజానేయాః కులీనా

అజానేయః॥ పు॥౧- కులీనాః= మంచిజాతిగుఱ్ఱములపేరు, Horses of a good breed.

(స్స్యు) ర్వినీతా (స్సాధువాహినః)॥ ౫౦౨॥

వినీతాః॥పు॥౧-సాధువాహినః=లెస్సగమోయనేర్చినగుఱ్ఱములు, Horses trained for the manege.

వనాయుజాః పారసీకాః కామ్భోజా బాహ్లికా (హయాః)।

వనాయుజః [ప] వానాయుజః- పారసీకః- కామ్భోజః-బాహ్లికః॥పు॥-ఈరను వరుసగా వానాయుజము, పారసీకము, కాంభోజము, బాహ్లికము-అను నాల్గుదేశములలోఁబుట్టిన, హయాః = గుఱ్ఱములు.

యయు (రశ్వోఽశ్వమేధీయో)

యయుః॥పు॥౧- అశ్వమేధీయః= అశ్వమేధయాగమునకుఁదగిన, అశ్వః=గుఱ్ఱమునకుపేరు, A horse fit for sacrifice.

జవన (స్తుజవాధికః॥) ౫౦౩॥

జవనః॥ పు॥ ౧ - జవాధికః = వేగముచేతనధికమైనగుఱ్ఱముపేరు, A fleet horse; a courser.

పృష్ఠ్యః స్థౌరీ

పృష్ఠ్యః-స్థౌరీ॥న్॥[పా]స్థోరీ॥ న్॥ పు॥ ౨- మోఁపుమోయుగుఱ్ఱముపేళ్లు, A pack horse.

(సితః) కర్కో-

కర్కః॥పు॥౧-సితః= తెల్లనిగుఱ్ఱము, A white horse.

రథ్యో (వోఢా రథస్య యః) ।

రథ్యః॥ పు॥౧-రథస్యవోఢా యః = రథమును వహించు గుఱ్ఱముపేరు, A chariot-horse.

(బాలః) కిశోరో

కిశోరః॥పు॥ ౧-బాలః=గుఱ్ఱపుపిల్ల పేరు, A colt.

వామ్యశ్వా బడబా

వామీ - అశ్వా-బడబా॥ స్త్రీ॥ 3- గోడిగపేళ్లు, ఆఁడుగుఱ్ఱము, A mare.

బాడబం(గణే)॥ ౫౦౪॥

బాడబమ్॥న॥ ౧-గణే=గోడిగలగుంపు, A stud.

(త్రిష్వా) శ్వీనం (యదశ్వేన దినేనైకేన గమ్యతే)।

అశ్వేన=గుఱ్ఱముచేత,ఏకేనదినేన = ఒకదినముచేత, యత్ =ఏత్రోవ, గమ్యతే=పొందఁబడుచున్నదో, తత్ = ఆత్రోవ, ఆశ్వీనమ్॥ త్రి॥=ఆశ్వీనమనంబడును, A day's journey for a horse.

కశ్యం (తు మధ్యమశ్వానాం)

కశ్యమ్॥ న॥ ౧- అశ్వానామ్ = గుఱ్ఱములయొక్క,మధ్యమ్=నడుముపేరు, A horse's flank.

హేషా హ్రేషా (చ నిస్వనః)॥ ౫౦౫॥

హేషా-హ్రేషా॥ స్త్రీ॥ ౨- నిస్వనః=గుఱ్ఱములు సగిలించుటపేళ్లు, గుఱ్ఱముల ధ్వని, Neighing.

నిగాలస్తు(గలోద్దేశే)

నిగాలః॥పు॥౧-గలోద్దేశే = గుఱ్ఱపుమెడదగ్గఱి చోటు, అచట దేవమణి యుండును, His throat.

(బృన్దే) త్వశ్వీయమాశ్వ (వత్)।

అశ్వీయమ్-ఆశ్వమ్॥ న॥ ౨-బృన్దే= గుఱ్ఱముల గుంపుపేళ్లు, A multitude of horses.

ఆస్కన్దితం ధౌరితకం రేచితం వల్గితం ప్లుతమ్॥ ౫౦౬ ॥ (గతయోఽమూః పఞ్చధారా)

ఆస్కన్దితమ్॥ న॥= సమమైననడపు, walk. ధౌరితకమ్॥ న ॥ = అధికమైచతురమైననడపు, trot. రేచితమ్॥న॥= తాళగతితో పేరెముగాఁ దిరుగుట, Sidling. వల్గితమ్॥ న ॥ = వేగముచేత విడువఁబడి మీఁదికి కాళ్లు కదలించుట, gallop. ప్లుతమ్॥ న ॥ = వేగము చేత నంతమేరయును సమముగాఁ బోవుట, vaulting. ఈ౫ ను, ధారాః॥ స్త్రీ॥=గుఱ్ఱపు గతివిశేషములు, Paces of a horse.

ఘోణా(తు) ప్రోథ (మస్త్రియామ్)।

ఘోణా - ప్రోథమ్॥ ప్న॥ ౨ - గుఱ్ఱపుముక్కుపేళ్లు, The nostrils of a horse.

కవికా తు ఖలీనో

కవికా॥స్త్రీ॥-ఖలీనః [ప] ఖలీనమ్॥ప్న॥ ౨-కళ్లెము

పేళ్లు, The bit of a bridle.

(ఽస్త్రీ) శఫం (క్లీబే) ఖురః(పుమాన్)॥

శఫమ్॥ న॥-ఖురః॥ పు॥ ౨-గొరిసెల పేళ్లు, A horse's hoof.

పుచ్ఛో (ఽస్త్రీ) లూమ లాఙ్గూలే వాలహస్త శ్చ(వాలధిః)।

పుచ్ఛః॥ పు॥-లూమ॥ న్॥ [ప] లూమమ్-లాఙ్గూలమ్॥ న॥ 3-గుఱ్ఱము మొదలయినవానితోఁక పేళ్లు, Tail. వాలహస్తః-వాలధిః॥ పు॥ ౨-కేశయుక్తమైనతోఁక పేళ్లు, A bushy tail.

(త్రిషూ)పావృత్త లుఠితౌ పరావృత్తే ముహుర్భువి॥ ౫౦౮॥

ఉపావృత్తః-లుఠితః॥ త్రి॥ ౨-భువి=భూమియందు, ముహుః=పలుమాఱును, పరావృత్తే=పొర్లాడిన గుఱ్ఱము పేళ్లు, A horse rolling himself.

(యానే చక్రిణి యుద్ధార్థే) శతాఙ్గ స్స్యన్దనో రథః।

శతాఙ్గః - స్యన్దనః - రథః॥ పు॥ 3-యుద్ధార్థే=యుద్ధముకొఱకైన,చక్రిణి=బండికండ్లతోఁగూడిన, యానే = వాహనము. రథము. A war-chariot.

(అసౌ) పుష్యరథ (శ్చక్రయానం న సమరాయ యత్)॥ ౫౦౯॥

పుష్యరథః[పా]పుష్పరథః॥పు॥౧-యచ్చక్రయానం=ఏరథము, సమరాయ=యుద్ధముకొఱకు,న=కాదో, అసౌ=ఇది. A car for travelling or for pleasure.

కర్ణీరథః ప్రవహణం డయనం (చ సమం త్రయమ్)।

కర్ణీరథః॥ పు॥ - ప్రవహణమ్-డయనమ్॥ న॥ 3-మనుష్యులుమోయు విమానమను రథముపేళ్లు, A covered litter for women.

(క్లీబే)ఽనః శ్శకటో(ఽస్త్రీ స్యా) ద్గన్త్రీ కమ్బలివాహ్యకమ్॥ ౫౧౦॥

అనః॥స్,న॥-శకటః॥పు॥ ౨-బండిపేళ్లు, A cart.

గన్త్రీ॥సీ॥-కమ్బలివాహ్యకమ్॥ న॥ ౨-దిద్దినయెద్దులు దీయుబండిపేళ్లు, A carriage drawn by oxen.

శిబికా యాప్యయానం (స్యాత్)

శిబికా॥ సీ॥ - యాప్యయానమ్॥ న॥ ౨-అందలము పేళ్లు. పల్లకియు, A palanquin.

వర్ణాదిభేదాత్ = వర్ణములు ప్రమాణములు ఆకారములు మొదలయిన వానిభేదమువలన ఆవులకు,శబలీధవలాదయః=శబలీ (Spotted), ధవలా (White),వామనీ(Short),వక్రశృఙ్గా(With crocked horns),ఇవిమొదలైన,సంజ్ఞాః=పేళ్లు, స్యుః=అగును.

ద్విహాయనీ ద్వివర్షా (గౌః)

ద్విహాయనీ-ద్వివర్షా॥స్త్రీ॥౨-రెండేండ్ల వయస్సుగల యావుపేళ్లు, A heifer two years old.

ఏకాబ్దా త్వేకహాయనీ॥ ౬౮౫॥

ఏకాబ్దా-ఏకహాయనీ॥స్త్రీ॥౨-ఏడాదివయస్సుగల యావుపేళ్లు,—one year old.

చతురబ్దా చతుర్హాయణీ

చతురబ్దా-చతుర్హాయణీ॥స్త్రీ ॥౨ - నాలుగేండ్ల వయసుగల యావుపేళ్లు,—four years old.

(స్యేవం) త్ర్యబ్దా త్రిహాయణీ।	త్ర్యబ్దా- త్రిహాయణీ॥సీ॥ ౨-మూఁడేండ్ల వయసు గలయావు,—three years old. [barren cow.
వశా వన్ధ్యాఽ	వశా - వన్ధ్యా ॥ సీ ॥ ౨-గొడ్డుటావుపేళ్లు, A
*వతోకా(తు) స్రవద్గర్భా(ఽథ)	అవతోకా- స్రవద్గర్భా॥సీ ॥ ౨-దైవికముననీచుకొని పోయినయావు, A cow miscarrying by accident.
సన్ధినీ ॥ ౬౮౬ ॥ (ఆక్రాన్తా వృషభేణాథ)	సన్ధినీ॥సీ॥౧(వెదమై)వృషభేణ = ఆఁబోతుచేత, ఆక్రాన్తా= వెంటాడఁబడిన యావు, A cow in heat.
వేహ ద్గర్భోపఘాతినీ।	వేహత్ ॥త్ ॥-గర్భోపఘాతినీ॥ సీ॥ ౨-ఆఁబోతు పాఱుఁగానీచుకొన్నయావుపేళ్లు, A cow miscarrying from unseasonable union with the bull.
(కాల్యో)పసర్యా(ప్రజనే)	ఉపసర్యా॥ సీ॥ ౧- ప్రజనే=ప్రథమ గర్భమునందు, కల్యా=ప్రాప్తమయిన ఋతుకాలముగలిగిన యావుపేరు, A cow fit for the bull.
ప్రష్ఠౌహీ (బాలగర్భిణీ)॥ ౬౮౭॥	ప్రష్ఠౌహీ[పా]పష్ఠౌహీ॥సీ॥౧-బాలగర్భిణీ = బాల్యమునందే తొలిచూలుగల పడ్డపేరు, A pregnant heifer; a cow with calf for the first time.
(స్యా)దచణ్డీ తు సుకరా	అచణ్డీ - సుకరా॥ సీ॥ ౨- సాధువయినయావు పేళ్లు, A tractable cow.
బహుసూతిః పరేష్టుకా।	బహుసూతిః-పరేష్టుకా॥ సీ॥ ౨- పెక్కు ఈఁతలీనినయావుపేళ్లు, A cow bearing many calves.
చిరసూతా బష్కయణీ	చిరసూతా-బష్కయణీ॥ సీ॥ ౨- తఱపియావు పేళ్లు, A cow whose calf is full grown.
ధేను(స్స్యా) న్నవసూతికా॥ ౬౮౮॥	ధేనుః-నవసూతికా॥ సీ॥ ౨-లేఁగటియావుపేళ్లు, A cow recently calved.
సువ్రతా సుఖసన్దోహ్యా	సువ్రతా-సుఖసన్దోహ్యా॥ సీ॥ ౨-సులభముగా పితుకనిచ్చు నావుపేళ్లు, A cow easily milked.
పీనోధ్నీ పీవరస్తనీ ।	పీనోధ్నీ-పీవరస్తనీ॥ సీ॥ ౨- పెద్దపొదుఁగుగలయావుపేళ్లు, A cow with a large udder.
ద్రోణక్షీరా ద్రోణ	ద్రోణక్షీరా-ద్రోణదుఘా॥ సీ ॥ ౨- ఇద్దుము

దుఘా
ధేనుష్యా (బన్ధకే స్థితా)॥
౬౮౯॥

పాలుపితికెడి యావుపేళ్లు.

ధేనుష్యా॥ సీ॥ ౧- బన్ధకే=కుదవలో, స్థితా = ఉన్నయావుపేరు, A cow pledged.

సమాంసమీనా (సా
మైవ ప్రతివర్షం ప్రసూ
యతే)।

సమాంసమీనా॥ సీ॥ ౧-సైవ=ఏయావు, ప్రతివర్షమ్=ప్రతిసంవత్సరమును, ప్రసూయతే=ఈనుచున్నదో, సా = ఆయావుపేరు, A cow calving every year. [Udder.

ఊధ (స్త్రీ క్లీబ) మాపీనం
(సమా) శివక కీలకా॥
౬౯౦॥

ఊధః॥స్॥ - ఆపీనమ్॥ న॥ ౨ - పొదుగుపేళ్లు, శివకః-కీలకః॥ పు॥ ౨- పసులఁగట్టుగూటముపేళ్లు, A pillar for tying cattle.

(నపుంసి) దామ సన్దానం

దామ॥న్,స్త్ర॥-సన్దానమ్॥ న॥ ౨- తలుగుపేళ్లు, త్రాడు, A rope or cord.

పశురజ్జు(స్త్రు) దామనీ।

పశురజ్జుః-దామనీ [పా] బన్ధనీ॥ సీ॥ ౨-పసులఁగట్టుదామెన, A foot-rope for cattle.

వైశాఖ మన్థ మన్థా
న మన్థానో మన్థదణ్డకే॥
కుటరో దణ్డవిష్క
మ్భో

వైశాఖః-మన్థః-మన్థానః-మన్థాః॥ న్॥- మన్థదణ్డకః॥పు॥౫-కవ్వము, A churning stick.

కుటరః [పా] కుఠరః-దణ్డవిష్కమ్భః॥ పు॥ ౨- తరికంబముపేళ్లు. [A churning-vessel.

మన్థనీ గర్గరీ (సమే)।

మన్థనీ-గర్గరీ॥ సీ॥ ౨-పెరుఁగుద్రచ్చుకడవపేళ్లు,

ఉష్ట్రే క్రమేలక మయ
మహాఙ్గాః

ఉష్ట్రః- క్రమేలకః- మయః- మహాఙ్గః॥పు॥ ౪- ఒంటెపేళ్లు, A camel. [young camel.

కరభ(శ్శిశుః)॥ ౬౯౨॥
(కరభాస్స్యు) శృఙ్ఖ
లకా (దారవైః పాదబ
న్ధనైః)।

కరభః ॥ పు ॥ ౧- శిశుః = ఒంటెపిల్లపేరు, A

శృఙ్ఖలకాః॥ పు॥౧- దారవైః=మ్రానితోఁజేసిన, పాదబన్ధనైః = కాళ్లబందములతోఁ గూడిన, కరభాః=ఒంటెపిల్లలపేరు.

అజా ఛాగీ

అజా-ఛాగీ॥సీ॥ ౨-మేఁకపేళ్లు, A she-goat.

తుభ చ్ఛాగ బస్త
చ్ఛగలకా అజే॥ ౬౯౩॥

తుభః- ఛాగః- బస్తః- ఛగలకః- అజః॥ పు ॥ ౫- మేఁకపోతు పేళ్లు, A he-goat.

మేఢ్రోరభ్రోరణోర్ణా

మేఢ్రః - ఉరభ్రః - ఉరణః - ఊర్ణాయుః-

యు మేష వృష్ణయ ఏడ
కే। (ఉష్ట్రోరభ్రాజబృన్దే
స్యా) దౌష్ట్రకౌరభ్రకా
జకమ్॥ ౬౫౪॥
చక్రీవన్త(స్తు)బాలేయా
రాసభా గర్దభాః ఖరాః।
వైదేహక స్సార్థవా
హో నైగమో వాణి
జో వణిక్॥౬౫౫॥ పణ్యా
జీవో౽ప్యాపణికః క్ర
యవిక్రయిక (శ్చ సః)।
విక్రేతా (స్యా) ద్వి
క్రయికః
క్రాయికః క్రయిక (స్స
మా)॥ వాణిజ్యంతు వణి
జ్యా (స్యాత్)
మూల్యం వస్నో౽ప్య
వక్రయః।
నీవీ పరిపణో మూల
ధనం
లాభో (౽ధికంఫల
మ్) ॥ ౬౫౭॥
పరిదానం పరీవర్తో నై
మేయ నిమయా (వపి)।
(పుమా) నుపనిధి
ర్న్యాసః
ప్రతిదానం (తదర్ప
ణమ్)॥ ౬౫౮॥

మేషః-వృష్ణిః- ఏడకః॥ పు॥౭- గొఱ్ఱెపేళ్లు, A ram.
ఔష్ట్రకమ్॥న॥-ఔరభ్రకమ్॥న॥-ఆజకమ్॥ న॥ ఈ 3
నువరుసగా,ఉష్ట్రోరభ్రాజబృన్దే=ఒంటెలయొక్కయు
గొఱ్ఱెలయొక్కయు మేఁకలయొక్కయుగుంపు పేళ్లు.

చక్రీవాన్॥త్॥-బాలేయః- రాసభః- గర్దభః-
ఖరః॥పు॥౫-గాడిదపేళ్లు, An ass.

వైదేహకః- సార్థవాహః- నైగమః - వాణిజః-
వణిక్॥జ్॥-పణ్యాజీవః- ఆపణికః- క్రయవిక్రయికః
॥పు॥౮-వర్తకునిపేళ్లు, A trader, merchant.

విక్రేతా॥ఋ॥-విక్రయికః॥ పు॥౨- అమ్మెడువా
నిపేళ్లు, A vender, seller. [A buyer.

క్రాయికః-క్రయికః॥ పు॥ ౨- కొనువానిపేళ్లు,
వాణిజ్యమ్॥న॥-వణిజ్యా॥ స్త్రీ॥-౨- వర్తకముపే
ళ్లు, బేరము, Traffic.

మూల్యమ్॥ న॥ - వస్నః-అవక్రయః॥పు॥3-వెల
పేళ్లు, Price; value.

నీవీ॥స్త్రీ॥-పరిపణః॥పు॥-మూలధనమ్॥ న ॥ 3-మొ
దలిసొమ్ముపేళ్లు, Capital; principal.

లాభః॥పు॥౧-అధికమ్= అధికమయిన, ఫలమ్=
ఫలముపేరు, బేరమాడగామిగిలినసొమ్ము, Profit.

పరిదానమ్॥న॥-పరీవర్తః-నైమేయః-నిమయః॥
పు॥౪-ఒకసరకిచ్చి మఱియొకసరకు మార్చుకొనుట
పేళ్లు, Barter; exchange.

ఉపనిధిః-న్యాసః॥ పు॥ ౨- దాచఁబెట్టుటపేళ్లు,
A deposit.

ప్రతిదానమ్॥ న॥౧- తదర్పణమ్= ఆదాచఁబెట్టి
న వస్తువును తిరుగనిచ్చుట, Return of deposit.

(క్రయే ప్రసారితం) క్రయ్యం క్రేయం (క్రేతవ్యమాత్రకే) । విక్రేయం పణితవ్యం(చ) పణ్యం (క్రయ్యాదయ స్త్రిషు)॥ ౬౪౯॥

క్రయ్యమ్॥౧-క్రయే = కొనుటకు, ప్రసారితమ్ = పచరింపఁబడినవస్తువుపేరు, మళిగలోఁబెట్టినది, Exposed for sale. క్రేయమ్॥ ౧-క్రేతవ్యమాత్రకే = కొనుటకుఁ బచరింపఁబడనికొనఁదగిన వస్తుమాత్రమునకుపేరు, Purchasable. విక్రేయమ్- పణితవ్యమ్- పణ్యమ్॥ 3 - అమ్మఁదగిన వస్తువుపేళ్లు, Saleable. క్రయ్యాదయః= క్రయ్యశబ్దము మొదలుగాఁగలమైదును॥త్రి॥

(క్లీబే) సత్యాపనం సత్యంకార స్సత్యాకృతిః (స్త్రియామ్)।

సత్యాపనమ్॥న॥- సత్యంకారః॥ పు॥- సత్యాకృతిః॥ సీ॥ 3-ఒకవస్తువునమ్మెదననిగాని కొనెదననిగాని సత్యముగా వెళ్లనాడుటపేళ్లు, సంచకరము, Ratification of a bargain.

విపణో విక్రయ

విపణః-విక్రయః॥పు॥౨-అమ్ముటపేళ్లు, Sale.

(స్సంఖ్యాస్సంఖ్యేయే హ్యాదశ త్రిషు)॥ ౬౬౦॥

సంఖ్యాః=ఏకశబ్దము మొదలయినసంఖ్యావాచకశబ్దములు, ఆదశ= అష్టాదశశబ్దమువఱకు, సంఖ్యేయే=లెక్కపెట్టఁదగిన వస్తువులయందు వర్తించును. అవియన్నియు॥త్రి॥ ఉదాహరణము, ఏకః పురుషః- ఏకాస్త్రీ- ఏకంకులమ్-అష్టాదశపురుషాః-అష్టాదశస్త్రియః - అష్టాదశకులాని, మొదలైనవి.

(వింశత్యాద్యా స్సదైకత్వే సర్వా స్సంఖ్యేయసంఖ్యయోః) ।

వింశత్యాద్యాః = ఏకోనవింశతిశబ్దము మొదలయిన, సర్వాః = తక్కినసంఖ్యావాచకశబ్దములన్నియు,సంఖ్యేయసంఖ్యయోః= లెక్కపెట్టఁదగినవస్తువునందును లెక్కయందునువర్తించును, సదా= ఎల్లప్పుడును, ఏకత్వే= ఏకవచనాంతములై యుండును. ఉదాహరణము, వింశతిర్గావః-గవాంవింశతిః.

(సంఖ్యార్థే ద్విబహుత్వే స్తః)

ఆ వింశత్యాదులు, సంఖ్యార్థే సతి=మఱియొకసంఖ్యావాచకార్థము లగుచుండఁగా, ద్విబహుత్వే = ద్వివచనము బహువచనములందు నగును- ఉ. గవాం ద్వేవింశతీ- గవాం తిస్రో వింశతయః.

(తాసు చానవతేః స్త్రియః) ౬౬౧॥

తాసు = ఆవింశత్యాదులయందు, ఆ నవతేః= నవతిశబ్దపర్యంతము, అనఁగా వింశతిత్రింశచ్చత్వారింశత్పఞ్చాశత్షష్టిసప్తత్యశీతి నవతిశబ్దములు, స్త్రియః = స్త్రీలింగములగును. వింశత్యాపురుషైః, వింశత్యాస్త్రీభిః, వింశత్యాకులైః-అని॥ఉ॥

(పఙ్క్తేః శ్శతసహస్రాదిక్రమా ద్దశగుణోత్తరమ్)।

పఙ్క్తేః=పదిమొదలుకొని పరార్థమువఱకు, దశగుణోత్తరమ్ = పదింట గుణించినలెక్కలు, క్రమాత్ =వరుసగా, శతసహస్రాది=శతము సహస్రము మొదలైనసంఖ్యలోను. పదిపదులు శతము-పదిశతములు సహస్రమని యిట్లూహించునది.

యౌతవం ద్రువయం పాయ్య (మితిమానార్థకత్రయమ్)॥ ౬౬౨॥

యౌతవమ్-ద్రువయమ్-పాయ్యమ్॥న ॥ ఈ ౩ను, మానార్థకమ్ = మానశబ్దార్థముగలది. మానమనఁగా తూచుటకును, కొలుచుటకును సాధనములైన తులాఙ్గులిప్రస్థాదులకు సామాన్యనామము.

Measure.

మానం తులాఙ్గులిప్రస్థైః

మానమ్=ఆమానము, తులాఙ్గులిప్రస్థైః=త్రాసుచేతను, అంగులము మొదలయినవానిచేతను, తూము మొదలయినవానిచేతను మూఁడువిధములుగానుండును. దానికిక్రమముగా, ఉన్మానము (by weight), ప్రమాణము (measure of length), పరిమాణము (measure of capacity), అనిపేళ్లు.

(గుఞ్జాః పఞ్చా)ఽద్యమాషకః।

ఆద్యమాషకః॥ పు॥ ౧- (వెండిగాక తక్కిన) గుఞ్జాఃపఞ్చ= ఐదుగురిగింజలయెత్తుగల బంగారము మొదలయిన దానిపేరు, Equal in weight to five seeds of abrus precatorius.

(తేషోడశా)క్షః కర్షో (ఽస్త్రీ)

అక్షః॥పు॥-కర్షః॥పు॥ ౨-షోడశ = పదాఱైన, తే=ఆయాద్యమాషకము ఎత్తుగలదానిపేళ్లు.

పలం (కర్షచతుష్టయమ్)॥ ౬౬౩

పలమ్॥ న॥౧-కర్షచతుష్టయమ్ = నాలుగుకర్షములయెత్తుగలదానిపేరు.

సువర్ణ బిస్తౌ (హే

సువర్ణః-బిస్తః[పా]విస్తః ॥ పు॥ ౨-హేమ్నః =

మ్నోఽక్షే)	బంగారముయొక్క, అక్షే=అక్షమెత్తుపేళ్లు.[రుపేరు.
కురుబిస్త(స్తుతత్పలే)।	కురుబిస్తః॥ పు॥ ౧-తత్పలే=ఆపలమెత్తు బంగా
తులా (స్త్రియాం పలశతం)	తులా॥ స్త్రీ॥ ౧-పలశతమ్=నూఱుపలాలమెత్తు గలదానిపేరు.
భార (స్స్యాద్వింశతి స్తులాః) ౬౬౮॥	భారః[ప]భరః॥పు॥౧,వింశతిఃతులాః = ఇరువది తులములమెత్తుగల దానిపేరు.
ఆచితో (దశభారా స్స్యుః)	ఆచితః॥పు॥[ప]॥ న॥౧-దశభారాః=పదిబారువుల పేరు. [భారః=బరువుపేరు, A cartload.
(శాకటోభార) ఆచితః।	ఆచితః॥పు॥౧-శాకటః=బండిచేతమోయఁదగిన,
కార్షాపణః కార్షిక (స్స్యాత్)	కార్షాపణః-కార్షికః॥ పు॥ ౨-(రెండుగురిగింజల మెత్తువెండి యొకమాషకము, పదాఱుమాషకములొకకర్షము,అట్టికర్ష మెత్తువెండిచేఁ జేయంబడిన టంకముద్ర పేళ్లు. [రాగిముద్ర పేరు.
(కార్షికేతామ్రికే)పణః॥ (అస్త్రియా) మాఢక ద్రోణౌ ఖారీ వాహో నికుఞ్చకః । కుడవః ప్రస్థ (ఇత్యాద్యాః పరిమాణార్థకాః పృథక్)॥ ౬౬౯॥	పణః॥పు॥౧-కార్షికే=కర్షమెత్తుగల, తామ్రికే= ఆఢకః॥పు॥౧=తూము. ద్రోణః॥ పు ॥ ౧ = నలుతుము. ఖారీ॥ స్త్రీ॥ ౧=పుట్టి. వాహః॥ పు॥ ౧= ఇరువదిపుట్లు. నికుఞ్చకః॥ పు॥ ౧=సోల. కుడవః॥ పు॥౧=మానిక. ప్రస్థః॥ పు॥ ౧=కుంచము, ఇత్యాద్యాః=ఇవిమొదలైనవియు, ఆదిపదముచేత మానప్రవర్తికాదులును, పృథక్=వేర్వేఱుగా, పరిమాణార్థకాః = పరిమాణవాచకములు. ఈయాఢకాదు లాయాదేశములకుఁదగినట్టు సంజ్ఞలు గలిగినవి.
(భాగ స్తురీయః) పాద (స్స్యాత్)	పాదః॥పు॥౧-తురీయః = (ఒక దానియందు) నాలవ, భాగః=భాగముపేరు, A quarter.
అంశభాగా(తు) వణ్టకః।	అంశః-భాగః-వణ్టకః॥ పు॥3 పాలిపేళ్లు, part;share.
ద్రవ్యం విత్తం స్వాపతేయం రిక్థ మృక్థం ధనం వసు॥ ౬౭౦॥ హిరణ్యం ద్రవిణం ద్యుమ్న	ద్రవ్యమ్-విత్తమ్-స్వాపతేయమ్ - రిక్థమ్- ఋక్థమ్-ధనమ్-వసు-హిరణ్యమ్-ద్రవిణమ్-ద్యుమ్నమ్॥ న॥-అర్థః-రాః॥ ఐ॥-విభవః॥ పు॥ ౧3 - ధనముపేళ్లు, Wealth; substance.

మర్థ రై విభవా (అపి)।
(స్యా) త్కోశ (శ్చ)
హిరణ్యం (చ హేమరూ
ప్యే కృతాకృ తే)॥
౬౬౮॥

కోశః[షా]కోషః॥పు॥-హిరణ్యమ్॥ న॥ ౨ - కృతాకృతే=కరఁగినదియు సొమ్ముగాఁజేయబడినదియు నగు కృతమును,గనియందుఁబుట్టినపొడియగు అకృతమునగు, హేమరూప్యే = బంగారునకును వెండికిని, Wrought or unwrought gold or silver.

(తాభ్యాం య దన్య
త్త) త్కుప్యం

కుప్యమ్॥న॥౧-తాభ్యామ్= ఆ వెండిబంగారములకంటె, యత్ అన్యత్ =ఇతరమయినరాగికంచు మొదలయిన లోహము పేరు, Base metals.

రూప్యం (తద్ద్వయ
మాహతమ్)।

రూప్యమ్॥న॥౧-ఆహతమ్=ముద్ర వేయఁబడిన, తద్ద్వయమ్=ఆ వెండిబంగారములు, Stamped coin.

గారుత్మతం మరకత
మశ్మగర్భో హరిన్మణిః॥

గారుత్మతమ్ - మరకతమ్ ॥ న॥-అశ్మగర్భః-హరిన్మణిః॥పు॥౪ పచ్చలపేళ్లు, An emerald.

శోణరత్నం లోహిత
కః పద్మరాగో(ఽథ)

శోణరత్నమ్॥న॥-లోహితకః-పద్మరాగః॥ పు॥ 3-కెంపులపేళ్లు, A ruby.

మౌక్తికమ్।ముక్తా(ఽ
థ)విద్రుమః(పుంసి)ప్ర
వాలం(పున్నపుంసకమ్)॥

మౌక్తికమ్ ॥ న ॥ - ముక్తా॥స్త్రీ॥౨-ముత్తెముపేళ్లు, A pearl.
విద్రుమః॥పు॥-ప్రవాలమ్॥ ప్న॥౨- పగడము, Coral.

రత్నం మణి(ర్ద్వయో
రశ్మజాతౌ ముక్తాదికే
ఽపిచ)।

రత్నమ్॥న॥-మణిః॥ ప్న॥-ఈ౨ను, అశ్మజాతౌ=శిలాజాతులయిన మరకతాదులకును, ముక్తాదికేఽపిచ=ముత్యమునకు పగడమునకును సామాన్యముగాపేళ్లు, A gem; a precious stone.

స్వర్ణం సువర్ణం కనకం
హిరణ్యం హేమ హాట
కమ్॥తపనీయం శాతకు
మ్భం గాఙ్గేయం భర్మ క
ర్బురమ్ । చామీకరం
జాతరూపం మహారజత
కాఞ్చనే॥ రుక్మం కార్త

స్వర్ణమ్-సువర్ణమ్-కనకమ్ -హిరణ్యమ్ -హేమ॥న్॥-హాటకమ్-తపనీయమ్ - శాతకుమ్భమ్ - గాఙ్గేయమ్-భర్మ॥న్॥-కర్బురమ్-చామీకరమ్ - జాతరూపమ్- మహారజతమ్- కాఞ్చనమ్- రుక్మమ్ - కార్తస్వరమ్-జామ్బూనదమ్॥న॥-అష్టాపదః॥ ప్న ॥ ౧౯-బంగారుపేళ్లు, Gold.

స్వరం జామ్బూనద మష్టాపదో (౨ స్త్రియాం) (అలఙ్కార సువర్ణం య)చ్ఛృఙ్గీకనకమి (త్య దః)॥ ౬౩॥

శృఙ్గీకనకమ్॥న॥౧-ఇతిఅదః = ఈశబ్దము, అలఙ్కారసువర్ణమ్ = సొమ్ముగాఁజేసిన బంగారముపేరు. శృంగీ యనిప్రత్యేకనామమును. Gold for ornaments.

దుర్వర్ణం రజతం రూప్యం ఖర్జూరం శ్వేత (మిత్యపి)।

దుర్వర్ణమ్-రజతమ్-రూప్యమ్- ఖర్జూరమ్ [పా] ఖర్జురమ్- శ్వేతమ్॥న॥౫- వెండిపేళ్లు, Silver.

రీతిః (స్త్రియాం) మారకూటో (న స్త్రియాం) (మథ) తామ్రకమ్॥ శుల్బంమ్లేచ్ఛముఖం ద్వ్యష్ట వరిష్ఠోదుమ్బరాణిచ।

రీతిః[పా]రీతీ॥స్త్రీ॥-ఆరకూటః॥ ష్న॥ ౨ - ఇత్తడి పేళ్లు, Brass.

తామ్రకమ్ - శుల్బమ్- మ్లేచ్ఛముఖమ్-ద్వ్యష్టమ్-వరిష్ఠమ్-ఉదుమ్బరమ్ [ప] ఔదుమ్బరమ్॥న॥ ౬-రాగిపేళ్లు, Copper.

లోహో (౭ స్త్రీ) శస్త్రకం తీక్ష్ణం పిణ్డం కాలాయసాయసీ॥ ౬౪॥ అశ్మసారో (౭ థ)

లోహః॥ ష్న॥ -శస్త్రకమ్- తీక్ష్ణమ్- పిణ్డమ్-కాలాయసమ్[పా]కృష్ణాయసమ్- అయః॥ స్॥ - అశ్మసారః॥పు॥౭-ఇనుముపేళ్లు, Iron.

మణ్డూరం సింహాణ (మపి తన్మలే)।

మణ్డూరమ్-సింహాణమ్ - [పా] శిఙ్ఘాణమ్॥ న॥ ౨-ఆ యినుపచిట్టము పేళ్లు, Rust of iron.

(సర్వంచ తైజసం) లోహం
Any thing metallic.

లోహమ్॥న॥౧ - తైజసమ్= తేజోయుక్తములయిన, సర్వమ్ = సువర్ణ రజత తామ్ర రీతి కాంస్య త్రపు సీస ధీవరము లనునెనిమిదికిని పేరు.

(వికార స్త్వయసః) కుశీ॥ ౬౫॥

కుశీ॥ స్త్రీ॥౧-అయసః వికారః = ఇనుమునఁజేసిన వానికి నన్నిటికిని పేరు, కట్టుకే పేరని కొందఱు. Bar iron; wrought iron.

క్షారః కాచో(౭ థ) చపలో రస స్సూత (శ్చ) పారదే। గవలం (మాహిషం

క్షారః-కాచః॥పు॥౨ గాజుపేళ్లు, Glass.

చపలః- రసః- సూతః - పారదః [ప] పారతః॥ పు॥ ౪- పాదరసముపేళ్లు, Quicksilver.

గవలమ్॥ న॥౧-మాహిషమ్= ఎనుముసంబంధ

శృఙ్గ)

షయిన, శృఙ్గమ్=కొమ్ము పేరు, Buffalo's horn.

మభ్రకం గిరిజా మలే॥ Talc; mica.

అభ్రకమ్-గిరిజమ్-అమలమ్॥ న॥ ౩-అభ్రకము పేళ్లు. "గిరిజామలమ్" అని యొకపేరనికొందఱు.

స్రోతోఞ్జనం (తు) సౌవీరం కాపోతాఞ్జన యామునే।

స్రోతోఞ్జనమ్-సౌవీరమ్-కాపోతాఞ్జనమ్ - యామునమ్॥న॥౪-సౌవీరాంజనము పేళ్లు, Antimony.

తుత్థాఞ్జనం శిఖిగ్రీవం వితున్నక మయూరకే॥ ౭౫॥ కర్పరీ దార్వికా క్వాథోద్భవం తుత్థం రసాఞ్జనమ్ । రసగర్భం తార్క్ష్యశైలం

తుత్థాఞ్జనమ్ - శిఖిగ్రీవమ్ - వితున్నకమ్ - మయూరకమ్- కర్పరీ ॥ స్త్రీ ॥ ౫.తుత్థాంజనము - మైలుతుత్తము, Blue Vitriol. దార్వికా॥స్త్రీ॥-క్వాథోద్భవమ్-తుత్థమ్-రసాఞ్జనమ్ - రసగర్భమ్ - తార్క్ష్యశైలమ్॥ న॥ ౬- రసాంజనము, Collyrium. ఇచట తుత్థాంజనము మొదలు- ౪ - మైలుతుత్తమునకును, కర్పరీదార్వికాశబ్దములు ౨ - వంటవలనఁబుట్టినమైలుతుత్తమునకును, రసాంజనము మొదలు ౪-ను రసాంజనమునకును పేళ్లనికొందఱు.

గన్ధాశ్మని(తు) గన్ధకః। ౭౬॥ సౌగన్ధిక(శ్చ)

గన్ధాశ్మా॥ న॥ - గన్ధకః [పా] గన్ధికః - సౌగన్ధికః॥పు॥ ౩-గంధకము పేళ్లు, Sulphur.

చక్షుష్యా కులాల్యౌ (తు) కులత్థికా।

చక్షుష్యా- కులాలీ - కులత్థికా॥ స్త్రీ॥ ౩ - కుళుత్థాంజనము పేళ్లు.

రీతిపుష్పం పుష్పకేతు పౌష్పకం కుసుమాఞ్జనమ్॥ ౭౭॥

రీతిపుష్పమ్॥ న ॥ - పుష్పకేతు॥ న ॥ - పౌష్పకమ్[పా]పుష్పకమ్ - కుసుమాఞ్జనమ్॥ న॥ ౩ -కుసుమాంజనము పేళ్లు, Calx of brass.

పిఞ్జరం పీతనం తాలమాలం(చ)హరితాలకే।

పిఞ్జరమ్- పీతనమ్ - తాలమ్ - ఆలమ్ - హరితాలకమ్॥న॥౫-హరిదళము, Yellow orpiment.

గైరేయ మర్థ్యం గిరిజమశ్మజం చ శిలాజతు॥

గైరేయమ్ - అర్థ్యమ్ - గిరిజమ్ - అశ్మజమ్- శిలాజతు॥న॥౫-సిలాజిత్తు, Red chalk; Bitumen.

బోల గన్ధరస ప్రాణ పిణ్డ గోప రసా(స్సమాః)

బోలః - గన్ధరసః - ప్రాణః - పిణ్డః - గోపః [పా] గోసః-రసః [పా] శశః॥ పు॥ ౬ - బోళము పేళ్లు. గోపరసమనియొక పేరుగాకొందఱు. Myrrh.

డిణ్డీరోఽబ్ధికఫః ఫేనః

డిణ్డీరః [ర] హిణ్డీరః - అబ్ధికఫః - ఫేనః॥పు॥3-సముద్రపునురుఁగుపేళ్లు, Cuttle fish.

సిన్దూరం నాగసమ్భవమ్॥ ౬౮-౨॥

సిన్దూరమ్-నాగసమ్భవమ్॥న॥ ౨-సిందూరము పేళ్లు, Minium, or red lead.

నాగ సీసక యోగేష్ట వప్రాణి

నాగమ్-సీసకమ్-యోగేష్టమ్-వప్రమ్॥న॥౪-సీసము పేళ్లు, Lead.

త్రపు పిచ్చటమ్। రజ్గ వఙ్గే

త్రపు-పిచ్చటమ్-రఙ్గమ్-వఙ్గమ్॥న॥౪ -తగరము పేళ్లు, Tin.

(పృథ) పిచు స్తూలోఽథ కమలోత్తరమ్॥(స్యాత్) కుసుమ్భం వహ్నిశిఖం మహారజన(మిత్యపి)।

పిచుః-తూలః [ప] పిచుతూలః॥ పు॥ ౨-దూది పేళ్లు, Cotton.

కమలోత్తరమ్-కుసుమ్భమ్-వహ్నిశిఖమ్ - మహారజనమ్॥ న॥ ౪- కుసుమపువ్వుపేళ్లు, Safflower; Carthamus.

మేషకమ్బల ఊర్ణాయు

మేషకమ్బలః-ఊర్ణాయుః॥పు॥ ౨-గొఱ్ఱెవెండ్రుకలచేత నేసినకంబళిపేళ్లు, A woollen blanket.

శ్శశోర్ణం శశలోమని॥ ౬౮-౪॥

శశోర్ణమ్-శశలోమ॥న॥ ౨-కుందేటివెండ్రుకల పేళ్లు, Hare's or rabbit's hair.

మధు క్షౌద్రం మాక్షికాది

మధు-క్షౌద్రమ్-మాక్షికమ్ ॥న॥ - ఈ ౩ను, మాక్షికాది=మాక్షిక, భ్రామర, పౌత్తికములను 3ను తేనెకు పేళ్లు, Honey.

మధూచ్ఛిష్టం(తు)సిక్థకమ్॥

మధూచ్ఛిష్టమ్-సిక్థకమ్॥ న॥ ౨-మైనము పేళ్లు, Wax.

మనశ్శిలా మనోగుప్తా మనోహ్వా నాగజిహ్వికా॥ ౬౮-౫॥ నైపాలీ కునటీ గోలా

మనశ్శిలా - మనోగుప్తా- మనోహ్వా - నాగజిహ్వికా॥సీ॥౪-మణిశిలపేళ్లు,Red arsenic.నైపాలీ-కునటీ-గోలా॥ సీ॥ 3-నేపాళదేశమునందుఁ బుట్టిన మణిశిలపేళ్లు, మనశ్శిలాదులు, ౭- మణిశిలపేళ్లు.

యవక్షారో యవాగ్రజః। పాక్య్యో(ఽథ)

యవక్షారః - యవాగ్రజః-పాక్యః॥పు॥3 - యవక్షారము పేళ్లు, Nitre; Saltpetre.

సర్జికాక్షారః కాపోత స్సుఖవర్చకః॥ సౌవ

సర్జికాక్షారః-కాపోతః-సుఖవర్చకః॥ పు॥ - సౌవర్చలమ్-రుచకమ్॥ న॥ ౫-సజ్జాకారము పేళ్లు.

ర్చలం (స్యాద్) రుచకం
త్వక్షీరీ వంశరోచ
నా।
శిగ్రుజం శ్వేతమరిచం
మోరటం (మూలమై
క్షవమ్)॥ ౬౮౭॥
గ్రన్థికం పిప్పలీమూలం
చటికాశిర (ఇత్యపి) ।

గోలోమీ భూతకేశో
(నా)

పత్త్రాఙ్గం రక్తచన్ద
నమ్॥ ౬౮౮॥
త్రికటు త్ర్యూషణం
వ్యోషం
త్రిఫలా (తు) ఫలత్రి
కమ్॥

ఇతివైశ్యవర్గః.

శూద్రా శ్చావరవర్ణా
(శ్చ) వృషలా(శ్చ) జఘ
న్యజాః॥ ౬౮౯॥
(ఆచణ్డాలాత్తు) సంకీర్ణా
(అమ్బష్ఠకరణాదయః) ।

(శూద్రావిశో స్తు) క
రణో
ఽమ్బష్ఠో (వైశ్యాద్ద్విజ

Alkali; Natron.

త్వక్షీరీ॥ సీ॥-వంశరోచనా॥ సీ॥ ౨-తవక్షీరి పేళ్లు, Manna of bamboos. [లపేళ్లు.

శిగ్రుజమ్-శ్వేతమరిచమ్॥ న॥ ౨-మునగవిత్తు

మోరటమ్॥ న॥ ౧ - చెఱకువేళ్ల పేరు, Root of sugarcane.

గ్రన్థికమ్-పిప్పలీమూలమ్ - చటికాశిరః॥ న॥ న॥ [ప] చటికా॥సీ॥-శిరః [పా] సిరః॥ పు॥ 3-పిప్పలీమూలము పేళ్లు, Root of long pepper.

గోలోమీ॥సీ॥-భూతకేశః॥ పు॥ ౨-జటామాంసి పేళ్లు. భూతకేశమనుతృణముపేళ్లని కొందఱు, Root of sweet flag.

పత్త్రాఙ్గమ్ - రక్తచన్దనమ్॥న॥౨ - ఎఱ్ఱనిచందనము పేళ్లు, Red-wood.

త్రికటు-త్ర్యూషణమ్ [పా] త్ర్యుషణమ్-వ్యోషమ్॥న॥3 - సొంటి పిప్పిలి మిరియాలకూటమి పేళ్లు.

త్రిఫలా॥సీ॥-ఫలత్రికమ్॥న॥ ౨-కరక తాడి ఉసిరికల నెడి మూఁటికూటమి, Three myrobalans.

వైశ్యులతోఁ జేరిన పదసమూహము ముగిసెను.

శూద్రః-అవరవర్ణః-వృషలః - జఘన్యజః॥ పు॥ ౪-శూద్రులపేళ్లు, Men of the fourth tribe.

సంకీర్ణాః॥ ౧ - చండాలశబ్దపర్యంతము ముందు చెప్పఁగల అంబష్ఠకరణాదిజాతులు సంకరజాతులనంబడుదురు, Men of mixed origin.

కరణః॥ పు॥ ౧ - శూద్రస్త్రీకిని వైశ్యునికినిఁ బుట్టి లేఖనవృత్తిగలవాని పేరు, A scribe.

అమ్బష్ఠః॥ పు॥ ౧ - వైశ్యస్త్రీకిని బ్రాహ్మణుని

న్మనోః)॥ ౬౯౦॥

కిని పుట్టి చికిత్సావృత్తిగలవానిపేరు.

(శూద్రా క్షత్త్రియ యో)రుగ్రో

ఉగ్రః॥పు॥ ౧-శూద్రస్త్రీకిని క్షత్త్రియునికిని పుట్టి శస్త్రవృత్తిగలవానిపేరు.

మాగధః (క్షత్త్రియా విశోః)।

మాగధః॥పు॥ ౧ - క్షత్త్రియస్త్రీకిని వైశ్యునికిని పుట్టి స్తుతిపాఠవృత్తిగలవానిపేరు.

మాహిష్యో (ఽర్యా క్షత్త్రియయోః)

మాహిష్యః॥పు॥ ౧ - వైశ్యస్త్రీకిని క్షత్త్రియునికిని పుట్టి జ్యోతిషశకునస్వరశాస్త్రములు జీవికగాఁ గల వానిపేరు.

క్షత్తా(ఽర్యాశూద్ర యోస్సుతః)॥ ౬౯౧॥

క్షత్తా॥ఋ, పు॥౧ - క్షత్త్రియస్త్రీకిని శూద్రునికిని పుట్టి వేఁటవృత్తిగలవానిపేరు. ఆర్యాశబ్దము క్షత్త్రియస్త్రీవాచకము.

(బ్రాహ్మణ్యాం క్షత్త్రియా)త్సూతః

సూతః ॥ పు ॥ ౧ - బ్రాహ్మణస్త్రీయందు క్షత్త్రియునివలనఁ బుట్టి సారథ్యాదివృత్తిగల వానిపేరు, A charioteer.

(తస్యాం) వైదేహకో (విశః)।

వైదేహకః ॥ పు ॥ ౧ - బ్రాహ్మణస్త్రీయందు వైశ్యునివలనఁ బుట్టినవానిపేరు. వైశ్యస్త్రీకినిశూద్రునికిని పుట్టినవానిపేరని కొందఱు.

రథకార (స్తు)మాహిష్యాత్కరణ్యాం యస్య సమ్భవః)॥ ౬౯౨॥

రథకారః ॥ పు ॥ ౧-కరణ్యామ్=కరణస్త్రీయందు, మాహిష్యాత్ = మాహిష్యపురుషునివలన, యస్య=ఎవనికి, సంభవః = పుట్టుకకలదో వానిపేరు.

(స్యా) చ్చణ్డాల(స్తు జనితో బ్రాహ్మణ్యాం వృషలేన యః)।

చణ్డాలః[పా]చాణ్డాలః ॥పు॥ ౧-బ్రాహ్మణ్యామ్=బ్రాహ్మణస్త్రీయందు, వృషలేన = శూద్రునిచేత, యః జనితః=పుట్టింపఁబడినవానిపేరు.

కారు శ్శిల్పీ

కారుః - శిల్పీ ॥ న్॥పు॥ ౨ - కంసాలవానికిని, సాలెవానికిని, మంగలవానికిని, చాకలవానికిని, ముచ్చివానికినిపేళ్లు, An artisan.

(సంహతై స్తైర్ద్వయో) శ్శ్రేణి (స్సజాతిభిః)। ౬౯౩॥

శ్రేణిః॥స్త్రీ॥ ౧ - సజాతీయులయిన శిల్పులసంఘముపేరు, A guild or company of artisans.

కులిక (స్స్యాత్)కుల
శ్రేష్ఠీ

మాలాకార(స్తు)మా
లికః।
కుమ్భకారః కులాల
(స్స్యాత్)
పలగణ్డ(స్తు) లేపకః ॥
౬౯౮॥
తన్తువాయః కువిన్ద
(స్స్యాత్) తున్నవాయ
(స్తు) సౌచికః।
రఙ్గాజీవ శ్చిత్రకరః

శస్త్రమార్జో ఽసిధా
వకః॥ ౬౯౯॥
పాదూకృ చ్చర్మకార
(స్స్యాత్)
వ్యోకారో లోహ
కారకః।
An iron-smith.
నాడిన్ధమ స్స్వర్ణకారః
కలాదో రుక్మకారకే॥
(స్యా) చ్ఛాఙ్ఖికః కా
మ్బవికః

శౌల్బిక స్తామ్రకుట్టకః।

తక్షా(తు)వర్ధకి స్త్వష్టా

కులికః [పా] కులకః-కులశ్రేష్ఠీ ॥ న్॥పు॥_౨ - శిల్పికులములోఁ బ్రధానమైన వానిపేళ్లు, The chief of a guild. An artist of high birth.

మాలాకారః-మాలికః॥పు॥ _౨ - పువ్వులుగట్టి యమ్మువానిపేళ్లు, A florist.

కుమ్భకారః-కులాలః ॥పు॥ _౨ - కుమ్మరవాని పేళ్లు, A potter.

పలగణ్డః-లేపకః ॥పు॥ _౨ - సున్నపుగారచేయు వాఁడు, A bricklayer or plasterer. [A weaver.

తన్తువాయః-కువిన్దః ॥పు॥_౨ - సాలెవానిపేళ్లు,

తున్నవాయః - సౌచికః ॥పు॥ _౨ - చిప్పెవాని పేళ్లు, కుట్రపువాఁడు, A tailor.

రఙ్గాజీవః-చిత్రకరః॥పు॥_౨ - చిత్తరువువ్రాయు వానిపేళ్లు, A painter.

శస్త్రమార్జః-అసిధావకః॥పు॥_౨ - ఆయుధము లుచికిలిచేయువాఁడు, An armourer. A furbisher.

పాదూకృత్-చర్మకారః ॥పు॥_౨ - గొడగరవా నిపేళ్లు, పాదరక్షలుకుట్టువాఁడు, A shoe-maker.

వ్యోకారః-లోహకారకః॥ పు॥ _౨-కరమలవా నిపేళ్లు. గనిలోనినుము దెచ్చి శుద్ధలోహముసేయు కోసలాదిదేశ ప్రసిద్ధలోహకారజాతి పేళ్లనియు.

నాడిన్ధమః - స్వర్ణకారః - కలాదః - రుక్మకా రకః॥పు॥ ౪-అగసాలవానిపేళ్లు, A goldsmith.

శాఙ్ఖికః-కామ్బవికః॥పు॥_౨ - శంఖముచేతకడి యాలు మొదలైనవిచేసియమ్మువానిపేళ్లు, A shell-cutter.

శౌల్బికః-తామ్రకుట్టకః ॥పు॥ _౨ - రాగిపనిచే యువానిపేళ్లు, A copper-smith.

తక్షా॥న్॥-వర్ధకిః-త్వష్టా॥ఋ॥ - రథకారః - కా

రథకారశ్చ కాష్ఠతట్॥

ష్ఠతట్॥ష్॥పు॥౨ - వడ్లవానిపేళ్లు, A carpenter.

(గ్రామాధీనో) గ్రామతక్షః

గ్రామతక్షః॥ పు॥ ౧ - గ్రామాధీనః = గ్రామమునకు నధీనుఁడయిన కాణాచివడ్లవానిపేరు, A carpenter working for the village.

కౌటతక్ష (స్త్వనధీనకః)।

కౌటతక్షః॥పు॥౧-అనధీనకః = ఒకరికినధీనుఁడుగాక కూలికి పనిచేయు వడ్లవానిపేళ్లు, An independent carpenter.

క్షురీ ముణ్డీ దివాకీర్తి నాపితాన్తావసాయినః॥

క్షురీ॥న్॥-ముణ్డీ॥ న్॥-దివాకీర్తిః- నాపితః -అన్తావసాయీ॥న్॥పు॥౫-మంగలవానిపేళ్లు, A barber.

నిర్ణేజక(స్స్యా)ద్రజకః

నిర్ణేజకః - రజకః॥పు॥ ౨ - చాకలవానిపేళ్లు, Washerman.

శౌణ్డికో మణ్డహారకః। A vintner.

శౌణ్డికః-మణ్డహారకః॥పు॥౨-కల్లమ్మువానిపేళ్లు, A distiller and seller of spirituous liquors.

జాబాల(స్స్యా)దజాజీవీ

జాబాలః - అజాజీవీ॥న్॥[పా] అజాజీవః ॥ పు॥ ౨-మేఁకలనుగాచువానిపేళ్లు, A goatherd.

దేవాజీవ(స్తు)దేవలః॥ ౧౯౯॥

దేవాజీవః [పా] దేవాజీవీ॥ న్॥-దేవలః॥ పు॥ ౨-కూలికి దేవరను బూజించువానిపేళ్లు.

(స్యా)న్మాయా శాంబరీ

మాయా-శాంబరీ॥ స్త్రీ॥ ౨ - ఇంద్రజాలము మొదలయిన మాయపేళ్లు, Jugglery.

మాయాకార(స్తు)ప్రతిహారకః।

మాయాకారః - [మాయావీ-మాయీ] -ప్రతిహారకః [పా] ప్రతీహారకః [ప] ప్రతిహారికః॥పు॥ ౨-మాయచేయువానిపేళ్లు, A Juggler.

శైలాలిన(స్తు)శైలూషా జాయాజీవాః కృశాశ్వినః॥ ౨౦౦॥ భరతా (ఇత్యపి) నటాః

శైలాలీ॥న్॥-శైలూషః - జాయాజీవః- కృశాశ్వీ॥ న్॥-భరతః-నటః॥ పు॥ ౬ - నట్టువవానిపేళ్లు, Dancers and tumblers.

చారణా(స్తు)కుశీలవాః॥

చారణః-కుశీలవః॥పు॥౨ - దిక్కులయందు సంచరించుబట్టువానికిఁగాని నట్టువవానికిఁగాని పేళ్లు, A wandering actor or singei.

మార్దఙ్గికా మారజికాః

మార్దఙ్గికః-మారజికః ॥పు॥ ౨ - మద్దెలగొట్టువానిపేళ్లు, A drummer.

పాణివాదా (స్తు) పాణిఘాః॥ ౨౦౧॥

పాణివాదః-పాణిఘః ॥పు॥ ౨ - చేతులతాళముగొట్టువానిపేళ్లు, Those who clap their hands to keep time in music.

వేణుధ్మాః (స్యు) ర్వైణవికా

వేణుధ్మాః ॥ఆ॥ - వైణవికః ॥పు॥ ౨-పిల్లనగ్రోవినూదువారిపేళ్లు, Players on the flute.

వీణావాదా (స్తు) వైణికాః।

వీణావాదః - వైణికః ॥పు॥ ౨ - వీణవాయించువారిపేళ్లు, Players on the lute. Lutanists.

జీవాన్తక శ్శాకునికో

జీవాన్తకః-శాకునికః ॥పు॥ ౨ - పక్షులవేఁటాడువానిపేళ్లు, A fowler. A bird-catcher.

(ద్వౌ) వాగురిక జాలికౌ॥ ౨౦౨॥

వాగురికః - జాలికః ॥పు॥ ౨ - వల వేఁటకానిపేళ్లు, A hunter using nets.

వైతంసికః కౌటిక(శ్చ) మాంసిక (శ్చ సమం త్రయమ్) ॥

వైతంసికః-కౌటికః - మాంసికః॥పు॥౩ - మాంసము విక్రయించువానిపేళ్లు, A vender of flesh-meat.

భృతకో భృతిభు క్కర్మకరో వైతనిక (శ్చసః)॥

భృతకః-భృతిభుక్ ॥జ॥ - కర్మకరః-వైతనికః ॥పు॥ ౪ - కూలివానిపేళ్లు. A hireling; labourer.

వార్తావహో వైవధికో

వార్తావహః-వైవధికః ॥పు॥ ౨ - కావడిమోయువాఁడు, A chandler; A carrier of loads on a pole. [వాఁడు, A porter.

భారవాహ స్తుభారికః।

భారవాహః-భారికః ॥పు॥-౨-మోపుమోయు

వివర్ణః పామరో నీచః ప్రాకృత(శ్చ) పృథగ్జనః॥నిహీనో ఽపశదో జాల్మః క్షుల్లక శ్చేతర (శ్చసః)।

వివర్ణః-పామరః-నీచః - ప్రాకృతః - పృథగ్జనః- నిహీనః - అపశదః [పా] అపసదః - జాల్మః - క్షుల్లకః [ప] ఖుల్లకః - ఇతరః ॥పు॥ ౧౦ -అల్పునిపేళ్లు, A low man following a degrading profession.

భృత్యే దాసేర దాసేయ దాస గోప్యక చేటకాః॥ ౨౦౩॥ నియోజ్య

భృత్యః-దాసేరః - దాసేయః - దాసః - గోప్యకః- చేటకః- నియోజ్యః - కింకరః - ప్రేష్యః [పా] ప్రైష్యః-భుజిష్యః - పరిచారకః ॥పు॥ ౧౧-బంటు

కింకర ప్రేష్య భుజిష్య పరిచారకాః ।

పేళ్లు, చాకిరివాఁడు, A servant or slave.

పరాచిత పరిస్కన్ద పరజాత పరైధితాః ॥

పరాచితః- పరిస్కన్దః - పరిజాతః - పరైధితః॥ పు॥ ౪ - పెంపుడు బంటుపేళ్లు, A fostered slave.

మన్ద స్తున్దపరిమృజ ఆలస్య శ్శీతకో ఽలసో ఽనుష్ణః।

మన్దః - తున్దపరిమృజః - ఆలస్యః - శీతకః - అలసః - అనుష్ణః॥ పు॥ ౬ - అలసునిపేళ్లు, A lazy man.

దక్షే(తు) చతుర పేశల పటవ స్సూత్థాన ఉష్ణ (శ్చ)॥ ౨౦౭॥

దక్షః - చతురః - పేశలః - పటుః-సూత్థానః- ఉష్ణః॥ పు॥ ౬-నేర్పరిపేరు, A dexterous person.

చణ్డాల ప్లవ మాతఙ్గ దివాకీర్తి జనంగమాః । నిషాద శ్శ్వపచా వన్తేవాసి చాణ్డాల పుక్కసాః॥ ౨౦౮॥

చణ్డాలః - ప్లవః - మాతఙ్గః - దివాకీర్తిః- జనంగమః-నిషాదః - శ్వపచః - అన్తేవాసీ॥ న్॥ - చాణ్డాలః - పుక్కసః ॥ పు ॥ ౧౦ - మాలవానిపేళ్లు, A man of the lowest and most despised of the mixed castes.

(భేదాః)కిరాత శబర పులిన్దా (మ్లేచ్ఛజాతయః)।

కిరాతః॥ పు॥ ౧-నెమిలిపింఛము మొదలయినవి కట్టుకొనువాండ్రపేరు. శబరః ॥పు॥ ౧-ఆకులుగట్టుకొనువాండ్రపేరు. పులిన్దః॥ పు॥ ౧ - తమభాషయే కాని యొకరిభాష నెఱుంగనివాండ్రపేరు. ఈ 3 ను, భేదాః = చండాలభేదములయిన, మ్లేచ్ఛజాతయః=మ్లేచ్ఛజాతులు, Barbarians.

వ్యాధో మృగవధాజీవో మృగయు ర్లుబ్ధక (శ్చసః)॥ ౨౦౯॥

వ్యాధః-మృగవధాజీవః - మృగయుః - లుబ్ధకః॥ పు॥౪-బోయవానిపేళ్లు, A hunter. A deer-killer.

కౌలేయక స్సారమేయః కుక్కురో మృగదంశకః। శునకో భషక శ్శ్వా(స్యాత్)

కౌలేయకః - సారమేయః - కుక్కురః - మృగదంశకః-శునకః - భషకః - శ్వా॥ న్॥ పు॥౭-కుక్కపేళ్లు, A dog.

అలర్క-(స్తు సయోగి

అలర్కః॥ పు॥ ౧-సయోగితః = ఔషధప్రయో

తః)॥ ౨౧౦॥

గమువలన వెఱ్ఱిపట్టిన కుక్కపేరు, A mad dog.

(శ్వా) విశ్వకద్రు(ర్మృగయాకుశలః)

విశ్వకద్రుః॥పు॥౧ - మృగయాకుశలః = వేఁటయందు నేర్పుగల, శ్వా=కుక్కపేరు, A hound.

సరమా శునీ।

సరమా-శునీ॥స్త్రీ॥౨-ఆఁడుకుక్కపేళ్లు, A bitch.

విట్చర (స్సూకరో గ్రామ్యో)

విట్చరః॥పు॥౧ -గ్రామ్యః సూకరః = ఊరఁబంది పేరు, A village hog.

బర్కర (స్తరుణః పశుః)॥ ౨౧౧॥

బర్కరః॥పు॥౧-తరుణః=ప్రాయపువయస్సుగల, పశుః=పశుమాత్రమునకుపేరు, Any young animal.

ఆచ్ఛోదనం మృగవ్యం (స్యా) దాఖేటో మృగయా (స్త్రియామ్)।

ఆచ్ఛోదనమ్ - మృగవ్యమ్॥ న॥ - ఆఖేటః॥పు॥- మృగయా॥స్త్రీ॥౪-వేఁటపేళ్లు, Chase ; hunting.

(దక్షిణారు ర్లుబ్ధయోగా)ద్దక్షిణేర్మా (కురఙ్గకః) ౨౧౨॥

దక్షిణేర్మా॥న్, పు॥ ౧-లుబ్ధయోగాత్ = వేఁటకాని బాణముతగులుటవలన, దక్షిణారుః = కుడిదిక్కున గాయముగల, కురఙ్గః=మృగముపేరు, A deer wounded on its right side.

చోరైకాగారిక స్తేన దస్యు తస్కర మోషకాః। ప్రతిరోధిపరాస్కన్ది పాటచ్చర మలిమ్లుచాః॥ ౨౧౩॥

చోరః [పా] చౌరః-ఐకాగారికః- స్తేనః-దస్యుః - తస్కరః-మోషకః - ప్రతిరోధీ॥న్॥ - పరాస్కన్దీ॥న్॥- పాటచ్చరః-మలిమ్లుచః॥ పు॥౧౦-దొంగపేళ్లు, A thief or robber.

చౌరికా స్తైన్య చౌర్యే (చ) స్తేయం

చౌరికా॥స్త్రీ॥ -స్తైన్యమ్ - చౌర్యమ్ - స్తేయమ్॥ న॥౪-దొంగతనముపేళ్లు, Theft.

లోప్త్రం (తు తద్ధనమ్)।

లోప్త్రమ్॥ న॥ ౧-తద్ధనమ్=దొంగలించినసొమ్ము [పేరు, Booty.

వితంస (స్తూపకరణం బన్ధనే మృగపక్షిణామ్)॥ ౨౧౪॥

వితంసః[పా]వీతంసః॥పు॥ ౧-మృగపక్షిణామ్ = మృగములను పక్షులను, బన్ధనే=పట్టుటయందు, ఉపకరణమ్ = సాధనమైనయురులు మొదలైనవాని పేరు, A net, chain, or cage.

ఉన్మాథః కూటయన్త్రం (స్యాత్)

ఉన్మాథః॥పు॥-కూటయన్త్రమ్॥ న॥ ౨ - బోను పేళ్లు. గాలమని కొందఱు, A snare or trap.

వాగురా మృగబన్ధనీ।

శుల్బం వరాటకః(స్త్రీ తు) రజ్జు (స్త్రిషు) వటీ గుణః॥ ౨౧౫॥

ఉద్ఘాటనం ఘటీయన్త్రం (సలిలోద్వాహనం ప్రహేః)।

(పుంసి)వేమా వాయదణ్డః

సూత్రాణి (నరి)తన్తవః॥

వాణి ర్వ్యూతిః (స్త్రియాం తుల్యే) పుస్తం (లేప్యాదికర్మణి)।

పాఞ్చాలికాపుత్త్రికా (స్యా ద్వస్త్రదన్తాదిభిః కృతా)॥ ౨౧౬॥

పిటకః పేటకః

పేటామఞ్జూషా(ఉభే)

విహఙ్గికా । భారయష్టి

(స్తదాలమ్బి) శిక్యం కాచో(ఉభౌ)

పాదుకా ॥ ౨౧౭ ॥ పాదూ రుపానత్ (స్త్రీ) (సైవా) నుపదీనాఽ(పదాయతా)।

నద్ధ్రీ వర్ధ్రీ వరత్రా

వాగురా- మృగబన్ధనీ॥ సీ॥ ౨-మృగములనుబట్టువలపేళ్లు, A net.

శుల్బమ్॥ న॥-వరాటకః॥ పు॥- రజ్జుః॥ సీ॥-వటీ॥ త్రి॥-గుణః॥ పు॥౫-త్రాడుపేళ్లు, A cord, rope, or string.

ఉద్ఘాటనమ్-ఘటీయన్త్రమ్॥ న॥- ఈ౨ను, ప్రహేః = నూతివలన, సలిలోద్వాహనమ్ = నీళ్లెత్తురాట్నముపేళ్లు, A contrivance for raising water.

వేమా॥న్, పు॥ [ప]॥న॥- వాయదణ్డః॥ పు॥౨-కోకలునేయఁ తాఁకుపలకపేళ్లు, A loom.

సూత్రమ్॥న॥-తన్తుః॥పు॥ ౨-నూలు, Thread.

వాణిః-వ్యూతిః॥సీ॥౨- నేయుటపేళ్లు,Weaving.

పుస్తమ్॥న॥ ౧- లేప్యాదికర్మణి = లెప్పపుపని మొదలయినదానిపేరు, Plastering, modelling.

పాఞ్చాలికా - పుత్త్రికా॥ న॥౨ - వస్త్రదన్తాదిభిః = వస్త్రదంతకాష్ఠాదులచేత, కృతా = చేయఁబడిన బొమ్మపేళ్లు, A doll or puppet.

పిటకః-పేటకః॥పు॥౨- బుట్టపేళ్లు, A basket.

పేటా[పా] పేడా-మఞ్జూషా॥సీ॥ ౨-మందసముపేళ్లు,A box. ఈ ౪ ను, పర్యాయములనికొందఱు.

విహఙ్గికా[పా]విహఙ్గమా-భారయష్టిః॥ సీ॥ ౨-కావడిబద్దపేళ్లు, A pole for carrying burdens.

శిక్యమ్॥న॥-కాచః॥ పు॥౨-తదాలమ్బి = ఆకావడిబద్దయందు వ్రేలెడి యుట్టిపేళ్లు, Its slings.

పాదుకా - పాదూః- ఉపానత్॥ హ్॥ సీ॥3- చెప్పుపేళ్లు, A shoe.

అనుపదీనా॥సీ॥౧- అపదాయతా = కాలికికొద్దిదైన, సైవ=ఆచెప్పుపేరు, A boot.

నద్ధ్రీ-వర్ధ్రీ-వరత్రా॥సీ॥ 3-వారుపేళ్లు,A thong.

(స్యాదశ్వాదేస్తాడనీ) కశా॥ ౭౧౯॥

కశా॥ సీ॥ ౧-అశ్వాదేః=గుఱ్ఱము మొదలయినవానిని, తాడనీ=కొట్టుచబుకుపేరు, A whip.

చాణ్డాలికా(తు)కణ్డోలవీణా చణ్డాలవల్లకీ।

చాణ్డాలికా - కణ్డోలవీణా [ప] కటోలవీణా - చణ్డాలవల్లకీ॥సీ॥3-మాలవానివీణెపేళ్లు, A vulgar lute.

నారాచీ(స్యా)దేషణికా శాణ (స్తు)నికషః కషః॥ ౭౨౦॥

నారాచీ-ఏషణికా॥ సీ॥ ౨-త్రాసుపేళ్లు, Goldsmith's scales.

శాణః- నికషః- కషః॥ పు ॥ 3 - ఒరగల్లుపేళ్లు, సానయు, A touchstone.

వ్రశ్చనః పత్త్రపరశు

వ్రశ్చనః-పత్త్రపరశుః॥పు ॥ ౨ - చీర్ణముపేళ్లు, A small saw. [కణికపేళ్లు, A pencil or brush.

రీషికాతూలికా(సమే)।

ఈషికా - తూలికా॥ సీ॥ ౨-చిత్తరువువ్రాయు

తైజసావర్తనీ మూషా

తైజసావర్తనీ-మూషా॥సీ॥ ౨-బంగారు మొదలైనవికరఁగుమూసపేళ్లు, A crucible. [Bellows.

భస్త్రా చర్మప్రసేవికా॥

భస్త్రా-చర్మప్రసేవికా॥ సీ॥ ౨-కొలిమితిత్తిపేళ్లు,

ఆస్ఫోటనీ వేధనికా

A gimlet, or auger.

ఆస్ఫోటనీ [పా] లాస్ఫోటనీ-వేధనికా॥ సీ॥ ౨-రత్నాదులు తొలులువేయు పిడిసానపేళ్లు.

కృపాణీ కర్తరీ (సమే)।

కృపాణీ-కర్తరీ॥సీ॥ ౨-కత్తెరపేళ్లు, Scissors.

వృక్షాదనో వృక్షభేదీ

A hatchet. A chisel.

వృక్షాదనః-వృక్షభేదీ॥న్॥ పు॥ ౨-మ్రానులనఱకు గొడ్డలి కత్తి యులి మొదలయినవానిపేళ్లు.

టఙ్కః పాషాణదారణః॥ ౭౨౨॥

టఙ్కః-పాషాణదారణః॥పు ॥ ౨ - రాయినఱకెడు ఉలిపేళ్లు, A stone-cutter's chisel.

క్రకచో(ఽస్త్రీ) కరపత్త్ర

(స్యా) దారా చర్మభేదనీ।

క్రకచః॥ప్న॥-కరపత్త్రమ్॥ న ॥ ౨ - అంపముపేళ్లు, A saw.

ఆరా-చర్మభేదినీ॥సీ॥ ౨-ఆరెపేళ్లు, ఇచట 'క్రకచః కరపత్త్రంస్యా దారాచర్మప్రభేదికా' అని యుం బాఠముగలదు. A shoemaker's knife.

సూర్మిః స్థూణాఽయఃప్రతిమా

సూర్మిః[పా]సూర్మీ-స్థూణా-అయఃప్రతిమా॥సీ॥ 3-డాగలిపేళ్లు. ఇనుపప్రతిమయు, An anvil; an image of iron.

శిల్పం (కర్మకలాదిక
మ్)॥ ౭౩॥

కలాదికమ్ = వాత్స్యాయనుఁడు చెప్పిననృత్త గీతాదిబాహ్యక్రియలు - ౬౪ను, ఆలింగనచుంబనాద్యాంతరక్రియలు- ౬౪ను కళలనఁబడును. అవి మొదలైనకర్మ-అనఁగా స్వర్ణకారాది క్రియలును, శిల్పమ్॥న॥-శిల్పమనంబడును, An art.

ప్రతిమానం ప్రతిబి
మ్బం ప్రతిమా ప్రతి
యాతనా ప్రతిచ్ఛా
యా। ప్రతికృతి రర్చా
(పుంసి) ప్రతినిధి

ప్రతిమానమ్ - ప్రతిబిమ్బమ్॥న॥-ప్రతిమా - ప్రతియాతనా-ప్రతిచ్ఛాయా-ప్రతికృతిః - అర్చా॥ స్త్రీ॥-ప్రతినిధిః ॥ పు ॥ ౮ - విష్ణువు మొదలయినవారి మూర్తులకు సమముగా శిలాదులచేతఁ జేసినప్రతిమపేళ్లు, A image; a statue or picture.

రుపమోపమానం
(స్యాత్)॥ ౭౪॥

ఉపమా॥స్త్రీ॥-ఉపమానమ్॥న॥ ౨-సరిపోల్పఁబడువస్తువులకును సరిపోల్చుటకును పేళ్లు,Resemblance.

(వాచ్యలిఙ్గా) స్సమ
స్తుల్య స్సదృక్ష స్సదృ
శస్సదృక్ । సాధారణస్స
మాన (శ్చ)

సమః-తుల్యః - సదృక్షః-సదృశః-సదృక్॥శ్ ॥ - సాధారణః - సమానః॥౭-సమానవస్తువుపేళ్లు, ఇవి విశేష్యములయొక్క లింగముగలవి, Like,similar.

(స్యురుత్తర పదేత్వ
మీ) ॥ ౭౫ ॥ నిభ
సంకాశ నీకాశ ప్రతీకా
శోపమాదయః ।

నిభః-సంకాశః-నీకాశః- ప్రతీకాశః॥ పు॥ - ఉపమా॥స్త్రీ॥౫ - ఆదిశబ్దచేత, కల్ప-భూత-రూప-శబ్దములును, అమీ=ఈ౫ యు, ఉత్తరపదేస్యుః=సమాసమునందు తుదపదములయి సమానవస్తువుపేళ్లవును. ఉదాహరణముః- చన్ద్రనిభః- లక్ష్మీసంకాశా-పద్మనీకాశమ్- సూర్యప్రతీకాశః, మొదలైనవి.

కర్మణ్యా(తు)విధాభృ
త్యా భృతయో భర్మ
వేతనమ్॥ భరణ్యం భర
ణం మూల్యం నిర్వేశః
పణ (ఇత్యపి) ।

కర్మణ్యా - విధా భృత్యా - భృతిః॥స్త్రీ॥-భర్మ॥న్॥-వేతనమ్ - భరణ్యమ్ - భరణమ్ - మూల్యమ్॥న॥-నిర్వేశః-పణః॥ పు॥ ౧౧-కూలిపేళ్లు, Wages or hire.

సురా హలిప్రియా
హాలా పరిస్రు ద్వరుణా

సురా-హలిప్రియా-హాలా-పరిస్రుత్ ॥ త్ ॥-వరుణాత్మజా - గన్ధోత్తమా - ప్రసన్నా-ఇరా - కాద

త్మజా॥గన్ధోత్తమా ప్రసన్నేరా కాదమ్బర్యః పరిస్రుతా। మదిరాకశ్య మద్యే (చా

మ్బరీ-పరిస్రుతా-మదిరా॥స్త్రీ॥-కశ్యమ్-మద్యమ్॥ న॥ ౧౩-కల్లుపేళ్లు, Spirituous liquor.

ప్య)వదంశ (స్తుభక్షణమ్)॥ ౭౨౮॥

A relish.A condiment.

అవదంశః [పా] ఉపదంశః॥ పు॥ ౧-మద్యపానము సేయునపుడు నంజుకొనుమాంసము మొదలయినదానిపేరు. భోజనమునందునంజుకొను ఊరుగాయ మొదలయినదియు.

శుణ్డాపానం మదస్థానం

శుణ్డా॥స్త్రీ॥-పానమ్ - మదస్థానమ్॥ న॥ ౩-కల్లుద్రాగునింటిపేళ్లు, A tavern.

మధువారా మధుక్రమాః।

మధువారః-మధుక్రమః॥పు॥-౨- పెక్కుమార్లు కల్లుద్రాగువరుసపేళ్లు, Tippling.

మధ్వాసవో మాధవకో మధు మార్ద్వీక (మద్వయోః)॥ ౭౨౯॥

మధ్వాసవః-మాధవకః॥పు॥-మధు॥న॥3 - ఇప్పపువ్వులకల్లుపేళ్లు, మార్ద్వీకమ్॥న॥ ౧-ద్రాక్షపండ్లకల్లుపేరు, ఇచటమాధ్వీకమనుపాఠమున నాలుగును ఇప్పపువ్వులకల్లుపేళ్లు, Spirit distilled from the blossoms of Bassialatifolia.

మైరేయమాసవశ్శీధు

మైరేయమ్ ॥ న॥౧-ఆరెపువ్వుబెల్లము కడుగు నీళ్లచేతఁజేసినకల్లు, ఆసవః॥ పు॥ ౧ - పక్వముగాని చెఱకురసమునఁజేసినకల్లు, శీధుః॥పు॥౧-పక్వమయిన చెఱకురసమునఁ జేసినకల్లు, Rum.

ర్మేదకో జగల (స్సమా)।

మేదకః-జగలః॥ పు ॥ ౨-మద్యము సేయుటకు నానాద్రవ్యములుగూర్చినముద్దపేళ్లు.

సంధానం (స్యా) దభిషవః

సంధానమ్॥న॥-అభిషవః॥ పు॥ ౨-కల్లుసేయుటపేళ్లు, Distillation.

కిణ్వం (పుంసితు) నగ్నహూః॥ ౭౩౦॥

కిణ్వమ్॥న॥-నగ్నహూః[ప]నగ్నహుః॥ పు॥ ౨-మద్యముసేయు మొలకపేళ్లు, నానాద్రవ్యకృతసురాబీజము, Ferment.

కారోత్తర స్సురామణ్డ

కారోత్తరః॥ పు॥-సురామణ్డమ్॥న॥ ౨ - కల్లు

తేటపేళ్లు, Yest, froth.

మాపానం పానగోష్ఠి కా।

ఆపానమ్॥న॥-పానగోష్ఠికా॥సీ॥ ౨ - అనేకులు కూడి మద్యపానముసేయుచోటి పేళ్లు, A place where people drink together.

చషకో (౽స్త్రీ) పానపాత్రం సరకో(౽ప్య)నుతర్షణమ్॥ ౨౩౧॥

చషకః॥ప్న॥-పానపాత్రమ్॥ న॥-సరకః॥ (ఇది అపిశబ్దముచేత)॥ప్న॥-అనుతర్షణమ్॥ న॥ ౪ - కల్లు ద్రాగుగిన్నె పేళ్లు, A drinking vessel. సరకానుతర్షణశబ్దములు ౨-ను మద్యమువడ్డించుట పేళ్లని కొందఱు, Distribution of liquor.

ధూర్తో ౽క్షదేవీ కితవో౽క్షధూర్తో ద్యూతకృ(త్సమాః)। (స్యు) ర్లగ్నకాః ప్రతిభువః సభికా ద్యూతకారకాః॥ ౨౩౨

ధూర్తః-అక్షదేవీ॥ న్॥-కితవః - అక్షధూర్తః-ద్యూతకృత్॥త్॥పు॥ ౫ - జూదమాడువాని పేళ్లు, A gamester.

లగ్నకః-ప్రతిభూః॥ పు॥ ౨ - పూటనడువాని పేళ్లు, Surety.

సభికః-ద్యూతకారకః॥ పు॥ ౨ - జూదమాడించువాని పేళ్లు, Keeper of a gaming house.

ద్యూతో(౽స్త్రియా)మక్షవతీ కైతవం పణ (ఇత్యపి)।

ద్యూతః॥ప్న॥-అక్షవతీ॥సీ॥-కైతవమ్॥న॥-పణః॥పు॥౪-జూదము పేళ్లు, Gaming.

పణో (౽క్షేషు) గ్లహో

పణః-గ్లహః॥పు॥ ౨-అక్షేషు=జూదములయందలి, పణః=పందెము పేరు, A stake, wager.

౽క్షాః (స్తు) దేవనాః పాశకా (శ్చ తే)॥ ౨౩౩॥

అక్షః-దేవనః [పా] దేవకః-పాశకః॥పు॥౩-పాచికలపేళ్లు, Dice.

పరిణాయ (స్తుశారీణాం సమన్తాన్నయనే)

పరిణాయః॥పు॥౧-శారీణామ్ = సారెలయొక్క, సమన్తాత్ = అంతట, నయనే = నడుపుటయందు వర్తించును, Moving a piece at play.

(౽స్త్రియా)। అష్టాపదం శారిఫలం

అష్టాపదమ్-శారిఫలమ్॥ప్న॥-౨ - జూదమాడు పలక, A checkered board or cloth.

ప్రాణిద్యూతం సమాహ్వయః॥ ౨౩౪॥

ప్రాణిద్యూతమ్॥ న॥- సమాహ్వయః॥ పు॥ ౨ - కోడిపందెము మొదలైనది, A match of cocks &c.

మూ॥ ఉక్తా భూరిప్రయోగత్వా దేకస్మి న్యేఽత్ర యౌగికాః।
తాద్ధర్మ్యా దన్యతో వృత్తా స్తూహ్యా లిఙ్గాన్తరేఽపి తే॥ ౭౩౫॥

టీక॥ అత్ర=ఈ శూద్రవర్గయందు, యౌగికాః = యౌగికములైన, యే=ఏమాలాకార మార్దఙ్గిక వైణవికాది శబ్దములు, భూరిప్రయోగత్వాత్=ప్రయోగబాహుళ్యమువలన, ఏకస్మిన్=ఒక పుంలింగమునందు, ఉక్తాః = చెప్పంబడినవ్రో, తే=ఆశబ్దములు, తాద్ధర్మ్యాత్ = ఆయాధర్మములు గలుగుటవలన, అన్యతః=స్త్ర్యాదులయందు, వృత్తాస్సన్తః=వర్తించుచున్నవై, లిఙ్గాన్తరేఽపి = స్త్రీలింగ నపుంసకలింగములయందును వర్తించుచున్నవి యని, ఊహ్యాః=తెలియందగినవి.

యౌగికములయి జాతివాచకములైన కుంభకారాదిశబ్దములు శూద్రాదిశబ్దములవలె పుంలింగ స్త్రీలింగములయందును వర్తించుచున్నవనుట. ఉదాహరణము: మాలాకారః పురుషః- మాలాకారీ స్త్రీ - మాలాకారం బృన్దమ్. ఇత్యాదులు.

ఇతి శూద్రవర్గః = శూద్రులతోఁజేరిన పదసమూహము ముగిసెను.

మూ॥ ఇత్యమరసింహకృతౌ నామలిఙ్గానుశాసనే।
భూమ్యాదికాణ్డో-ద్వితీయః సాఙ్గఏవ సమర్థితః॥ ౭౩౬॥

టీక॥ ఇతి=ఈ పూర్వోక్తమయిన, నామలింగానుశాసనే=నామలింగానుశాసనమనెడి, అమరసింహకృతౌ = అమరసింహుని గ్రంథమునందు, ద్వితీయః = రెండవదయిన, భూమ్యాదికాణ్డః = భూమిమొదలైనవానిని దెలియఁజెప్పుభాగము, సాఙ్గఏవ = సమగ్రముగానే, సమర్థితః = నెరవేర్పంబడెను.

నామలింగానుశాసనము - ద్వితీయకాండము.

స ం పూ ర్ణ ము.

అమరకోశము - ద్వితీయకాండము.

పర్యాయపదశేషము.

శ్లో.

57. అవరోహః, a fibrous root from a radicant branch; a scandent plant climbing from the root to the top of a tree.

91. నదీసర్జః, Terminalia Alata glabra.

121. కురణ్టకః=Barleria prionitis.

125. పర్ణాసః=Ocimum sanctum. అర్జకః, Ocimum gratissimum.

163. గాంగేరుకీ, The sharp angled cucumber.

172. వితున్నకః, The dwarf myrobalan.

183. ఋుక్షగన్ధా, Osyris Peltata.

184. హాయపుచ్ఛీ, Phaseolus minimus.

202. చిత్రా, Bryonia callosa.

203. గండీరః, Solanum speciosum.

240. రాజహంసః=A white gander with red legs and bill.

241. మల్లికః,—with brown legs

శ్లో.

ధార్తరాష్ట్రః,—with black legs and bill. శరాటిః, Turdus ginginianus.

277. కాత్యాయనీ, A middle aged widow wearing a dress indicating the practice of austerity.

278. సైరంధ్రీ, A woman living in another's house and practising any art. అసిక్నీ=A young maid-servant of the harem.

279. వారముఖ్యా, The head of a set of harlots.

290. యాతా, Husband's brother's wife.

363. బాలపాశ్యా, An ornament for the hair. పత్రపాశ్యా,—for the forehead.

406. ఆదేష్టా, An employer of priests to perform a sacrifice.

శ్లో.

407. ఇజ్యాశీలః, One who frequently sacrifices.

409. అనూచానః, One who is completely learned in sacred knowledge. సమావృత్తః, One who has taken leave of his preceptor to become a householder.

418. దక్షిణాగ్నిః, A fire taken from the consecrated one, or from a domestic fire, and placed towards the south. గార్హపత్యః, The fire perpetually mainted by a householder. ఆహవనీయః, Fire thence taken and prepared for receiving oblations; a consecrated fire. ఆనాయ్యః, The southern fire taken from the householder's hearth and consecrated.

420. అగ్నాయీ, A goddess presiding over the prayers with which burnt-offerings are made.

424. పరమాన్నం, An oblation of rice, milk and sugar.

425. ధ్రువా, A vessel shaped like an Indian fig-leaf and made of the wood of Flacourtia sapida. ఉపభృత్, A round vessel made of the wood of a holy fig-tree. జుహూః=A semi-circular vessel made of the wood of Butea. స్రువః, A ladle made of the wood of Mimosa Catechu.

శ్లో.

428. అమృతమ్, Butter &c. remaining of a sacrifice. విఘసః, Residue of food offered to the gods, to the manes, to a spiritual parent &c.

439. బ్రహ్మాంజలిః, A holy posture adapted to meditation and restraint of thought.

446. బృసీ, A seat made of *kusa* grass.

447. సుత్యా, Extracting the juice of acid asclepias.

456. పరివేత్తా, One married before his elder brother.

584. యవ్యమ్, A field fit for producing barley. యవక్యమ్,— for forced rice. షష్టిక్యమ్,— for quick-growing rice.

శ్లో.

585. తిల్యమ్,—for sesamum. మాష్యమ్,—black kidney beans. ఉమ్యమ్,—for panic seed. భంగ్యమ్,—for hemp.

641. యుగ్యః, An ox yoked.

ప్రాసంగ్యః, An ox in training with a frame on his neck.

శాకటః, An ox trained to draught.

652. కుటరః, The post round which the string of the churning-stick passes.

653. శృంఖలకాః, Young camels clogged with wooden rings on their feet.

654. ఔష్ట్రకం, A herd of camels.

ఔరభ్రకం, A flock of sheep.

ఆజకమ్, A flock of goats.

699. దేవాజీవః, A low Brahmana subsisting by attendance upon an idol and upon the offerings made to it.

709. కిరాతః, A mountaineer wearing feathers and armed with a bow.

శబరః, A savage wearing leaves.

పులిందః, A mountaineer speaking no intellgible language.

728. అవదంశః, Anything which excites thirst or appetite.

730. మైరేయం, Rum distilled from blossoms of Lythrum fruticosum, with sugar &c.

ఆసవః,—from the raw juice of sugar-cane. శీధుః,—from molasses.

మేదకః, Vinous liquor for distilling.

శ్రీరస్తు.

సటీకనామలింగానుశాసనము.

తృతీయకాండము.

గ్రంథకర్త చదువువారికి సులభముగాఁ దెలియుటకై యీసామాన్యకాండమునఁ జెప్పఁగలవర్గలను వానికిఁ బూర్వకాండములయందుఁ జెప్పఁబడినవర్గలతోఁ గలసంబంధమును జెప్పుచున్నాఁడు.

మూ॥ విశేష్యనిఘ్నైస్సంకీర్ణైర్నానార్థైరవ్యయైరపి।

లిఙ్గాదిసంగ్రహైర్వర్గాస్సామాన్యే వర్గసంశ్రయాః॥

టీక॥ సామాన్యే=పూర్వకాండములకు సాధారణమైన యీసామాన్యకాండమునందు, విశేష్యనిఘ్నైః = పూర్వోక్తస్త్రీదారాదివిశేష్యములకు అధీనమైన లింగాదులుగల పదములచేతను,సంకీర్ణైః=పరస్పరవిరుద్ధములైన కర్మపారాయణపరస్పర ప్రభృతిశబ్దములచేతను, నానార్థైః = అనేకార్థములుగలనాకాదిపదములచేతను, అవ్యయైరపి=ఆఙ్ మొదలైన అవ్యయపదములచేతను, లిఙ్గాదిసంగ్రహైః=లింగసంగ్రహనామసంగ్రహములచేతను,వర్గాః=విశేష్యనిఘ్న సంకీర్ణ నానార్థ అవ్యయ లింగాదిసంగ్రహములనునైదువర్గలు, (ఉచ్యన్తే=చెప్పఁబడుచున్నవి.) (తే=ఆవర్గలు,)వర్గసంశ్రయాః=ప్రథమద్వితీయకాండవర్గలనే యాశ్రయించినవి. తఱుచుగాఁ దమలో నవాంతరవర్గలు గలవి యనిగాని యర్థము.

ఈకాండమున విశేష్యనిఘ్నవర్గయందుఁజెప్పఁగల సుకృత్యాదులు పూర్వకాండములలోని స్వర్గాదులకు విశేషణములుగాను, సంకీర్ణవర్గయందుఁ జెప్పఁగల కర్త్రాదులు ఆస్వర్గాదులవ్యాపారములుగాను, ఇట్లే యిందలికడమవర్గలయందుఁ జెప్పఁగల నాకాదిశబ్దములు వానికి వాచకాదులుగాను నుండుట దెలియవచ్చును.కావున నీకాండము సామాన్యకాండ మనిపించుకొనును. రెండవపక్షము - నానార్థవర్గయందు కాంతాదివర్గలును అవ్యయవర్గయం దవ్యయవర్గావ్యయనానార్థవర్గలును నిట్లే లింగాదిసంగ్రహవర్గయందు నున్నవని తెలియవలయును.

ఈశాస్త్రమున "ప్రాయశోరూపభేదేన" అనుసంకేతముచేత తఱచుగా రూపభేదముచేత లింగమెఱుఁగఁదగినది యైనను నీవిశేష్యనిఘ్నవర్గయందు నట్టిసంకేతము లేదని చెప్పుచున్నాఁడు.

మూ॥ స్త్రీదారాద్యై ర్యద్విశేష్యం యాదృశైః ప్రస్తుతం పదైః ।
గుణద్రవ్యక్రియాశబ్దా స్తథా స్యు స్తస్య భేదకాః॥ ౨॥

టీక॥ యద్విశేష్యమ్=ఏవిశేష్యమయినయర్థము, యాదృశైః=ఏలింగాదులుగల, స్త్రీదారాద్యైఃపదైః=స్త్రీదారమొదలయిన స్త్రీలింగపుల్లింగనపుంసకలింగపదములచేతను, ప్రస్తుతమ్=ప్రక్రమింపఁబడునో, తస్య=ఆవిశేష్యమునకు, భేదకాః=విశేషణములయిన, గుణద్రవ్యక్రియాశబ్దాః = గుణద్రవ్య క్రియావాచకశబ్దములు, తథాస్యుః = ఆవిశేష్యలింగాదులుగలవే యౌను.

అనఁగా, విశేష్యము ఏలింగమై ప్రక్రమింపఁబడునో గుణద్రవ్యక్రియావాచకములయిన సుకృత్యాదివిశేషణములును ఆలింగములు గలవే యౌనని తాత్పర్యము. ప్రవీణా స్త్రీ- ప్రవీణాఃదారాః - ప్రవీణం కళత్రమ్, అని గుణవాచక విశేషణములకును, ధనినీ స్త్రీ-ధనినో దారాః-ధని కళత్రమ్ అని ద్రవ్యవాచకవిశేషణములకును, క్షేమంకరా స్త్రీ-క్షేమంకరాదారాః-క్షేమంకరం కళత్రమ్అని క్రియావాచకవిశేషణములకునుదాహరణములు.

[క్షేమంకరో ౽ రిష్టతాతి శ్శివతాతి శ్శివంకరః।] క్షేమంకరః-అరిష్టతాతిః-శివతాతిః - శివంకరః॥ ౪-శుభమును జేయువానిపేళ్లు. ఈయర్థశ్లోకము ప్రక్షిప్తమని కొందఱు, Propitious.

సుకృతీ పుణ్యవా న్ధన్యో సుకృతీ॥ న్॥-పుణ్యవాన్॥త్॥-ధన్యః॥ 3-పుణ్యముగలవానిపేళ్లు, Well-fated. Fortunate.

మహేచ్ఛ(స్తు)మహాశయః॥ Magnanimous. మహేచ్ఛః-మహాశయః॥-౨-ఘనమైనమనస్సుగలవానిపేళ్లు. విరివియైన మనస్సుగలవాఁడు.

హృదయాలు స్సుహృదయో హృదయాలుః-సుహృదయః॥ ౨ - మంచిమనస్సుగలవానిపేళ్లు, Good-hearted.

మహోత్సాహో మహోద్యమః । మహోత్సాహః-మహోద్యమః॥ ౨-దుష్కరప్రయోజనములయం దుద్యోగము గలవానిపేళ్లు, Persevering; diligent; persistent.

ప్రవీణే నిపుణాభిజ్ఞ విజ్ఞ నిష్ణాత శిక్షితాః॥౪॥ వైజ్ఞానికః కృతముఖః కృతీ కుశల (ఇత్యపి)।	ప్రవీణః - నిపుణః - అభిజ్ఞః-విజ్ఞః-నిష్ణాతః - శిక్షితః-వైజ్ఞానికః(పా) విజ్ఞానికః-కృతముఖః- కృతీ॥ న్॥-కుశలః॥౧౦-నేర్పరిపేళ్లు, Skilful;conversant.
పూజ్యః ప్రతీక్ష్య	పూజ్యః- ప్రతీక్ష్యః॥౨- పూజ్యుఁడు, Venerable.
స్సాంశయికః స్సంశయాపన్నమానసః॥ ౫॥	సాంశయికః - సంశయాపన్నమానసః ॥ ౨ - సందేహించువానిపేళ్లు, Irresolute; సంశయించిన వస్తువని కొండఱు, Uncertain; dubious.
దక్షిణీయో దక్షిణార్హా(స్తత్ర)దాక్షిణ్య (ఇత్యపి)।	దక్షిణీయః - దక్షిణార్హః - దాక్షిణ్యః (పా) దక్షిణ్యః॥ 3- దక్షిణకు యోగ్యమయిన వానిపేళ్లు, Meriting a fee or reward.
(స్యా) ద్వదాన్య స్థూలలక్ష దానశౌండా బహుప్రదే॥ ౬॥	వదాన్యః (పా)వదన్యః-స్థూలలక్షః (పా) స్థూలలక్ష్యః-దానశౌండః - బహుప్రదః॥౪-మిగుల నిచ్చునట్టివానిపేళ్లు, Munificent.
జైవాతృక (స్స్యా) దాయుష్మా	జైవాతృకః- ఆయుష్మాన్॥ త్॥ ౨- దీర్ఘాయుష్మంతునిపేళ్లు, Long-lived.
న న్తర్వాణి(స్తు)శాస్త్రవిత్।	అన్తర్వాణిః-శాస్త్రవిత్॥ద్॥ ౨ - శాస్త్రము నెఱింగినవానిపేళ్లు, Skilled in sacred sciences.
పరీక్షకః కారణికో	పరీక్షకః- కారణికః॥ ౨ - ప్రమాణములచేత నర్థమును నిశ్చయించువానిపేళ్లు, Investigating.
వరద(స్తు)సమర్ధకః॥౭॥	వరదః- సమర్ధకః॥ ౨ - అడిగినవస్తువుల నిచ్చు దేవతాదులపేళ్లు, Granting a prayer.
హర్షమాణో వికుర్వాణః ప్రమనా హృష్టమానసః।	హర్షమాణః-వికుర్వాణః- ప్రమనాః॥ స్॥- హృష్టమానసః ॥ ౪- సంతోషముతోఁగూడిన మనస్సుగలవానిపేళ్లు, Joyful, cheerful.
దుర్మనా విమనా అన్తర్మనా (స్స్యా)	దుర్మనాః॥స్॥-విమనాః॥స్॥- అన్తర్మనాః॥ స్॥ 3 - దుఃఖముతోఁగూడిన మనస్సుగలవానిపేళ్లు, Sad; perplexed.
దుత్క ఉన్మనాః॥౮॥	ఉత్కః-ఉన్మనాః॥ స్॥ ౨-ప్రియమయినవస్తు

	నెప్పుడు దొరకునాయని త్వరగలవానిపేళ్లు, Anxiously wishing for.
దక్షిణే సరలోదారౌ	దక్షిణః- సరలః- ఉదారః॥ ౩ - కుటిలముగాక చక్కనైనమనస్సు గలవానిపేళ్లు, Sincere,candid.
సుకలో (దాతృభోక్తరి)।	సుకలః॥ ౧-దాతృభోక్తరి = త్యాగభోగములు గలవానిపేరు, Liberal in giving and using.
తత్పరే ప్రసితాఽసక్తా	తత్పరః-ప్రసితః - ఆసక్తః॥ ౩ - ఒక పదార్థము నందుఁ దగిలినమనస్సుగలవానిపేళ్లు, Attentive. Closely intent on.
ఇష్టార్థోద్యుక్త ఉత్సుకః॥ ౯॥	ఇష్టార్థోద్యుక్తః - ఉత్సుకః ॥ ౨ - ఇష్టమైన ప్రయోజనమునందుద్యోగము గలవాని పేరు, Zealously active. Anxiously striving for.
ప్రతీతే ప్రథిత ఖ్యాత విత్త విజ్ఞాత విశ్రుతాః।	ప్రతీతః - ప్రథితః - ఖ్యాతః - విత్తః - విజ్ఞాతః-విశ్రుతః ॥ ౬ - ధనాదులచేఁ బ్రసిద్ధుండయినవాని పేళ్లు, Celebrated, famous.
(గుణైః ప్రతీతే తు) కృతలక్షణాఽఽహతలక్షణౌ॥ ౧౦॥	కృతలక్షణః-ఆహతలక్షణః॥ ౨- గుణైః= త్యాగశౌర్యాదిగుణములచేత, ప్రతీతే= ప్రసిద్ధుఁడయినవానిపేళ్లు, Noted for good qualities.
ఇభ్య ఆఢ్యో ధనీ	ఇభ్యః- ఆఢ్యః- ధనీ ॥ న్ ॥ ౩ - ధనికునిపేళ్లు, Opulent, wealthy.
స్వామీ(త్వీ)శ్వరఃపతి రీశితా।అధిభూ ర్నాయకో నేతా ప్రభుః పరివృఢోఽధిపః॥ ౧౧॥	స్వామీ॥ న్॥- ఈశ్వరః- పతిః- ఈశితా॥ ఋ॥ అధిభూః-నాయకః- నేతా॥ ఋ॥ ప్రభుః- పరివృఢః- అధిపః॥ ౧౦-ఏలువానిపేళ్లు, An owner or master.
అధికర్ధిస్సమృద్ధ(స్స్యాత్) Prosperous	అధికర్ధిః-సమృద్ధః [పా] సమృద్ధిః॥ ౨ - అధికసంపదగలవానిపేళ్లు, Every way happy.
కుటుమ్బవ్యాపృత (స్తుయః। స్యా) దభ్యాగారిక (స్తస్మి)న్నుపాధి(శ్చ పుమా నయమ్)॥ ౧౨॥	కుటుంబవ్యాపృతః- అభ్యాగారికః - ఉపాధిః ॥ ౩ - కుటుంబపోషణమునందాసక్తుఁడై యుండువానిపేళ్లు, Attentive to support his family. ఉపాధిశబ్దము నియతపుల్లింగము.

(వరాఙ్గరూపోపేతో
యః) స్సింహసంహననో
(హి సః)

సింహసంహననః॥౧- వరాఙ్గరూపోపేతః=శ్రేష్ఠమయినయంగముతోను రూపముతోను గూడుకొన్నవానిపేరు, Handsome and well-shaped.

నిర్వార్యః (కార్యకర్తా
య స్సమ్పన్నస్సత్త్వ
సమ్పదా)॥ ౧౩॥
Acting fearlessly.

నిర్వార్యః[పా] నిర్వార్యః॥ ౧-సత్త్వసమ్పదా=ఆపదలయందును కలఁతనొందని ధైర్యసంపదతో, సమ్పన్నః= కూడుకొన్నవాఁడై, యః=ఎవఁడు, కార్యకర్తా=కార్యమును జేయునో, సః=వానిపేరు.

అవాచి మూకో౽
(థ) మనోజవసః (పితృ
సన్నిభః) ।

అవాక్-మూకః॥౨-మూఁగవానిపేరు, Dumb.

మనోజవసః[ప] మనోజవః- పితృసన్నిభః॥ ౨-తండ్రినిబోలినవానిపేరు, Fatherly.

(సత్కృ త్యాలంకృ
తాం కన్యాం యో ద
దాతి స)కూకుదః॥ ౧౪॥

కూకుదః॥౧- యః= ఎవఁడు, సత్కృత్య=సత్కరించి, అలంకృతామ్ = అలంకరింపఁబడిన, కన్యామ్=కన్యకను, దదాతి = దానము చేయుచున్నాఁడో, సః=వానిపేరు, One who gives a girl in marriage, decorating her with ornaments.

లక్ష్మీవాన్ లక్ష్మణః
శ్రీలః శ్రీమాన్

లక్ష్మీవాన్॥త్॥ -లక్ష్మణః-శ్రీలః [పా] శ్లీలః-శ్రీమాన్॥ త్ ॥ ౪- సంపదగలవానికిని ఒప్పిదముగలవానికిని పేళ్లు, Prosperous, happy. [Affectionate.

స్నిగ్ధ(స్తు) వత్సలః ।
(స్యా) ద్దయాలుః కా
రుణికః కృపాలు స్సూర
తః(సమాః) ॥౧౫॥

స్నిగ్ధః-వత్సలః॥౨- స్నేహముగలవానిపేళ్లు.

దయాలుః- కారుణికః- కృపాలుః- సూరతః॥ ౪-దయగలవానిపేళ్లు, Compassionate.

స్వతన్త్రో౽ పావృత
స్స్వైరీ స్వచ్ఛన్దో నిర
వగ్రహః।

స్వతన్త్రః-అపావృతః-స్వైరీ॥న్॥[పా] స్వైరః-స్వచ్ఛన్దః-నిరవగ్రహః ॥ ౫-స్వతంత్రునిపేళ్లు, Unrestrained. Independent.

పరతన్త్రః పరాధీనః
పరవా న్నాథవా (నపి)
౧౬॥ అధీనో నిఘ్న ఆ
యత్తో౽ స్వచ్ఛన్దో

పరతన్త్రః- పరాధీనః- పరవాన్॥ త్ ॥ - నాథవాన్॥త్ ॥ ౪-పరాధీనునిపేళ్లు, Dependent. అధీనః-నిఘ్నః-ఆయత్తః- అస్వచ్ఛన్దః - గృహ్యకః॥ ౫-అధీనునిపేళ్లు, Docile. ఈ యు పర్యాయములని

గృహ్యకో (ఽప్యస్మా)।
ఖలపూ (స్స్యా) ద్బ
హుకరో
దీర్ఘసూత్రశ్చిరక్రియః॥
౧౭॥
జాల్మోఽసమీక్ష్యకా
రీ(స్యాత్)
కుణ్ఠో (మన్దః క్రియా
సు యః)।
కర్మక్షమోఽలంకర్మీ
ణః
క్రియావాన్ (కర్మ
సూద్యతః)॥ ౧౮॥
(స)కార్మః కర్మశీలో
(యః) Laborious.
కర్మశూర(స్తు)కర్మఠః।
Finishing carefully.
కర్మణ్యభు క్కర్మక
రః Working for hire.
కర్మకార(స్తు)తత్క్రి
యః॥ ౧౯॥
అపస్నాతో మృత
స్నాతః
ఆమిషాశీ (తు) శౌ
ష్కలః।
బుభుక్షిత (స్స్యా) త్క్షు
ధితో జిఘత్సు రశనా
యితః॥ ౨౦॥

కొందఱు.

ఖలపూః-బహుకరః॥ ౨-కళ్లము నూడ్చువాని పేళ్లు, A sweeper.

దీర్ఘసూత్రః-చిరక్రియః॥ ౨ విచారించి మెల్లగా కార్యముఁజేయువాని పేళ్లు, Dilatory, slow.

జాల్మః-అసమీక్ష్యకారీ॥ న్॥ ౨-విచారింపక కార్యముఁజేయువాఁడు, Acting inconsiderately.

కుణ్ఠః॥ ౧-కార్యములయందు అలసుఁడైనవాని పేళ్లు, Indolent.

కర్మక్షమః-అలంకర్మీణః॥ ౨-కార్యమును జేయ సమర్థుఁడైనవాని పేళ్లు, Competent to act.

క్రియావాన్॥ త్॥ ౧-కార్యమును జేయ నుద్యోగించినవాని పేరు, Engaged in a business.

కార్మః-కర్మశీలః॥ ౨- ఫలము గలిగినను లేకున్నను కార్యముఁజేయు స్వభావము గలవాని పేళ్లు.

కర్మశూరః-కర్మఠః॥ ౨-ఫలము గలుగువఱకును కార్యముఁజేయు తెగువ గలవాని పేళ్లు.

కర్మణ్యభుక్(పా)భరణ్యభుక్ ॥ జ్ ॥-కర్మకరః॥ ౨-కూలిపుచ్చుకొని పనిచేయువాని పేరు.

కర్మకారః-తత్క్రియః॥ ౨-కూలిలేక పనిచేయువాని పేళ్లు, Working without wages.

అపస్నాతః-మృతస్నాతః ॥ ౨ - బంధుసుహృదాదిమరణనిమిత్తమయి స్నానముచేసినవాని పేళ్లు, Bathing after mourning.

ఆమిషాశీ॥ న్॥-శౌష్కలః॥ ౨-మత్స్యమాంసములఁదినువాని పేళ్లు, Eating fish and flesh.

బుభుక్షితః-క్షుధితః-జిఘత్సుః - అశనాయితః॥ ౪-ఆఁకలిగొన్నవాని పేళ్లు, Hungry.

పరాన్నః పరపిణ్డాదో

పరాన్నః-పరపిణ్డాదః॥౨-పరాన్నమేభుజించువాని పేళ్లు, Feeding at another's cost.

భక్షకో ఘస్మరో௨ద్మరః।

భక్షకః-ఘస్మరః-అద్మరః॥౩ - తిండిపోతుపేళ్లు, Gluttonous.

ఆద్యూన(స్స్యా)దౌదరికో (విజిగీషావివర్జితే)॥

ఆద్యూనః-ఔదరికః ॥ ౨ - విజిగీషావివర్జితే=వేఱే యుద్యోగములేక పొట్టపోసికొనువాని పేళ్లు, Shamelessly voracious.

(ఉభౌ) వాత్మమ్భరిః కుక్షిమ్భరి (స్స్వోదరపూరకే)।

ఆత్మమ్భరిః-కుక్షిమ్భరిః॥౨ - పోష్యవర్గమును విడిచి, స్వోదరపూరకే=తనకడుపునే నిండించుకొనువానిపేళ్లు, Selfishly voracious.

సర్వాన్నీన(స్తు)సర్వాన్నభోజీ

సర్వాన్నీనః-సర్వాన్నభోజీ॥న్॥౨- నియమము లేక యన్నితావుల భుజించువానిపేళ్లు, Eating all manner of food.

గృధ్ను(స్తు)గర్ధనః ॥ లుబ్ధో௨భిలాషుక స్తృష్ణక్ (సమౌ) లోలుప లోలుభౌ।

గృధ్నుః-గర్ధనః-లుబ్ధః-అభిలాషుకః-తృష్ణక్॥జ్॥౫-ఆశగలవానిపేళ్లు, Covetous, greedy.

లోలుపః-లోలుభః ॥ ౨-మిక్కిలియు నాశగలవానిపేళ్లు, Very covetous.

సోన్మాద(స్తూ)న్మదిష్ణు(స్స్యా) Frantic.

సోన్మాదః-ఉన్మదిష్ణుః॥౨ - భూతావేశాదులచేత నొడలెఱుఁగనివానిపేళ్లు, Mad, insane.

దవినీత స్సముద్ధతః ॥ ౨౩॥

అవినీతః-సముద్ధతః ॥ ౨ - వినయములేనివాని పేళ్లు, Misbehaving.

మత్తే శౌణ్డో త్కటక్షీబాః Intoxicated.

మత్తః-శౌణ్డః-ఉత్కటః-క్షీబః॥౪-మద్యపానాదులచేత నొడలెఱుఁగనివానిపేళ్లు, Drunk.

కాముకే కమితా௨నుకః। కమ్రః కామయితా௨భీకః కమనః కామనో௨భికః॥ ౨౪॥

కాముకః-కమితా॥ఋ॥-అనుకః-కమ్రః-కామయితా ॥ ఋ ॥ - అభీకః - కమనః - కామనః - అభికః ॥ ౯ - కాముకునిపేళ్లు. కోరికగలవాఁడు, Lustful.

విధేయో వినయగ్రాహీ

విధేయః - వినయగ్రాహీ ॥ న్ ॥-వచనేస్థితః-

వచనేస్థిత ఆశ్రవః ।

ఆశ్రవః॥ ౪-చెప్పినట్టు చేయువాఁడు, Compliant.

వశ్యః ప్రణేయో
Under influence.

వశ్యః-ప్రణేయః॥ ౨-ఔషధాదులచేత వశ్యముయినవానిపేళ్లు, Governable.

నిభృత వినీత ప్రశ్రితా (స్సమాః)॥ ౨౫॥

నిభృతః-వినీతః-ప్రశ్రితః [పా] ప్రసృతః॥౩-శిక్షింపఁబడినవానిపేళ్లు, Well trained.

ధృష్టే ధృష్ణుర్వియాత(శ్చ) Shameless.

ధృష్టః-ధృష్ణుః(పా)ధృష్ణక్॥జ్॥-వియాతః॥౩-దిట్టతనముగలవానిపేళ్లు, Impudent.

ప్రగల్భః ప్రతిభాన్వితే।

ప్రగల్భః-ప్రతిభాన్వితః॥ ౨ - అప్పటప్పటికి క్రొత్తగా ప్రకాశించు ప్రజ్ఞగలవానిపేళ్లు, Endowed with genius; bold.

(స్యా)దధృష్టే(తు)శాలీనో

అధృష్టః-శాలీనః॥౨-దిట్టతనము లేనివానిపేళ్లు, Modest; retiring.

విలక్షో విస్మయాన్వితే॥
Astonished. ౨౬॥

విలక్షః-విస్మయాన్వితః॥౨-ఆశ్చర్యముచే ప్రకృతార్థజ్ఞానము లేనివాఁడు, వెఱఁగుపడినవాఁడు.

అధీరే కాతర

అధీరః-కాతరః॥ ౨-వ్యసనాదులచేత వ్యాకులపడినవానిపేళ్లు, Confused.

త్రస్నౌ భీరు భీరుక భీలుకాః।

త్రస్నుః-(పా)త్రస్తః-భీరుః-భీరుకః-భీలుకః॥ ౪-వెఱచు స్వభావముగలవానిపేళ్లు, Timid.

ఆశంసు రాశంసితరి

ఆశంసుః-ఆశంసితా॥ఋ॥౨-ప్రియవస్తువుకోరువానిపేళ్లు, Desirous.

గృహయాలు ర్గ్రహీతరి॥ ౨౭॥

గృహయాలుః-గ్రహీతా॥ ఋ॥౨-పుచ్చుకొను స్వభావముగలవానిపేళ్లు, Disposed to take.

శ్రద్ధాలుః (శ్రద్ధయా యుక్తే)

(ద్వేపర్శుకానాం పృష్ఠానాం) పార్శ్వం పృష్ఠ్య (మనుక్రమాత్)॥ ౧౫౪॥

(ఖలానాం) ఖలినీ ఖల్యా (ప్యథ)

మానుష్యకం (నృణామ్)।

గ్రామతా జనతా ధూమ్యా పాశ్యా గల్యా (పృథక్పృథక్)॥ ౧౫౫॥

దాశుకమ్॥ న॥- అనునవి మొదలైనశబ్దరూపములు పుట్టుచున్నవి. ఉపగునియొక్క అపత్యములు ఔపగవములు. ఔపగవములయొక్క సమూహము ఔపగవకము. ఇట్లన్యంబులూహ్యములు.

అచేతసామ్ = ప్రాణివ్యతిరిక్తములయిన యపూపములు శష్కులులు మొదలయినవానిసమూహములయందు వరుసగా "ఆపూపికమ్, శాష్కులికమ్" ఇవి మొదలయినవి వర్తించును. అవి ॥న॥

మాణవ్యమ్॥న॥౧-మాణవానామ్ = పిన్నవాండ్రసమూహముపేరు, A multitude of boys.

సహాయతా॥ స్త్రీ॥౧- సహాయానామ్= తోడువచ్చినవారి సమూహముపేరు,—of coadjutors.

హాల్యా॥ స్త్రీ॥౧- హలానామ్ = నాఁగేళ్లగుంపుపేరు,—of ploughs.

బ్రాహ్మణ్యమ్-బాడబ్యమ్॥ న॥ ౩- బ్రాహ్మణుల సమూహము పేళ్లు,—of priests.

పార్శ్వమ్-పృష్ఠ్యమ్॥న॥ ఈ౨ను, అనుక్రమాత్ =వరుసగా, పర్శుకానామ్ = పక్కయెముకలసమూహమునకును, A multitude of ribs; పృష్ఠములనెడి యజ్ఞసంబంధులయిన స్తోత్రవిశేషముల సమూహమునకును పేళ్లు, A collection of hymns.

ఖలినీ-ఖల్యా॥స్త్రీ॥౨- ఖలానామ్= కళ్లాలసమూహముపేళ్లు, A multitude of threshing floors.

మానుష్యకమ్॥న॥ ౧- నృణామ్ = మనుష్యుల సమూహముపేళ్లు,—of men.

గ్రామతా,–of villages. జనతా,–of people. ధూమ్యా, Accumulation of smoke. పాశ్యా, Abundance of fetters. గల్యా,–of reeds. ౫- ను, పృథక్పృథక్= వేఱువేఱుగా, గ్రామములు, జను

లు, ధూమములు, పాశములు, తెల్లుకసవులు, ఈ మైదింటి గుంపులపేళ్లు. గల్యా-అనునది కంఠముల సమూహమని కొందఱు,—of throats.

(అపి) సాహస్రకారీష

వార్మణాథర్వణాదికమ్।

సాహస్రమ్, A multitude of thousands. కారీషమ్,—of pieces of dry cow-dung. వార్మణమ్, Abundance of armour. ఆథర్వణమ్, Collection of incantations. ఈ ర ను, ఆదిశబ్దముచేత ఆఙ్గారమ్* చార్మణమ్† మొదలయిన శబ్దములను వేఱువేఱుగా, సహస్రములు, పిడకలు, కవచములు, అథర్వమంత్రములు, అంగారములు, కేడెములు, మొదలైనవాని సమూహముల పేళ్లు.

*—of burning coals.

†—of shields.

ఇతిసంకీర్ణవర్గః.

ప్రకృతిప్రత్యయార్థాదులచేత లింగభేదము నొందియుండు నానావిధ శబ్దముల సమూహము ముగిసెను.

—·—

గ్రంథకర్త యనేకపర్యాయపదములకు నొక యర్థము గలుగునట్టుగా నన్నివర్గలను జెప్పి యిపు డొకపదమునకు ననేకార్థంబులు గలుగునట్టుగా నానార్థవర్గను జెప్పనారంభించి యీశబ్దములు పూర్వవర్గలయందుఁ జెప్పినవో చెప్పనివో యను శంకరాఁగా దాని నివర్తించు చున్నాఁడు.

మూ॥ నానార్థాః కేఽపి కాన్తాదివర్గే ష్వేవాత్ర కీర్తితాః।
భూరిప్రయోగా యే యేషు పర్యాయే ష్వపి తేషు తే॥

టీ॥ అత్ర= ఈగ్రంథమున, నానార్థాః = అనేకార్థములుగల, కేఽపి=ఏయర్థమునందును ప్రసిద్ధప్రయోగములేని కొన్నిశబ్దములు, కాన్తాదివర్గేష్వేవ= కాంతగాంతాదివర్గలయందే, కీర్తితాః = చెప్పఁబడినవి. అనఁగాఁ బర్యాయపదములయందుఁ జెప్పఁబడలేదనుట. యే=ఏశబ్దములు, యేషు పర్యాయేషు=ఏపర్యాయార్థములయందు, భూరిప్రయోగాః = ప్రచురప్రయోగములుగలవో, తే=ఆశబ్దములు, తేష్వపి=ఆపర్యాయార్థముల యందును, (అపిశబ్దముచే) ప్రసిద్ధముగాని యర్థమును జెప్పుటకొఱకు కాంతాదివర్గలయందును, కీర్తితాః = చెప్పఁబడినవి. అనఁగా నీవర్గయందుఁ

జెప్పఁగలశబ్దములలోఁ గొన్ని పర్యాయములయందుఁ జెప్పినవియుఁ గొన్ని చెప్పినవియు నగు నని తాత్పర్యము.

(ఆకాశేత్రిదివే)నాకో	నాకః॥పు॥౧, ఆకాశే=ఆకాశమునకును, Sky; త్రిదివే=స్వర్గమునకును పేరు, Ether; Heaven.
లోకస్తు(భువనే జనే)॥ ౧౫౭॥	లోకః॥ పు॥౧,భువనే=స్వర్గాది లోకములకును, World; జనే=జనులకును, (ప) జనసమూహమునకును పేరు, People.
(పద్యేయశసిచ)శ్లోకః	శ్లోకః॥పు॥ ౧, పద్యే = నాలుగుపాదములుగల పదసమూహమునకును, Verse; యశసిచ = కీర్తికిని పేరు, glory.
(శరే ఖడ్గేచ) సాయకః ।	సాయకః॥పు॥ ౧,శరే=బాణమునకును,Arrow; ఖడ్గే=ఖడ్గమునకును పేరు, Sword.
జమ్బుకౌ(క్రోష్టు వరుణౌ)	జమ్బుకః॥ పు॥ ౧,క్రోష్టు=నక్కకును, Jackal; వరుణౌ=వరుణదేవునికిని పేరు, God of water.
పృథుకౌ(చిపిటార్భకౌ)॥ ౧౫౮॥	పృథుకః॥పు॥ ౧, చిపిట=అటుకులకును, Fried paddy flattened; అర్భకౌ=పిన్నవానికిని, Infant.
ఆలోకౌ (దర్శనోద్ద్యోతౌ)	ఆలోకః॥ పు॥ ౧,దర్శన=చూచుటకును,Sight; ఉద్ద్యోతౌ=ప్రకాశమునకును పేరు, Light.
(భేరీపటహౌ)మానకౌ।	ఆనకః॥పు॥ ౧, భేరీ=భేరికిని, A double drum; పటహమ్=తప్పెటకును పేరు, A drum.
(ఉత్సఙ్గ చిహ్నయో)రఙ్కః	అఙ్కః॥పు॥ ౧, ఉత్సఙ్గ = తొడకును, Flank; చిహ్నయోః=గుఱుతునకును పేరు, Mark.
కలఙ్కో (ఽఙ్కాపవాదయోః)॥ ౧౫౯॥	కలఙ్కః॥ పు॥ ౧, అఙ్క = గుఱుతునకును. Sign; అపవాదయోః=నిందకును పేరు, Slur.
తక్షకో(నాగవర్ధక్యోః) *Chief of snakes.	తక్షకః॥ పు॥ ౧- నాగ*=తక్షకుఁడనుసర్పమునకును; వర్ధక్యోః=వడ్లవానికిని పేరు, Carpenter.
అర్కః (స్ఫటికసూర్యయోః) ।	అర్కః॥పు॥౧-స్ఫటిక=స్ఫటికమునకు, Crystal; సూర్యయోః=సూర్యునికిని పేరు, The sun.
(మారుతే వేధసి బ్ర	కః॥పు॥ ౧,మారుతే=వాయువు, wind;వేధసి=

ధ్నే పుంసి)కః
కం (శిరోఽమ్బునోః)॥
౧౬౦॥

బ్రహ్మ, Brahma; బ్రధ్నే=సూర్యుఁడు, The sun; ఆత్మ, soul. కమ్॥న॥ ౧-శిరః = శిరస్సు, head; అమ్బునోః=ఉదకమునకును, water.

(స్యా) త్పులాక (స్తు
చ్ఛధాన్యే సంక్షేపే భ
క్తసిక్థకే)।

పులాకః॥పు॥ ౧, తుచ్ఛధాన్యే=క్షుద్రధాన్యమునకును (ప)పొల్లవడ్లకును, Shrivelled grain; సంక్షేపే=సంక్షేపమునకును, brevity; భక్తసిక్థకే=మెతుకునకును పేరు, boiled rice.

(ఉలూకే కరిణః పు
చ్ఛమూలోపాన్తేచ)పే
చకః॥ ౧౬౧॥

పేచకః॥పు॥ ౧, ఉలూకే=గుడ్లగూబకును, owl; కరిణః పుచ్ఛమూలోపాన్తే = ఏనుఁగుయొక్క తోఁకమొదటనుండు మాంసవిశేషమునకును (ప) తోఁకమొదటికిని, Root of an elephant's tail.

(కమణ్డలౌచ) కరకః

కరకః॥పు॥౧, కమణ్డలౌ=కమండలువు, Water-pot; చకారమువలన పక్షివిశేషము, curlew; వడగండ్లు, hail; దానిమ్మ, Pomegranate.

(సుగతేచ) వినాయ
కః। Obstacle;difficulty.

వినాయకః॥ పు॥౧, సుగతే=బుద్ధదేవర, చకారమువలన విఘ్నేశ్వరుఁడు, Ganesha; గరుత్మంతుఁడు, Garuda; గురువు, a spiritual teacher.

కిష్కు- (ర్హస్తే వితస్తౌ
చ)।

కిష్కుః॥పు॥౧, హస్తే=మూర, Cubit; వితస్తౌ=జేన, Span; (చ) ముంజేయి, Fore-arm; కుత్సితుఁడు, Vile man.

(శూకకీటేచ)వృశ్చికః॥
*The sign Scorpio of
the Zodiac. ౧౬౨॥

వృశ్చికః॥పు॥ ౧, శూకకీటే=కణుఁదురు, wasp; a caterpillar; (చ) తేలు, Scorpion; తేలుమండుట్టు, Vangueria Spinosa; వృశ్చికరాశి*.

(ప్రతికూలే) ప్రతీక
(స్త్రిష్వేకదేశేతు పుం
స్యయమ్)।

ప్రతీకః॥ ౧, ప్రతికూలే=ప్రతికూలమునకు పేరయినపుడు॥ త్రి॥, Contrary; ఏకదేశే=అవయవమునకును పేరయినపుడు॥ పు॥, a limb.

(స్యా)ద్భూతిక౦(తుభూ
నిమ్బేకత్తృణే భూస్తృ
ణేఽపిచ)॥ ౧౬౩॥

భూతికమ్॥న॥ ౧, భూనిమ్బే=నేలవేమునకును, Gentian; కత్తృణే = కామంచికసవునకును, భూస్తృణే=చిప్పకసవునకును పేరు, Fragrant grass.

(జ్యోత్స్నికాయాం చ
ఘోషే చ) కోశాతక్య
(థ కట్ఫలే। సితేచ ఖది
రే) సోమవల్క-(స్స్యాత్)
(దథ సిహ్లకే॥ ౧౬౪॥
తిలకల్కే-చ) పిణ్యాకో

బాహ్లీకం రామఠే(ఽపి
చ) । *Asafœtida; † A
horse bred in Bahlik.

(మహేన్ద్రే) గుగ్గులూ
లూక వ్యాలగ్రాహిషు)
కౌశికః॥ ౧౬౫॥

(రుక్తాప శఙ్కా-స్వా)
తఙ్కః
*Sound of a drum.

(స్వల్పేఽపి) క్షుల్లక
(స్త్రిషు) ।

జైవాతృక (శ్శశా
ఙ్కేఽపి)

(ఖురేఽప్యశ్వస్య) వ
ర్తకః॥*A horse's hoof.

(వ్యాఘ్రేఽపి) పుణ్డరీ
కో (నా)

(యువాన్యామపి)దీపకః॥

కోశాతకీ॥ స్త్రీ॥ ౧, జ్యోత్స్నికాయామ్=పొట్ల చెట్టునకును, ఘోషే=ఆవడచెట్టునకును పేరు.

సోమవల్కః॥ పు ॥ ౧, కట్ఫలే=గుమ్ముడుచెట్టు నకును, సితేఖదిరే=తెల్లచేండ్రచెట్టునకును పేరు.

పిణ్యాకః ॥ పు ॥ ౧, సిహ్లకే = అందుగుబంక మొదలయిన సుగంధద్రవ్యములచేతఁజేసిన ధూపము, Incense; తిలకల్కే=గానుగుపిండి, Oil cake.

బాహ్లికమ్ (పా) బాహ్లీకమ్॥న॥ ౧,రామఠే*= ఇంగువకును; (అపి) బాహ్లీకదేశమునఁబుట్టిన గుఱ్ఱమునకును†; కుంకుమపువ్వునకును పేరు, Saffron.

కౌశికః॥ పు॥ ౧, మహేంద్రే=దేవేంద్రునికిని, Indra; గుగ్గులు=గుగ్గిలపు చెట్టునకును, Bdellium; ఉలూక=గుడ్లగూబకును, owl; వ్యాలగ్రాహిషు= పాములవానికిని పేరు, snake-catcher.

ఆతఙ్కః॥పు॥౧,రుక్=రోగమునకును,Disease; తాప=తాపమునకును, pain; శఙ్కాను = భయమునకును, fear; *మద్దెలమ్రోఁతకును పేరు.

క్షుల్లకః ॥ త్రి ॥ ౧, స్వల్పే = కొంచెమయిన దానికిని, Small; అపిశబ్దముచేత చులుకనయిన దానికిని, క్షుద్రునికిని పేరు, low, vile, poor.

జైవాతృకః॥పు॥ ౧,శశాఙ్కేఽపి=చంద్రునికిని, The moon; ఆయుష్మంతునికిని పేరు, Long-lived.

వర్తకః॥పు॥ ౧, అశ్వస్యఖురే*=గుఱ్ఱపుగొరిజకును;అపిశబ్దముచేత వెలిచెపిట్టకును పేరు, A quail.

పుణ్డరీకః॥పు॥౧, వ్యాఘ్రే=పులి, A tiger;(అపి) దిగ్గజము, the elephant posted in the S. E.; తెల్లదామర, A white lotus; పుణ్డరీకమ్ ॥ న ॥ తెల్ల గొడుగు, a white parasol.

దీపకః॥ పు ॥ ౧, యువాన్యామపి = ఓమమున

*A certain elegance of construction.

శాలావృకాః (కపిక్రోష్టు శ్వానః)

(స్వర్ణేఽపి) గైరికమ్॥ ౧౬౭॥

(పీడార్థేఽపి) వ్యలీకం (స్యాత్)

అలీకం (త్వప్రియే ఽనృతే)।

(శీలాన్వయా)వనూకే (ద్వే)

శల్కే (శకలవల్కలే)॥ ౧౬౮ *Scale of a fish.

(సాష్టేశతేసువర్ణానాం హేమ్న్యురోభూషణే పలే। దీనారేఽపిచ) నిష్కో (ఽస్త్రీ)

*Ornament worn on the breast.

కల్కో (ఽస్త్రీ శమలైనసోః॥దమ్భే) (ఽప్యథ)పినాకో (ఽస్త్రీ శూలశఙ్కరధన్వనోః)।

ధేనుకా (తు కరేణ్వాం

కును, జీలకఱ్ఱకును, An aromatic seed; దీపమునకును, A lamp; *అలంకార విశేషమునకును పేరు.

శాలావృకః॥పు॥ ౧,కపి=కోతి, Ape; క్రోష్టు=నక్క, jackal; శ్వానః=కుక్కకును పేరు. dog.

గైరికమ్॥న॥౧,స్వర్ణే=బంగారమునకును,Gold; (అపి) జేగురునకును పేరు, Red chalk.

వ్యలీకమ్॥న॥ ౧,పీడార్థే=దుఃఖమునకును,Pain; (అపి)అప్రియమునకును,displeasing;అకార్యమునకును, an improper act.

అలీకమ్॥న॥ ౧,అప్రియే = అప్రియమునకును, Displeasing;అనృతే=అసత్యమునకును,falsehood; లలాటమునకును పేరు, forehead.

అనూకమ్॥న॥౧,శీల=స్వభావమునకును, Disposition;అన్వయా=వంశమునకును,race; పూర్వజన్మమునకును పేరు, A former state of existence.

శల్కమ్॥న॥ ౧,శకల=తునుకకును,Part;వల్కలే=నారకును,bark; *మత్స్యశకవచమునకును పేరు.

నిష్కః॥పు॥ ౧,సువర్ణానామ్=సువర్ణములయొక్క, సాష్టేశతే=౧౦౮కిని, హేమ్ని=బంగారుమాత్రమునకును,gold;ఉరోభూషణే*=ఱొమ్మునవ్రేలు భూషణమునకును, పలే = పలమునకును, A weight; పైఁడిటంకమునకును పేరు. సువర్ణమనఁగా ౮౦ గురిగింజలయెత్తు బంగారము.పలమనఁగా ౩౨౦ గురిగింజలయెత్తు.

కల్కః॥ పు॥ ౧, శమల = విష్ఠ, Ordure; ఏనసోః=పాపము, sin ; దమ్భే=దంభము, fraud.

పినాకః॥పు॥౧,శూల=శూలమునకును,Trident; శఙ్కరధన్వనోః=శివునివింటికిని, Siva's bow.

ధేనుకా॥స్త్రీ॥ ౧, కరేణ్వామ్ చ = ఆఁడుఏనుఁగు

చ) *Milch cow.
(మేఘజాలేచ) కాలి
కా॥౧౭౦॥ A

నకును, A female elephant;* లేఁగటావునకును పేరు.

కాలికా ॥ సీ ॥ ౧, మేఘజాలే=మేఘసమూహమునకును, A succession of clouds; (చ) పార్వతీదేవికిని; నలుపునకును; blackness. స్వర్ణాది ధాతుదోషమునకును పేరు, Flaw in gold.

కారికా (యాతనా కృత్యోః)

కారికా॥సీ॥౧, యాతనా=తీవ్రవేదనకును, Agony; కృత్యోః=చేయుటకును పేరు, action. "యాతనావృత్త్యోః" అనుపాఠమున వృత్తియనఁగా సూత్రార్థము నేర్పడఁజెప్పువాక్యము, Explanatory verse.

కర్ణికా (కర్ణభూషణే। కరిహస్తాఙ్గులౌ పద్మబీజ కోశ్యాం) *The tip of an elephant's trunk.

కర్ణికా॥సీ॥ ౧, కర్ణభూషణే=కర్ణభూషణమునకును, An ear-ring; కరిహస్తాఙ్గులౌ*=ఏనుఁగుతొండము కొనకును, పద్మబీజకోశ్యామ్=తామరపువ్వులోని దుద్దునకును పేరు, the Pericarp of a lotos.

(త్రిషూత్తరే)॥౧౭౧॥

ముందుఁజెప్పఁగల బృందారక శబ్దము మొదలు కాంతశబ్దములు ముగియువఱకు వన్నియు॥ త్రి ॥

బృన్దారకా (రూపి ముఖ్యౌ) *Handsome.
ఏకే (ముఖ్యాన్య కేవలాః)।

బృన్దారకః॥ త్రి॥ ౧, రూపి*=చక్కనిదానికిని; ముఖ్యౌ=గుంపులో ముఖ్యుఁడయినవానికిని, Chief.

ఏకః॥ త్రి॥ ౧, ముఖ్య=ప్రధానునికిని, Chief; అన్య=ప్రకృతముకంటె వేఱయినవానికిని, other; కేవలాః=తోడులేనివానికిని పేరు, Alone, one.

(స్యాద్దామ్భికః) కౌక్కుటికో (యశ్చాదూరేరితేక్షణః)॥ ౧౭౨॥

కౌక్కుటికః॥ త్రి॥ ౧, దామ్భికః=డంబముగలవానికిని, యశ్చ=ఎవఁడు, అదూరే=సమీపప్రదేశమునందు, ఈరితేక్షణః=ప్రేరేపఁబడిన చూపుకలిగినవాఁడో, అట్టిభిక్షువునకును పేరు, A mendicant who walks always fixing his eyes on the ground for fear of treading upon worms; (hence) a hypocrite.

లాలాటికః (ప్రభోర్భావదర్శీ కార్యాక్షమశ్చయః)।

లాలాటికః॥ త్రి॥ ౧, యః=ఎవఁడు, ప్రభోః = ప్రభువుయొక్క, భావ=భావమును, దర్శీ=తెలిసికొనువాఁడో వానికిని, Watchful of his master's look;

కార్య=కార్యమునందు, అక్షమః=అసమర్థుఁడైన వానికిని పేరు, Incapable of work.

(భూభృన్నితమ్బవలయ చక్రేషు) కటకో (ఽస్త్రియామ్)॥ ౧౭౩॥

కటకః॥ పు॥ ౧, భూభృన్నితమ్బ=కొండనడిమికిని, Side of a hill; వలయ = కడియమునకును, bracelet; చక్రేషు=రాష్ట్రమునకును, metropolis ; [ప] మూఁకకును పేరు; an army.

(సూచ్యగ్రే, క్షుద్రశత్రౌ చ లోమహర్షే చ) కణ్టకః।

కణ్టకః॥ పు॥ ౧, సూచ్యగ్రే=సూదికొన, The point of a needle; క్షుద్రశత్రౌ=అల్పశత్రువు, a paltry foe; లోమహర్షే=రోమాంచము, horripilation; (చ) ముల్లు, a thorn. ఇచట 'భూభృన్నితమ్బ' యనునది మొదలు ప్రక్షిప్తము.

॥ఇతి కాన్తాః॥

కాన్త నానార్థకశబ్దములు ముగిసెను.

మయూఖ(స్త్విట్కర జ్వాలా)

మయూఖః॥ పు॥ ౧,త్విట్ =కాంతికిని, Brightness; కర=కిరణమునకును, ray of light ; జ్వాలాను=మంటకును పేరు, flame.

(స్త్వలిబాణౌ) శిలీముఖౌ॥

శిలీముఖః॥ పు॥ ౧, అలి=తుమ్మెదకును, A bee; బాణౌ=బాణమునకును పేరు, an arrow.

శఙ్ఖో (నిధౌ లలాటాస్థ్ని కమ్బౌ న స్త్రీ)

శఙ్ఖః॥ పు॥ ౧, నిధౌ=నిధివిశేషమునకును, A hundred billions; లలాటాస్థ్ని=నొసటియెముకకును, the bone on the fore-head; కమ్బౌ=శంఖమునకును పేరు, the conch-shell.

(న్ద్రియేఽపి) ఖమ్ ।

ఖమ్॥న॥ ౧, ఇన్ద్రియే = ఇంద్రియము, Organ of sense; (అపి) ఆకాశము, Sky.

(ఘృణిజ్వాలేఽపి) శిఖే

శిఖా॥ స్త్రీ॥ ౧, ఘృణి=కిరణమునకును, Ray of light;జ్వాలే=మంటకును,flame;(అపి)సిగకును పేరు, Lock of hair on the head.

॥ఇతి ఖాన్తాః॥

ఖాన్త నానార్థకశబ్దములు ముగిసెను.

(శైల వృక్షౌ) నగావగౌ॥ ౧౭౪॥

నగః-అగః॥పు॥ ఈ రెండును, శైల=పర్వతమునకును, A mountain; వృక్షౌ=చెట్టునకును పేళ్లు, A tree.

ఆశుగౌ (వాయు విశిఖౌ)

ఆశుగః॥ పు॥ ౧, వాయు = వాయువునకును, Wind; విశిఖౌ=బాణమునకును పేరు, an arrow.

(శరార్క విహగాః) ఖగాః।

ఖగః॥పు॥ ౧,శర=బాణము,An arrow; అర్క=సూర్యుఁడు, the sun; విహగః=పక్షి, a bird.

పతఙ్గౌ(పక్షి సూర్యౌ చ)

పతఙ్గః॥ పు॥ ౧, పక్షి=పక్షికిని; సూర్యౌ=సూర్యునికిని; (చ) మిడుతకును పేరు, A grasshopper.

పూగః(క్రముక బృన్దయోః)॥ ౧౭౬॥

పూగః॥ పు॥ ౧, క్రముక=పోఁకచెట్టు, Areca; బృన్దయోః=సమూహము, multitude.

(పశవోఽపి) మృగా

మృగః॥ పు॥ ౧, పశవః=పశువులకును, cattle; (అపి) లేళ్లకును, deer; మృగశీర్ష నక్షత్రమునకును, a constellation; ఏనుఁగుజాతివిశేషమునకును, a kind of elephant; వెదకుటకును పేరు, search.

వేగః (ప్రవాహ జవయో రపి)।

వేగః॥పు॥ ౧, ప్రవాహ = ప్రవాహమునకును, Stream; జవయోః = వేగమునకును, speed; (అపి) మలమూత్రాది ప్రవృత్తికిని పేరు, Call of nature.

పరాగః (కౌసుమే రేణౌ స్నానీయాదౌ రజస్యపి)॥ ౧౭౭॥

పరాగః॥ పు॥ ౧, కౌసుమే రేణౌ = పుష్పాడికిని, Pollen of flowers; స్నానీయాదౌ = స్నానసాధనమయిన పిండి మొదలయినవానికిని, fragrant powder; రజస్యపి = ధూళికిని పేరు, dust.

(గజేఽపి) నాగమాతఙ్గౌ

నాగః॥ పు॥౧, గజే=ఏనుఁగునకును, Elephant; (అపి)సర్పమునకును,snake;సీసమునకును పేరు,lead.

మాతఙ్గః॥ పు॥ ౧, గజే=ఏనుఁగు, Elephant; (అపి)చండాలునికిని పేరు, A race of mountaineers.

అపాఙ్గ(స్తిలకేఽపిచ)।

అపాఙ్గః॥పు॥౧,తిలకే=బొట్టు, A circlet on the forehead; (అపి) కడకన్ను, Corner of the eye.

సర్గ(స్స్వభావ నిర్మోక్ష నిశ్చయాధ్యాయ సృష్టిషు)॥ ౧౭౮॥

సర్గః॥ పు॥ ౧, స్వభావ =స్వభావము, nature; నిర్మోక్ష=విడుచుట, Relinquishment ; నిశ్చయ=నిశ్చయము, certainty; అధ్యాయ=కావ్యపరిచ్ఛేదము, chapter; సృష్టిషు=నిర్మాణము, Creation.

యోగ (స్సన్నహనో పాయ ధ్యాన సంగతి యుక్తిషు)।

యోగః॥పు॥౧,సన్నహన=కవచాదులు,Armour; ఉపాయ=సామాద్యుపాయములు, means; ధ్యాన=ధ్యానమునకును, Meditation; సంగతి = కూటమి, junction; యుక్తిషు=కూర్చుట, union.

భోగ (స్సుఖేస్త్ర్యాదిభృతా వహేశ్చ ఫణకాయయోః)॥ ౧౭౯॥

భోగః॥పు॥౧,సుఖే=సుఖము, Enjoyment;స్త్ర్యాదిభృతౌ=స్త్రీలు ఏనుఁగులు మొదలయినవానిపోషణము, Hire;అహేఃఫణకాయయోః=పాముపడగ, Expanded head of a serpent; పాముశరీరము, Body of a serpent; భోజనము, eating.

(చాతకే హరిణే పుంసి)సారఙ్గ (శ్శబలేత్రిషు)।

సారఙ్గః॥ పు॥ ౧, చాతకే = వానకోయిల, A sort of bird; హరిణే=ఇఱ్ఱి, deer; శబలే=నానావర్ణములుగలవస్తువు॥ త్రి॥, Variegated.

(కపౌచ) ప్లవగ

ప్లవగః॥ పు॥ ౧, కపౌ = కోఁతి, An ape; (చ) కప్ప, A frog; అనూరుఁడు, the dawn.

(శ్శాపే) త్వభిషఙ్గః (పరాభవే)॥ ౧౮౦॥

అభిషఙ్గః॥పు॥ ౧, శాపే=శాపము, Curse; పరాభవే = తిరస్కారము, defeat; లేని యపవాదము, Groundless imputation; ఆలింగనము, embrace.

(యానాద్యఙ్గే) యుగః (పుంసి)యుగం (యుగ్మే కృతాదిషు)।

యుగః॥ ౧, యానాద్యఙ్గే=కాఁడికి పేరై నపుడు॥ పు॥, a yoke. యుగ్మే=రెంటికిని, A pair; కృతాదిషు=నాలుగుయుగములకు పేరై నపుడు॥న॥ an age.

(స్వర్గేషు పశు వాగ్వజ్రదిఙ్నేత్ర ఘృణి భూ జలే॥ ౧౮౧॥ లక్ష్యదృష్ట్యా స్త్రియాం పుంసి) గౌ

గౌః॥పు,ఓ॥౧, స్వర్గ=స్వర్గము, Heaven; ఇషు=బాణము, an arrow; పశు=పశువు,a bull. వాక్=వాక్కు, speech; వజ్ర = వజ్రాయుధము, the thunderbolt; దిక్=దిక్కు, a region; నేత్ర=కన్ను, an eye; ఘృణి=కిరణము, a ray of light; భూ=భూమి, the earth; జలే=నీళ్లు, water; ఈశబ్దము. "స్వర్గేవజ్రేచ రశ్మౌచ బలీవర్దేచ గౌః పుమాన్। స్త్రీ బాణరోహిణీ దృగ్గి గ్వాగ్భూమి ష్వప్సుభూమ్నిచ"॥ అని త్రికాండశేషమునందుఁ జెప్పినట్లు,

లక్ష్యదృష్ట్యా=ప్రయోగానుసారముచేత, స్త్రియాం పుంసి=స్త్రీలింగపుంలింగములయందూహింపవలెను.

ర్లిఙ్గం(చిహ్నే శేఫసోః)

లిఙ్గమ్॥ న॥ ౧, చిహ్నే=గుఱుతు, Mark; శేఫసోః=శిశ్నమునకును పేరు, membrum virile.

శృఙ్గం (ప్రాధాన్యసాన్వోశ్చ)

శృఙ్గమ్ ॥ న ॥ ౧, ప్రాధాన్య = ప్రభుత్వము, Sovereignty; సాన్వోః=పర్వతశిఖరము, summit of a mountain; (చ)కొమ్ము, A horn; జీవకమను గంధద్రవ్యము, a sort of plant.

వరాఙ్గం (మూర్ధగుహ్యయోః)॥ ౧౫౨॥

వరాఙ్గమ్॥ న॥ ౧, మూర్ధ=శిరస్సు, The head; గుహ్యయోః = యోని, pudendum muliebre; ఏనుఁగు, elephant.

భగం (శ్రీకామ మాహాత్మ్య వీర్య యత్నార్క కీర్తిషు)।

భగమ్॥న॥ [ప] ॥పు॥ ౧,శ్రీ=ఐశ్వర్యము, Prosperity; కామ=కోరిక, love; మాహాత్మ్య=దొడ్డతనము, excellence; వీర్య=శక్తి, Strength; యత్న=ప్రయత్నము, attempt ; అర్క=సూర్యుఁడు, one of the twelve suns; కీర్తిషు=కీర్తి, glory.

ఇతి గాన్తాః.

గాన్తనానార్థకశబ్దములు ముగిసెను.

పరిఘః (పరిఘాతేఽస్త్రేఽప్యో)

పరిఘః॥పు॥ ౧,పరిఘాతే=హింస, Destruction; అస్త్రే=ఇనుపకట్లగుదియ, an iron club; (అపి)పరిఘయోగము, One of the Yogas in astrology.

ఘో(బృన్దేఽమ్భసాం రయే)॥ ౧౫౩॥

ఓఘః॥పు॥ ౧, బృన్దే=సమూహము,Multitude; అమ్భసాం రయే=నీటివేగము,a current of water.

(మూల్యే పూజావిధౌ) ఽర్ఘో

అర్ఘః॥ పు॥ ౧, మూల్యే=వెల, Price; పూజావిధౌ=పూజసేయుట, Mode of adoration.

(అంహో దుఃఖవ్యసనే) ష్వఘమ్।

అఘమ్॥ న॥ ౧, అంహః=పాపము,Sin; దుఃఖ=దుఃఖము, pain; వ్యసనేషు = జూదము మొదలైన వ్యసనము, passion.

(త్రి ష్విష్టేఽల్పే) లఘుః

లఘుః॥ త్రి॥ ౧,ఇష్టే=ఇష్టమయినది, pleasing; అల్పే=చులుకనయినది, Small, light.

॥ ఇతి ఘాన్తాః ॥

ఘాన్త నానార్థకశబ్దములు ముగిసెను.

కాచాః (శిక్యమృద్భేదదృగ్రుజః॥ ౧౮౪॥

కాచః॥ పు ॥ ౧, శిక్యే = ఉట్టి, A swing for suspending a load; మృద్భేద=గాజు,glass;దృగ్రుజః=కంటిరోగము, a disease of the eye.

(విపర్యాసే విస్తరేచ) ప్రపఞ్చః

ప్రపఞ్చః॥పు॥౧,విపర్యాసే=వైపరీత్యము, Reverse; విస్తరేచ=విస్తారము, Copiousness.

(పావకే) శుచిః। (మాస్యమాత్యే చాత్యుపధే పుంసి మేధ్యే సితే త్రిషు)॥ ౧౮౫॥

శుచిః॥ పు॥౧,పావకే=అగ్నికిని, Fire; మాసి=ఆషాఢమాసమునకును, name of a month; అత్యుపధే=ధర్మాదిపరీక్షలచేతఁ బరిశుద్ధుఁడయిన, అమాత్యే = మంత్రికిని, a tried minister; శుచిః॥ త్రి॥, మేధ్యే=పవిత్రమయిన వస్తువునకును, Pure; సితే=తెల్లని వస్తువునకును, white.

(అభిష్వఙ్గే స్పృహాయాంచ గభస్తౌచ) రుచిః (స్త్రియామ్)।

రుచిః॥స్త్రీ॥ ౧,అభిష్వఙ్గే=అత్యాసక్తికిని, Passion; స్పృహాయాంచ=ఇచ్ఛకును, desire; గభస్తౌచ=కాంతికిని పేరు, splendour.

॥ ఇతి చాన్తాః ॥

చాన్తనానార్థకశబ్దములు ముగిసెను.

[ప్రసన్నే భల్లుకేఽప్యచ్ఛో గుచ్ఛః స్తబకహారయోః। పరిధానాఞ్చలే కచ్ఛో జలప్రాన్తే త్రిలిఙ్గకః॥] అధికపాఠము.

అచ్ఛః॥ పు॥ ౧, ప్రసన్నే=నిర్మలమయినదానికిని,Clear;భల్లుకే=ఎలుఁగుగొడ్డునకును పేరు, a bear.

గుచ్ఛః॥పు॥౧, స్తబక=గుత్తునకును, A cluster; హారయోః=ముత్యాలహారమునకును పేరు, a sort of necklace. కచ్ఛః ॥ ౧, వస్త్రము చెఱఁగునకు పేరైనపుడు॥పు॥, Hem of a garment; కస్సెమునకు పేరైనపుడు॥ త్రి॥, bank or shore.

॥ ఇతి ఛాన్తాః ॥

ఛాన్త నానార్థకశబ్దములు ముగిసెను.

(కేకితార్క్ష్యౌ) వహిభుజౌ

అహిభుక్॥జ్,పు॥ఇది, కేకి=నెమిలికిని,A peacock; తార్క్ష్యే=గరుత్మంతునికిని పేరు, Garuda.

(దన్తవిప్రాణ్డజా) ద్విజాః॥ ౧౮౬॥

ద్విజః॥పు॥౧,దన్త=నోటిపల్లు, a tooth; విప్ర=బ్రాహ్మణక్షత్త్రియవైశ్యులు, a regenerate man of the first three tribes; అణ్డజాః=పక్షులుసర్ప

ములు మొదలైన యండజములు, An oviparous animal: a bird &c.

అజా (విష్ణు హరచ్ఛాగా)

అజః॥పు॥౧, విష్ణు=విష్ణువునకును, Vishnu; హర=శివునికిని, Siva; ఛాగాః=మేకకును, a goat; బ్రహ్మకును, Brahma; మన్మథునికిని పేరు, Cupid.

(గోష్ఠాధ్వ నివహాః) వ్రజాః ।

వ్రజః॥పు॥౧, గోష్ఠ=పసులదొడ్డికిని, A cowpen; అధ్వ=త్రోవకును, a road; నివహాః=సమూహమునకును, a multitude.

ధర్మరాజౌ (జినయమౌ)

ధర్మరాజః॥పు॥౧, జిన=బుద్ధదేవరకును, Buddha; యమౌ=యమునికిని పేరు, The god of death.

కుఞ్జో (దన్తేఽపి న స్త్రియామ్)॥ ౧౮౭॥

కుఞ్జః॥పు॥౧, దన్తే=ఏనుఁగుదంతమునకును, An elephant's tooth; పొదరింటికిని పేరు, an arbour.

వలజే(క్షేత్ర పూర్ద్వారే)వలజా (వల్గుదర్శనా)

వలజమ్॥న॥౧, క్షేత్ర=చేను, A field; పూర్ద్వారే=పట్టణపు వాఁకిలి, City gate; వలజా॥స్త్రీ॥, వల్గుదర్శనా=మంచిచూపుగల స్త్రీ, A pretty woman.

(సమే క్ష్మాంశే రణే) ప్యాజిః

ఆజిః॥స్త్రీ॥ ౧, సమేక్ష్మాంశే = చదరమయిన నేలకును, Even ground race-course; రణే=యుద్ధమునకును, War; (అపి) క్షణకాలమునకును, an instant.

ప్రజా (స్యాత్సంతతౌ జనే) ౧౮౮॥

ప్రజా॥ స్త్రీ ॥౧, సంతతౌ = సంతానమునకును, Progeny; జనే=జనులకును పేరు, people.

అబ్జౌ (శఙ్ఖశశాఙ్కౌ చ)

అబ్జః॥ పు॥ ౧, శఙ్ఖ=శంఖము, A conch; శశాఙ్కౌ=చంద్రుఁడు, the moon; (చ) తామర, the lotus; ధన్వంతరి, Physician of the gods.

(స్వకే నిత్యే) నిజం (త్రిషు)।

నిజమ్॥ త్రి॥౧, స్వకే=తనవస్తువునకును, own; నిత్యే=నిత్యమయినదానికిని పేరు, Perpetual.

॥ ఇతి జాన్తాః ॥

జాన్త నానార్థక శబ్దములు ముగిసెను.

(పుంస్యాత్మని ప్రవీణే తు) క్షేత్రజ్ఞో (వాచ్యలిఙ్గకః)॥ ౧౮౯॥

క్షేత్రజ్ఞః॥ ౧, ఆత్మని=ఆత్మకు పేరయినపుడు॥ పు॥, Soul; ప్రవీణే = నేర్పరికి పేరయినపుడు॥ త్రి ॥, skilful.

సంజ్ఞా (స్యాచ్చేతనా నామహస్తాద్యైశ్చార్థ సూచనా)।	సంజ్ఞా॥స్త్రీ॥౧-చేతనా=బుద్ధికిని,Thought;నామ=పేరునకును, Name; హస్తాద్యైః = హస్తాదులచేత, అర్థసూచనా=అర్థముసూచనసేయుటకును, Hint.
దోషజ్ఞో (వైద్య విద్వాంసౌ)	దోషజ్ఞః॥పు॥ ౧ - వైద్యునికిని, A physician; విద్వాంసునికినిపేరు, A wise man.
జ్ఞో (విద్వాన్సోమజో ఽపిచ)	జ్ఞః॥ పు॥ ౧-విద్వాంసునికిని, A wise man; బుధునికినిపేరు, the first of the lunar race.
॥ ఇతి ఞాన్తాః. ॥	ఞాన్త నానార్థక శబ్దములు ముగిసెను.
(కాకేభగణ్డౌ) కరటౌ	కరటః॥పు॥౧-కాక=కాకికిని,Acrow.ఇభగణ్డౌ=ఏనుఁగుగండస్థలమునకును, An elephant's cheek.
(గజగణ్డ కటీ) కటౌ॥	కటః॥ పు॥ ౧-గజగణ్డ=ఏనుఁగుచెక్కిలికిని, An elephant's cheek. కటీ=మొలకును, The hip.
శిపివిష్ట(స్తు ఖలతౌ దుశ్చర్మణి మహేశ్వరే)।	శిపివిష్టః॥ పు॥ ౧-ఖలతౌ=బట్టతలవాఁడు, Bald; దుశ్చర్మణి=కుష్ఠరోగి,Leper; మహేశ్వరే=శివుఁడు.
(దేవశిల్పిన్యపి) త్వష్టా	త్వష్టా॥ ఋ, పు॥ ౧-దేవశిల్పిని=విశ్వకర్మకును, Divine artist; (అపి) వడ్లవానికిని, A carpenter.
దిష్టం (దైవేఽపి న ద్వయోః)॥ ౧౯౧॥	దిష్టమ్ ॥ న ॥ ౧ - దైవే = పురాకృతకర్మము, Destiny; దిష్టః॥ పు॥ ౧, కాలము, Time.
(రసే) కటుః (కట్వకార్యే త్రిషు మత్సర తీక్ష్ణయోః)॥	కటుః॥ ౧-రసే=కారమునకుపేరైనపుడు ॥ పు॥, Pungency; అకార్యే=చేయఁదగనిదానికి పేరయినపుడు॥న॥, Improper act ; మత్సర=మచ్చరముగలవానికిని, Envious; తీక్ష్ణయోః=తీక్ష్ణమయినవస్తువునకును పేరైనపుడు॥ త్రి॥, Fierce.
రిష్టం (క్షేమాశుభాభావే)	రిష్టమ్॥న॥ ౧-క్షేమ=క్షేమమునకును, Happiness; అశుభ=అశుభమునకును, Ill-luck; అభావేషు=నాశమునకునుపేరు, Destruction.
ష్వరిష్టే (తు శుభాశుభే)॥ ౧౯౨॥	అరిష్టమ్॥న॥ ౧-శుభ=శుభమునకును, Happiness; అశుభే = అశుభమునకునుపేరు, misery.
(మాయా నిశ్చల యు	కూటమ్॥ప్న॥ ౧-మాయా=ఇంద్రజాలము మొ

యన్త్రేషు కైతవానృత రాశిషు। అయోఘనే శైల శృఙ్గేసీరాఙ్గే) కూట (మస్త్రియామ్॥ ౧౯౩॥

(సూక్ష్మైలాయాం) త్రుటిః (స్త్రీస్యాత్కాలేఽల్పే సంశయేఽపిచ)।

(అత్యుత్కర్షాశ్రయః)కోట్యో

(మూలే లగ్నకచే) జటా॥ ౧౯౪॥

వ్యుష్టిః (ఫలేసమృద్ధౌ చ)

దృష్టి(ర్జ్ఞానేఽక్ష్ణి దర్శనే)।

ఇష్టి (ర్యాగేచ్ఛయో)

స్పష్టం (నిశ్చితే బహునేత్రిషు)॥ ౧౯౫॥

కష్టేతు (కృచ్ఛ్రగహనే)

దలయినమాయ, Illusion ; నిశ్చల=కదలని యాకాశాదులు, uniform substance (as the etherial element) ; యన్త్రేషు = మృగాదులనుహింసించునురులు మొదలయినవి, a trap; కైతవ=కపటము, fraud; అనృత = బొంకు, a lie; రాశిషు = రాశి, Assemblage; అయోఘనే = సమ్మెట, Hammer ; శైలశృఙ్గే = పర్వతశిఖరము, summit of a hill ; సీరాఙ్గే=నాఁగేటికఱ్ఱు, ploughshare.

త్రుటిః॥ సీ॥ ౧-సూక్ష్మైలాయామ్ = సన్నయేలకులు, Small cardamum; అల్పేకాలే=అల్పకాలము, an instant ; (ప) అల్పే = లేశము, An atom; సంశయే=మరణసంశయము, doubt.

కోటిః॥సీ॥ ౧-అత్రి=వింటికొప్పునకును, End of a bow; ఉత్కర్ష =అతిశయమునకును, Eminence; అశ్రిః=అంచునకును పేరు, Edge, corner.

జటా॥సీ॥ ౧-మూలే=ఊడకును, A root; లగ్నకచే=జడకును పేరు, Clotted hair.

వ్యుష్టిః ॥ సీ ॥ ౧ - ఫలే=ప్రయోజనమునకును, Consequence;సమృద్ధౌ=సమృద్ధికిని పేరు,Opulence.

దృష్టిః॥ సీ॥ ౧ - జ్ఞానే=జ్ఞానము, Knowledge. అక్ష్ణి=కన్ను, the eye; దర్శనే=చూపు Sight.

ఇష్టిః ॥ సీ ॥ ౧ - యాగే=యాగమునకును, A sacrifice; ఇచ్ఛయోః=ఇచ్ఛకును పేరు, Desire.

స్పష్టమ్॥త్రి॥ ౧-నిశ్చితే=నిశ్చయింపఁబడినదానికిని, The subject of ascertainment; బహులే=బహుళమైన దానికిని పేరు, much.

కష్టమ్ ॥ ౧ - కృచ్ఛ్ర = దుఃఖమునకును, Painful; గహనే=చొరరానిదానికిని, Not easily attainable.

(దక్షే మన్దా గదేషు
చ)। పటు (ర్ద్వావాచ్య
లిఙ్గౌచ)

॥ ఇతి టాన్తాః. ॥

నీలకణ్ఠ (శ్శివేఽపిచ)॥
౧౯౬॥

(పుంసి)కోష్ఠో(ఽన్తర్జఠ
రం కుసూలోఽన్తర్గృ
హం తథా)।

నిష్ఠా (నిష్పత్తి నాశా
న్తాః)

కాష్ఠో (త్కర్షే స్థితౌ ది
శి)॥

(త్రిషు) జ్యేష్ఠో(ఽతిశ
స్తేఽపి)

కనిష్ఠో(ఽతియువాఽల్ప
యోః)। * Very young;

॥ ఇతి ఠాన్తాః. ॥

దణ్డోఽ (స్త్రీలగుడే
ఽపిస్యాత్)

గుడో (గోలేక్షుపాక
యోః)॥ ౧౯౭॥

(సర్పమాంసాత్పశూ)
వ్యాడౌ

పటుః॥౧, దక్షే=సమర్థునికిని, Skillful; అమన్దే=మందుఁడుగానివానికిని, Diligent; అగదేషు=రోగములేనివానికినిపేరు, Healthy. ఈ అను॥త్రి.

॥ టాన్త నానార్థక శబ్దములు ముగిసెను. ॥

నీలకణ్ఠః॥పు॥ ౧, శివే=శివునికిని, Siva ; అపిశబ్దమువలన నెమిలికినిపేరు, a peacock.

కోష్ఠః॥ పు॥ ౧, అన్తర్జఠరమ్ = లోనికడుపునకును, Stomach; కుసూలః=గాదెకును, Granary; అన్తర్గృహమ్=లోపలియింటికినిపేరు,an apartment.

నిష్ఠా॥ స్త్రీ॥ ౧, నిష్పత్తి = కార్యమౌట, Consummation; నాశ=కానరాకుండుట, Disappearance; అన్తాః=చెడుటకునుపేరు, Destruction.

కాష్ఠా॥స్త్రీ॥ ౧, ఉత్కర్షే=ఉత్కర్ష, Excellence; స్థితౌ=మర్యాద, Limit; దిశి=దిక్కు, region.

జ్యేష్ఠః॥ త్రి॥ ౧, అతిశస్తే = మిక్కిలిశ్రేష్ఠుఁడైనవానికిని, Pre-eminent ; (అపి) తోడఁబుట్టినయన్నకును, eldest; వృద్ధునికినిపేరు, very old.

కనిష్ఠః॥ త్రి॥౧,అతియువా=*మిక్కిలికొంచెమైన వయస్సుగలవాఁడు, అల్పయోః=అల్పమైనది, small.

॥ ఠాన్త నానార్థక శబ్దములు ముగిసెను. ॥

దణ్డః॥పు॥ ౧, లగుడే=దుడ్డుకోల, a staff; (అపి) సూర్యపార్శ్వవర్తి, companion of the sun; చతుర్థోపాయము, punishment; కప్పము.

గుడః ॥ పు ॥ ౧, గోల = వృత్తికాదులచేతఁ జేయంబడినయుంటకును, A globe or ball; ఇక్షుపాకయోః=బెల్లమునకునుపేరు, raw sugar.

వ్యాడః ॥ పు ॥ ౧, సర్ప=సర్పమునకును, A serpent; మాంసాత్పశూ=మాంసమునుదిను క్రూరమృగమునకునుపేరు, A carnivorous beast.

(భూగోవాచ) స్త్విడా ఇలాః ।

ఇడా-ఇళా॥ సీ॥ ఈ ౨ ను, భూ=భూమి, The earth; గో=ఆవు, A cow; వాచః=వాక్కు, speech.

క్ష్వేడా (వంశశలాకాఽపి)

క్ష్వేడా॥ సీ॥ ౧, వంశశలాకా = వెదురుచివ్వ, A bamboo rod; సింహనాదము, War whoop.

నాడీ (కాలేఽపి షట్క్షణే)॥

* Hollow stalk.

నాడీ॥సీ॥ ౧, షట్క్షణే కాలే=ఆఱుక్షణములకాలము, A measure of time equal to 24 minutes; (అపి) క్రోవినరము, an artery; *కూరకాండలు మొదలైనవి.

కాణ్డో (ఽస్త్రీ దణ్డ బాణార్వ వర్గావసర వారిషు) ।

కాణ్డః॥ పు॥ ౧, దణ్డ=కోల, A stem; బాణ=బాణము, an arrow; అర్వ = కుత్సితుఁడు, bad; వర్గ=కావ్యాదులయందు పరిచ్ఛేదము, a chapter; [ప] సమూహము, Multitude; అవసర = అవసరము, opportunity; వారిషు=నీళ్లు, water.

(స్యా)ద్భాణ్డ (మశ్వాభరణేఽమత్రే మూలవణిగ్ధనే) ॥

*Stock or capital.

భాణ్డమ్॥న॥ ౧, అశ్వాభరణే = గుఱ్ఱాలసొమ్ము, Trappings of a horse; అమత్రే=మృణ్మయాదిపాత్రము, a vessel; మూలవణిగ్ధనే=*వర్తకునిచేత లాభముకొఱకు నుంపఁబడిన మూలధనము.

ఇతి డాన్తాః.

డాన్త నానార్థక శబ్దములు ముగిసెను.

(భృశ ప్రతిజ్ఞయో)ర్బాఢం

బాఢమ్॥ త్రి॥ ౧, భృశ=మిక్కిలి, Much; ప్రతిజ్ఞయోః = అంగీకారము, Promise.

ప్రగాఢం (భృశకృచ్ఛ్రయోః)।

ప్రగాఢమ్॥త్రి॥౧, భృశ=మిక్కిలి, Much; కృచ్ఛ్రయోః=దుఃఖము, pain; [ప] చొరరాని, difficult.

(శక్త స్థూలౌ త్రిషు) దృఢౌ

దృఢమ్॥ త్రి॥ ౧, శక్త=లావుగల, Able; స్థూలౌ=బలిసిన, bulky.

వ్యూఢౌ (విన్యస్త సంహతౌ)॥ ౨౦౧॥

వ్యూఢః॥ త్రి॥ ౧, విన్యస్త=ఒద్దుతీర్పఁబడినసేనకును, Arranged (as an army); సంహతౌ=దట్టమైనదానికినిపేరు, Compact.

ఇతి ఢాన్తాః.

ఢాన్త నానార్థక శబ్దములు ముగిసెను.

భ్రూణో (ఽర్భకే స్త్రైణగర్భే)

భ్రూణః॥పు॥ ౧, అర్భకే = పిన్నవానికిని, Child; స్త్రైణగర్భే=స్త్రీలగర్భమునకును, Human fœtus.

బాణో(బలిసుతే శరే)।

బాణః॥ పు॥ ౧, బలిసుతే=బలిచక్రవర్తికుమారునికిని; శరే=అమ్మునకును పేరు, An arrow.

కణో (ఽతిసూక్ష్మ ధాన్యాంశే)

కణః॥పు॥౧,అతిసూక్ష్మ=మిక్కిలి కొంచెమైనదానికి,A particle;ధాన్యాంశే=నూకలకును,A grain.

(సంఘాతే ప్రమథే)గణః॥

గణః॥పు॥ ౧, సంఘాతే=సమూహము, Multitude; ప్రమథే=ప్రమథగణము, Siva's attendants.

పణో (ద్యూతాదిషూత్సృష్టే భృతౌ మూల్యే ధనేఽపిచ)।

పణః॥ పు॥ ౧, ద్యూతాదిషు=జూదము కోడిపందెము మొదలయినవానియందు, ఉత్సృష్టే=ఒడ్డినట్టి, భృతౌ=పందెము,A stake at play;మూల్యే=కూలి, wages; వెల, price; ధనే=ధనము, wealth; (అపి)3౨గురిగింజలయెత్తు రాగిముద్ర, A weight.

(మౌర్వ్యాం ద్రవ్యాశ్రితే సత్త్వ శుక్ల సన్ధ్యాదికే)గుణః॥

గుణః॥పు॥ ౧, మౌర్వ్యామ్=వింటినారి,A bowstring; ద్రవ్యాశ్రితే=ద్రవ్యాశ్రితములయినరూపరసాదులు, an object of sense; త్యాగశౌర్యాదులు, Virtue; సత్త్వ=సత్త్వరజస్తమస్సులు, an ingredient of nature; శుక్ల=శుక్ల నీలపీతాదులు, property ; సన్ధ్యాదికే = సంధి విగ్రహాదులు, an expedient.

(నిర్వ్యాపారస్థితౌ కాలవిశేషోత్సవయోః) క్షణః।

క్షణః॥ పు॥ ౧, నిర్వ్యాపారస్థితౌ=వ్యాపారములేక యూరకుండుట,State of being unemployed కాలవిశేష=గడియలోనాఅవభాగము,a moment' ఉత్సవయోః=ఉత్సవము, a festival.

వర్ణో (ద్విజాదౌ శుక్లాదౌ స్తుతౌ వర్ణంతు వాఽక్షరే)॥ ౨౦౪॥

వర్ణః॥ ౧, ద్విజాదౌ=బ్రాహ్మణాదిజాతి,Tribe; శుక్లాదౌ = తెలుపు మొదలయిన వన్నె, colour; స్తుతౌ=స్తోత్రము॥ పు॥, praise. అక్షరము ॥ న్న॥, A letter.

అరుణో(భాస్కరేఽపిస్యా ద్వర్ణభేదే పిచ త్రిషు)।

అరుణః॥ పు॥ ౧, భాస్కరే=సూర్యునికిని, The sun; (అపి) అనూరునికిని, the dawn; వర్ణభేదే=ఎఱుపువన్నెపునకును॥ త్రి॥, dark red.

స్థాణు (శ్శర్వే	స్థాణుః॥ పు॥ ౧, శర్వే=శివునికిని, Siva; (అపి) మోటుచెట్టునకును పేరు, A pollard.
ఉప్య థ)ద్రోణః (కాకే)	ద్రోణః ॥ పు ॥ ౧, కాకే=కాకికిని, A raven; (అపి) నలుతుమునకును పేరు, a measure.
(ఉప్యాజౌ రవే) రణః॥ ౨౦౫॥	రణః॥ పు॥ ౧, ఆజౌ=యుద్ధమునకును; War ; రవే=ధ్వనికిని పేరు, sound.
గ్రామణీ (ర్నాపితే పుంసి శ్రేష్ఠే గ్రామాధిపే త్రిషు) । * excellent.	గ్రామణీః॥ పు॥ ౧, నాపితే = మంగలవానికిని, A barber; ॥ త్రి ॥ శ్రేష్ఠే=*శ్రేష్ఠునికిని; గ్రామాధిపే=గ్రామాధిపతికిని, Superintendent of a village.
ఊర్ణా (మేషాదిలోమ్ని స్యా దావర్తే చాన్తరా భ్రువోః)॥ *Wool, felt.	ఊర్ణా॥ స్త్రీ॥౧, మేషాదిలోమ్ని=*గొఱ్ఱెకుం దేలు మొదలయినవాని రోమమునకును, భ్రువోః=కను బొమలయొక్క, అన్తరా=నడుమనుండు, ఆవర్తే=సుడికిని, A circle of hair between the eye-brows.
హరిణీ(స్యా న్మృగీ హేమ ప్రతిమా హరితా చ యా)	హరిణీ॥ స్త్రీ॥౧, మృగీ=లేడి, A doe; హేమప్రతిమా=బంగారుప్రతిమ, A golden image; యా హరితా=పచ్చనివన్నెగలది, green.
(త్రిషు పాణ్డౌ చ) హరిణః	హరిణః ॥ ౧, పాణ్డు = తెలుపు పసుపువన్నెలు గూడినవస్తువునకు పేరయినపుడు॥ త్రి॥, Yellowish white; (చ) ఇఱ్ఱికి పేరయినపుడు॥ పు॥, A deer.
స్థూణా (స్తమ్భేఉపి వేశ్మనః)॥	స్థూణా॥ స్త్రీ॥ ౧, వేశ్మనః స్తమ్భే=ఇంటికంబము, A house post; (అపి) ఇనుపప్రతిమ, an iron image.
తృష్ణే (స్పృహా పిపాసే ద్వే)	తృష్ణా॥ స్త్రీ॥ ౧, స్పృహా = ఆశకును, Desire; పిపాసే=దప్పికిని పేరు, thirst.
(జుగుప్సాకరుణే) ఘృణే।	ఘృణా॥ స్త్రీ॥ ౧, జుగుప్సా=రోఁతకును, Blame; కరుణే=దయకును పేరు, pity.
(వణిక్పథే చ) విపణిః	విపణిః॥ స్త్రీ॥౧, వణిక్పథే=అంగడివీథి, A market; (చ) అంగడి, A stall or shop.
(సురా ప్రత్యక్చ)వారుణీ॥ ౨౦౬॥	వారుణీ॥ స్త్రీ॥ ౧, సురా=కల్లు, Spirituous liquor; ప్రత్యక్=పడమటిదిక్కు, West.

కరేణు(రిభ్యాం స్త్రీ నేభే)

కరేణుః॥ పు॥ ౧, ఇభే=మగయేనుఁగునకును, కరేణూ॥స్త్రీ॥ ౧-ఇభ్యామ్=ఆఁడుయేనుఁగునకును పేరు.

ద్రవిణం(తుబలేధనే)।

ద్రవిణమ్॥న॥౧,బలే=బలమునకును, Strength; ధనే=ధనమునకును పేరు, wealth.

శరణం (గృహ రక్షిత్రోః)

శరణమ్॥ న॥ ఇది, గృహ = ఇంటికిని, a house; రక్షిత్రోః=రక్షించువానికిని పేరు, Preserver.

శ్రీపర్ణం (కమలేఽపి చ)॥ ౨౦౯॥

శ్రీపర్ణమ్॥ న॥ ౧, కమలే=తామరపువ్వునకును, A lotos; (అపి) నెల్లిచెట్టు, Nelumbiam.

(విషాభిమర లోహేషు)తీక్ష్ణం (క్లీబే ఖరే త్రిషు)।

తీక్ష్ణమ్॥ న॥ ౧, విష=విషము,Poison;అభిమర=యుద్ధము, war; లోహే=ఇనుము, Iron; ఖరే=వాఁడియైనది॥ త్రి॥, sharp.

ప్రమాణం(హేతు మర్యాదా శాస్త్రే యత్తా ప్రమాతృషు)॥

*measure, extent.

ప్రమాణమ్॥న॥ ౧, హేతు = ప్రత్యక్షాదిజ్ఞానకారణము,Proof,authority; మర్యాదా=మర్యాద, limit; శాస్త్ర=శాస్త్రము,sacred ordinance; ఇయత్తా=*కొలతతూనిక మొదలైనమానము; ప్రమాతృషు = ఎఱుఁగునది, having a right notion; మఱియు ఏకత్వమునకును పేరనిరభసుఁడు, Unity.

కరణం (సాధకతమం క్షేత్ర గాత్రేన్ద్రియేష్వపి)।

*a kind of rythmical pause.

కరణమ్॥ న॥ ౧, సాధకతమం=ఛేదనాదిక్రియలయందుపయోగించుఖడ్గాదులు, Instrument; క్షేత్ర=క్షేత్రము, Field; గాత్ర=శరీరము, body; ఇన్ద్రియేషు=చక్షురాదింద్రియము, organ of sense; (అపి) కారణము, a cause; క్రియ, performance; గణికుఁడు, a scribe; *నాట్యగీతభేదము.

(ప్రాణ్యుత్పాదే) సంసరణ (మసంబాధే చమూగతౌ॥ ౨౧౧॥ ఘణ్టాపథే)

సంసరణమ్॥ న॥ ౧, ప్రాణి = ప్రాణులయొక్క, ఉత్పాదే=ఉత్పత్తిరూపమయిన సంసారము,Birth and re-birth; అసంబాధేచమూగతౌ = ఇఱుకటములేని సేననడుచుట, Unresisted march of troops; ఘణ్టాపథే=పెద్దవీధి, a high way.

(ఽథ వాన్తాన్నే)సము

సముద్ధరణమ్॥న॥౧, వాన్త=క్రక్కిన, అన్నే =

ద్ధరణ (మున్నయే)।

అన్నమునకును, Food vomitted; ఉన్నయే = ఎత్తుటకును పేరు, raising.

(అథ త్రిషు)

ఇఁక ముందుఁ జెప్పఁగల ణాన్తశబ్దములు॥ త్రి॥.

విషాణం(స్యాత్పశుశృఙ్గేభదన్తయోః)॥ ౨౧౨॥

విషాణమ్॥ త్రి॥ ౧-పశుశృఙ్గ = పసరపుకొమ్మునకును, A horn; ఇభదన్తయోః = ఏనుఁగు దంతమునకును పేరు, an elephant's tooth; a tusk.

ప్రవణః (క్రమనిమ్నోర్వ్యాం ప్రహ్వే నాతు చతుష్పథే)।

ప్రవణః॥౧-క్రమ=వాటముగా,నిమ్నోర్వ్యామ్=పల్లమయిన నేలకును, Declivity; ప్రహ్వే=నమ్రుఁడైనవానికిని పేరైనపుడు॥ త్రి॥,Humble. చతుష్పథే= నాలుగు తెరువులుగూడినచోటికి పేరయినపుడు॥ పు॥, A place where four roads meet.

సంకీర్ణౌ (నిచితాశుద్ధౌ) *Miscellaneous. † impure, mixed.

సంకీర్ణః॥ త్రి॥౧, నిచిత=*మ్లేచ్ఛసంకీర్ణము దేశమన్నట్టు నెరసినదానికిని;అశుద్ధౌ=†సంకీర్ణము జాతియన్నట్టు మరియొకదానితోఁగలసినదానికిని పేరు.

ఇరిణం (శూన్యమూషరమ్॥ ౨౧౩॥

ఇరిణమ్ [పా] ఈరిణమ్॥ త్రి॥ ౧, శూన్య=పాడైనదానికిని, Desert; ఊషరమ్ = చౌటినేలకును పేరు, Salt and barren soil.

ఇతి ణాన్తాః.

ణాన్త నానార్థకశబ్దములు ముగిసెను.

(దేవసూర్యౌ) వివస్వన్తౌ

వివస్వాన్॥ త్, పు॥ ౧, దేవ=దేవతలకును, A god; సూర్యౌ=సూర్యునికిని పేరు, The sun.

సరస్వన్తౌ (నదార్ణవౌ)।

*A river; †the sea.

సరస్వాన్॥ త్, పు॥ ౧, నద=*సరస్వంతమను పేరుగలనదమునకును, అర్ణవౌ=†సముద్రమునకును పేరు.నదమనఁగాఁ బ్రత్యక్ప్రవాహము గలయేఱు.

(పక్షితార్క్ష్యౌ) గరుత్మన్తౌ

గరుత్మాన్॥త్,పు॥౧, పక్షి=పక్షికిని, A bird; తార్క్ష్యౌ=గరుడునికిని పేరు, Vishnu's vehicle.

శకున్తౌ (భాస పక్షిణౌ)॥ ౨౧౪॥

శకున్తః॥పు॥౧,భాస=చమురుకాకికిని,Vulture; పక్షిణౌ=పక్షిమాత్రమునకును పేరు, a bird.

(అగ్న్యుత్పాతౌ) ధూమకేతూ

ధూమకేతుః॥పు॥౧,అగ్ని=అగ్నికిని, fire; ఉత్పాతౌ=ఉత్పాతమునకును పేరు, A comet.

జీమూతౌ (మేఘపర్వతౌ) ।

జీమూతః॥పు॥౧, మేఘ=మేఘమునకును, Cloud; పర్వతౌ=పర్వతమునకును పేరు, Mountain.

హస్తౌ (తుపాణి నక్షత్రే) *The asterism corvus.

హస్తః॥ పు॥ ౧, పాణి=చేయి, A hand; నక్షత్రే=*నక్షత్రవిశేషము; మూర, a cubit.

మరుతౌ (పవనామరౌ)॥ ౨౧౫॥

మరుత్ ॥పు॥౧, పవన=వాయువునకును, wind; అమరౌ=దేవతలకును పేరు, A deity.

యన్తా (హస్తిపకేసూతే) *A charioteer.

యన్తా॥ఋ,పు॥౧,హస్తిపకే=ఏనుఁగుమావటివాఁడు, An elephant driver; సూతే*=సారథి.

భర్తా(ధాతరి పోష్టరి)। *Supporter;†husband.

భర్తా॥ పు,ఋ॥౧, ధాతరి=మోయువానికిని, A bearer, పోష్టరి=*పోషించువానికిని,†మగనికిని పేరు.

(యానపాత్రేశిశౌ) పోతః *A young animal.

పోతః॥ పు॥౧, యానపాత్రే=ఏఱు దాఁటించునట్టి మోడకును, A boat; *శిశౌ=శిశువునకును పేరు.

ప్రేతః (ప్రాణ్యన్తరే మృతే)॥ ౨౧౬॥

ప్రేతః॥ పు॥ ౧, ప్రాణ్యన్తరే=నరకమునందుండు జంతువునకును, Evil spirit; మృతే=చచ్చినవానికిని పేరు, departed soul; dead.

(గ్రహాభేదేధ్వజే కేతుః) *The ninth planet; †a flag;

కేతుః॥ పు॥ ౧, గ్రహాభేదే = *కేతుగ్రహము, ధ్వజే=†టెక్కెము, [ప]కాంతి, brightness;ఉత్పాతము, comet; చిహ్నము, Mark.

(పార్థివే తనయే) సుతః ।

సుతః॥ పు॥ ౧, పార్థివే = రాజునకును, King; తనయే=కొడుకునకును పేరు, a son.

స్థపతిః(కారుభేదేఽపి)

స్థపతిః॥పు॥౧,కారుభేదే=శిల్పికిని,An architect; (అపి) బృహస్పతియాగము చేసినవానికిని, A person performing a sacrifice to the planet Jupiter.

భూభృ (ద్భూమిధరే) నృపే) ॥ ౨౧౭॥

భూభృత్ ॥పు॥౧, భూమిధరే=పర్వతమునకును, Mountain; నృపే=రాజునకును పేరు, king.

మూర్ధాభిషిక్తో(భూపేఽపి)*A crowned king.

మూర్ధాభిషిక్తః॥పు॥౧,భూపే=రాజమాత్రుఁడు,One of the Kshatriya caste; (అపి)*పట్టాభిషిక్తుఁడు.

ఋతుః (స్త్రీకుసుమేఽపిచ) ।

ఋతుః॥పు॥౧, స్త్రీకుసుమేఽపిచ=స్త్రీలరజస్సునకును, A woman's courses; (అపి) వసంతాదిఋతు

వులకును, a season.

(విష్ణావప్య) జితావ్యక్తౌ

అజితః॥ పు॥ ౧, విష్ణౌ=విష్ణువు, Vishnu; (అపి) గెలువఁ బడనిది॥ త్రి॥; Unconquered. అవ్యక్తః॥ పు॥, విష్ణౌ=విష్ణువు, ॥పు॥-(అపి) స్ఫుటముగా నేర్పడనిది॥ త్రి॥, Indistinct. Any invisible principle.

సూత (స్త్వష్టరి సారథౌ)॥ ౨౧౯॥

సూతః॥పు॥౧, త్వష్టరి= వడ్లవానికిని, A cartwright; సారథౌ=సారథికిని పేరు, Charioteer.

వ్యక్తః(ప్రాజ్ఞేఽపి)

వ్యక్తః॥౧, ప్రాజ్ఞే=ప్రాజ్ఞునికిని॥పు॥, Wise; (అపి) స్పష్టమయినదానికిని॥ త్రి॥, evident.

దృష్టాన్తౌ (వుభే శాస్త్ర నిదర్శనే)।

దృష్టాన్తః॥ పు॥౧, శాస్త్రే= శాస్త్రమునకును, A science; నిదర్శనే = ప్రకృతార్థమునకు ప్రతిగా చూచిచెప్పుటకును పేరు, an example.

క్షత్తా(స్యాత్సారథౌ ద్వాఃస్థే క్షత్త్రియాయాం చ శూద్రజే)॥

క్షత్తా॥పు, ।ఋ ॥౧,సారథౌ=సారథి, Charioteer; ద్వాఃస్థే=వాకిలిగాచువాఁడు, porter; క్షత్త్రియాయామ్ = క్షత్త్రియస్త్రీయందు, శూద్రజే= శూద్రునివలనఁబుట్టినవాఁడు, A man of the mixed tribe.

వృత్తాన్త (స్స్యాత్ప్రకరణే ప్రకారే కార్త్స్న్యవార్తయోః)।

వృత్తాన్తః॥ పు॥ ౧, ప్రకరణే=ప్రస్తావమునకును, Topic; ప్రకారే=విధమునకును, mode; కార్త్స్న్యే =అంతయుననునర్థమునకును, Whole; వార్తయోః= వార్తకును పేరు, Rumour.

ఆనర్త (స్సమరే నృత్యస్థాన నీవృద్విశేషయోః)॥ ౨౨౦॥

ఆనర్తః॥పు॥౧,సమరే=యుద్ధమునకును, War; నృత్యస్థాన=నాట్యమాడుస్థలమునకును, A stage; నీవృద్విశేషయోః= పశ్చిమసముద్రతీరమునందుండుదేశవిశేషమునకును పేరు, Name of a country.

కృతాన్తో (యమ సిద్ధాన్తదైవాకుశలకర్మసు)।

కృతాన్తః॥ పు॥ ౧, యమ=యమునికిని, సిద్ధాన్త=సిద్ధాంతమునకును, Demonstrated doctrine; దైవ=పురాకృతశుభాశుభకర్మమునకును, destiny; అకుశలకర్మసు=పాపకర్మమునకును, sinful act.

(శ్లేష్మాది రసరక్తాది మహాభూతాని తద్గుణాః॥ ౨-౨౧॥ ఇన్ద్రియా ణ్యశ్మవికృతి శ్శబ్దయోని శ్చ) ధాతవః।* Phlegm, wind and bile. †Blood, flesh, marrow &c. ‡The primary elements. [&c. § their qualities: odour

ధాతుః॥పు॥౧, శ్లేష్మాది* =శ్లేష్మవాతపిత్తములకును, రసరక్తాది†=రసాసృఙ్మాంసమేదో ఽ స్థిమజ్జాశుక్లములకును, మహాభూతాని‡=పృథివ్య ప్తేజోవాయ్వాకాశములకును, తద్గుణాః§ =శబ్దస్పర్శరూపరసగంధములకును, ఇన్ద్రియాణి = త్వక్చక్షుశ్శ్రోత్రజిహ్వాఘ్రాణములకును, The five organs. అశ్మవికృతిః = జేగురు మొదలయిన శిలావికారములకును, Fossil; శబ్దయోనిః=శబ్దములకుఁ గారణమయిన భూవాఽఽదిక్రియలకును పేరు, Crude verb.

(కక్షాన్తరేఽపి) శుద్ధాన్తో (నృపస్యాసర్వగోచరే)॥ ౨-౨-౨॥

శుద్ధాన్తః॥పు॥౧, అసర్వగోచరే=సకలజనులు చూడఁగూడని, నృపస్య = రాజుయొక్క, కక్షాన్తరే = లోకట్టునందు అనఁగా నంతఃపురమునకును, The king's private palace; అపిశబ్దమువలన నంతఃపురస్త్రీకిని పేరు, The king's wife.

(కాసూ సామర్థ్యయో) శ్శక్తిః

* The productive power inherent in causes

శక్తిః॥స్త్రీ॥౧, కాసూ=భల్లమను నాయుధవిశేషమునకును, An iron spear; సామర్థ్యయోః=ప్రభుత్వాది శక్తులకును, Power; (ప)*కారణ వస్తువులయందునుండు నొకానొక ధర్మమునకును పేరు.

మూర్తిః (కాఠిన్య కాయయోః)।

మూర్తిః॥స్త్రీ॥ ౧, కాఠిన్య=కఠినత్వము, Matter; కాయయోః=శరీరము, Body; a definite form.

(విస్తారవల్ల్యో) ర్వ్రతతిః

వ్రతతిః॥స్త్రీ॥౧, విస్తార = విరివికిని, Expansion; వల్ల్యోః=తీఁగకును పేరు, A creeping plant.

వసతీ (రాత్రి వేశ్మనోః)॥ ౨-౨౩॥

వసతిః॥స్త్రీ॥౧, రాత్రి=రాత్రికిని, Night; వేశ్మనోః=ఇంటికిని పేరు, A house.

(క్షయార్చయో) రపచితిః

అపచితిః॥స్త్రీ॥౧, క్షయ=హానికిని, Loss; అర్చయోః=పూజకును పేరు, Worship.

సాతి (ర్దానావసానయోః)।

సాతిః॥స్త్రీ॥౧, దాన=దానమునకును, Gift; అవసానయోః=ముగియుటకును పేరు, Destruction.

ఆర్తిః (పీడాధనుష్కో-

ఆర్తిః॥స్త్రీ॥౧, పీడా=పీడకును, Pain; ధనుష్కో-

టోః)
జాతి (స్సామాన్య జ
న్మనోః)॥ ౨౨౪॥

(ప్రచార స్యన్దయోః)
రీతిః

ఈతి (ర్డిమ్బ ప్రవాస
యోః)।
* Travelling abroad.
(ఉదయేఽధిగమే) ప్రా
ప్తిః
త్రేతా (త్వగ్నిత్రయే
యుగే)॥ † Second age
of the world.
(వీణాభేదేఽపి) మహ
తీ ‡ Narada's harp.
భూతి (ర్భస్మని సంప
ది)।
(నదీ నగర్యో ర్నాగా
నాం)భోగవత్య థ

(సంగరే ॥ ౨౨౬॥
సజ్గేసభాయాం) సమితిః

(క్షయవాసావపి) క్షి
తిః ।
(రవే రర్చిశ్చ శస్త్రం

టోః=వింటికొప్పునకును, End of a bow.

జాతిః॥సీ॥ ౧, సామాన్య=గోత్వబ్రాహ్మణత్వా దిజాతులకును,Caste, kind or sort; జన్మనోః= పుట్టుటకును పేరు, A birth; lineage.

రీతిః॥ సీ॥ ౧, ప్రచార = వ్యవహారమునకును, Usage; స్యన్దయోః = జాఱుటకును, Oozing; చిట్టమునకును = Scoria of metals. ఇత్తళికిని (brass) పేరని రుద్రుఁడు. "ప్రకారస్యన్దయోః"అని పాఠముగలదు.

ఈతిః॥ సీ ॥ ౧, డిమ్బ = అతివృష్టిమొదలయిన యీతిబాధ లాఱింటికిని, Calamity of season; ప్రవాసయోః * = ప్రవాసమునకును పేరు.

ప్రాప్తిః॥సీ॥౧, ఉదయే=లాభమునకును, Gain; rise; అధిగమే=పొందుటకును పేరు, Obtaining.

త్రేతా॥సీ॥౧, అగ్నిత్రయే=గార్హపత్యాదులగు మూఁడగ్నులకును, Three sacrificial fires; యుగే † =త్రేతాయుగమునకును పేరు.

మహతీ॥సీ॥౧, వీణాభేదేఽపి ‡ = నారదునివీణ కును, అధికమయినదానికిని పేరు, Greatness.

భూతిః॥సీ॥౧, భస్మని=భస్మము, Ashes; సంప ది=సంపద, Success; superhuman power.

భోగవతీ॥సీ॥౧, నాగానామ్=సర్పములయొక్క, నదీనగర్యోః=నదికిని, పట్టణమునకును పేరు, River of snakes; City of serpents.

సమితిః॥సీ॥౧, సంగరే=యుద్ధమునకును, Combat; సజ్గే=కూటమికిని, Company; సభాయామ్ = సభకును పేరు, Assembly.

క్షితిః॥సీ॥౧,క్షయ=నాశమునకును,Loss;వాసా= ఉనికికిని, Abode; అపిశబ్దమువలన భూమికిని,Earth.

హేతిః॥సీ॥౧, రవేః అర్చిశ్చ=సూర్యునికిరణమున

చ వహ్నిజ్వాలాచ) హేతయః॥ ౨౨౭॥

కును, Sun-beam ; శస్త్రంచ=ఆయుధమునకును, Weapon ; వహ్నిజ్వాలాచ = అగ్నిజ్వాలకును, Flame; ఆయుధమునకు పేరయినపుడు॥ప్స॥

జగతీ(జగతి చ్ఛన్దో విశేషేఽపి క్షితావపి)। * World;

జగతీ॥సీ॥౧,జగతి=*లోకమునకును, ఛన్దోవిశేషేపి= పండ్రెండక్షరములపాదముగలఛందస్సునకును, a sort of metre; క్షితావపి=భూమికిని, Earth.

పఙ్క్తిః (ఛ్ఛన్దో ఽ పి దశమం)

పఙ్క్తిః॥సీ॥౧, దశమమ్=పదియక్షరముల పాదముగల, ఛన్దోఽపి=ఛందస్సునకును, A metre; అపిశబ్దమువలన శ్రేణికిని, A row; పదింటికిని, Ten.

(స్యాత్ప్రభావే ఽ పి) చాయతిః॥ ౨౨౮॥

ఆయతిః॥సీ॥౧, ప్రభావేఽపి=ప్రభావమునకును; Majesty; అపిశబ్దమువలన భవిష్యత్కాలమునకును, Future time; నిడుపునకును పేరు, Length.

పత్తి (ర్గతౌచ)

పత్తిః॥సీ॥౧, గతౌ=నడపునకును, Motion;కాలిబంటునకును, A foot soldier; సేనాభేదమునకును, A platoon.

(మూలేతు) పక్షతిః (పక్షభేదయోః)।

పక్షతిః॥సీ॥౧, పక్షభేదయోఃమూలే=శుక్లకృష్ణపక్షములమూలమనఁగా పాడ్యమికిని,First day of a lunar month; పక్షిఱెక్కమొదలుకును,Root of a wing.

ప్రకృతి (ర్యోని లిఙ్గేచ) ‡ Material cause. * The constituent elements of the state.

ప్రకృతిః॥సీ॥౧, యోనిలిఙ్గే = ఉపాదానకారణములకును‡, స్త్రీపున్నపుంసకలింగములకును, Sex; (చ)* రాజ్యాంగము లేడింటికిని, పౌరశ్రేణులకును, The subjects of a king; స్వభావమునకును,Natura disposition; భగమునకును, Vagina; సత్త్వాదిగుణములయొక్క సామ్యావస్థకును పేరు.

(కైశిక్యాద్యాశ్చ)వృత్తయః॥ ౨౨౯॥

వృత్తిః॥ సీ॥ ౧, కైశిక్యాద్యాః=అలంకారశాస్త్రప్రసిద్ధములయినకైశిక్యాది వృత్తులకును, Style of composition; (చ) జీవికకును, Profession; సూత్రాదివివరణగ్రంథములకును, Gloss.

సికతా (స్సుస్య ర్వా

సికతాః॥సీ॥నిత్యబహువచ॥౧, వాలుకా=ఇసు

లుకాఽపి)

కకును, Sand; ఇసుకనేలకును, Sandy ground.

(వేదే శ్రవసి చ) శ్రుతిః । *Holy scripture.

శ్రుతిః॥సీ॥౧, వేదే=*వేదమునకును, శ్రవసి=చెవికిని, Ear; వినుటకును, Listening; వార్తకును, Rumour.

వనితా (జనితాత్యర్థానురాగాయాంచ యోషితి)॥ ౨౩౦॥

వనితా॥ సీ॥ ౧, జనిత=పుట్టింపఁబడిన, అత్యర్థ=మిక్కిలియు, అనురాగాయామ్ = ప్రేమగల, యోషితి=స్త్రీకిని, A beloved woman; (చ) స్త్రీమాత్రమునకును పేరు, A woman.

గుప్తిః (క్షితివ్యుదాసే ఽపి)

గుప్తిః॥ సీ॥ ౧, క్షితివ్యుదాసే=నేలగుంటకును, A hole in the ground; (అపి)రక్షించుటకును,Concealment; చెఱసాలకును పేరు, Prison.

ధృతి (ర్ధారణ ధైర్యయోః) ।

ధృతిః॥సీ॥౧, ధారణ=ధరించుటకును, Holding; ధైర్యయోః=ధైర్యమునకును పేరు, Steadiness.

బృహతి (క్షుద్రవార్తాకీ ఛన్దోభేదే మహత్యపి)॥ ౨౩౧॥

*A metre; †Greatness.

బృహతీ॥సీ॥౧, క్షుద్రవార్తాకీ=ములకచెట్టు, An egg-plant;[ప]వాకుడుచెట్టు; ఛన్దోభేదే=*తొమ్మిది యక్షరముల పాదముగలఛందస్సు, మహతీ†=అధికమైనది, (అపి)ఉత్తరీయము, Mantle.

వాసితా (స్త్రీకరిణ్యోశ్చ)

వాసితా [ప] వాశితా ॥ సీ ॥ ౧, స్త్రీ, Woman; కరిణ్యోశ్చ=ఆఁడుఏనుఁగు, Female elephant.

వార్తా (వృత్తౌ జనశ్రుతౌ) । వార్తం (ఫల్గున్యరోగే చ (త్రి)

వార్తా॥ స్త్రీ॥ ౧, వృత్తౌ=జీవనోపాయమునకును, Livelihood; జనశ్రుతౌ=లోకవార్తకును, Rumour; వార్తం॥ న॥ ౧, ఫల్గుని=తుచ్ఛము, Chaff; ॥త్రి॥ అరోగే=రోగములేని, Healthy.

(మ్వప్సు చ) ఘృతామృతే॥ ౨౩౨॥

ఘృతమ్-అమృతమ్॥న॥౨, అప్సు=నీళ్లు, Water; (చ) ఘృత=నేయి, Ghee; అమృతే= అమృతము, Nectar; యజ్ఞశేషము, Residue of a sacrifice; అయాచితము, Unsolicited alms; మోక్షము, Exemption from transmigration.

కలధౌతం(రూప్య హేమ్నోః)

కలధౌతమ్॥న॥౧, రూప్య = వెండికిని, Silver; హేమ్నోః=బంగారమునకును,Gold.

నిమిత్తం (హేతులక్ష్మణోః) ।	నిమిత్తమ్॥న॥ ౧, హేతు = కారణమునకును, Cause; లక్ష్మణోః=చిహ్నమునకును, Token.
శ్రుతం (శాస్త్రావధృతయోః)	శ్రుతమ్॥న॥౧,శాస్త్ర=శాస్త్రము,Science;॥త్రి॥ అవధృతయోః=వినఁబడినది, Heard.
(యుగపర్యాప్తయోః) కృతమ్॥ ౨౩౭॥	కృతమ్॥న॥౧,యుగ=కృతయుగమునకును, The golden age; పర్యాప్తయోః = నివారణమునకును పేరు, Enough.
అత్యాహితం (మహాభీతిః కర్మ జీవానపేక్షి చ) ।	అత్యాహితమ్॥న॥౧, మహాభీతిః=మహాభయము, Great dread; జీవానపేక్షి = ప్రాణమునపేక్షింపని, కర్మ=సాహసకర్మము, Valiant act.
(యుక్తే క్ష్మాదావృతే) భూతం (ప్రాణ్యతీతే సమేత్రిషు)॥ ౨౩౮॥	భూతమ్॥ న॥ ౧, యుక్తే = యోగ్యమయినది, Right; క్ష్మాదౌ=పంచభూతములు, An element; ఋతే = సత్యము, Truth; ప్రాణి=ప్రాణిమాత్రము, A living being; అతీతే=భూతకాలము,Past; ॥త్రి॥ సమాసమునందు ఉత్తరపదమై సదృశవస్తువునకు పేరు, Like.
వృత్తం (పద్యే చరిత్రే త్రిష్వతీతే దృఢనిస్తలే) ।	వృత్తమ్॥న॥౧, పద్యే = పద్యము, Verse; చరిత్రే=చరిత్రము, Conduct; ॥త్రి॥ అతీతే=గడచినది, Past; దృఢ=బటువైనది, Firm; నిస్తలే=వట్రువయయినది, Round.
మహ (ద్రాజ్యం చా)	మహత్॥న॥౧, రాజ్యమ్=రాజ్యము, Realm; (చ)దొడ్డవానికి పేరయినపుడు॥త్రి॥, Great.
వగీతం (జన్యే స్యాద్గర్హితే త్రిషు॥) ౨౩౯॥	అవగీతమ్॥న॥౧,జన్యే=జనాపవాదము, Calumny; ॥త్రి॥ గర్హితే=నిందింపఁబడినది, Blamed.
శ్వేతం (రూప్యేఽపి)	శ్వేతమ్॥న॥౧, రూప్యే = వెండి, Silver; (అపి) ॥త్రి॥ తెల్లనివస్తువు, White.
రజతం (హేమ్ని రూప్యే సితే త్రిషు) ।	రజతమ్॥ న॥౧, హేమ్ని = బంగారము, Gold; రూప్యే=వెండి, Silver; ॥త్రి॥ సితే=తెల్లనివస్తువు, White.

(త్రిష్వితో)

ఇదిమొదలు తాంతశబ్దములన్నియు ॥త్రి॥

జగ (దిఙ్గేఽపి)

జగత్ = త్రి॥౧, ఇఙ్గే=సంచరించువస్తువు, Movable; (అపి) ॥న॥ లోకము, The world; ॥పు॥ వాయువు, Air.

రక్తం (నీల్యాది రాగి
చ)॥ ౨౩౬॥

రక్తమ్॥త్రి॥౧, నీల్యాది=నీలిమొదలయిన దానిచేత, రాగి=చాయవేయఁబడిన వస్త్రాదులు, Tinged; (చ) అనురక్తుఁడు, Fond; ఎఱుపైనది, Red; ॥న॥ కుంకుమము, Saffron; నెత్తురు, Blood.

అవదాత (స్సితే పీతే
శుద్ధే)

అవదాతః॥ త్రి॥౧, సితే=తెల్లనివస్తువు, White; పీతే=పచ్చనివస్తువు, Yellow; శుద్ధే = పరిశుద్ధమయినవస్తువు, Clean. [నౌ, తెల్లనివస్తువు, White.

(బద్ధార్జునౌ)సితౌ।

సితః॥త్రి॥ ౧, బద్ధ=కట్టఁబడినది, Bound; అర్జు

(యుక్తేతి సంస్కృతే
మర్షి) ణ్యభినీతో

అభినీతః॥త్రి॥ ౧, యుక్తే=యోగ్యమైనది, Fit; అతిసంస్కృతే = లెస్సగాఁ జేయఁబడినది, Excellent; మర్షిణి=కోపములేనివాఁడు, Patient; [ప] అమర్షిణి=కోపముగలవాఁడు, Impatient.

(ఽథ)సంస్కృతమ్॥
౨౩౭॥ (కృత్రిమే లక్ష
ణోపేతేఽప్య)

సంస్కృతమ్॥ త్రి॥ ౧, కృత్రిమే=చేయఁబడిన ఘటాదులు, Wrought or finished; లక్షణోపేతే=వ్యాకరణలక్షణయుక్తమయినశబ్దము, Grammatically correct; (అపి) లెస్సగాఁ జేయఁబడిన వస్తువు, Excellent, adorned.

నన్తోఽ(నవధావపి)।

అనన్తః॥త్రి॥౧, అనవధౌ=అవధిలేనిది, Infinite; endless; (అపి)॥పు॥ఆదిశేషుఁడు; విష్ణువు; ॥న॥ ఆకాశము, The sky; ॥సీ॥ భూమి, Earth.

(ఖ్యాతేహృష్టే) ప్రతీ
తో

ప్రతీతః॥త్రి॥ ౧, ఖ్యాతే=పేరువడ్డవాఁడు, Famous; హృష్టే=సంతోషించినవాఁడు, Glad.

ఽభిజాత స్తు (కులజే
బుధే)॥ ౨౩౮॥

అభిజాతః॥త్రి॥౧, కులజే = కులముగలవాఁడు, Noble, బుధే=పండితుఁడు, Learned.

వివిక్తౌ (పూతవిజనౌ)

వివిక్తః॥త్రి॥౧, పూత=పవిత్రమైనది, Pure;

విజనే=ఏకాంతస్థలము, Desert or lonely.

మూర్ఛితో (మూఢసోచ్ఛ్రియౌ)।

మూర్ఛితః॥ త్రి॥ ౧, మూఢ=మూర్ఛపోయినది, Insensible; సోచ్ఛ్రియౌ=వృద్ధిఁబొందినది, High, tall.

(ద్వౌ చామ్లపరుషౌ) శుక్తౌ

శుక్తమ్ ॥ త్రి॥, అమ్ల = అమ్లవిశేషము, Sour; vinegar; పరుషౌ=నిష్ఠుర మయినది, Harsh. అమ్ల విశేషమనఁగా మంటికుండ మొదలయిన దాని యందు తేనె బెల్లము కలి ఈమూఁడునుగూర్చి ధాన్యరాశియందు మూఁడురాత్రులు పెట్టినపులుసు.

శితీ (ధవల మేచకౌ)॥ ౨౩౯॥

శితి ॥ త్రి॥ ౧, ధవల= తెల్లనిదానికిని, White; మేచకౌ=నల్లనిదానికినిపేరు, Black.

(సత్యే సాధౌ విద్యమానే ప్రశస్తే ఽభ్యర్హితేచ) సత్।

సత్ ॥త్రి॥, సత్యే=సత్యము, True; సాధౌ=సాధువు, Right; విద్యమానే=కలిగియున్నది, Existing; ప్రశస్తే=శ్రేష్ఠమయినది, Excellent; అభ్యర్హితే=పూజ్యమయినది, Respected.

పురస్కృతః (పూజితేఽరాత్యభియుక్తే ఽగ్రతఃకృతే)॥ ౨౪౦॥

పురస్కృతః॥త్రి॥, పూజితే=పూజ్యుఁడు, Revered; అరాతి = శత్రువుచేత, అభియుక్తే=ఆక్రమింపఁబడ్డవాఁడు, Distressed by foes; అగ్రతః=ముందుగా, కృతే=చేయఁబడినది, Placed in front.

నివాతా (వాశ్రయావాతౌ శస్త్రాభేద్యంచ వర్మయత్)।

నివాతః॥త్రి॥, ఆశ్రయ=ఉండుస్థలము, An abode; అవాతౌ = గాలిలేనిచోటు, Free from wind; శస్త్ర=శస్త్రములచేత, అభేద్యమ్=భేదింపరాని, వర్మ=జోడు, యత్=ఏదో, Safe (as strong armour.)

(జాతోన్నత ప్రవృద్ధాస్స్యు) రుచ్ఛ్రితా

ఉచ్ఛ్రితః ॥త్రి॥, జాత=పుట్టినది, Produced; ఉన్నత = పొడవైనది, High, tall; ప్రవృద్ధాః = బహుళమయినది, Grown large.

ఉత్థితా (స్త్వమీ ॥ ౨౪౧ ॥ వృద్ధిమత్ప్రోద్యతోత్పన్నా)

ఉత్థితః॥ త్రి॥, వృద్ధిమత్=వృద్ధిఁబొందిన, Increased; ప్రోద్యత=ఉద్యోగముగల, Endeavouring; ఉత్పన్న=పుట్టిన, Born.

ఆదృతౌ (సాదరార్చి

ఆదృతః॥ త్రి॥, సాదర=ఆదరించు, Respectful.

తౌ)।	అర్చితౌ=పూజింపఁబడిన, Respected.
॥ఇతితాన్తాః॥	॥ తాన్తనానార్థకశబ్దములు ముగిసెను. ॥
అర్థో (ఽభిధేయ రై వస్తు ప్రయోజన నివృత్తిషు)॥ ౨౮౨॥	అర్థః॥పు॥, అభిధేయ=శబ్దమునకు వాచ్యమయినది, Meaning; రై=ధనము, Wealth; వస్తు=వస్తువు, Thing; ప్రయోజన=ప్రయోజనము,Purpose; నివృత్తిషు=నివర్తించుట, Prohibition; కోరఁబడునది, Request.
(నిపానాఽఽగమయోః) స్తీర్థ(మృషిజుష్టజలే గురౌ)।	తీర్థమ్ ॥ న॥ ౧, నిపాన=నూతియొద్దినీళ్లతొట్టి, A trough of water; ఆగమయోః=శాస్త్రము, Sacred science; ఋషిజుష్టజలే = ఋషులచేత సేవింపఁబడిన జలాశయము, Sacred water; గురౌ = గురువు, Holy instructor; "నిదానాగమయోః" అనిపాఠాంతరము, Ford.
సమర్థ(స్త్రిషుశక్తిష్ఠే సంబద్ధార్థే హితేఽపి చ)॥ ౨౮౩॥	సమర్థః॥త్రి॥ ౧, శక్తిష్ఠే = మిక్కిలిశక్తిగల, Powerful; సంబద్ధార్థే = అన్వయయోగ్యమయిన యర్థముగల, Connected in sense; హితే=హితమైన, Benevolent.
దశమీస్థౌ (క్షీణరాగ వృద్ధౌ)	దశమీస్థః॥పు॥౧, క్షీణరాగ=నష్టవీర్యుఁడు,impotent; వృద్ధౌ=వృద్ధుఁడు, Veryold. [క్తి, A line.
వీథీ (పదవ్యపి)।	వీథీ॥స్త్రీ॥౧,పదవీ=మార్గము, A road; (అపి) పం
(ఆస్థానీ యత్నయోః) రాస్థా	ఆస్థా॥స్త్రీ॥ ౧, ఆస్థానీ = సభకును, Assembly; యత్నయోః=యత్నమునకును పేరు, Effort.
ప్రస్థో (ఽస్త్రీ సాను మానయోః)॥ ౨౮౪ ॥	ప్రస్థః॥పు॥ ౧, సాను = కొండనెత్తమునకును, Side of a hill; మానయోః=కుంచమునకును పేరు, A measure of quantity.
॥ఇతిథాన్తాః॥	॥ థాన్తనానార్థకశబ్దములు ముగిసెను. ॥
(అభిప్రాయవశౌ) ఛన్దౌ	ఛన్దః॥ పు॥౧, అభిప్రాయ = అభిప్రాయము, Opinion; వశౌ=అధీనము, Subjection.
వబ్దో (జీమూత వత్స	అబ్దః ॥పు॥ ౧, జీమూత=మేఘము, Cloud;

ణా)।

వత్సరా=సంవత్సరము, A year.

అపవాదా(తు నిన్దాజ్ఞే)

అపవాదః॥పు॥౧,నిన్దా=నింద,Defamation; ఆజ్ఞే=ఆజ్ఞ,command.

(దాయాదా)సుతబాన్ధవౌ॥ ౨౮౫॥

దాయాదః ॥పు॥,సుత=కొడుకు, Son; బాన్ధవౌ=జ్ఞాతి, Kinsman.

పాదా (రశ్మ్యఙ్ఘ్రితుర్యాంశాః)

పాదః॥పు॥, రశ్మి=కిరణము, A ray of light; అఙ్ఘ్రి=కాలు, A foot; తుర్యాంశాః= నాలవపాలు, A fourth part.

(చన్ద్రాగ్న్యర్కా-)స్తమోనుదః।

తమోనుత్ ॥ద్,పు॥,చన్ద్ర=చంద్రుఁడు, Moon; అగ్ని=అగ్ని, Fire; అర్కాః=సూర్యుఁడు, Sun.

నిర్వాదో (జనవాదేఽపి)

నిర్వాదః॥పు॥, జనవాదే=నింద, Ill report; (అపి) నిశ్చితమయినవాదము, A controversy decided; వాదులేకుండుట, Absence of contest.

శాదో (జమ్బాలశష్పయోః)॥ ౨౮౬॥

శాదః ॥ పు ॥, జమ్బాల=అడుసు, Mud; శష్పయోః=లేఁతకసవు, Young grass.

(సారావే రుదితే త్రాత) ర్యాక్రన్దో (దారుణే రణే)।

ఆక్రన్దః॥పు॥, సారావే=ఆర్తధ్వనితోఁగూడిన,రుదితే=రోదనము,Exclamation in pain ; త్రాతరి=రక్షించువాఁడు, A defender; దారుణేరణే=భయంకరమయిన యుద్ధము, Terrific war.

(స్యా) త్ప్రసాదో(ఽనురోధేఽపి)

ప్రసాదః॥పు॥, అనురోధే=అనుసరించుట, Compliance; (అపి)నైర్మల్యము, Clearness; propitiatory offering; ప్రీతికిని, Favour; కావ్యగుణవిశేషమునకును పేరు.

సూద (స్స్యా ద్వ్యఞ్జనేఽపిచ)॥ ౨౮౭॥

సూదః॥పు॥,వ్యఞ్జనే=పప్పుమొదలైనవ్యంజనము, Condiment; (అపి) వండెడువాఁడు, A cook.

(గోష్ఠాధ్యక్షేఽపి) గోవిన్దో

టీ.-అద్ధా-అఞ్జసా॥అ॥, ద్వయమ్= ఈ రెండును, తత్త్వే = సత్యమను నర్థమునందు వర్తించును, ॥ఉ॥ ఆరాధితో౭ద్ధామనురప్సరోభిః ; అఞ్జసేతి రురుదుః కచగ్రహైః. Truly.

మూ॥ (ప్రకాశే) ప్రాదు రావి (స్స్యాత్)

టీ.–ప్రాదుః-ఆవిః ॥అ॥ ఈ౨ను, ప్రకాశే = అగపడుటయందువర్తించును, ॥ఉ॥ ప్రాదురాసీ ద్వసుంధరా ; ఆవి ర్బభూవ కుశగర్భముఖం మృగాణాం యూథమ్. Apparent.

ఓ మేవం పరమం (మతే)।

టీ.–ఓమ్-ఏవమ్-పరమమ్॥అ॥ ఈ3ను, మతే = అంగీకరించుటయందు వర్తించును, ॥ ఉ ॥ ఓమిత్యుక్తవతో౭థ శార్జిణఇతి; ఏవం యదాత్థభగవన్ ; తతః పరమ మిత్యుక్త్వా. Yes.

సమన్తత (స్తు) పరిత స్సర్వతో విష్వ (గిత్యపి) ॥ ర౨ర॥

టీ.–సమన్తతః-పరితః-సర్వతః-విష్వక్ ॥ అ ॥ ఈ౪ను, ఇత్యపి అన్నందున విశ్వతః- సమంతాత్ - అనునదియు అంతటను అనునర్థమునందు వర్తించును,॥ఉ॥ సమన్తతోవర్షతి మేఘసఙ్ఘః; ఆయాన్తిపరితః శ్రియః ; స్వం సర్వతోగామిచ సాధకంచ ; విష్వక్తటేషు పతతి స్ఫుట మన్తరిక్షమ్. All around. Every way.

మూ॥ (అకామానుమతౌ)కామమ్

టీ.-కామమ్॥అ॥ ౧, అకామ= మనసురాక, అనుమతౌ = అంగీకరించుటయందు వర్తించును, ॥ఉ॥ కామం నృపా స్సన్తు సహస్రశోఽన్యే. Acquiescing with reluctance. కొందఱు 'అకామానుమతౌ' అనుపాఠమునంగీకరించి మిక్కిలి యంగీకరించుటయందు వర్తించుననిరి. Willing compliance.

(అసూయోపగమే) అస్తు(చ)।

టీ.-అస్తు-చకారమువలన - భవతు॥అ॥ఈ౨ను, అసూయా= ఓర్వమిచేత, ఉపగమే= పొందుటయందు, అనఁగాఁ గోపముచే నంగీకరించుటయందు వర్తించును, ॥ఉ॥ ధావన్నేవ దశాననః ప్రహరతే మత్స్వ్రియసీ మస్తువా ; భవతు భవ త్వసుహృజ్జనస్సకామః. Be it so (implying regret in the acquiescence.)

నను చ (స్యాద్విరోధోక్తౌ) Indicating contradiction.

టీ.-నను చ॥అ॥౧-విరోధ=ఒకఁడు పలికినందులకు విరుద్ధముగా, ఉక్తౌ= పలుకుటయందు వర్తించును,॥ఉ॥ననుచాత్ర తుగాగమః కథంభవతి.

కచ్చి (త్కామప్రవేదనే)॥ ౪౨౪॥

టీ.-కచ్చిత్॥అ॥౧, కామ=ఇష్టార్థమును, ప్రవేదనే = తెలియఁజేయుటయందు. అనఁగా నిష్టార్థప్రశ్నయందు వర్తించును, ॥ ఉ ॥ కచ్చిజ్జీవతిమే మాతా. I hope.

మూ॥ నిష్షమం దుష్షమం (గర్హ్యే) Improperly; unseasonably.

టీ.-నిష్షమమ్-దుష్షమమ్॥అ॥ ఈ౨ను, గర్హ్యే = నిందింపఁదగినదానియందువర్తించును, ॥ ఉ ॥ నిష్షమంవక్తి మూర్ఖః, దుష్షమంవర్తతేవధూః.

యథాస్వం (తు) యథాయథమ్।

టీ.-యథాస్వమ్-యథాయథమ్॥ అ॥ ఈ౨ను, తమతమవస్తువులనుసర్థమునందును తాము తామనునర్థమునందునువర్తించును,॥ఉ॥యథాస్వమాశ్రమై శ్చక్రే; యథాయథం పలాయన్తః. As thereto appertaining.

మృషా మిథ్యా (చవితథే)

టీ.-మృషా-మిథ్యా॥అ॥ఈ౨ను, వితథే=అసత్యమునందువర్తించును, ॥ఉ॥ ఉచ్ఛ్రాయసౌన్దర్యగుణామృషోద్యాః ; మిథ్యావాదిని దూతి బాన్ధవజన స్యాజ్ఞాతపీడాగమే. Falsely.

Properly, Suitably. యథార్థం(తు) యథాతథమ్॥౧౭౬॥

టీ.-యథార్థమ్-యథాతథమ్॥అ॥ఈ౨ను, సత్యమునందు వర్తించును, ॥ఉ॥యథార్థముక్త్వాన్యాన్యత్ ; గురుర్వక్తియథాతథమ్.

మూ॥ (స్యు) రేవం తు పునర్వైవే (త్యవధారణవాచకాః) ।

టీ.-ఏవం-తు-పునః-వా-ఏవ॥ అ॥ఈ౫ను, అవధారణవాచకాః = ఇది యె యనునియమార్థమునందుః వర్తించును, ॥ఉ॥ ఏవమేతద్యథా ప్రాహ విష్ణుస్తు జగతాంపతిః ; రావణంతు దురాత్మానమ్ ; భవభిర్రాఘవః పునః ; వ్యాసోవాసర్వధర్మజ్ఞః; త్వమేవసాక్షాత్కరణీయఇత్యతః; ఇచట " స్యు రేవంతు పునర్వైచే త్యవధారణవాచకాః" అనుపాఠముగలదు. Indeed.

ప్రా (గతీ తార్థకం)

టీ.-ప్రాక్॥అ॥౧, అతీత = జరగినకార్యముయొక్క, అర్థకమ్ = అర్థము గలది, అనఁగా పోయినకాలమునందువర్తించును,॥ఉ॥ ప్రపేదిరేప్రాక్తనజన్మవిద్యాః, Before; anterior.

నూన మవశ్యం(నిశ్చయే ద్వయమ్)॥ ౧౭౭॥

టీ.-నూనమ్-అవశ్యమ్॥అ॥ద్వయమ్=ఈ రెండును,నిశ్చయే = నిశ్చయార్థమునందుఃవర్తించును, ॥ఉ॥ నూనంహన్మాస్మిరావణమ్. అవశ్యంయాతారశ్చిరతరముషిత్వాపివిషయా. Certainly; necessarily.

మూ॥ సంవ(ద్వర్షే)

టీ.-సంవత్ ॥అ॥౧,వర్షే=సంవత్సరమందువర్తించును,॥ ఉ॥ రామఃపఞ్చదశేసంవదయోధ్యాం ప్రవివేశహ. A year.

(ఽవరే) త్వర్వాక్

టీ.-అర్వాక్॥అ॥౧, అవరే= మేరగాఁజెప్పువస్తువునకుఁగ్రిందటిదైనకాలమునందును, దేశమునందును వర్తించును. ॥ఉ॥ యామాదర్వాఙ్నభుఞ్జీత; గ్రామాదర్వాఙ్నదీ. Former; prior.

ఆమేవం

టీ.-ఆమ్-ఏవమ్ ॥అ॥ ఈ౨ను, ఒకఁడు చెప్పినదాని నంగీకరించుటయందు వర్తించును, ॥ఉ॥ ఆం కరోమి తవ ప్రియమ్, ఏవం కుర్మః. Assent, consent, promise.

స్వయ (మాత్మనా) ।

టీ.-స్వయమ్॥ అ ॥ ౧, ఆత్మనా=తనంత ననునర్థమునందు వర్తించును, ॥ఉ॥ స్వయంకృతప్రసాదస్య, Self; of himself.

(అల్పే) నీచై

టీ.-నీచైః॥అ॥ ౧, అల్పే=కొంచెమందువర్తించును, ఉ॥ తథాపినీచైర్వినయాదదృశ్యత. Little, low.

(ర్మహ) త్యుచ్చైః

టీ.-ఉచ్చైః॥ సీ॥ ౧, మహతి=అధికమందువర్తించును, ॥ఉ॥ శృఙ్గము చ్చైర్గిరేరిదమ్. Great; high.

ప్రాయో(భూ)

టీ.-ప్రాయః॥అ॥౧, భూమ్ని=తఱచుగా ననునర్థమునందు వర్తించును, ॥ఉ॥ ప్రాయోనవవధూఃకాన్తమ్, Frequently, generally.

(మన్ద్రద్రుతే) శనైః॥

టీ.-శనైః॥అ॥౧, అద్రుతే = మెల్లగా ననునర్థమునందు వర్తించును, ॥ఉ॥ ఆలిఙ్గతిశనైశ్శనైః. Slowly.

మూ॥ సనా (నిత్యే) Perpetually, ever.

టీ.-సనా॥అ॥ ౧, నిత్యే=నిత్యమునందు వర్తించును, ॥ఉ॥ సనాతనః.

బహి (ర్బాహ్యే)

టీ.-బహిః॥అ॥ ౧, బాహ్యే = వెలుపలననునర్థమునందు వర్తించును, ॥ఉ॥ దాసీకుమ్భంబహిర్గ్రామాత్. External; out.

స్మా(తీతే)

టీ.-స్మ॥అ॥ ౧, అతీతే=కడచెననునర్థమునందువర్తించును, ॥ఉ॥సేవతే స్మ శయనం పరాఙ్ముఖీ, Formerly.

ఽస్త(మదర్శనే) ।

టీ.-అస్తమ్॥అ॥ ౧, అదర్శనే = కానరాకుండుటయందు వర్తించును ॥ఉ॥ అస్తంగతో రావణః, అస్తంగతో భాస్కరఇతి. Disappearance.

(అస్తి సత్త్వే)

టీ.-అస్తి॥ అ॥ ౧, సత్త్వే = కలదనుటయందు వర్తించును, ॥ ఉ ॥ అస్తిక్షీరా గౌః. Present; now.

(రుషోక్తా) వు

టీ.—॥ఉ॥అ॥ ౧,రుషా=కోపముచేత, ఉక్తౌ=పలుకుటయందువర్తించును. ॥ఉ॥ఉఆగతశ్శత్రుః.పుషోక్తౌహాలమ్,అనియుపాఠము, ॥ఉ॥వృద్ధాస్తేనవిచారణీయచరితాస్తిష్ఠస్తుహుంవర్తతామ్. Interjection expressing wrath.

ఊం(ప్రశ్నే)

టీ.—ఊమ్॥ అ॥ ౧, ప్రశ్నయందువర్తించును, ॥ఉ॥ ఆగతశ్శత్రురూమ్.

(ఒనునయే)త్వయి॥

టీ.—అయి॥అ॥ ౧. అనునయే=ఊఱడించుటయందు వర్తించును, ॥ఉ॥ అయిముగ్ధే. Encouraging vocative.

మూ॥ (తర్కే) ను (స్యాత్)

టీ.—ను॥అ॥౧, తర్కే=ఊహయందువర్తించును, ॥ఉ॥ అస్త్రైలగహనంను వివస్వానావివేశ జలధింను మహీంను. తర్కేతుస్యాత్, అనుపాఠమునందు స్యాత్ అనునదియూహయందు వర్తించుననియర్థము, ॥ ఉ ॥ స్యాత్కిఞ్చిన్నోపపద్యతే. Indicating reflection.

ఉషా(రాత్రేరవసానే) Break of day.

టీ.—ఉషా॥ అ॥ ౧, రాత్రేః=రాత్రియొక్క, అవసానే=అంతమునందు అనఁగా ప్రాతఃకాలమునందు వర్తించును, ॥ఉ॥ ఉషాజనాఃప్రబుద్ధ్యన్తే; ఉషాతనోవాయురుపైతిమన్దమ్. Close of the night; morn.

నమో(నతౌ)।

టీ.—నమః॥అ॥ ౧, నతౌ=నమస్కారమునందువర్తించును,॥ఉ॥ నమో విష్ణవే, Hail; salutation; bow.

(పునరర్థే)ఒఙ్గ

టీ.—అఙ్గ ॥అ॥ ౧,పునః=మరియునను, అర్థే=అర్థమునందు వర్తించును, ॥ఉ॥ మూర్ఖస్తు నావమన్తవ్యః కిమఙ్గ విద్వాన్. Again; rather.

(నిన్దాయాం) దుష్ఠు

టీ.-దుష్ఠు॥అ॥ ౧, నిన్దాయామ్=చెడ్డదియనునర్థమునందు వర్తించును, ॥ఉ॥ దుష్ఠువృత్తిర్దుర్జనస్స్యాత్. ill.

సుష్ఠు (ప్రశంసనే॥ ४३०॥

టీ.—సుష్ఠు॥అ॥౧,ప్రశంసనే=మంచిదియనుటయందు వర్తించును, ॥ఉ॥ సుష్ఠుభుక్తంమయాగృహే. Well.

మూ॥ [ఆమా(నుగుణ్యే) Oh, yes.

టీ.-ఆమ్॥అ॥౧, అనుగుణ్యే=అనుకూలార్థమునందు వర్తించును, ॥ఉ॥ ఆమ్ జ్ఞాతమ్, Oh; I see it now.

(స్మరణే)ఽహో

టీ.-అహో॥అ॥౧, స్మరణే=స్మరణమునందువర్తించును, ॥ఉ॥ అహోపూర్వంకృతంమయా. Ah (showing recollection).

ఫ(డ్విఘ్ననిరాకృతౌ)।

టీ.-ఫట్॥అ॥౧, విఘ్న=విఘ్నముయొక్క,నిరాకృతౌ=పోఁగొట్టుటయందు వర్తించును, ॥ ఉ॥ అస్త్రాయఫట్. A word usedin uttering spells to ward off evil.

(అఙ్గీకృతౌస్యా) దథకిం

టీ.-అథకిమ్॥అ॥౧, అఙ్గీకృతౌ=అంగీకారమునందు, స్యాత్=వర్తించును, ॥ఉ॥ దేవదత్త కిం భోక్ష్యసి; అథకిమ్. Yes; quite so.

(హీనసంబోధనేతు) రే]॥　　౪౩౧॥

టీ.-రే॥అ॥ ౧, హీన=హీనునియొక్క, సంబోధనే=పిలుచుటయందువర్తించును,॥ఉ॥రేరేపాపమహా న్తికాదపసర. 'ఆమానుగుణ్యే'అన్నదిమొదలిదివఱకుఁ బ్రక్షిప్తమని కొందఱు. (Used in addressing menials.)

మూ॥ సాయం(సాయే)

టీ.-సాయమ్॥అ॥౧, సాయే = సాయంకాలమునందువర్తించును, ॥ఉ॥ సాయంతనమల్లికాను. Evening.

ప్రగేప్రాతః (ప్రభాతే) Morning.

టీ.-ప్రగే-ప్రాతః॥అ॥ఈ_రును,ప్రభాతే=ప్రాతఃకాలమునందు వర్తించును, ॥ఉ॥ ప్రగే నృపాణా మథ తోరణా ద్బహిః; ప్రాతస్సన్ధ్యాముపాసీత.

నికషా(ఽన్తికే)।

టీ.-నికషా॥అ॥ ౧, అన్తికే=సమీపమునందు వర్తించును, ॥ఉ॥ విలఙ్ఘ్యలఙ్కాం నికషా హనిష్యతి. Near.

పరుత్పరార్యైషమో(ఽబ్దే పూర్వే పూర్వతరే యతి)॥

టీ.-పరుత్-పరారి - ఐషమః॥ అ॥ ఈ౩ను వరుసగా, పూర్వేఅబ్దే=పోయినయేఁటియందును, Last year; పూర్వతఅబ్దే= అంతకుమున్నేఁటియం

దును, Year before the last; యతి=నడచుచున్న యేటియందును వర్తిం చును, Current year. ॥ఉ॥ పరారిసఞ్చితం విత్తం పరున్నష్టమభోగతః, ఐషమశ్చీయతే యత్నాత్తతః కింవా భవిష్యతి.

మూ॥ అద్యా(త్రాహ్ని)

టీ.-అద్య॥ అ॥ ౧, అత్రఅహ్ని=నడచుచున్న పగటియందు వర్తించును, ॥ఉ॥నరలోకేఽద్యదుర్లభః. To-day.

(థపూర్వేఽహ్నీత్యాదౌపూర్వోత్తరాపరాత్ ।
తథాఽధరాన్యాన్యతరేతరా)త్పూర్వేద్యు(రాదయః)॥౪౩౩॥

టీ.-పూర్వోత్తరాపరాత్-అధరాన్యాన్యతరేతరాత్ = పూర్వఉత్తర అపర అధర అన్య అన్యతర ఇతర అనుశబ్దములవలనఁబుట్టిన, పూర్వేద్యు రాదయః, పూర్వేద్యుః=నిన్న, Yesterday;ఉత్తరేద్యుః=రేపు,To-morrow; అపరేద్యుః=ఎల్లుండి, The day after to-morrow;అధరేద్యుః=మొన్న,The day before yesterday; అన్యేద్యుః-ఇతరేద్యుః=మఱియొకనాఁడు, Another day; అన్యతరేద్యుః=రెండుదినములలోనొకనాఁడు, One of two days, అనునర్థములయందు వర్తించును,॥ ఉ॥ నిమన్త్రయత పూర్వేద్యుః; నాన్దీ ముఖాదుత్తరేద్యుర్వివాహః పరికీర్తితః; ఆగతానపరేద్యుస్తాన్; అధ రేద్యుస్సమాగతాః; అన్యేద్యురాత్మానుచరస్యభావమ్; పఞ్చమీషష్ఠ్యో రన్యతరేద్యుః పితరంద్రక్ష్యసి; కష్టదినాదితరేద్యుః ప్రియోద్రష్టవ్యః,

మూ॥ ఉభయద్యుశ్చోభయేద్యుః

టీ.-ఉభయద్యుః-ఉభయేద్యుః ॥అ॥ ఈ ౨ను, రెండుదినములనునర్థము నందు వర్తించును, ॥ఉ॥ ఉభయద్యురుత్సవః, Both days.

(పరేత్వహ్ని) పరేద్యవి।

టీ.-పరేద్యవి॥అ॥౧, పరేత్వహ్ని=మఱునాఁటియందు వర్తించును, ॥ఉ॥ ద్రష్టాస్మి పరేద్యవి సఖాయమ్. Next day.

హ్యో(గతే)

టీ.-హ్యః॥అ॥ ౧, గతే=పోయిన, అహ్ని=దినమందు అనఁగా నిన్నయ నునర్థమునందు వర్తించును, ॥ఉ॥హ్యస్సర్వమభవత్కార్యమ్. Yesterday.

(ఽనునాగతేఽహ్ని) శ్వః

టీ.-శ్వః॥ అ॥ ౧,అనాగతే=రానట్టి, అహ్ని=దినమందు అనఁగా జేపను

నర్థమునందు వర్తించును, ॥ఉ॥ శ్వఃకార్యమద్యకుర్వీత. To-morrow.

The day after to-morrow. పరశ్వః (తత్పరేఽహని)॥

టీ.-పరశ్వః ॥అ॥ ౧, తత్పరే=అవతలి, అహని=దినమందు అనఁగా నెల్లుండి యనునర్థమందు వర్తించును, ॥ఉ॥ పరశ్వోవాభవిష్యతి.

మూ॥ తదా తదానీం

టీ.-తదా-తదానీమ్॥ అ॥ఈ ౨ ను, అప్పుడనునర్థమునందు వర్తించును, ॥ ఉ ॥ తదాచక్షుష్మతాంప్రీతిః ; యదాస్యాత్ప్రియయాసఙ్గః తదానీమేవమే సుఖమ్. Then, at that time.

యుగపదేకదా At once; at the same time.

టీ.-యుగపత్-ఏకదా ॥ అ॥ ఈ ౨ను, ఒక్కకాలమందనునర్థమందు వర్తించును, ॥ఉ॥ యుగపద్వ్యసనశేదిశః; ఏకదా మిళితాః ద్విజాః.

సర్వదా సదా। At all times.

టీ.-సర్వదా-సదా ॥అ॥ ఈ౨ను, ఎల్లపుడనునర్థమందు వర్తించును, ॥ఉ॥ సర్వదా సర్వదోఽసీతి; యాచతే యాచకస్సదా. Always.

ఏతర్హి సమ్ప్రతీదానీ మధునా సామ్ప్రతం (తథా)॥ ౮౫౩॥

టీ.--ఏతర్హి-సమ్ప్రతి- ఇదానీమ్-అధునా - సామ్ప్రతమ్ ॥అ॥ ఈ౫ను, ఇప్పుడనునర్థమునందు వర్తించును, ॥ ఉ ॥ భవన్త మేతర్హి మనస్విగర్హితే; సమ్ప్రత్యసామ్ప్రతంవక్తుమ్; ఇదానీ మస్మి సంవృత్తః; బలాదలేపాదధునాఽపి పూర్వవత్ ; కోన్వస్మిన్ సామ్ప్రతంలోకే. Now; at this time.

మూ॥ (దిగ్దేశకాలే పూర్వాదౌ) ప్రాగుదక్ప్రత్యగాదయః ।

టీ.- ప్రాగుదక్ప్రత్యగాదయః = ప్రాగుదక్ప్రత్యగాద్యవ్యయములు, పూర్వాదౌ=పూర్వాదులయిన, దిగ్దేశకాలే = దిగ్దేశకాలములయందు వర్తించును. ప్రాక్ ॥అ॥ - ఇదిపూర్వదిక్కునకును, East; పూర్వదేశమునకును, Eastern; పూర్వకాలమునకును, Prior time; పేరు. ॥ఉ॥ ప్రాఙ్ముఖోఽన్నానిభుఞ్జీత ; ప్రాగ్భాగతఃపతదిహేదముపత్యకాసు ; ప్రాక్సృష్టేః కేవలాత్మనే. ఉదక్॥అ॥-ఇదిఉత్తరదిక్కునకును, North; ఉత్తరదేశమునకును, Northern; ఉత్తరకాలమునకును, Subsequent; పేరు. ప్రత్యక్॥అ॥ ఇది పడమటిదిక్కునకును, West; పడమటిదేశమునకును, Western; పేరు. ఆదిశబ్దముచేత, అవాక్=South, southern, or former; దక్షిణాత్.

దక్షిణతః-దక్షిణేన=Southward; ఉత్తరాత్-ఉత్తరతః-ఉత్తరేణ=Northward; అధరాత్ - అధరతః - అధరేణ - అధరస్తాత్ =Underneath; పురస్తాత్ =Before; ఉపరి-ఉపరిష్టాత్ =Above; అధస్తాత్ =Behind, మొదలయినవి గ్రహింపఁబడును.

॥ఇత్యవ్యయవర్గః = అవ్యయములయొక్క పదసమూహము ముగిసెను.॥

గ్రంథకర్త తాను గ్రంథాదియందుఁ జేసిన 'సంపూర్ణముచ్యతే వర్గైర్నామలిఙ్గానుశాసనమ్' అను ప్రతిజ్ఞ చొప్పున లింగములతోడ నామముల కనుశాసనముకొఱకు వర్గాంతరమును బ్రారంభించుచున్నాఁడు.

మూ॥ సలిఙ్గశాస్త్రైస్సన్నాదికృత్తద్ధితసమాసజైః॥ 836॥
అనుక్తైస్సఙ్గ్రహే లిఙ్గం సంకీర్ణవ దిహోన్నయేత్।

టీ.–ఇహసఙ్గ్రహే = ఈలింగాదిసంగ్రహవర్గయందు, సలిఙ్గశాస్త్రైః= పాణిని వరరుచి మొదలైనవారిచేతఁజెప్పఁబడిన లింగలక్షణములుగల, 'స్త్రియామీదూద్విరామైకాచ్' అనునది మొదలయిన వాక్యములతోఁ గూడినట్టి, సన్నాదికృత్తద్ధితసమాసజైః = సనాద్యంతధాతువులమీఁది అప్రత్యయము మొదలయిన కృత్ప్రత్యయములవలనను కేవలధాతువుల మీఁది కృత్ప్రత్యయమువలనను, తద్ధితప్రత్యయములవలనను సమాసములవలనను బుట్టిన, అనుక్తైః = పూర్వవర్గలయందుఁ జెప్పఁబడని, 'స్త్రీభావాదావనిక్తిన్' మొదలయిన కృత్ప్రత్యయములతోఁగూడిన వాక్యములచేతను, 'తల్బలన్దయేని కడ్యచ్త్రా' ఇవిమొదలయిన తద్ధితప్రత్యయములతోఁగూడినవాక్యములచేతను, 'అదన్తైర్ద్విగురేకార్థః' ఇవి మొదలయినసమాసములతోఁగూడిన వాక్యములచేతను, లిఙ్గమ్ = స్త్రీపుంనపుంసకలింగములను, ఉన్నయేత్ = తెలిసికోవలయును. మరియు దృష్టాంతముచేతను లింగము నెఱుఁగు నుపాయమును జెప్పుచున్నాఁడు. సంకీర్ణవత్ = సంకీర్ణవర్గయందువలెఁ బ్రకృతిప్రత్యయార్థాదులచేతను లింగమును తెలిసికొనవలెను.

ఈవర్గయందుఁ జెప్పునట్టి లింగలక్షణములకుఁ బూర్వవర్గలయందుఁజెప్పిన విశేషవిధులతో విరోధమువచ్చినప్పు డేలక్షణము ప్రవర్తించునను సందేహమును పరిహరించు చున్నాఁడు.

లిఙ్గశేషవిధి ర్వ్యాపీ విశేషై ర్య ద్యబాధితః ॥ ౪౩౭॥

టీ.–లిఙ్గశేషవిధిః = ఈవర్గయందుఁ జెప్పఁబడు సామాన్యమయిన లింగలక్షణము, విశేషైః = ఈశాస్త్రమున నక్కడక్కడఁ జెప్పఁబడిన విశేషవిధులచేత, అబాధితోయది= బాధింపఁబడనిదైన, వ్యాపీ = తాను ప్రవర్తించునదియగును. అనఁగా నీవర్గయందుఁ జెప్పులింగలక్షణము పూర్వవర్గలయందుఁ జెప్పిన విశేషవిధిని విడిచిపెట్టి కడమ దిక్కునసే ప్రవర్తించునని తాత్పర్యము. అది యెట్లన నీవర్గయందు స్వర్గపర్యాయములు పుంలింగములౌను అనువిధి "ద్యోదివౌద్వేస్త్రియామ్" అను విశేషవిధిచోట ప్రవర్తింపదు.

మూ॥ స్త్రియామ్

టీ.–స్త్రియాం అనుపదము 'పుంస్త్వేనభేదానుచరాః' అను పుంలింగాధికార పర్యంత మనువర్తించి వచ్చును, కావున నదివఱకుఁ జెప్పు శబ్దములు స్త్రీలింగములు.

ఈదూద్విరా మైకాచ్

టీ.–ఏకాచ్ =ఒకయచ్చుకలిగిన, ఈదూద్విరామా = ఈకారాంత ఊకారాంతశబ్దములు॥సీ॥, ॥ఉ॥ శ్రీః; ధీః; భూః; భ్రూః.

సయోనిప్రాణినామచ ।

టీ.–యోనికలిగినప్రాణులకుఁ బేరయినశబ్దములు స్త్రీలింగమునందు వర్తించును, ॥ఉ॥ మాతా; యోషిత్; సురభిః; కరేణుః.

నామ విద్యు న్నిశా వల్లీ వీణా ది గ్భూ నదీ హ్రియామ్॥ ౪౩౮॥

టీ.–విద్యుత్ =మెఱపు, నిశా=రాత్రి, వల్లీ=తీఁగె, వీణా = వీణె, దిక్= దిక్కు, భూ=భూమి, నదీ=నది, హ్రీ=సిగ్గు॥ ఈవస్తువులయొక్క, నామ= పేళ్లు, విశేషవిధి బాధలేనివి॥సీ॥, ఇచట వీణాపర్యాయములకును హ్రీపర్యాయములకును, 'జాబూజన్తమ్ - ఈదూద్విరామైకాచ్, అనువిధుల చేత స్త్రీలింగము సిద్ధించినను విస్పష్టార్థముగాఁ జెప్పినాఁడు. కొందఱు వాణీదిగ్భూనదీధియామ్' అని పాఠము గలదనిరి. మొదటిపక్షమునందు హ్రీపర్యాయములయిన మందాక్షవ్రీడశబ్దములు విశేషవిధిబాధ కలవి గనుక నక్కడ నీ విధిలేదు.

మూ॥ అదన్తై ర్ద్విగు రేకార్థో

టీ.-అదన్తైః = అకారాంతములయిన యుత్తరపదములతోఁ గూడు కొనియున్న, ఏకార్థోద్విగుః=సమాహారమునందలి ద్విగుసమాసము॥ సీ॥, ద్విగుసమాస మన సంఖ్యాపూర్వపదమైన సమాసము, ॥ ఉ ॥ పఞ్చానాం మూలానాం సమాహారః=పఞ్చమూలీ; దశమూలీ; త్రిలోకీ.

న స పాత్రయుగాదిభిః।

టీ.-పాత్రయుగాదిభిః = ఉత్తరపదములయిన పాత్రయుగాది శబ్దములతోఁగూడియున్న, సః= ఆద్విగుసమాసము, న=స్త్రీలింగముకాదు, ॥ఉ॥ పఞ్చపాత్రమ్; చతుర్యుగమ్; త్రిభువనమ్.

తల్

టీ.-భావార్థమునందును సమూహార్థమునందును స్వార్థమునందును విధింపఁబడిన తల్ ప్రత్యయ మంతముగాఁగల శబ్దములు॥సీ॥, ॥ఉ॥ భావార్థమున,పురుషస్యభావః పురుషతా; అశ్వతా; సమూహార్థమున, గ్రామాణాంసమూహః గ్రామతా; జనతా; బన్ధుతా; సహాయతా; స్వార్థమున, దేవఏవ దేవతా.

బృన్దే యేనికడ్యచ్త్రా

టీ.-బృన్దే=సమూహార్థమునందు విధింపఁబడిన య, ఇని, కడ్యచ్ [పా] కట్యచ్,త్ర, అను ప్రత్యయములంతముగాఁగల శబ్దములు॥సీ॥, ॥ఉ॥ య ప్రత్యయాంతమునకు, పాశానాంసమూహః పాశ్యా; ఈలాగే ఇనిప్రత్యయాంతమునకు ఖలినీ; కడ్యచ్ ప్రత్యయాంతమునకు, రథకడ్యా [పా] రథకట్యా; త్ర ప్రత్యయాంతమునకు గోత్రా.

వైర మైథుని కాది వుఞ్॥౪౫॥

టీ.-వైర=విరోధమునందును, మైథునిక = వివాహమునందును, ఆది శబ్దముచేత వీప్సయందును దండమునందును దానమునందును విధింపఁబడిన వున్ అను ప్రత్యయమంతముగాఁగల శబ్దములు ॥సీ॥, ॥ఉ॥ విరోధమున, అశ్వమహిషయోర్విరోధః అశ్వమహిషికా; కాకోలూకికా; వివాహమున, అత్రిభరద్వాజయోర్వివాహః అత్రిభరద్వాజికా; వసిష్ఠకుశికికా; వీప్సయందు, ద్వౌపాదౌదదాతి ద్విపదికాందదాతి ; ద్విశతికాందదాతి, దండమునందు, ద్వౌపాదౌదణ్డితః ద్విపదికాందణ్డితః ; ద్విశతికాందణ్డితః ; దానమునందు, ద్వౌపాదౌవ్యపసృజతి ద్విపదికాంవ్యవసృజతి; ద్విశతి

కాం వ్యవసృజతి, వున్ ప్రత్యయము వుఞ్ ప్రత్యయమునకు నుపలక్షణము గనుక వుఞ్ ప్రత్యయాంతములకును కొన్నియెడల స్త్రీలింగములౌను, ॥ఉ॥ శిష్యోపాధ్యాయయోర్భావః శైష్యోపాధ్యాయికా; ఇత్యాదులు.

మూ॥ స్త్రీభావాదావని క్తిన్ణ్వుల్ణజ్వుచ్ క్యబ్యుజ జేఞ్ని శాః॥

టీ.-స్త్రీభావాదౌ=స్త్ర్యధికారమందలి భావాద్యర్థములయందు విధింపఁబడిన అని-క్తిన్ - ణ్వుల్-ణచ్ - ణ్వుచ్-క్యప్ - యుచ్-అజ్-అ-ఇఞ్-ని-శ అను ప్రత్యయము లంతముగాఁగల శబ్దములు॥ సీ॥, ॥ఉ॥ అజననిః; అకరణిః ఇచట నాక్రోశమునం దని ప్రత్యయము. కృతిః; భృతిః భావార్థమునందు క్తిన్ ప్రత్యయము. ప్రవాహికా; ప్రచ్ఛర్దికా ఇచట రోగాఖ్యయందు ణ్వుల్. కారికా; జీవికా ఇచట ధాత్వర్థమునందు ణ్వుల్. వ్యావక్రోశీ, ఒకరినొకరు తిట్టుకొనుట; వ్యాత్యుక్షీ, ఒకరిపై నొకరు నీళ్లుచల్లుకొనుట, ఇచట కర్మవ్యతిహారమునందు ణచ్. భవతఃశాయికా; భవతః ఆసికా, ఇచట పర్యాయార్థమునందు ణ్వుచ్. భవానర్హతి ఇక్షుభక్షికామ్; పయఃపాయికామ్, ఇచట అర్హార్థమునందు ణ్వుచ్. ఇక్షుభక్షికాంమేధారయసి; ఓదనభక్షికామ్, ఇచట ఋణార్థమునందు ణ్వుచ్. ఇక్షుభక్షికా, మే ఉదపాది ఓదనభక్షికా, ఇచట నుత్పత్తియందు ణ్వుచ్. వ్రజ్యా; ఇజ్యా, ఇచట భావార్థమునందు క్యప్. సమజ్యా; నిషద్యా, ఇచట సంజ్ఞయందు క్యప్. మణ్డనా; ఆసనా, ఇచట భావార్థమునందు యుచ్. పచా; ఛిదా; మృజా, ఇచట భావార్థమునందు అజ్. చికీర్షా; జిహీర్షా, ఇచట సన్ ప్రత్యయముమీఁద భావార్థమునందు అప్రత్యయము. కాంకారిమకార్షీః; ఇమాంకారిమకార్షమ్, ఇచట ప్రశ్నాఖ్యానములయందు ఇఞ్. జ్యానిః; గ్లానిః, ఇచట భావార్థమునందు నిప్రత్యయము. శప్రత్యయాంతమునకు, క్రియా; ఇచ్ఛా, ఇత్యాదులు.

ఉణాదిషు నిరూరీశ్చ

టీ.-ఉణాదులయందలి నిః ఊః ఈః అనునీమూఁడుప్రత్యయములు నంతముగాఁగల శబ్దములు స్త్రీలింగమునందు వర్తించును,॥ ఉ ॥ నిప్రత్యయమునకు, శ్రేణిః; శ్రోణిః. ఊప్రత్యయమునకు, ఖర్జూః; కణ్డూః, చమూః. ఈ ప్రత్యయమునకు, తన్త్రీః; లక్ష్మీః ఇత్యాదులు. అగ్ని వహ్ని యోని పార్ష్ణి శబ్దములు నిప్రత్యయాంతములయినను పుంలింగము లనువిశేషవిధియున్నది.

జ్యాబూజన్తం చలం స్థిరమ్॥౪౪౦॥

టీ.-జీ-అనగా, జీప్-జీష్-జీన్, అను ప్రత్యయములు. ఆప్ - అనఁగా లాప్-డాప్-చాప్, అను ప్రత్యయములు. ఈయాఁటును ఊజ్ అను ప్రత్యయమును నంతముగాఁగల శబ్దములు, చలమ్=విశేష్యనిఘ్నములు అయినవియు, స్థిరమ్=నియతలింగము లయినవియు॥ సీ॥, ॥ఉ॥ విశేష్యనిఘ్నములయిన జ్యంతములకు, పుంసః ఇయమ్ పౌంస్నీ; ఉపగోరియమ్ ఔపగవీ; నియతలింగములయిన జ్యంతమునకు, కరిణీ; కర్త్రీ, ఇచట జీప్. దాక్షాయణీ; గౌరీ, ఇచట జీష్. శార్ఙ్గరవీ; బైదీ, ఇచట జీన్. అజా ఏడకా రమా, ఇచట లాప్. సురాజా, బహుసీమా, ఇచట డాప్. కారీషగన్ధ్యా; వారాహ్యా, ఇచట చాప్. రమ్భోరూః, కరభోరూః, ఇచట ఊజ్ ఇత్యాదులు.

మూ॥ తత్క్రీడాయాం ప్రహరణంచేన్మౌష్టా పాల్లవా ణదిక్।

టీ.-తత్ =ఆముష్టిపల్లవాదులు, క్రీడాయామ్=ఈక్రీడయందు, ప్రహరణంచేత్ =ఆయుధమాయెనేని, ఆయర్థమునందు విధింపఁబడిన ణప్రత్యయాంతశబ్దములు స్త్రీలింగమునందు వర్తించును, ॥ ఉ ॥ ముష్టిః ప్రహరణమస్యాం క్రీడాయామ్ మౌష్టా. ఈలాగున పాల్లవా. ణదిక్ అన్నందున దాండాదులును తెలియవలెను.

ఘఞో ఞ స్సాక్రియాఽస్యాంచే ద్దాణ్డపాతాహి ఫాల్గునీ॥

మూ॥ శ్యైనంపాతాహిమృగయా తైలంపాతాస్వధేతి దిక్।

టీ.-సాక్రియా=ఆదండపాతాదిక్రియ, అస్యాంచేత్ = ఈఫాల్గున్యాదులయందు కలిగినయెడ, ఆయర్థమునందు, ఘఞః = ఘఞంతముమీఁద విధింపఁబడిన, ఞః=ఞ ప్రత్యయాంతము॥సీ॥, ॥ఉ॥ దణ్డపాతోఽస్యాంఫాల్గున్యామితి దాణ్డపాతా ఫాల్గునీ; శ్యేనపాతోఽస్యాం మృగయాయామితి శ్యైనంపాతా మృగయా; తిలపాతోఽస్యాంస్వధాయామితి తైలంపాతాస్వధా; దిక్ఛబ్దమువలన మౌసలపాతాదులు నీలాగున తెలియవలెను.

స్త్రీ స్యా త్కాచి న్మృణా ల్యాది ర్వివక్షాఽపచయే యది ॥

టీ.-అల్పార్థమునందు వివక్ష కలిగినయెడ మృణాలీశబ్దము మొదలయిన కొన్నిశబ్దములు స్త్రీలింగములౌను. ॥ ఉ ॥ అల్పంమృణాలమ్ మృణాలీ; అల్పోఘటః ఘటీ; ఇట్లే, శస్త్రీ; విషాణీ; పీఠీ; ఖర్జూరీ; అనునివి మొదలయినవి తెలియవలెను. కొన్ని యన్నందున అల్పోవృక్షః వృక్ష

కః; ఇత్యాదులు స్త్రీలింగములుకావు. ఇచటఁ గొందఱు స్త్రీత్వమని చెప్పి స్త్రీత్వవివక్షయందు మృణాల్యాదిశబ్దములు స్త్రీలింగములందురు.

ఈప్రకారముగా లక్షణముచేత లింగనిర్ణయమును జెప్పి యిఁకను కకారాంతాదిక్రమమున లింగనిర్ణయమును జెప్పుచున్నాఁడు.

మూ॥ లఙ్కా శేఫాలికా టీకా ధాతకీ పఞ్జికాఽఽఢకీ।
సిధ్రకా శారికా హిక్కా ప్రాచికోల్కా పిపీలికా॥ ౪౪౩॥
తిన్దుకీ కణికా భఙ్గిః సురఙ్గా సూచి మాఢయః।
పిచ్ఛా వితణ్డా కాకిణ్యశ్చూర్ణి శ్శాణీ ద్రుణీ దరత్ ॥ ౪౪౪॥
సాతిః కన్థా కథాఽఽసన్దీ నాభీ రాజసభాఽపి చ।
ఝల్లరీ చర్చరీ పారీ హోరా లట్వా చ సిధ్మలా॥ ౪౪౫॥
లాక్షా లిక్షా చ గణ్డూషా గృధ్రసీ చమసీ మసీ।

టీ.-లంకాశబ్దము మొదలు మసీశబ్దపర్యంతము ౪౩ శబ్దములు స్త్రీలింగములు. ఈశబ్దములకర్థము, లఙ్కా=రావణపట్టణము, శేఫాలికా = వావిలి, టీకా=విషమపదవ్యాఖ్యానము, ధాతకీ=ఆరెమ్రాను, పఞ్జికా=నిశ్శేషపదవ్యాఖ్యానము,ఆఢకీ=తువరిమన్ను, సిధ్రకా=భిల్లుమ్రాను,శారికా=గోరువంకపిట్ట, హిక్కా=వెక్కిళ్లు,ప్రాచికా=అడవియీఁగ,ఉల్కా=కొఱవి, పిపీలికా = చీమ, తిన్దుకీ = తుమ్మికిచెట్టు, కణికా = పరమాణువు, వ్రీహిభేదమును, గోధుమపిండియనికొందఱు, భఙ్గిః=రచనాప్రకారము, సురఙ్గా=కన్నము, సూచిః=సూది, మాఢిః = చిగురాకు, వీచియని కొందఱు, పిచ్ఛా=గంజియు, బూరుగబంకయు, వితణ్డా=స్వపక్షస్థాపనములేనివాదము, కాకిణీ = కర్షమెత్తులోనాలవపాలు, పలములో నాలవపాలని కొందఱు, చూర్ణిః=గద్యభేదము, శాణీ=సాన, ద్రుణీ=చెవిఁదూఁటుపాము, తాఁబేలనికొందఱు, దరత్ =మ్లేచ్ఛజాతి, చటియ యనికొందఱు, సాతిః=దానము, తీవ్రవేదన యనికొందఱు, కన్థా = బొంత, కథా = చరిత్ర, ఆసన్దీ=పెండ్లిపీఁట, శవవాహనమని కొందఱు, నాభిః=బొడ్డు, రాజసభా=రాజుకొలువుకూటము, ఝల్లరీ=వాద్యవిశేషము, చర్చరీ=నృత్తవిశేషము, పారీ=ఏనుఁగుకాలిగొలుసు, హోరా = లగ్నాంశము, లట్వా = ఊరఁబిచ్చిక, సిధ్మలా=పూతిమత్స్యక్షోదము, సిబ్బెముగలదియు, లాక్షా=లత్తుక, లిక్షా=పేనుగ్రుడ్డు, గణ్డూషా=పుక్కిలించుట,గృధ్రసీ=రొండిలోనివాత

వ్యాధి, చమసీ-సోమపానపాత్రము, మసీ=మసి.

॥ ఇతి స్త్రీలిఙ్గసంగ్రహః. ॥

పుంస్త్వే

టీ.-ముందు నపుంసకే అనువఱకుఁ జెప్పఁబడు శబ్దములు పుంలింగమందు వర్తించుననుట.

సభేదానుచరా స్సపర్యాయా స్సురాసురాః ॥ ౨౨౬ ॥

టీ.-సపర్యాయాః = అమర నిర్జరాది పర్యాయములతోడను దైత్య దైతేయాది పర్యాయములతోడను కూడుకొనియున్న, సురాసురాః= సురశబ్దమును అసురశబ్దమును, సభేదానుచరాః = తమతమలో విశేషములయిన యింద్రాగ్న్యాది దేవతలపేళ్లతోను నముచిశంబరరావణాది రాక్షసులపేళ్లతోను తమతమయనుచరులయిన హాహాహూహూ మాతరపింగళాదులపేళ్లతోను చండముండప్రహస్తాదులపేళ్లతోను పుంలింగములౌను. ఈశబ్దములలోవిశేషవిధిగల శబ్దములందీవిధి ప్రవర్తింపదు.

మూ॥ స్వర్గ యాగాద్రి మేఘాబ్ధి ద్రు కాలాసి శ రారయః।
కర గణ్డోష్ఠ దోర్దన్త కణ్ఠ కేశ నఖ స్తనాః॥ ౨౨౭॥

టీ.-స్వర్గ=స్వర్గము, యాగ=యజ్ఞము, అద్రి=పర్వతము, మేఘ = మేఘము, అబ్ధి=సముద్రము, ద్రు=వృక్షము, కాల=కాలము, అసి=ఖడ్గము, శర=బాణము, అరి=శత్రువు, కర=హస్తమును, అప్పనమును, కిరణమును, గణ్డ=కపోలము, ఓష్ఠ=అధరము, దోః=బాహువు, దన్త=దంతములు, కణ్ఠ=కంఠము, కేశ=కేశములు, నఖ=గోళ్లు, స్తన=స్తనములు, ఈ ౧౯ వస్తువులపేళ్లు సంభవించిన దిక్కున వీని విశేషములపేళ్లును॥ పు ॥ వీనిలో దేనికి విశేషవిధియున్నదో యక్కడ నీవిధిప్రవర్తింపదు. అదియేలాగన, స్వర్గవాచకములయిన ద్యోదివ్ శబ్దములును, వృక్షవిశేషవాచకములయిన హరిచందనశింశుపాశబ్దములును, కాలవిశేష వాచకములయిన తిథిప్రతిపదాదులును, బాణవాచకమయిన ఇషుశబ్దమును, కిరణవాచకములయిన దీధిత్యాదులును, ఓష్ఠవాచకమయిన దశనవాసశ్శబ్దమును, బాహువాచకములయిన భుజబాహువులును, దంతవిశేష వాచకములయిన దంష్ట్రాశిర్వాణీశబ్దములును, కేశవిశేషవాచకములయిన జటాసటాశబ్దములును, నఖవాచకములయిన నఖనఖరశబ్దములును, విశేష

విధి కలిగియున్నవి కనుక నక్కడ నీవిధి ప్రవర్తింపదు.

మూ॥ అహ్నాహాన్తాః

టీ.-అహ్నాంతములయినపూర్వాహ్ణాపరాహ్ణాది శబ్దములును, అహాంతములయిన ద్వ్యహత్ర్యహాది శబ్దములును ॥పు॥, అత్యహ్నోభోజనమ్-నిరహ్నోవేళా; అనుదిక్కుల నన్యపదార్థము నపుంసకమయినను స్త్రీలింగమయినను అహ్నాంతశబ్దములు పుంలింగములేయని కొందఱు.

క్ష్వేడభేదా

టీ.-విశేషవాచకములయిన సౌరాష్ట్రిక శౌక్లికేయాదిశబ్దములు ॥పు॥, కాకోల కాలకూటాదిశబ్దములకు విశేషవిధియున్నందున నచ్చట నీవిధి ప్రవర్తింపదు.

రాత్రాన్తాః ప్రాగసఙ్ఖ్యకాః।

టీ.-ప్రాగసఙ్ఖ్యకాః=సంఖ్యాపూర్వపదములుగాని, రాత్రాన్తాః = రాత్రాంతములయిన పూర్వరాత్ర అపరరాత్ర అర్ధరాత్రాదిశబ్దములు ॥పు॥, రాత్రాంతమయినను సమాహారమునందు 'అహోరాత్రమ్' అనికలదు. అతిరాత్రః అనుదిక్కున నన్యపదార్థము భిన్నలింగమయినను ॥ పు ॥ అనికొందఱు. సఙ్ఖ్యాపూర్వపదమయినపుడు, గణరాత్రమ్ - పఞ్చరాత్రమ్, అని॥న॥.

శ్రీవేష్ట(ద్యాశ్చ) నిర్యాసా

టీ.-శ్రీవేష్ట-శ్రీవాస-సరలద్రవ, అనునవి మొదలయిన, నిర్యాసాః= మ్రానిబంకపేళ్లు॥పు॥.

అస న్నన్తా అబాధితాః॥ ౨౨౮॥

టీ.-అబాధితాః=విశేషవిధులచేత బాధింపఁబడని, అసన్నన్తాః = అఙ్గిరస్ పురోధస్ మొదలయిన యసంతములును, సుపర్వన్ ప్లీహన్ మొదలయిన యన్నంతములును॥పు॥, అబాధితాః-అన్నందున 'యశస్పయస్ నామన్' అనుదిక్కుల నీవిధి ప్రవర్తింపదు.

మూ॥ కశేరు జతు వస్తూని హిత్వా తు రు విరామకాః।

టీ.-కశేరుజతువస్తూని=కశేరు జతు వస్తు అనుశబ్దములను, హిత్వా= విడిచి, తురువిరామకాః=తు అనువర్ణము నంతముగాఁగల హేతు సేతు మొదలైన శబ్దములును, రు అనువర్ణము నంతముగాఁగల చరు గురు

మొదలైన శబ్దములును॥పు॥, కశేరుజతువస్తుశబ్దములు॥న॥, ఇది యుప లక్షణము గనుక దారు శ్మశ్రు కుస్తుమ్బురు మస్తు శబ్దములును॥న॥.

కషణభమరోపాన్తాయదన్తా అమీ అథ॥ ౪౪౯॥

మూ॥ పథనయసటోపాన్తా

టీ.-క-ష-ణ-భ-మ-ర-ప-థ-న-య-స-ట - ఈ ౧౨ - వర్ణములు నుపాంతములుగాను అకారమంతముగాను గలిగినశబ్దములు ॥పు॥ వరుసగా ॥ఉ॥ అర్కః; స్ఫటికః; వృషః; నికషః; గణః; గుణః; కుమ్భః; కలభః; వ్యామః; గ్రామః; హారః; సారః; ధూపః; సూపః; అర్థః; శపథః; స్తనః; జనః; కులాయః; తన్తువాయః; రసః; దాసః; ఘటః; పటః; ఇత్యాదులు.

గోత్రాఖ్యా శ్చరణాఽహ్వాయాః।

టీ.-గార్గ్యః-వాసిష్ఠః, అనునవి మొదలైనగోత్రాపత్యమును జెప్పు పేళ్లును, కఠః-బహ్వృచః-ఛన్దోగః, అనునవి మొదలయిన వేదశాఖాధ్యేత పేళ్లును॥పు॥.

నామ్న్యకర్తరి భావేచ ఘ ఞ జ బ్న ఙ్ఞ ఘాథుచః॥ ౪౫౦॥

టీ.-నామ్ని = సంజ్ఞయందును; అకర్తరి = కర్తృవ్యతిరిక్తకారకమునందును, భావేచ = ధాత్వర్థమాత్రమునందును, యథాసంభవముగా విధింపఁబడిన ఘఞ్ అచ్ అప్ నజ్ ణ ఘ అథుచ్ అను నీయేడు ప్రత్యయము లంతముగాఁ గలశబ్దములు విశేషవిధిలేనిచోట॥పు॥ ,॥ఉ॥సంజ్ఞయందు ఘఞ్ఞునకు పాదః, రోగః,వేశః; కర్తృవ్యతిరిక్తకారకమునందు ఘఞ్ఞునకు ప్రక్రియతఇతి ప్రాకారః; ప్రసీదన్త్యస్మిన్నితి ప్రాసాదః; రజ్యతేఅనేనేతి రాగః; భావార్థమునందు ఘఞ్ఞునకు త్యాగః, భోగః; అచ్ప్రత్యయమునకు నయః; జయః; చయః; అప్ప్రత్యయమునకు కరః; గరః;లవః; నజ్ ప్రత్యయమునకు యజ్ఞః, యత్నః; ణప్రత్యయమునకు న్యాదః; ఘప్రత్యయమునకు ఉరచ్ఛదః, దన్తచ్ఛదః; అథుచ్ప్రత్యయమునకు వమథుః, వేపథుః; ఇత్యాదులు.

మూ॥ ల్యుః కర్తరి

టీ.-కర్తరి=కర్త్రర్థమునందు విధింపఁబడిన, ల్యుః=ల్యు ప్రత్యయాంతములైన,నన్దనః-రమణః-దహనః - అనునవి మొదలయిన శబ్దములు॥ పు॥.

ఇమని జ్భావే

టీ.-భావే=భావార్థమునందు విధింపఁబడిన, ఇమనిచ్=ఇమనిచ్ప్రత్య

యాంతములయినప్రథిమన్-గరిమన్,అనునివిమొదలయినశబ్దములు॥ పు॥

కో ఘో కిః ప్రాది తోఽన్యతః।

టీ.-కః=భావార్థమునందు విధింపఁబడిన కప్రత్యయాంతము లయిన, ప్రస్థః- విఘ్నః - ఆఖూత్థః - శ్యేనోత్థః, అనునవి మొదలయిన శబ్దములును, ప్రాదితః=ప్ర-పరా అనునవిమొదలయిన యుపసర్గలకంటె, అన్యతః=వేరయిన సుబంతమును కర్మపదముగాఁగల, ఘోః=ఘుసంజ్ఞక ధాతువు మీఁద నధికరణార్థమునందు విధింపఁబడిన,కిః = కిప్రత్యయాంతములయిన అమ్బుధిః-ఇషుధిః, అనునివి మొదలయిన శబ్దములు॥ పు॥.

ద్వన్ద్వేఽశ్వబడబా వశ్వబడబానసమాహృతే॥　　　౭౫౧॥

టీ.-సమాహారవ్యతిరిక్తమయిన అశ్వబడబా అను ద్వంద్వసమాసరూపమయినశబ్దము ॥పు॥, ఇచట "పూర్వవదశ్వబడబౌ" అనుసూత్రమునందు ద్వివచనము వివక్షితము గాదని తెలియఁజేయుటకై అశ్వబడబాః అనిబహువచనమును ప్రయోగించినాఁడు. సమాహారమునందు॥న॥.

మూ॥ కాన్తసూర్యేన్దు పర్యాయ పూర్వోఽయఃపూర్వకోఽపిచ ।

టీ.-సూర్యపర్యాయ శబ్దములును చంద్ర పర్యాయ శబ్దములును అయశ్శబ్దమునుపూర్వములుగాఁగల కాంతశబ్దము॥పు॥, ॥ఉ॥ సూర్యకాన్తః; రవికాన్తః; ఇన్దుకాన్తః; చన్ద్రకాన్తః; అయస్కాన్తః;అపిచఅన్నందున లోహకాన్తశబ్దమును॥పు॥ అని కొందఱు.

మూ॥ వటక శ్చానువాకశ్చ రల్లకశ్చ కుడఙ్గకః॥　　　౭౫౨॥
పుఙ్ఖో న్యూఙ్ఖ స్సముద్గశ్చ విటపట్టధటాః ఖటః।
కోట్టాఽరఘట్ట హట్టాశ్చ పిణ్డ గోణ్డ పిచిణ్డవత్ ॥　　　౭౫౩॥
గడుః కరణ్డో లగుడో వరణ్డ శ్చ కిణో ఘుణః ।
దృతి సీమన్త హరితో రోమ న్థోద్గీథ బుద్బుదాః॥　　　౭౫౪॥
కాసమర్దోఽర్బుదః కున్దః ఫేన స్తూపౌ సయూపకౌ।
ఆతపః క్షుత్రియే నాభిః కణప క్షుర కేదరాః॥　　　౭౫౫॥
పూర క్షుర ప్ర చుక్రాశ్చ గోళ హిఙ్గుల పుద్గలాః।
వేతాల మల్ల భల్లాశ్చ పురోడాశోఽపి పట్టిసః॥　　　౭౫౬॥
కుల్మాషో రభస శ్చైవ సకటాహః పతద్గ్రహః ।

టీ.-వటకశబ్దము మొదలుకొని పతద్గ్రహశబ్దపర్యంతములయిన శబ్ద

ములన్నియు ॥ పు॥, ఈశబ్దములలోఁ గొన్నిటికి నర్థము, కుడఙ్గకః = పొద, న్యూఙ్ఖః=ఎడతెగక యుచ్చరించిన యోలు ఓంకారములు, ఘటః=తక్కెడ, ఖటః=తృణవిశేషము, కోట్టః=దుర్గవిశేషము, ఆరఘట్టః=దొడ్డబావి, హట్టః=అంగడివీథి, గోణ్టః= దేశవిశేషము; వరణ్డః=ముఖరోగము, దృతిః=తోలుతిత్తి, ఉద్గీథః=సామవేదప్రణవము, కాసమర్దః=కసింద, స్తూపః=మన్ను మొదలయినవానిదిన్నె, కణపః=ఆయుధవిశేషము, కేదరః = వృక్షవిశేషము, పశువిశేషమును, పూరః=ప్రవాహము, క్షురప్రః=శరవిశేషము, చుక్రః=పుల్లప్రబ్బలి, గోలః = వర్తులాకారమైన మృత్పిండము మొదలగునవి, ఇంద్రియాధారావయవ విశేషమును, విధవాపుత్త్రుఁడును, హిఙ్గులః=ఇంగిలీకము, పుద్గలః=జీవుఁడు, పరమాణువును, కుల్మాషః=అర్థపక్వములైన ముద్గగోధుమాదులు, రభసః = త్వర, కటాహః = బహుద్రవ్యాధారమైన మృణ్మయాదిభాండ విశేషము, పతద్గ్రహః=తమ్మపడిగ, తక్కినవానియర్థంబులూహ్యంబులు.

॥ ఇతి పుల్లిఙ్గశేషః. ॥

నపుంసకేఽన్యత్

టీ.-అన్యత్ =స్త్రీలింగ పుంలింగములకంటె వేఱయిన ముందుచెప్పు, నపుంసకే=శబ్దరూపమంతయు నపుంసకమున వర్తించును, ద్విహీనేఽన్యచ్చ అనుపాఠమున నిదియ యర్థము.

ఖారణ్య పర్ణశ్వభ్ర హిమోదకమ్॥ ౪౫౭॥

మూ॥ శీతోష్ణ మాంస రుధిర ముఖాక్షి ద్రవిణం బలమ్।

ఫల హేమశుల్బలోహం సుఖదుఃఖశుభాశుభమ్॥ ౫౮॥

మూ॥ జలపుష్పాణి లవణం వ్యఞ్జనా న్యనులేపనమ్।

టీ.-ఖ=ఆకాశమును, ఇంద్రియమును,తక్కినశబ్దములయర్థము సుబోధ్యము. ఈయాకాశాదివస్తువులపేళ్లును సంభవించినదిక్కున వీని విశేషములపేళ్లును విశేషవిధిబాధితములుకానివి॥ న॥.

[భయామృత శకృత్వస్త్ర చాపాభరణ లాఞ్ఛనమ్॥ ౪౫౯॥

మూ॥ శార్వాపధమృధాపత్య హృద యోదరకాకుదమ్।

పత్తనాజిర శృఙ్గార్మ ద్వారబర్హోడు మానసమ్॥ ౪౬౦॥

మూ॥ ధ్వాన్తంచా

టీ.-ఈ శ్లోకము లధికములని కొందఱు చెప్పిరి. ఇందుకర్థము:-భయము మొదలైన ౨౩ వస్తువుల పేళ్లు విశేషవిధిచే బాధింపఁబడనివి॥న॥.

అవ్యక్తలిఙ్గస్య భణితౌ యత్ప్రియుజ్యతే।]

టీ.-అవ్యక్తలిఙ్గస్య = స్త్రీయనిగాని పురుషుఁడనిగాని యెఱుఁగఁబడని వస్తువుయొక్క, భణితౌ=చెప్పుటయందు, యత్ప్రియుజ్యతే=ఏశబ్దము ప్రయోగింపఁ బడుచున్నదో అది॥న॥, ఇందుకు "స్త్రీవాపుమాన్వాకింతస్య జాతం తద్బ్రూహిపణ్డిత" అని॥ఉ॥.

కోట్యాశ్శతాదిసఙ్ఖ్యాఽన్యా

టీ.-కోట్యాః=కోటిశబ్దముకంటె, అన్యా = వేఱైన, శతాదిసఙ్ఖ్యా=శతసహస్రాది సంఖ్యావాచకములు॥న॥, కోటిశబ్దము॥సీ॥.

వా లక్షా నియుతం చ తత్॥

టీ.-లక్షా=లక్షశబ్దము, వా=వికల్పముగా॥న॥పక్షమునందు॥సీ॥,తత్ = ఆలక్షయే, నియుతమ్=నియుత మనిపించుకొనును.

మూ॥ ద్వ్యచ్కం మసిసుసన్నన్తం

టీ.-ద్వ్యచ్కమ్=రెండచ్చులుగలిగిన, అసిసుసన్నన్తమ్=అస్ - ఇస్ - ఉస్-అన్,అనునివి యంతములుగాఁగల శబ్దములు॥న॥, ॥ఉ॥ అసంతమునకు, యశః; పయః. ఇసంతమునకు,సర్పిః;హవిః.ఉసంతమునకు,వపుః; ధనుః. అన్నంతమునకు, నామ; రోమ. ఇత్యాదులు,

యదనాన్త మకర్తరి।

టీ.-అకర్తరి = కర్త్రర్థవ్యతిరిక్తములయిన కరణాధికరణ భావాద్యర్థములయందు విధింపఁబడిన ల్యుట్ప్రత్యయము మొదలయిన ప్రత్యయములకు నాదేశమగు, అనాన్తంయత్ =అన అనునది యంతముగాఁగల శబ్దములు॥ న॥, కరణార్థమునందు, సాధ్యతేఽనేనేతిసాధనమ్; అధికరణార్థమునందు, అధిక్రియతేఽస్మిన్నితి అధికరణమ్ ; భావార్థమునందు, పచనమ్ ఇత్యాదులు.

త్రాన్తం సలోపధం శిష్టం

టీ.-త్రాన్తమ్=త్రఅనునక్షరముఅంతముగాఁగల పత్త్ర గాత్రకలత్రాదిశబ్దములును, సలోపధమ్ = లకారోపధములైన కుల ఫల జలాదిశబ్దములును, శిష్టమ్=విశేషవిధిబాధితములుగానివి॥ న॥, కొందఱు సలోపధమను

దానికి సకారోపధములును లకారోపధములును నని యర్థముచెప్పి యవస బిసాదులును॥న॥అందురు. కొందఱు 'త్రాన్తంసనోపధం'అనిపాఠముచెప్పి కేవలత్రాంతములైన పాత్రకలత్రాదులును సకారోపధములైత్రాంతములైన వస్త్రశస్త్రాదులును నకారోపధములై త్రాంతములైన అస్త్రతన్త్రాదులును॥న॥ అందురు.

రాత్రం ప్రాక్సఙ్ఖ్యయాఽన్వితమ్॥

టీ.-సఙ్ఖ్యయా ప్రాక్ = సంఖ్యావాచకమయిన పూర్వపదముతో, అన్వితమ్=కూడిన, రాత్రమ్=రాత్రశబ్దము॥ న॥, ॥ఉ॥ గణరాత్రమ్; త్రిరాత్రమ్; ఇత్యాదులు.

మూ॥ పాత్రాద్యదన్తై రేకార్థో ద్విగు ర్లక్ష్యానుసారతః।

టీ.-పాత్రాద్యదన్తైః పాత్రశబ్దము మొదలుగాఁగల అకారాంతములయిన యుత్తరపదములతోఁ గూడినదై, ఏకార్థః=సమాహారార్థమునందువర్తించిన, ద్విగుః=ద్విగుసమాసము.లక్ష్యానుసారతః=ప్రయోగానుసారమువలన॥న॥, ॥ఉ॥పఞ్చపాత్రమ్;త్రిభువనమ్; చతుర్యుగమ్, ఇత్యాదులు.

ద్వన్ద్వైకత్వావ్యయీభావౌ

టీ.-ద్వన్ద్వైకత్వ=సమాహారార్థమునందు వర్తించిన ద్వంద్వసమాసమును, అవ్యయీభావౌ=అవ్యయీభావసమాసమును॥న॥, ఉ॥ సమాహారద్వంద్వమునకు పాణిపాదమ్; అశ్వబలీవర్దమ్; అవ్యయీభావమునకు ఉపకుమ్భమ్; యథావిధి.

పథ స్సఙ్ఖ్యాఽవ్యయా త్పరః॥ ౪౬-౨॥

టీ.-సఙ్ఖ్యా = సంఖ్యనుజెప్పుశబ్దములు, అవ్యయాత్ =అవ్యయపదములు వీనికంటె, పరః=పరమై కృతసమాసాంతమయిన, పథః = పథశబ్దము విశేషవిధిబాధితముగానిది॥న॥, ॥ఉ॥ సంఖ్యాపూర్వకమునకు త్రిపథమ్; చతుష్పథమ్; అవ్యయపూర్వకమునకు విపథమ్; దుష్పథమ్.

మూ॥ షష్ఠ్యా శ్ఛాయా బహూనాంచే ద్విచ్ఛాయం

టీ.-షష్ఠ్యాః అనునీపదము 'కన్థోశీనరనామసు'అనుపర్యంత మనువర్తించును. షష్ఠ్యాః = షష్ఠ్యంతముకంటెఁ బరమైన, ఛాయా ఛాయా శబ్దమంతముగాఁగల తత్పురుష సమాసము, బహూనాంచేత్ = ఆఛాయ

బహువస్తువుల సంబంధియైన ॥న॥, విచ్ఛాయమ్-అనునదియుదాహరణము, వీనాంపక్షిణాంఛాయా విచ్ఛాయమ్, అనివిగ్రహము.

సంహతౌసభా ।

శాలార్థాఽపి పరా రాజా మనుష్యార్థా దరాజకాత్॥ ౪౬౩॥

మూ॥ దాసీసభం నృపసభం రక్షస్సభ మిమాదిశః ।

టీ.-షష్ఠ్యంతముకంటెఁ బరమయిన, సంహతౌ = సమూహార్థమునం దువర్తించిన, సభా=సభాశబ్దమంతముగాఁగల తత్పురుషసమాసము॥న॥, షష్ఠ్యంతములయి, అరాజకాత్ =రాజశబ్దవ్యతిరిక్తములైన, రాజాఽమనుష్యార్థాత్ = రాజపర్యాయములకంటెను రక్షఃపిశాచాది వాచకముల కంటెను, పరా=పరమై, శాలార్థాఽపి=శాలార్థకమునైన, సభా=సభాశబ్దమంతముగాఁగల తత్పురుషసమాసమును ॥న॥, దాసీసభమనునది మొదలు 3ను, క్రమముగా నుదాహరణములు. ఇమాదిశః అన్నందున నీలాగే యుదాహరణాంతరములు తెలియవలెను.

ఉపజ్ఞోపక్రమా న్తశ్చ తదాదిత్వప్రకాశనే॥ ౪౬౪॥

మూ॥ కోపజ్ఞ కోపక్రమాఽది

టీ.-ఉపజ్ఞోపక్రమా న్తః=ఒకరుచెప్పకయేతనచేతనెఱుఁగఁబడిన వస్తువు ఉపజ్ఞా అనఁబడును, ఒకరుచెప్పకయే తనచేత నారంభింపఁబడిన వస్తువు ఉపక్రమః అనఁబడును. ఇట్టి యుపజ్ఞోపక్రమశబ్దము లంతములుగాఁగల షష్ఠీతత్పురుషసమాసములు, తదాదిత్వప్రకాశనే = ఆయుపజ్ఞోపక్రమములకు మొదలుతోఁచునపుడు॥న॥, ॥ఉ॥ కోపజ్ఞమ్; కోపక్రమమ్; ఇచట కస్యఉపజ్ఞా; కోపజ్ఞమ్; కస్యఉపక్రమః; కోపక్రమమ్, అనివిగ్రహములు, ఇందుకు క అనఁగా బ్రహ్మ అతనిచేత నొకరుచెప్పకయే మొదట నెఱుఁగఁబడినదియనియు, నతనిచేతనే నొకరుచెప్పకయే మొదట నారంభింపఁబడినది యనియు నర్థము. ఆరెంటికిని వరుసగా వేదమును సర్గమును విశేష్యములు. ఆదిశబ్దముచేత 'ప్రాచేతసోపజ్ఞం రామాయణమ్' ఇత్యాదులు తెలియవలెను.

కన్థోశీనర నామసు ।

టీ.-ఉశీనర=ఉశీనరదేశమునందలి, నామసు = సంజ్ఞవిషయమయినపుడు, కన్థా=కన్థాశబ్దమంతముగాఁగల షష్ఠీతత్పురుషసమాసము॥ న॥, సౌ

శమీనాంకన్థాసౌశమీకన్థమ్ ఆహ్వరకన్థమ్ ఇత్యాదు లుదాహరణములు.

భావే న ణ క చిద్భ్యోఽన్యే సమూహే భావకర్మణోః॥

మూ॥ అదన్తప్రత్యయాః

టీ.—నణక చిద్భ్యః=నప్రత్యయణప్రత్యయక ప్రత్యయ చకారేత్ప్రత్యయములకంటె, అన్యే = ఇతరములైన, భావే=ధాత్వర్థమునందు విధింపఁబడిన కృత్ప్రత్యయములును,సమూహే=సమూహార్థమునందును, భావకర్మణోః = భావకర్త్రార్థములయందును విధింపఁబడిన, అదన్తప్రత్యయాః=అకారాంత తద్ధితప్రత్యయములును నంతముగాఁగలశబ్దములు ॥న॥, ॥ఉ॥ కృత్ప్రత్యయములకు భావార్థమునందు వక్తవ్యమ్, ఇచట తవ్యప్రత్యయము; జేయమ్, ఇచట యత్; బ్రహ్మభూయమ్, ఇచట క్యప్; సాంరావిణంవర్తతే, ఇచట ఇనుణ్; అకారాంతతద్ధితములకు సమూహార్థమునందు, భిక్షూణాం సమూహోభైక్షమ్; గార్భిణమ్; యౌవతమ్, ఇచట అణ్; భావకర్త్రార్థములయందు శుక్లస్యభావఃకర్మవా శౌక్ల్యమ్; బ్రాహ్మణ్యమ్, ఇచట ష్యఞ్; యత్నః; న్యాదః; ఆఖూత్థ; జయః; ఇవిమొదలయిన నణకచిత్ప్రత్యయాంతములు॥పు॥.

పుణ్యసుదినాభ్యాం త్వహః పరః ।

టీ.—పుణ్యసుదినాభ్యామ్ = పుణ్యసుదినశబ్దములకంటె, పరః = పరమైయుండు కృతసమాసాంతమైన, అహః=అహశ్శబ్దము॥న॥, ॥ఉ॥ పుణ్యాహమ్; సుదినాహమ్; ఇచట సుదినశబ్దము శోభనమాత్రవాచకము.

క్రియాఽవ్యయానాం భేదకా న్యేకత్వే

టీ.—క్రియాఽవ్యయానామ్=క్రియలకును అవ్యయములకును, భేదకాని = విశేషణములయినశబ్దములు ॥న॥,అవి ఏకత్వేఽపి అన్నందున నేకవచనాంతములును ॥ఉ॥ క్రియావిశేషణములకు మన్దం పచతి; మృదుపచతి; అవ్యయవిశేషణములకు శ్వశ్శోభనమ్; శ్వోరమణీయమ్.

ఇఁకను గొన్ని నపుంసకములను స్వరూపముచేఁ జెప్పుచున్నాఁడు.

ఉప్యుక్తతోటకే॥ ౪౬౭॥

మూ॥ చోచం బర్హం గృహస్థూణం తిరీటం మర్మయోజనమ్।
రాజసూయం వాజపేయం గద్య పద్యే కవేః కృతౌ॥౪౬౮॥
మాణిక్య భాష్య సిన్దూర చీర చీవర పఞ్జరమ్।

లోకాయతం హారీతాలం విదలం స్థాల బాహ్లికమ్॥ ४१८॥

టీ.-ఉక్థశబ్దము మొదలు బాహ్లికశబ్దపర్యంతమైన శబ్దములు॥న॥, వీని లోఁ గొన్నిటికర్థములు. ఉక్థమ్=సామవిశేషము, తోటకమ్=వృత్తవిశేషము, చోచమ్=తాటిపండు, తిరీటమ్=చుట్టుట, లోకాయతమ్=చార్వాక శాస్త్రము, విదలమ్ = దాడిమవిత్తులు, పెసలు మొదలైనవానిబేడలని కొందఱు, స్థాలమ్=భోజనపాత్రము.

॥ ఇతి నపుంసకలిఙ్గశేషః. ॥

మూ॥ పున్నపుంసకయోః శేషో

టీ.-ఇది స్త్రీపుంసాధికారమువలె ననువర్తించును, శేషః = పున్నపుంసకవివరణములయందుఁ జెప్పఁబడు అర్ధర్చాదిశబ్దములు॥ప్న॥.

ఽర్ధర్చ పిణ్యాక కణ్టకాః।

మోదక స్తణ్డక టఙ్క శాటకః ఖర్వటోఽర్బుదః॥ ४२०॥

మూ॥ పాతకోద్యోగచరక తమాలామలకా నడః।

కుష్ఠం ముణ్డం శీధు పుస్తం క్ష్వేడితం క్షేమ కుట్టిమమ్॥

సఙ్గమం శతమా నార్శ శమ్బ లావ్యయ తాణ్డవమ్।

కవికం కన్దకార్పాసం పారావారం యుగన్ధరమ్॥ ४२१॥

పూయం ప్రగ్రీవ పాత్రీవే యూషం చమస చిక్కసే।

టీ.-ఇందులోఁ గొన్నిటికర్థము, అర్ధర్చః=ఋక్కులోసగము, తణ్డకః=భూషణము [పా] దణ్డకః, శాటకః=అల్పవస్త్రము, ఖర్వటః=గ్రామశతమధ్యమునందునుండు ప్రధానగ్రామము[ప] ఉపగ్రామము [ప]కంటకావృతగ్రామము [పా] కర్పటః=చిన్నపంచ, చరకః=వైద్యగ్రంథము, పుస్తమ్ = పూయుట మొదలయినక్రియ, పుస్తకమును [పా]బుస్తమ్=మాంసవిశేషము, శతమానమ్ = పలిమెఁడు వెండి, తూమెఁడుధాన్యము మొదలయినవి యనికొందఱు, అర్శ=నేత్రరోగము, నకారాంతము, అకారాంతమనికొందఱు, శమ్బలమ్ = సంబళము, అవ్యయమ్ = అవ్యయశబ్దములు, కవికమ్ [పా]కవియమ్[పా]కవీయమ్=కళ్లెము, యుగన్ధరమ్=రథమునొగలు, పర్వతవిశేషమనికొందఱు, పూయమ్=చీము, ప్రగ్రీవమ్=కిటికి, మదనచేతులని కొందఱు, పాత్రీవమ్ = యజ్ఞోపకరణము, యూషమ్=పెసలు మొదలయిన దానికట్టు, చమసమ్ = యజ్ఞపాత్రము, చిక్కసమ్=యవాదులపిష్టము.

అర్ధర్చాదౌ ఘృతాదీనాం పుంస్త్వం య ద్వైదికం ధ్రువమ్ ॥
మూ॥ తన్నోక్త మిహ లోకే౽పి త చ్చే ద స్త్య స్తు శేషవత్ ।

టీ.-అర్ధర్చాదౌ = అర్ధర్చాది గణమునందు, ఘృతాదీనామ్=ఘృతక్షీరాది శబ్దములకు, యత్ పుంస్త్వమ్=ఏ పుంలింగము చెప్పఁబడెనో అది, ధ్రువమ్=నిశ్చయముగా, వైదికమ్ = వేదసిద్ధము, తత్ =కనుక, ఇహ = ఇక్కడ, నోక్తమ్=చెప్పఁబడలేదు, లోకే౽పి=లోకమునందును, తత్ =ఆ పుంలింగ ప్రయోగము, అస్తిచేత్ =కలిగినయెడ, శేషవదస్తు= శేషమువలెనగును. అనఁగా 'శేషంతు జ్ఞేయం శిష్టప్రయోగతః' అని ముందు చెప్పుచున్నాఁడు. అక్కడ శేషమనఁగా నీశాస్త్రమునందుఁ దానుజెప్పని నామలింగ నిర్ణయములు ఏలాగున శిష్టప్రయోగమువలనఁ దెలియఁదగినవో యాలాగున నిక్కడను తెలియవలెనని యర్థము.

ఇతి పున్నపుంసకలిఙ్గశేషః.

స్త్రీపుంసయోః

టీ.-ఇది స్త్రీనపుంసకాధికారమువలె ననువర్తించును.

అపత్యాన్తాః

టీ.-అపత్య = అపత్యార్థమునందు విధింపఁబడిన అణ్ ఇఞ్ యఞ్ మొదలయిన ప్రత్యయములు, అన్తాః = అంతముగాఁగల శబ్దములు॥స్త్రీ॥, ॥ఉ॥ఔపగవః, ఔపగవీ; దాక్షిః, దాక్షీ; గార్గ్యః, గార్గీ.

ద్విచతుష్షట్పదోరగాః॥౪౭౪॥

మూ॥ జాతిభేదాః

టీ.-ద్విచతుష్షట్పద = ద్విచతుష్షట్పద జాతులఁజెప్పు శబ్దములును, ఉరగాః = సర్పవాచకశబ్దములును ॥స్త్రీ॥, ॥ఉ॥ ద్విపదజాతికి-పురుషః, పురుషీ; కుక్కుటః, కుక్కుటీ ; చతుష్పదజాతికి-మృగః, మృగీ; షట్పదజాతికి-భ్రమరః, భ్రమరీ; సర్పవాచకములకు-ఉరగః, ఉరగీ; ద్విపదజాతు లుపలక్షణము కనుక, మత్స్యః, మత్సీ; ఇత్యాదులును॥స్త్రీ॥.

పుమాఖ్యాశ్చ స్త్రీయోగై స్సహ

టీ.-పుమాఖ్యాః = పురుషవాచకములయిన ప్రష్ఠగోపాల గణాది శబ్దములు ; స్త్రీయోగైస్సహ=పురుషసంబంధమువలన స్త్రీలనుజెప్పు ప్రష్ఠీ గోపాలీ గణకీ ఇత్యాది శబ్దములతోడ ॥స్త్రీ॥, ఇచట మఱియొక వ్యా

ఖ్యానము, స్త్రీ=స్త్రీవ్యక్తి, యోగైః = పురుషసంబంధములచేత, పుమాఖ్యాః=ప్రష్ఠగోపాలాది పురుషనామములను పొందునని, ఈ ౨ వ్యాఖ్యానములయందును ప్రష్ఠగోపాలాది ప్రాతిపదికములు పురుషులను స్త్రీలను జెప్పి ద్విలింగములౌననుట ; రెండవ వ్యాఖ్యానమునందు, 'సహ' అనుపదము ముందటి మల్లకపదముతోఁ జేరుచున్నది.

మల్లకః।

యోని ర్వరాటక స్స్వాతి ర్వర్ణకో ఝాటలో మనుః॥ ౪౭౫॥

మూ॥ మూషా సృపాటీ కర్కన్ధూ ర్యష్టి శ్శాటిః కటీ కుటీ।

టీ.-మల్లకశబ్దము మొదలు కుటీశబ్దము పర్యంతములయిన శబ్దములు॥పు॥, ఇందులోఁ గొన్నిటికి నర్థము, మల్లకః=ప్రమిద, వర్ణకః=నీలిమొదలయిన వన్నెలు, [పా]వల్లకః=వీణె, ఝాటల = మొక్కపుచెట్టు, ఇయం మనుః=మనువు పెండ్లాము [పా]ఇయంమునిః=తపస్విని,సృపాటీ = పరిమాణవిశేషము, నదీవిశేషమును, కుటీ=గుడిసె.

॥ ఇతి స్త్రీపుంలిఙ్గశేషః. ॥

స్త్రీనపుంసకయోః

టీ.-ఈపదము త్రిలింగాధికారమువఱకనువర్తించును.

భావక్రియయోష్ష్యఞ్ క్వచిచ్చవుఞ్॥

మూ॥ ఔచిత్య మౌచితీ మైత్ర్యం మైత్రీ వుఞ్ ప్రాగుదాహృతః॥

టీ.-భావక్రియయోః=భావార్థకర్త్రర్థములయందువిధింపఁబడిన, ష్యఞ్ = ష్యఞ్ప్రత్యయాంతములును, వుఞ్ =వుఞ్ప్రత్యయాంతములును, క్వచిత్ = ఒకానొక దిక్కున॥న్న॥, ష్యఞ్ప్రత్యయాంతమునకు ఉదాహరణములు- ఔచిత్యమ్,ఔచితీ; మైత్ర్యమ్, మైత్రీ;అని ఇది దిక్ప్రదర్శనముకనుక, వైదగ్ధ్యమ్,వైదగ్ధీ; ఆనుపూర్వ్యమ్, ఆనుపూర్వీ ఇవి మొదలయినవి తెలియవలెను, క్వచిచ్చ అన్నందున బ్రాహ్మణ్యమ్; దార్ఢ్యమ్;శౌక్ల్యమ్; మొదలయినవినపుంసకములేను, వుఞ్ =వుఞ్ప్రత్యయాంతములు, ప్రాక్=మునుపే, అనఁగామనుష్యవర్గాదులయందు, ఉదాహృతః=చెప్పఁబడియున్నవి, అదియెట్లన, చోరికా ఆహో పురుషికా వార్ధకమ్ అని, క్వచిచ్చ అన్నందున వుఞ్ ప్రత్యయాంతములు కొన్ని స్త్రీలింగములే కొన్ని నపుంసకలింగములే

కొన్ని రెండులింగములును కాఁబట్టి ప్రయోగములవలన తెలిసికొనఁ దగినది.

షష్ఠ్యన్తప్రాక్పదా స్సేనా ఛాయా శాలా సురా నిశాః॥ ४८८॥

మూ॥ స్యుర్వాన్నృసేనం శ్వనిశం గోశాల మితరేచ దిక్।

టీ.-షష్ఠ్యంతపూర్వపదముగాఁ గల సేనా ఛాయా శాలా సురా నిశా శబ్దములు॥స్న॥,స్యుః=ఔను, నృసేనమిత్యాదు లుదాహరణములు. ఇతరేచ అన్నందున = వృక్షచ్ఛాయమ్-యవసురమ్ అనునవియుం దెలియవలెను. ఇచట వా అన్నందున నృసేనా-వృక్షచ్ఛాయా-గోశాలా-యవసురా-శ్వనిశా,అని స్త్రీలింగోదాహరణములును తెలియవలెను. శ్వనిశ మనఁగా కృష్ణచతుర్దశి.

ఆబన్నన్తోత్తరపదో ద్విగు శ్చాపుంసినశ్చలుప్॥ ४८౨॥

మూ॥ త్రిఖట్వంచ త్రిఖట్వీచ త్రితక్షంచ త్రితక్ష్యపి।

టీ.-ఆబన్నన్త = ఆబంతమును అన్నంతమును, ఉత్తరపదః = ఉత్తరపదముగాఁగల, ద్విగుశ్చ = ద్విగుసమాసము, అపుంసినశ్చలుప్=అనఁగా అన్నంతనకారములకు లోపమువచ్చుననియర్థము, ॥ఉ॥ త్రిఖట్వమ్; త్రిఖట్వీ మొదలైనవి.

ఇతి స్త్రీనపుంసకశేషః.

త్రిషు పాత్రీ పుటీ పేటీ వాటీ కువలదాడిమాః॥ ॥४८౯॥

టీ.- పాత్రీశబ్దము మొద లాఁగుశబ్దములు మూఁడులింగములయందు వర్తించును.

ఇతి త్రిలింగశేషః.

పరలిఙ్గం స్వప్రధానే ద్వన్ద్వే తత్పురుషేఽపిచ।

టీ.-స్వప్రధానేద్వన్ద్వే = ఇతరేతరయోగద్వంద్వమునందును, తత్పురుషేఽపిచ=తత్పురుషసమాసమునందును, పరలిఙ్గమ్ = పరపదముయొక్క లింగమువచ్చును, ॥ఉ॥ ఇతరేతరయోగద్వంద్వమునకు-కుక్కుటమయూర్యౌ;మయూరీకుక్కుటౌ; తత్పురుషమునకు-అర్థపిప్పలీ; కరకిసలయమ్.

ఇతి పరవల్లిఙ్గశేషః.

అర్థాన్తాః ప్రాద్యలంప్రాప్తాఽపన్నపూర్వాః పరోపగాః॥४౯౦॥

టీ.-అర్థాన్తాః=అర్థశబ్దమంతముగాఁగలసమాసములును, ప్రాద్యలంప్రాప్తాఽపన్నపూర్వాః=ప్రాద్యుపసర్గలును అలంశబ్దమును ప్రాప్తశబ్దమును

ఆపన్నశబ్దమును పూర్వముగాఁగలసమాసములును, తత్పురుషములయి నను, పరోపగాః=విశేష్యలింగముగలవి, అర్థాంతములకు ॥ఉ॥ బ్రాహ్మణా యాయమ్ బ్రాహ్మణార్థస్సూపః; బ్రాహ్మణార్థాయవాగూః; బ్రాహ్మణార్థంప యః; ప్రాదులకు॥ఉ॥అతిక్రాన్తఃఖట్వామ్ అతిఖట్వఃపురుషః; అతిఖట్వాస్త్రీ; అతిఖట్వంకులమ్, ఇత్యాదులు. అలంపూర్వమునకు॥ ఉ॥ అలంజీవికాయై; అలంజీవికః;అలంజీవికా; అలంజీవికమ్. ఈలాగున ప్రాప్తజీవికః, ఆపన్నజీ వికః, అనునవియు.

మూ॥ తద్ధితార్థే ద్విగుః

టీ.-తద్ధితార్థే = తద్ధితార్థమునందువిధింపఁబడిన, ద్విగుః=ద్విగుసమాస ము విశేష్యలింగముగలది, ॥ ఉ ॥ పఞ్చసుకపాలేషుసంస్కృతఃపఞ్చకపాలః పురోడాశః, పఞ్చకపాలాయవాకూః; పఞ్చకపాలం హవిః.

సఙ్ఖ్యా సర్వనామ తదన్తకాః।

టీ.-సఙ్ఖ్యా=సంఖ్యావాచకశబ్దములును, సర్వనామ=సర్వనామశబ్దము లును, తదన్తకాః=అవియంతముగాఁగలశబ్దములును విశేషవిధిలేనివి విశే ష్యలింగముగలవి, ॥ఉ॥ సంఖ్యావాచకములకు-ఏకః పురుషః; ఏకాస్త్రీ; ఏకంకులమ్, ఇత్యాదులు. సర్వనామములకు-సర్వః; సర్వా; సర్వమ్; ఇ త్యాదులు. సంఖ్యాంతములకు-పరమైకః; పరమైకా; పరమైకమ్, ఇత్యా దులు. సర్వనామాంతములకు-పరమసర్వః; పరమసర్వా; పరమసర్వమ్ ఇత్యాదులు.

బహువ్రీహి రదిఙ్నామ్నా మున్నేయం త దుదాహృతమ్॥౫౭౧॥

టీ.-అదిఙ్నామ్నామ్ = దిగ్వాచకశబ్దములకంటె వేఱయినశబ్దములకు వచ్చిన, బహువ్రీహిః = బహువ్రీహిసమాసము విశేష్యలింగము గలద యాను. తదుదాహృతమ్=దానికినుదాహరణము, ఉన్నేయమ్=ఊహింపఁ దగినది, ఎట్లనఁగా, చిత్రాపటా యస్య చిత్రపటఃపురుషః; చిత్రపటాస్త్రీ; చిత్రపటంకులమ్, ఇత్యాదులు.

మూ॥ గుణ ద్రవ్యక్రియా యోగోపాధయః పరగామినః।

టీ.-గుణ=గుణమును, ద్రవ్య=ద్రవ్యమును, క్రియా = క్రియయును, యోగోపాధయః=ప్రవృత్తినిమిత్తముగాఁగల శబ్దములు, పరగామినః = వి శేష్యలింగముగలవి, ॥ ఉ ॥ గుణోపాధులకు - శుక్లాశాటిః; శుక్లఃపటః;

శుక్లంవస్త్రమ్; ద్రవ్యోపాధులకు-దణ్డీపురుషః; దణ్డినీస్త్రీ; దణ్డికులమ్; క్రియోపాధులకు - పాచకఃపురుషః; పాచికాస్త్రీ; పాచకంకులమ్, ఇత్యాదులు.

కృతః కర్త్రర్యసంజ్ఞాయాం

టీ.-అసంజ్ఞాయామ్=సంజ్ఞావ్యతిరిక్తమయిన, కర్తరి=కర్త్రర్థమునందు విధింపఁబడిన, కృతః = కృత్ప్రత్యయాంత శబ్దములు విశేష్యలింగములు గలవి, ॥ఉ॥ కర్తా; కర్త్రీ; కర్తృ; కుమ్భకారః; కుమ్భకారీ; కుమ్భకారమ్ ఇత్యాదులు. సంజ్ఞయందు-సింహః; వ్యాఘ్రః, అని॥వు॥

కృత్యాః కర్తరి కర్మణి॥ ౪౮-౨॥

టీ.-కర్తరి = కర్త్రర్థమునందును, కర్మణి=కర్మార్థమునందును విధింపఁబడిన, కృత్యాః=కృత్యప్రత్యయములంతముగాఁగల శబ్దములు విశేష్యలింగములుగలవి, ॥ఉ॥ కర్త్రర్థమునందు - భవ్యస్తరుః; భవ్యాలతా; భవ్యంఫలమ్; కర్మార్థమునందు - వక్తవ్యః; వక్తవ్యా; వక్తవ్యమ్; భావార్థమునందు - స్థాతవ్యమ్, అని ॥న॥

మూ॥ అణాద్యన్తా స్తేనరక్తాద్యర్థే నానార్థభేదకాః।

టీ.- తేనరక్తాద్యర్థే = దానిచేత నిదిచాయవేయఁబడినది అనునిదిమొదలైనయర్థములయందు విధింపఁబడిన, అణాద్యన్తాః = అణ్ప్రత్యయము మొదలైన తద్ధితప్రత్యయము లంతముగాఁగల శబ్దములు, నానార్థభేదకాః=నానార్థములకు విశేషణములై విశేష్యలింగము గలవియౌను, ॥ఉ॥ కుసుమ్భేనరక్తః, కౌసుమ్భఃపటః; కౌసుమ్భీశాటీ; కౌసుమ్భంవస్త్రమ్; ఇన్ద్రోదేవతాఽస్య, ఐన్ద్రఃపురోడాశః; ఐన్ద్రీఋక్; ఐన్ద్రంహవిః; కొందఱు "నానార్థభేదకాః" అనునది ప్రత్యేకముచేసి నానార్థవాచకములైనశబ్దములు విశేష్యలింగములుగలవియౌనని యర్థముచెప్పి యందుకు నుదాహరణములు, శివోరుద్రః-శివాగౌరీ-శివంభద్రమ్-అని చెప్పుదురు.

ఇతి వాచ్యలిఙ్గశేషః.

షట్సంజ్ఞకా స్త్రిషు సమా యుష్మదస్మత్తిజవ్యయమ్॥౪౮-౩॥

టీ.-షట్సంజ్ఞకాః=షట్సంజ్ఞశబ్దములును, యుష్మత్ = యుష్మచ్ఛబ్దమును, అస్మత్ =అస్మచ్ఛబ్దమును, తిఙ్ =తిఙంతములును, అవ్యయమ్=అవ్య

యమును, త్రిషుసమాః=మూఁడులింగములయందు నేకరూపములై యుండును, షట్సంజ్ఞకములనఁగా షకారాంత నకారాంత సంఖ్యావాచకములును కతి శబ్దమును, ॥ఉ॥ షకారాంతసంఖ్యకు, షడిమే; షడిమాః; షడిమాని; నకారాన్తసంఖ్యకు, పఞ్చప్రాణాః; పఞ్చస్త్రియః; పఞ్చఇన్ద్రియాణి; కతిశబ్దమునకు, కతిపురుషాః; కతిస్త్రియః; కతికులాని; యుష్మచ్ఛబ్దమునకు, త్వంపుమాన్ ; త్వం స్త్రీ; త్వంనపుంసకమ్; అస్మచ్ఛబ్దమునకు, అహంపుమాన్ ; అహంస్త్రీ ; అహంనపుంసకమ్; తిఙన్తమునకు, పచతిపుమాన్; పచతిస్త్రీ; పచతినపుంసకమ్; అవ్యయమునకు, ఉచ్చైర్గిరిః; ఉచ్చైశ్శాలా; ఉచ్చైర్గృహమ్.

ఇత్యలిఙ్గ ప్రకరణమ్.

మూ॥ పరం విరోధే

టీ.-విరోధే=విరోధమనఁగా నన్యత్రచరితార్థములైన రెండులక్షణము లొకయుదాహరణమందుప్రాప్తించుట, అట్టి విరోధమీలింగాదిసంగ్రహవర్గయందుఁ జెప్పినలక్షణములకు సంభవించిన దిక్కున, పరమ్ = పరమైనలక్షణముచేత విధింపఁబడులింగమే నిర్ణయింపఁదగినది. అదియెట్లన, అసురపర్యాయములు పుంలింగములని పుంలింగశేషమునందుఁ జెప్పినలక్షణము రాక్షసాదిశబ్దములయందుఁ జరితార్థము. అసంతములు నపుంసకములని నపుంసకలింగశేషమందుఁ జెప్పినలక్షణము యశశ్శబ్దాదులయందుఁ జరితార్థము. ఈరెండు లక్షణములును రక్షశ్శబ్దమందు ప్రాప్తములాయెను గనుక నిచట పరమైద్వ్యచ్కమసినుసన్నంత మనులక్షణముచే విధింపఁబడిన నపుంసకలింగమే నిర్ణయింపఁదగినది. ఈలాగున నక్కడక్కడ నూహించునది.

శేషంతుజ్ఞేయం శిష్టప్రయోగతః।

టీ.-శేషమ్ = ఈశాస్త్రమునందుఁ జెప్పఁబడనినామములును లింగములును, శిష్టప్రయోగతః=మహాకవిప్రయోగమువలన, జ్ఞేయమ్ = తెలియఁదగినది.

ఇతి లింగాదిసంగ్రహవర్గః.

మూ॥ ఇత్యమరసింహకృతౌ నామలిఙ్గానుశాసనే।
తృతీయకాణ్డ స్సామాన్య స్సాఙ్గఏవ సమర్థితః॥

టీ.-ఇతి=పూర్వోక్తమైన, నామలిఙ్గానుశాసనే = నామలింగానుశాసనమును, అమరసింహకృతౌ = అమరసింహునియొక్క గ్రంథమునందు, తృతీయః=మూఁడవదయిన, సామాన్యకాణ్డః=సామాన్యకాండము, సాఙ్గఏవ=సమగ్రముగానే, సమర్థితః=నెఱవేర్పఁబడియెను.

నా మ లిం గా ను శా స న ము నం దు

తృతీయకాండము సంపూర్ణము.